ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
2-4-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 62 పేజీలు: 16 వెల: 6.50

రాహుల్ గాంధీపై ఇసికి బిజెపి ఫిర్యాదు 5లో

తీహార్ జైలుకు కేజ్రీవాల్.. 15 రోజుల జ్యుడీషియల్ కస్టడీ



సోమవారం సిఎం జగన్ బస్సుయాత్రలో స్థానికులతో మాట్లాడుతున్న దృశ్యం

## అవ్వా! బాగున్నావా!

### ఎదురొచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించిన సిఎం జగన్

### ముదిగుబ్బ, బత్తలపల్లిలో అన్యూవ్యా స్పందన

**అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో:** మేమంతా సిద్ధం పేరుతో వైఎస్సార్సీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సుయాత్రకు సోమవారం శ్రీ సత్య సాయి జిల్లాలో అనూహ్య స్పందన లభించింది. దారి పొడవునా జనం నీరాజనాలు పలికారు. బస్సు యాత్రలో భాగంగా అక్కడక్కడ రైతులు, రైతు కూలీలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ఇతర వర్గాల వారితో మాట్లాడుతూ సిఎం జగన్ ముందుకు సాగారు. ధర్మవరం, కదిరి నియోజక వర్గాల్లో కొనసాగనుంది. బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామం వద్ద ఆదివారం రాత్రి బస చేసిన ప్రాంతం నుంచి ఉదయం 10:30 గంటల ప్రాంతంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బస్సులో బయల్దేరారు. బస్సులో సిఎంపక్కన ధర్మ వరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, >>2

# సరిహద్దుల్లో మరింత నిఘా

## శాంతి భద్రతల్లో అధికారులు అప్రమత్తం

### ప్రజలు తప్పనిసరిగా ఓటువాక్కు వినియోగించాలి

### 33 నిత్యావసర సేవల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలట్ సౌకర్యం

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా



**విజయవాడ,ఏప్రిల్1, ప్రభాతవార్త:** ఎన్నికల విధుల్లో ఉండే ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వారిని జాగృతం చేయాలని ఎపి ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు.అంతే కాకుండా ఎన్నికల్లో 85 ఏళ్లుదాటిన వారికి ఇంటివద్దనే ఓటు వేసే హక్కు కల్పించిన నేపథ్యంలో ఆ దిశలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు.వీరి ఓటు,బ్యాలెట్ అంశాల్లో గోప్యత తదితరంశాల్లో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.పోస్టల్ బ్యాలెట్,హోం ఓటింగ్‌కు సంబంధించి అధికారుల బాధ్యతలు, వారు నిర్వహించాల్సిన విధులను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ రాష్ట్ర సచివాలయం నుంచి వర్చువల్‌గా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వివరించారు. పోస్టల్ బ్యాలెట్,హోం ఓటింగ్‌కు సంబంధించి ఏప్రిల్, మే నెలల్లో తేదీల వారిగా నిర్వహించాల్సిన కార్యక్రమాలను,ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు, పోలీసులు ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాలు కల్పించడం, అందుకు అవసరమైన పెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు తదితరంశాలను వివరించారు.భారత ఎన్నికల సంఘం జారీ చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం దాదాపు 33 నిత్యావసర సేవల శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని ఎలక్షన్ కమిషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు.

ఎన్ఫోర్సుమెంట్ ఏజెన్సీలను అప్రమత్తం చేయాలని జిల్లా సరిహద్దుల్లోనే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పటిష్ట పర్చాలని అధికారులను ఆదేశించామన్నారు. ప్రతి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద కనీసం ఒక కెమెరాతో స్టాటిక్ సర్వలెన్స్ టీమ్‌ను ఉంచాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమలులో ఉన్న క్రమంలో రాజకీయపార్టీ నిర్వహించే ఎటువంటి కార్యక్రమాలకైనా ముందుగా అనుమతి తప్పని సరిగా పొందాల్సి ఉందన్నారు. అయితే నేరుగాని, ఎన్కోర్ పోర్టల్ ద్వారాగాని అందే దరఖాస్తులను వెంటనే పరిశీలించి సకాలంలో అనుమతులను మంజూరుచేయాలని ఆదేశించారు. శాంతి భద్రతల నిర్వహణ విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి దుర్ఘటనలకు తావు లేకుండా తగు ముందస్తు జాగ్రత్తల తీసుకోవాలన్నారు. దురదృష్టవశాత్తు ఎటువంటి >>2

## 'ప్రజాగళం' స్పందన

# గెలుపు సూచకం



### • పెన్షన్లు ఇవ్వకుండా జగన్ నాటకాలు • అధికారంలోకి రాగానే ఒకటో తేదీనే ఇంటింటికి రూ. 4 వేల పెన్షన్ ఇస్తాం • రేపటినుంచి మళ్లీ 'ప్రజాగళం' సభలు • పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** అవ్వా, తాత అంటూనే జగన్ వృద్ధులనూ మోసం చేశారని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. 1వ తేదీన ఇంటి వద్దకు తెచ్చి పెన్షన్ ఇవ్వకపోవటం వెనుక వైఎస్సార్సీ కుట్ర ఉందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లోనే జగన్‌రెడ్డి రూ.13వేల కోట్లను కాంట్రాక్టర్లకు దోచిపెట్టారని మండిపడ్డారు. ఖజానా ఖాళీ చేసి పెన్షన్ ఇవ్వలేకపోయిన జగన్.. ఆ పాపాన్ని తమపై, ఎన్నికల సఘంపై నెడుతున్నారని దుయ్యబట్టారు.. పార్టీనేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో చంద్రబాబు సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పెన్షన్‌లపై ప్రభుత్వ అబద్ధాలు, తప్పుడుప్రచారాలు జగన్ నీచ రాజకీయాలకు నిదర్శమని పేర్కొన్నారు. జగన్‌కు వచ్చే ఎన్నికల్లో తన ఓటమి అర్థమైందన్నారు. అందుకే ఫేక్ ప్రచారాలు, కుట్ర రాజకీయాలకు స్పీడ్ పెంచారన్నారు.. వృద్ధులు, వికలాంగులకు మానవీయ కోణంలో పెన్షన్ ఇంటి వద్దనే ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.. వలంటీర్లను ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకు వాడుతున్న కారణంగానే వారిని కేంద్ర ఎన్నికల సంఘం విధులకు దూరం పెట్టిందన్నారు.

**సచివాలయ ఉద్యోగుల ద్వారా ఒక్కరోజులోనే పెన్షన్ అందించే అవకాశం ఉన్నా ఇవ్వలేదు:**

వలంటీర్లతో పెన్షన్లు పంపిణీ చేయకూడదని టిడిపి ఎవరినీ కోరలేదని, కేంద్ర ఎన్నికల సంఘం కూడ చెప్పలేదన్నారు.1.35 లక్షల మంది సచివాలయ సిబ్బంది ఉన్నారని, వారితో ఒక్కరోజులోనే ఇంటింటికీ పెన్షన్ ఇచ్చే అవకాశం ఉన్నా ప్రభుత్వమే కావాలని ఇవ్వలేదన్నారు.. ప్రభుత్వ పథకాలకు ఇవ్వాల్సిన పెన్షన్ ఇవ్వకుండా వేధిస్తున్నారని అన్నారు. గ్రామకార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులతో ఎందుకు ఇంటింటికీ పెన్షన్ ఇవ్వలేకపోతున్నారని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ విషయంలో వైఎస్సార్సీ ప్రభుత్వం కుట్రలు, వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలన్నారు.. తన రాజకీయ లబ్దికోసం బాబాయినే చంపేసిన జగన్.. ఓట్ల కోసం ఇలాంటి కుట్రలు అనేకం చేయడనుకోకూడదని అన్నారు.. మనం వచ్చాక రూ.4వేల పెన్షన్ ఇంటింటికీ ఇస్తామని, రెండు మూడు నెలలు తీసుకోకపోయినా అన్నీ కలిపి ఇస్తామన్నారు.. ఈ అన్ని విషయాలు లబ్దిదారులకు వివరించండి అని పేర్కొన్నారు. ప్రభుత్వం గత 15 రోజుల్లో >>2



### జగన్ బెయిలు రద్దు పిటిషన్‌పై విచారణ ఆగస్టుకు వాయిదా

**విజయవాడ,ఏప్రిల్1,ప్రభాతవార్త:** సిబిఐ కేసుల్లో నిందితునిగా ఉన్న ఎపి సిఎం జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో సోమ వారం విచారణ జరిగింది. తదుపరి విచారణను ఆగస్టు నెల 5వ తేది తరువాతి వారంలో చేపడతా మని స్పష్టం చేసింది. సిఎం కాకమునుపు వైఎస్ జగన్‌పై సిబిఐ పలు ఆర్థిక ఆరోపణలు చేసింది.ఈ కేసుల్లో కొంత కాలం జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు.ఈ కేసుల్లో తీవ్ర జాప్యం అవుతుందని,ఆయనకు బెయిల్ రద్దు చేయాలని నర్సాపురం పార్లమెంటు సభ్యుడు కనుమూరి రామకృష్ణంరాజు సుప్రీం కోర్టు పిటిషన్ దాఖలు చేసారు.ఈ పిటిషన్‌పై నేడు విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఆర్థిక అభియోగాలకు సంబంధించి కేసుల విచారణ ఎందుకు ఆలస్యమవుతోందని సిబిఐని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. విచారణ ఆలస్యం కావటానికి గల కారణాలను వివరిస్తూ నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించింది.డిశ్చార్జ్ పిటిషన్లు కారణంగా విచారణ ఆలస్యం అవుతుందని సిబిఐని >>2

## జనసేనలోకి మండలి బుద్ధప్రసాద్

### అవనిగడ్డనుంచే పోటీ



సోమవారం పవన్‌కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన మండలి బుద్ధప్రసాద్

**విజయవాడ,ఏప్రిల్1,ప్రభాతవార్త:** సీనియర్ రాజకీయవేత్త, టిడిపి మాజీ శాసనసభ్యుడు మండలి బుద్ధ ప్రసాద్ ఆ పార్టీకి రాజీనామా చేసారు. పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన జనసేన పార్టీలో చేరినట్లు సమాచారం. అవనిగడ్డ అసెంబ్లీ సిగ్మెంట్‌నుంచి ఆ పార్టీ అభ్య ర్థిగా పోటీ చేయనున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన ఆ పార్టీ కండువా కప్పుకోన్న తరువాత మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తన్ను తప్పకుండా గెలిపిస్తారని నమ్ముతున్నానన్నారు.మీ సహకా రంతో ఎమ్మెల్యే గెలిస్తే మీకోసం పనిచేస్తానన్నారు. ఇవి ప్రజల భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికలు, ప్రజలు ఆలోచన చేసి ఓటు వేయాలని పిలుపుని చ్చారు. అవనిగడ్డ అధ్వాన్నంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. బుద్ధప్రసాద్ తన జనసేనలో చేరుతున్న విషయాన్ని స్పష్టం చేయలేదు,ఈ ఎన్నికల్లో టిడిపిలో అవనిగడ్డ టికెట్ బుద్ధప్రసాద్‌కు దక్కకలేదు,పొత్తులో భాగంగా ఈ సీటు జనసేనకు దక్కింది.ఈ సీటు టిడిపికే కేటాయించాలని మండలి బుద్ధప్రసాద్ అనుచరులు అధిష్టానంపై వత్తిడితీసుకునివచ్చారు. ప్రయోజనం లేకపోవడంతో ఆయన జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నారు. జనసేనకూడా అసెంబ్లీ అభ్యర్ధిని ప్రకటించలేదు.అభ్యర్థి ప్రకటనపై మల్లగుల్లాలు పడుతున్న జనసేన ఇక తమ అభ్యర్థిగా మండలి బుద్ధ ప్రసాద్‌ను ప్రకటించనున్నది.

వాస్తవానికి మండలి పిఠాపురంలో పవన్‌సమక్షంలో జనసేనలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఆ పార్టీలో చేరారు. అవనిగడ్డ నుంచి టిడిపి అభ్యర్దిగా గతంలో గెలిచిన బుద్ధ ప్రసాద్ 2014-19మధ్య శాసనసభ ఉపసభాపతిగా చేసారు.



సోమవారం సిఎస్ జవహర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన టిడిపి నేతలు

## పెన్షన్లు సకాలంలో అందించండి..

### సిఎస్‌ను కోరిన టిడిపి నేతలు

### ఏ ఒక్క లబ్ధిదారునికి అందకపోయినా ప్రభుత్వానిదే బాధ్యత

### మీడియాతో టిడిపి నేతలు

**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** వలంటీర్ల ద్వారా పెన్షన్ పంపిణీ చేయవద్దని కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులపై వైఎస్సార్సీ నాయకులు దుష్ప్రచారాలు చేస్తున్నారని, పెన్షన్‌దారులకు పెన్షన్ పంపిణీ చేసే విధంగా ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డిని టిడిపి నేతలు కోరారు.. ఈమేరకు సోమవారం అమరావతిలోని సచివాలయంలో సిఎస్‌ను కలిసి ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల టిడిపి నేతలు వినతి పత్రం అందజేశారు. అనంతరం పార్టీ నేతలు మీడియాతో మాట్లాడారు.

**దొడ్డిదారుల్లో అధికారాన్ని నిలబెట్టుకోవాని చూస్తున్న జగన్: వర్ల రామయ్య**

దొడ్డిదారుల్లో అధికారాన్ని నిలబెట్టుకోవాలని జగన్‌రెడ్డిచూస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు.. ఓడిపోతున్నానని జగన్‌రెడ్డికి అర్థమైపోయిందన్నారు. అందుకే తప్పుడు దారుల్లో గట్టెక్కాలని, టిడిపి, చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత తీసుకురావాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాని అన్నారు. వలంటీర్ వ్యవస్థ లోపభూయిష్టంగా ఉందని ఎన్నికల కమిషన్ గ్రహించిందని, అందుకే ప్రత్యామ్నాయ మార్గాలతోలబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసి, >>2

# అమరావతే మన రాజధాని

## అధికారంలోకి రాగానే పూర్తి చేస్తాం

### తొలి యేడాదిలోనే కెజి టు పిజి సిలబస్ ప్రక్షాళన

### మంగళగిరి స్థానికులతో లోకేష్



**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వార్ధ రాజకీయాల కోసం సమాజాన్ని కుల,మతాల పేరుతో చీల్చిరాష్ట్రాన్ని విధ్వంసం చేయటమే జగన్‌మోహన్‌రెడ్డి అజెండా అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి శ్రీచక్ర అపార్ట్‌మెంట్ వాసులతోఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, జగన్ పరిపాలన ప్రజావేదిక కూల్చివేతతో మొదలైందన్నారు. కుల ముద్ర వేసి అమరావతి రాజధానిని నాశనం చేశారన్నారు. కోవిడ్ సమయంలో కోవ్యాక్సిన్ తయారుచేసి ప్రపంచానికి తెలుగోడి సత్తాచాటిన భారత్‌బయోటిక్‌పై కూడా కులముద్ర వేశారన్నారు. దీంతో ఎపిలో 1200 కోట్లతో యూనిట్ పెట్టాలనుకున్న ఆ సంస్థ ఒరిస్సాకు తరలివెళ్లిందన్నారు. జగన్ వినాశకర చర్యల కారణంగా రాష్ట్రానికి ఒకపక్క పరిశ్రమ రాకపోగా, ఇక్కడి పరిశ్రమలు కూడ పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయని అన్నారు. మన బిడ్డలు ఉద్యోగాల కోసం తమిళనాడు, బెంగళూరు, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లాల్సిన దుస్థితి కల్పించారన్నారు.

అభివృద్ధి చేయటం చేతగాని జగన్ ఎపిని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చి యువత భవిష్యతను నాశనం చేశారన్నారు. 3 రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడిన జగన్ ఎక్కడా ఒక్క ఇటుక కూడ పెట్టలేదన్నారు. విశాఖలో రుషికొండను బోడిగుండు చేసి రూ.500 కోట్లతో ప్యాలెస్ మాత్రం కట్టుకున్నారని అన్నారు.. అమరావతిని రాజధానిని కొనసాగించి ఉంటే 5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించేవని చెప్పారు. జగన్ విధానాల కారణంగా రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. అభివృద్ధి అంటే కూల్చివేతలుకాదని, 2014లో రాష్ట్ర విభజన ఆంధ్రు కోరుకున్నది కాదని అన్నారు. కట్టుబట్టలతో ఆనాడు బటయకు గెంటివేయబడిన పరిస్థితుల్లో అందరినీ ఒప్పించి చంద్రబాబు అమరావతి రాజధానికి శ్రీకారం చుట్టారని, దీనికి జగన్‌కూడ సంపూర్ణ మద్దతు తెలిపారన్నారు. 99శాతం మంది రైతులుస్వచ్ఛంధంగా ముందుకు వచ్చి భూములిచ్చారని గుర్తుచేశారు. రాజధాని డిజైన్, మాస్టర్ ప్లాన్‌కోసం చంద్రబాబు రేయింబ >>2

## వలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు

**విజయవాడ,ఏప్రిల్1, ప్రభాతవార్త:** ఎపిలో గ్రామ వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేస్తున్నారు. పలు జిల్లాలో వారు తమపట్ల అగౌరవంగా మాట్లాడటం, ఎన్నికల కమిషన్‌కు తప్పుడు ఫిర్యాదులు చేసి, లబ్దిదారులకు పెన్షన్ ఇవ్వకుండా పక్కన పెట్టడం వంటి చర్యల తీసుకోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నామని వారంటున్నారు. తామంతా స్వచ్ఛందంగా లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామంటున్నారు. కొన్ని రాజకీయ పక్షాలు పరోక్ష విధానంలో తమ వ్యవస్థపై నిప్పులు చిమ్మడం,తమకు రాజకీయాలను ఆపాదించడం దుర్మార్గమన్నారు. ఏపీలో వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన తరువాత కొన్ని సంస్కరణల్లో భాగంగా గ్రామ/వార్డు వాలంటీర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. వీరు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు.గ్రామ వాలంటీర్లను ఎన్నికల విధులకు వినియోగించవద్దని విపక్షాలు ఆరోపిస్తూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసాయి. వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని కేంద్ర ఎన్నికలసంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం గ్రామ వాలంటీర్లను ఫించనుల పంపిణీకి వినియోగించవద్దని, వారితో నగదు సేవలు చేయించవద్దని ఆదేశం చింది. ఈ ఆదేశాలపట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ వాలంటీర్లు సాముహిక రాజీనామా చేస్తున్నారు.

## భారీగా పెరిగిన టోల్ ట్యాక్స్ 2లో

2-4pg2exHMNWJQE.qxd:2-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:21 AM Page 1





సోమవారం జోధ్పూర్లో కేంద్ర హోంమంత్రి అమిత్షాకు స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్, రాజస్థాన్ సిఎం భజన్లాల్ శర్మ

# అమరావతే మన రాజధాని

>> పట్ల కష్టపడదని అన్నారు. పనులు వేగంగా ముందుకు సాగుతున్న సమయంలో ఒక్క ఛాన్స్ పేరుతో అధికారం చేపట్టిన జగన్ 5 కోట్ల మంది ప్రజల భవిష్యత్తును దెబ్బతీశారన్నారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం అని అన్నారు. ఎన్నికల తర్వాత అమరావతి రాజధాని పునర్నిర్మితమవుతుందని అన్నారు. చంద్రబాబు సైబర్ టవర్స్ కడితే కంప్యూటర్ అన్నం పెడుతుందా? అని ఎగతాళి చేశారని, నేడు హైదరాబాద్ ఐటి పరిశ్రమతో 10 లక్షల మంది యువత ఉపాధి పొందుతున్నారని తెలిపారు.. విజనరీ నాయకుడికి, విధ్వంస పాలకుడికి తేడాను యావత్ రాష్ట్ర ప్రజలు గమనించాల్సి ఉందన్నారు. తొలి ఏడాదిలోనే కేజీ టు పీజీ సిలబస్ను ప్రక్షాళన చేస్తామన్నారు. వైజ్ఞానికంతో కూడిన విద్యను అందించి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామని తెలిపారు.. గతంలో జగన్మోహన్రెడ్డి అబద్ధాలు చెప్పి నమ్మించినంతగా మేం వాస్తవాలను ప్రజలకు చెప్పలేకపోయామని, ఇది కచ్చితంగా మా బలహీనతేనని లోకేష్ తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే మంగళగిరికి వచ్చానని, గత ఎన్నికల్లో ఓడిపోయినా 4.11 సంవత్సరాలుగా ప్రజల వెన్నంటే ఉండి సేవలందిస్తున్నానని లోకేష్ అన్నారు. నేను చేసిన మంచిపనులను చూసి నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు..పదేళ్లపాటు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి ఒక్క పనిచేయలేని అసమర్థుడు ఎమ్మెల్యే ఆర్కే అని అన్నారు. ఎన్నికలు రావటంతో నిన్న ఒక అపార్ట్మెంట్కు వెళ్లి మంగళగిరికి పరిశ్రమలు,ఐటి సంస్థలు రావని చెబుతున్నారని, ఇంతకంటే సిగ్గుచేటైన విషయం మరేదైనా ఉందా? అని అన్నారు. కాంటినెంటల్ కాఫీ, కోకోకోలా యూనిట్లు ఎలా వచ్చాయి అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మేం ఐటి పరిశ్రమలు ఎలా తెచ్చాం? అని అన్నారు. ఎన్నికల తర్వాత ఒక్క ప్రాంతానికి పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని లోకేష్ చెప్పారు. తాను ఐటి మంత్రిగా ఉన్నప్పుడు మంగళగిరి ఆటోనగర్లో పరిశ్రమలు, ఐటీసంస్థలను తీసుకొచ్చానని అన్నారు. ఆదివారం టిడ్కో ఫైర్ పరిశ్రమల సముదాయంతో సెల్ఫీ ఛాలెంజ్ కూడా చేశానని అన్నారు. ఆర్కే చేతగాని తనం వల్ల మంగళగిరి యువత ఉద్యోగాలు, ఉపాధి కోసం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో మంగళగిరిని దక్షిణ భారత దేశంలోనే గోల్డ్ హబ్గా చేసి 50వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.

**కూల్చివేతలకు పేటెంట్ జగన్, ఆర్కేలదే:**

మంగళగిరిలో లోకేష్ గెలిస్తే ఇళ్లు కూల్చేస్తారని దుష్ప్రచారం చేస్తున్నారని, కూల్చివేతలకు పేటెంట్ జగన్, ఆళ్ల రామకృష్ణారెడ్డిలదే అని అన్నారు. తాడేపల్లిలోని జగన్ ఇంటి వద్ద ఆక్రమణల పేరుతో పేదల ఇళ్లనుసైతం కూల్చారని చెప్పారన్నారు. వైకాపా నాయకుల దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని లోకేష్ పిలుపునిచ్చారు.. గత 25ఏళ్లుగా రెండు కుటుంబాలకు అధికారం ఇచ్చారని,నేను చేసిన సేవా కార్యక్రమాల్లో 10శాతంకూడా గెలిచినవారు చేయలేదన్నారు. మంగళగిరిలో 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. టాటాతో ఒప్పందం చేసుకుని 25 మగ్గాలతో వీవర్స్ శాల ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

# గెలుపు సూచకం

>> ఎవరెవరికి, ఎంతెంత బిల్లులు ఇచ్చిందో ప్రకటన చేయాలన్నారు.. మే 13 తర్వాత ఇంటికి పోయే ప్రభుత్వం ఖజానాలో ఉన్న డబ్బునంతా సొంత కాంట్రాక్టర్లుకు దోచిపెట్టి పేదలకు ఇచ్చే డబ్బులు విషయంలో మాత్రం నాటకాలు ఆడుతోం దన్నారు.. ఇంటింటికీ పెన్షన్ ఇచ్చేలా ప్రభుత్వం వెంటనే తగు చర్యలుతీసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం కూడా ఈ మేరకు ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. జిల్లా నేతలు, కలెక్టర్లు, మండల నేతలు, తహాశీల్దార్లు కలిసి పెన్షన్లు పంపిణీ చేయాలని చెప్పాలన్నారు.. వలంటీర్ల విషయంలో మనం స్పష్టంగా ఉన్నామని, వైఎస్సారీస కోసం పనిచేయకండి.. మీ భవిష్యత్ను చూసుకునే బాధ్యత మాది అని అన్నారు. వలంటీర్లు ఎన్నికల వేళ తప్పులుచేస్తే వారిపైనా కేసులు పడే అవకాశం ఉందన్నారు.. వాళ్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జగన్ రాజకీయ క్రీడలో వలంటీర్ల జీవితాలను నాశం చేయాలని చూస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు.

**ప్రజాగళం సభలకు వచ్చిన స్పందనతో గెలుపు సూచకంగా కన్పిస్తోంది:**

ప్రజాగళం సభలకు వచ్చే స్పందనతో మిత్రపక్షాల గెలుపు సూచకంగా కన్పిస్తోందని చెప్పారు. వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి అనే బలమైన భావన, కసి ప్రజల్లో స్పష్టంగా కన్పిస్తోందని చంద్రబాబు అన్నారు.. జగన్ రూ.10 ఇచ్చి రూ.100 దోచేస్తున్న అంశాన్ని ప్రతిఒక్కరికీ వివరించాలని విజ్ఞప్తి చేశారు.. నా పేరుతోనూ పొత్తులపై తప్పుడుపోస్టులు సృష్టిస్తున్నారని, శింగనమలలో బినామీగా ఉన్న డ్రైవర్కు సీటు ఇచ్చారంటే.. దాన్నిడ్రైవర్ను అవమానపరిచినట్టు ప్రచారం చేశారన్నారు. యువత, ప్రజలు, రాష్ట్రానికి నేనే డ్రైవర్గా ఉండి గమ్యాన్ని చేరుస్తా అని అన్నారు. 3 రాజధానులు కట్టానని జగన్ సిగ్గూఎగ్గూ లేకుండా చెప్పుకుంటున్నారని, ప్రజాగళం ప్రచార సభలు మళ్లీ 3వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని తెలిపారు. రాష్ట్రప్రయోజనాల కోసమే పొత్తు పెట్టుకున్నామని, ముస్లింలలో అభద్రతాభావం కల్గించేందుకు వైఎస్సార్సీ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. ఎన్డీయే పార్లమెంట్లో పెట్టిన ప్రతి బిల్లుకు, వైఎస్సార్సీ బేషరతుగా మద్దతు తెలిపిందని, గతంలోనూ మనం ఐదేళ్లు ఎన్డీయేలో ఉన్నామని అన్నారు. ఏనాడూ, ముస్లింలకు ఇబ్బంది కలగనీయలేదన్నారు.

షాదీఖానాలు, హజ్హౌస్లు, ఉర్దూ రెండో భాష, రంజాన్ తోఫా, దుకాన్ మకాన్, దుల్హన్ ఇచ్చింది మనమే అనిఅన్నారు.. కానీ అధికారంలోకి వచ్చాక వాటిని జగన్ రద్దుచేశారని గుర్తుచేశారు.. జగన్ రూ.13 లక్షల కోట్లు అప్పులు చేశారని, వాటన్నిం టినీ తీర్చి, రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే కేంద్ర సహకారం అవసరం అని చంద్రబాబు అన్నారు.

# భారీగా పెరిగిన టోల్ ట్యాక్స్

**విజయవాడ,ఏప్రిల్1,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల అధీకృతసంస్థ(ఎన్హెచ్ఏ) ఆదేశాలను అనుసరించి ఆంధ్రప్రదేశ్లో టోల్ ట్యాక్స్ గణనీయంగా పెరిగాయి.సోమవారం తొలిగంటల నుంచి ఈ పెంచిన టోల్ ధరలు అమలులోకి వచ్చాయి. ఏటా ఏప్రిల్ 1న టోల్ రుసుం పెరుగుతుంది. 2025 మార్చి 31వరకు అమలులో ఉంటాయి. పెరిగిన ఛార్జీల ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో కార్లు,, జీపులు,వ్యాన్లకు ఒక వైపు ప్రయాణానికి రూ.5,రానుపోనూకలిపి రూ.10 అదనంగా చెల్లించాలి. తేలికపాటి వాణిజ్య వాహనాలు ఒక వైపు రూ.10, ఇరువైపులా అయితే రూ.20, బస్సు ట్రక్కులకు వరుసగా రూ.25, రూ.35 నుంచి రూ50 చొప్పున పెంచారు.24గంటల లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు రుసుంలో 25శాతం మినహాయింపు అభిస్తుంది.ఫాస్టాగ్ అమల్లోకి వచ్చాక టోల్ ప్లాజాల వద్ద వసూళ్ళు కుడా భారీగా పెరిగాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. టోల్ ఫ్లాజాల వద్ద వాహనాల రద్దీని తగ్గించేందుకు పాస్టాగ్ను ప్రవేశపెట్టారు. నగదు రహిత లావాదేవీలు చేసేందుకు ఫాస్టాగ్ ఉపయోగపడుతుంది. ఒక స్టిక్కర్లా కనిపించే ఫాస్టాగ్ను మొబైల్ నంబర్లా రీచార్జీ చేసుకోవచ్చు.ఈ ఫాస్టాగ్ను కొన్ని మొబైల్ యాప్లు, టోల్ఫ్లాజా కేంద్రాల వద్ద విక్రయిస్తారు.ఏవైనా కారణాల వల్ల టోల్ ప్లాజాల దగ్గర 100 మీటర్లు కన్నా ఎక్కువ క్యూ ఉన్నట్లయితే వాహనదారులు టోల్ ఫీజు చెల్లించకుండా ముందుకు వెళ్ళిపోవచ్చు.టోల్ ప్లాజాల వద్ద రాష్ట్రపతి,ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, రాష్ట్రాల గవర్నరర్లు, ముఖ్యమంత్రులు,స్పీకర్లు.మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, న్యాయమూర్తులు,ఆర్మీ, పోలీసు ఉన్నతాధికారులు ప్రయాణించే అధికారిక వాహనాలకు మినహాయింపు ఉంటుంది. అంబులెన్సులు,అగ్నిమాపక వాహనాలు, అంతిమ యాత్ర వాహనాల నుంచి టోల్ తీసుకోరు.టోల్ ఫ్లాజాకు 20కిలో మీటర్లు పరిధిలో ఆర్టీవో ఆఫీసులో రిజిస్టర్ అయిన వాహనాలకు స్దానికులు ట్యాక్స్ మినహాయింపు పొందవచ్చు.



ముంబయిలో సోమవారం రిజర్వ్బ్యాంక్ 90వ వార్షికోత్సవానికి హాజరైన ప్రధాని మోడీ, తదితరులు

# సరిహద్దుల్లో మరింత నిఘా

>> దుర్ఘటనలు జరిగినా తక్షణమే తగు చర్య తీసుకోవడంతో పాటు ఆ సంఘటనకు సంబంధించి వాస్తవ నివేదికను వెంటనే పంపాలని ఆదేశించారు.ఓటర్ల జాబితా నుండి పేర్లను తొలిగింపుకు సంబంధించి పెండింగ్లో ఉన్న ఫార్మ్-7లను,వివరాలను సరిదిద్దేందు సంబంధించి పెండింగ్లో ఉన్న ఫార్మ్-8లను చట్టబద్ధమైన విధానంలో ఈ నెల 26లోపుగా పరిష్కరించాలని ఆదేశించారు.నూతన ఓటర్ల నమోదు విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని చివరి నిమిషంలో హడావిడిగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్ట వద్దని క్రమ పద్ధతిలో వ్యక్తిగతంగా దాఖలు చేసిన ఫార్మ్-7లను క్షణంగా పరిశీలించిన తదుపరి మాత్రమే నూతన ఓటర్లుగా నమోదు చేయాలని ఆదేశించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి ప్రతి రోజు తొమ్మిది నివేదికలను భారత ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉందని ఈ నివేదికలు పంపే విషయంలో ఏ మాత్రం అలక్ష్యం వహించకుండా సకాలంలో నివేదికలను అందజేయాలని అధికారులను ఆదేశించారు.

ఎన్నికల నిర్వాహణకు ఎవ్వరు ఆటంకం కలిగించినా సహించమన్నారు. ఆయా రాజకీయ పార్టీలు ఇచ్చే ప్రతి ఫిర్యాదు విచారిస్తామన్నారు.వాటిలో నిజానిజాలను విచా రించిన తరువాత చర్యలుంటాయన్నారు.వాటిలో ఫిర్యాదు లోని అంశంలో ఉన్న ఆరోపణల తీవ్రతను బట్టి కేంద్ర ఎన్నికల సంఘానికి సమాచారం పంపిస్తామన్నారు. అదనపు సిఇఒ ఎంఎన్ హరేంద్ర ప్రసాద్లు పాల్గొన్నారు.

# జిఎస్టీ వసూళ్లు 1.78 లక్షలకోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** జిఎస్టీ అమలుకు వచ్చిన తర్వాత రెండోసారి భారీ ఎత్తున పరోక్షపన్ను వసూళ్లు నమోదయ్యాయి. వార్షిక పద్దతిలో చూస్తే జీఎస్టీ మార్చినెల వసూళ్లు 1.78 లక్షలకోట్లుగా ఉన్నాయి. 11.5శాతం గత ఏడాది ఇదేనెలకంటే వృద్ధిని సాధించినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. దేశీయ లావాదేవీల నుంచే ఎక్కువ పన్ను వసూలయిందని గత ఏడాది ఏప్రిల్ నెలలోకూడా 1.87 లక్షల కోట్లువసూలయిందని, తిరిగి రెండోసారి తాజాగా మార్చినెలలో నమోదుచేసినట్లు ఆర్థికశాఖ విశ్లేషించింది. స్థూల జీఎస్టీ వసూళ్లు 2024 ఆర్థిక సంవత్సరానికిగాను 2014 లక్షలకోట్లుగా ఉన్నాయి. 2023 ఆర్థిక సంవత్సరం కంటే 11.7శాతం పెరిగాయి. ఆర్థిక శాఖ వివరాల ప్రకారం సగటు నెలవారీ వసూళ్లు 2024 ఆర్థిక సంవత్సరంలో 1.68 లక్షలకోట్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది సగటు వసూళ్లు 1.5 లక్షలకోట్లకంటే అధికంగా వచ్చాయి. జీఎస్టీ రెవెన్యూ రీఫండ్లు మార్చి నాటికి ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 18.01 లక్షలకోట్లుగా ఉన్నాయని, గత ఆర్థిక సంవత్సరంకంటే 13.4 శాతం ఎక్కువ ఉన్నట్లు ఆర్థికశాఖప్రకటించింది. ఇక మార్చినెలవరకూ పరిశీలిస్తే సిజీఎస్టీ 34,532 కోట్లుగా ఉంది. రాష్ట్ర జీఎస్టీ ఎస్టీఎస్టీ వరకూ చూస్తే 43,746 కోట్లు వసూలయిందని తేలింది. ఇక ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ పరంగాచూస్తే 87,947 కోట్లుగా ఉంది. ఈ మొత్తంలో 40, 322 కోట్లు దిగుమతిచేసుకున్న వస్తువులపైనే వసూలుచేసినట్లు తేలింది. ఇక ఫిబ్రవరిలో జిఎస్టీ వసూళ్లు 12.5శాతం పెరిగాయి. జనవరి నెలకంటే ఎక్కువగా అంటే మొత్తం 1.68 లక్షల కోట్లు వసూలయ్యాయి. అంతకుముందు జనవరి నెలలో 1.72 లక్షలకోట్లుగాఉన్నాయి. గత ఏడాది జనవరినెల వసూళ్లు 1.56 లక్షలకోట్లతో పోలిస్తే 10.4శాతంపెరిగి 1.72 లక్షలకోట్లుగా ఉన్నట్లు ఆర్థికశాఖ వెల్లడించింది.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:01/04/24

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:233 | DAY - KUIL SERIES Dr No:233 |
| 1st Prize Rs.100000/- 562886 | 1st Prize Rs.100000/- 425585 |
| 2nd Prize Rs.7000/- 00755 | 2nd Prize Rs.7000/- 43025 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07831 18557 18943 34526 47854 | 08090 08311 08802 26471 30606 |
| 49886 62370 68096 73189 76288 | 36969 38107 74380 75923 99020 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1665 1753 2555 2569 4820 5410 5670 | 0226 0343 3187 3240 4118 5416 6871 |
| 6573 9416 9672 | 7440 7924 8082 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0365 1012 2496 4160 5194 5314 6300 | 1374 1435 1669 2202 3424 3649 6137 |
| 7108 9380 9627 | 6378 7087 7433 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 1698 3058 4842 6599 8199 9391 | 0038 1061 1978 3744 5261 6464 8706 |
| 0066 1774 3123 4923 6619 8305 9550 | 0093 1137 1989 3831 5376 6480 8908 |
| 0130 1820 3226 4957 6726 8356 9648 | 0163 1214 2126 3973 5396 6494 8922 |
| 0203 1938 3604 5032 6787 8391 9665 | 0174 1238 2196 4011 5430 6525 9105 |
| 0468 2006 3833 5325 6994 8404 9758 | 0371 1252 2733 4026 5455 6586 9136 |
| 0515 2113 3906 5362 7070 8498 9766 | 0591 1332 2740 4122 5606 6734 9329 |
| 0667 2142 3913 5472 7144 8538 9783 | 0681 1436 2769 4166 5619 6761 9373 |
| 0959 2250 3958 5597 7613 8608 9802 | 0688 1702 2813 4430 5787 6771 9778 |
| 0994 2405 3968 5751 7889 8627 9828 | 0694 1754 3011 4481 6034 6792 9935 |
| 1015 2581 4156 5786 7935 8719 9894 | 0786 1756 3065 4674 6189 6819 9978 |
| 1023 2615 4191 5952 7940 8720 | 0966 1860 3098 4701 6197 6822 |
| 1084 2641 4229 6208 7957 8792 | 0978 1864 3296 4899 6346 7229 |
| 1149 2713 4314 6221 7963 8930 | 0989 1866 3304 4945 6351 7260 |
| 1327 2809 4341 6366 8018 9145 | 1018 1942 3633 4958 6420 7556 |
| 1611 2960 4737 6534 8132 9365 | 1038 1949 3712 5232 6445 7745 |

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:01/04/24

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:233 | DAY - DEAR SERIES Dr No:233 |
| 1st Prize Rs.100000/- 192372 | 1st Prize Rs.100000/- 387384 |
| 2nd Prize Rs.7000/- 92805 | 2nd Prize Rs.7000/- 57638 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03953 09647 22130 30833 39591 | 09544 19345 21129 32316 33685 |
| 64361 72184 73073 86463 92109 | 36657 52296 85879 89744 90770 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1416 3152 3561 4274 4852 4996 5338 | 1251 1779 2052 2827 3556 3878 5457 |
| 7772 7890 8383 | 7564 9596 9986 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0493 1348 4127 4466 5064 5176 6251 | 0286 0435 1583 1842 2278 2368 2533 |
| 7165 8505 9327 | 3921 4337 6434 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0081 1892 3547 4888 7147 8255 9624 | 0052 2156 3681 4898 6187 7540 9342 |
| 0152 2042 3821 5027 7216 8470 9652 | 0547 2182 3844 4910 6198 7739 9448 |
| 0220 2298 3943 5477 7219 8700 9674 | 0741 2196 4321 5031 6319 7751 9482 |
| 0363 2319 3948 5811 7242 8704 9680 | 0750 2480 4368 5060 6368 8057 9511 |
| 0514 2347 3957 5862 7245 8839 9717 | 0881 2549 4403 5208 6433 8487 9571 |
| 0763 2417 4085 5884 7323 8939 9732 | 0903 2631 4434 5246 6497 8548 9731 |
| 0774 2584 4105 5939 7615 9014 9736 | 0935 2810 4484 5402 6645 8561 9746 |
| 0824 2754 4455 5964 7642 9190 9754 | 1074 2962 4502 5403 6664 8565 9776 |
| 1139 2970 4469 6041 7704 9193 9858 | 1211 3001 4515 5466 6832 8632 9972 |
| 1235 3064 4510 6360 7791 9311 9884 | 1305 3043 4552 5512 6881 8642 9988 |
| 1242 3066 4519 6405 7795 9332 | 1606 3083 4652 5519 6926 8904 |
| 1383 3098 4616 6671 7832 9402 | 1662 3144 4685 5541 6989 8967 |
| 1453 3329 4666 7000 7836 9428 | 1705 3293 4729 5553 7260 9026 |
| 1464 3361 4700 7002 7987 9431 | 1839 3301 4745 5922 7315 9251 |
| 1467 3458 4781 7083 8140 9498 | 2141 3543 4769 6183 7529 9319 |

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:01/04/24

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:233 | DAY - VAIRAM SERIES Dr No:92 |
| 1st Prize Rs.100000/- 848637 | 1st Prize Rs.50000/- 321838 |
| 2nd Prize Rs.7000/- 84798 | 2nd Prize Rs.7000/- 58863 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10349 48440 54505 75474 77031 | 02259 02592 05429 08870 28513 |
| 80529 81944 82037 93499 99175 | 37855 38588 60795 70901 77311 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2395 2830 5142 5351 5465 6162 6499 | 0156 0330 1826 2817 6552 6581 6802 |
| 8053 8553 8952 | 7331 7869 9906 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0113 0357 0605 1687 1857 6890 7488 | 0043 0077 1138 3191 3364 3741 4246 |
| 7767 8814 9298 | 4772 5218 7298 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0048 1220 3977 5279 6908 8021 9327 | 0115 1997 3657 5022 6265 7859 9228 |
| 0073 1495 4200 5367 7171 8138 9376 | 0196 2004 3716 5119 6643 7980 9318 |
| 0191 1555 4306 5460 7186 8164 9635 | 0212 2014 3827 5227 6654 8006 9325 |
| 0247 1841 4393 5488 7291 8239 9649 | 0419 2026 3844 5304 6690 8013 9402 |
| 0283 2072 4405 5517 7295 8343 9652 | 0621 2063 3904 5306 6838 8077 9464 |
| 0334 2110 4571 6009 7430 8482 9653 | 0721 2241 4166 5454 7007 8080 9484 |
| 0401 2233 4703 6282 7637 8488 9668 | 0903 2270 4225 5584 7052 8269 9574 |
| 0543 2302 4711 6288 7638 8494 9692 | 1009 2282 4252 5598 7132 8272 9746 |
| 0664 2584 4779 6366 7702 8684 9707 | 1028 2388 4265 5613 7371 8330 9815 |
| 0769 3205 4871 6388 7710 8743 9787 | 1458 2637 4521 5680 7492 8450 9946 |
| 0790 3318 4888 6490 7823 8836 | 1464 2672 4562 5829 7522 8523 |
| 0816 3373 4942 6601 7869 8840 | 1663 2685 4728 5857 7615 8570 |
| 0904 3552 5153 6637 7890 8920 | 1734 3354 4964 6105 7625 8717 |
| 1153 3836 5166 6690 7897 9031 | 1785 3557 4997 6170 7634 8848 |
| 1177 3896 5264 6896 7938 9268 | 1800 3588 5008 6241 7729 9081 |

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:01/04/24

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:233 | DAY - MANI SERIES Dr No:92 |
| 1st Prize Rs.50000/- 541727 | 1st Prize Rs.50000/- 913688 |
| 2nd Prize Rs.7000/- 16890 | 2nd Prize Rs.7000/- 46533 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00886 06148 06242 23201 31923 | 09437 09958 17380 30457 33674 |
| 34021 61040 84859 89380 97330 | 34291 45833 66887 76105 99002 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0622 0930 1740 1797 3007 6323 6359 | 1978 4342 4554 5558 6144 6314 6698 |
| 6846 8697 8715 | 6756 6816 6869 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0876 1224 2020 2418 3207 4403 4850 | 1614 2239 2504 4294 5789 6308 7768 |
| 6457 9206 9493 | 8769 9127 9491 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0138 1758 2995 4210 5635 6953 8874 | 0148 1005 2894 4933 6497 7775 9229 |
| 0246 1908 3002 4262 5676 6983 9091 | 0176 1035 3191 5039 6606 8006 9274 |
| 0267 1959 3129 4885 5851 7024 9249 | 0203 1233 3290 5098 6713 8312 9301 |
| 0459 1961 3281 5145 5971 7277 9284 | 0395 1290 3488 5103 6724 8447 9370 |
| 0477 1963 3324 5183 5998 7303 9307 | 0419 1345 3508 5287 6782 8510 9505 |
| 0554 1984 3348 5211 6027 7317 9354 | 0458 1506 3654 5328 6823 8536 9519 |
| 0804 1993 3533 5232 6168 7368 9562 | 0493 1703 3807 5454 6838 8649 9600 |
| 0855 2471 3704 5340 6246 7460 9573 | 0495 1706 3863 5484 6867 8661 9757 |
| 1082 2512 3713 5382 6342 7572 9627 | 0546 1768 4022 5553 6949 8746 9810 |
| 1159 2523 3752 5390 6648 7812 9977 | 0573 2227 4126 5721 7066 8767 9811 |
| 1396 2688 3843 5457 6687 7946 | 0615 2459 4352 5795 7268 8782 |
| 1397 2692 3905 5524 6715 8006 | 0662 2467 4408 5931 7305 8832 |
| 1679 2753 4002 5542 6797 8102 | 0770 2497 4581 6142 7314 8902 |
| 1684 2877 4061 5604 6841 8466 | 0876 2660 4596 6229 7425 8954 |
| 1723 2895 4187 5610 6899 8748 | 0970 2736 4876 6484 7766 9124 |

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:01/04/24

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:233 | DAY - VISHNU SERIES Dr No:233 |
| 1st Prize Rs.50000/- 522659 | 1st Prize Rs.50000/- 532912 |
| 2nd Prize Rs.7000/- 36933 | 2nd Prize Rs.7000/- 58489 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03491 10666 21829 31268 45297 | 00169 42503 46450 67461 74082 |
| 68224 71077 82183 83445 92628 | 77472 79885 86248 88346 97474 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1397 2498 3240 3405 3857 5271 6400 | 0827 2121 3510 4927 5047 6191 6952 |
| 8203 8723 9196 | 7808 7852 9133 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3108 3570 4826 5115 6576 6949 8117 | 1015 1390 1486 1705 3876 5622 5859 |
| 8694 9365 9525 | 7113 8295 8303 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0148 1778 3249 5047 5945 7306 8794 | 0119 1192 3222 5573 6369 7440 9209 |
| 0150 1819 3727 5077 5964 7396 8823 | 0227 1245 3392 5650 6547 7544 9263 |
| 0499 1869 3945 5114 5972 7413 8980 | 0259 1555 3450 5743 6608 7692 9277 |
| 0550 1894 3957 5185 6189 7441 9084 | 0292 1929 3701 5757 6609 7779 9552 |
| 0833 2077 4136 5187 6264 7665 9618 | 0387 1957 4267 5779 6651 7997 9660 |
| 0945 2086 4138 5283 6322 7766 9642 | 0475 1999 4285 5837 6654 8009 9688 |
| 1103 2196 4395 5462 6341 7814 9692 | 0531 2012 4365 5865 6665 8033 9691 |
| 1248 2209 4441 5541 6351 8110 9725 | 0540 2014 4708 5921 6675 8128 9704 |
| 1465 2378 4509 5655 6433 8171 9749 | 0619 2030 4719 5935 6729 8302 9928 |
| 1692 2550 4599 5662 6616 8312 9787 | 0848 2035 4937 5937 6782 8416 9946 |
| 1709 2621 4769 5724 6876 8330 | 0856 2248 4971 5967 6814 8510 |
| 1711 2646 4778 5738 6947 8336 | 0864 2501 5137 6096 7086 8588 |
| 1736 2768 4819 5867 7159 8497 | 0987 2511 5200 6099 7107 8627 |
| 1737 2838 4827 5877 7172 8560 | 0998 2659 5204 6108 7378 8706 |
| 1754 3170 4968 5926 7190 8635 | 1130 3057 5424 6119 7427 8854 |

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:01/04/24

| | |
|---|---|
| DAY - SWARNALAXMI SERIES Dr No:233 | DAY - LION SERIES Dr No:92 |
| 1st Prize Rs.50000/- 735437 | 1st Prize Rs.50000/- 178970 |
| 2nd Prize Rs.7000/- 68663 | 2nd Prize Rs.7000/- 45992 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13574 24896 35831 46846 57218 | 12473 23124 34192 45495 56397 |
| 68111 79117 79816 81509 92427 | 67401 67816 78468 89932 91372 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0466 0569 1109 1212 1507 1769 2061 | 1160 1435 3090 4043 4127 4334 6529 |
| 5159 5917 7947 | 7408 8694 9168 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1350 1655 2372 2775 3239 3244 4658 | 1150 2170 2905 2963 3328 4001 5628 |
| 6898 8095 8602 | 6636 8505 9463 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0158 1839 3026 4499 5539 7512 8820 | 0127 1109 2369 4059 5949 7453 8770 |
| 0279 1870 3030 4597 5779 7532 8827 | 0137 1191 2443 4296 5952 7499 8880 |
| 0289 2153 3216 4608 5955 7772 8914 | 0143 1427 2619 4327 6206 7586 8904 |
| 0331 2171 3358 4654 6250 7790 8933 | 0232 1456 2681 4363 6284 7643 9060 |
| 0416 2219 3408 4917 6413 7797 9190 | 0252 1460 2700 4433 6302 7823 9147 |
| 0463 2242 3620 4924 6421 7842 9392 | 0256 1497 3040 4589 6596 7850 9165 |
| 0758 2279 3710 4942 6442 7914 9545 | 0311 1714 3206 5187 6612 7903 9393 |
| 0814 2281 3788 4971 6486 7919 9724 | 0494 1840 3236 5251 6785 8013 9553 |
| 0939 2305 3894 5008 6618 8315 9767 | 0630 1991 3332 5332 6859 8105 9730 |
| 1394 2480 3937 5040 6726 8389 9793 | 0638 1996 3377 5390 6905 8109 9916 |
| 1398 2707 3977 5175 6851 8503 | 0689 2055 3621 5440 6923 8535 |
| 1583 2742 4285 5262 7087 8509 | 0696 2216 3788 5467 6970 8559 |
| 1639 2804 4367 5331 7191 8707 | 0745 2218 3801 5487 7034 8632 |
| 1680 2946 4429 5390 7345 8728 | 0888 2317 3886 5863 7085 8710 |
| 1733 2963 4487 5460 7487 8771 | 0943 2340 3905 5906 7283 8711 |

# ఆగస్టుకు వాయిదా

>> సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. విచారణ ఆలస్యం కావడానికి గల కారణాలను వివరిస్తూ నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. డిశ్చార్ పిటిషన్ల కారణంగా విచారణ ఆలస్యం అవుతోందని సిబిఐ తరపున సోలిసిటర్ జనరల్ ఏస్వీరాజు కోర్టుకు తెలిపారు. రాజకీయ కారణాలతో విచారణలో జాప్యం జరగకూడదని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు.జగన్ బెయిల్ రద్దు,కేసుల విచారణ తెలంగాణఫా నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలనే పిటిషన్లను కలిపే విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణను ఆగస్టుకు వాయిదా వేసింది.

# అవ్వా! బాగున్నావా!

>> హిందూపురం ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మలు ఉన్నారు. దారి పొడవునా అక్కడక్కడ బస్సును నిలుపుదల చేసి వివిధ వర్గాల ప్రజలతో సిఎం మాట్లాడడం కనిపించింది. బత్తలపల్లి, ముదిగుబ్బ, మండల కేంద్రాల్లో భారీ ఎత్తున జన హాజరు కావడంతో బస్సు యాత్రలో జన సమూహం ఎ క్కడ చూసినా కనిపించింది. సిఎం జగన్మోహన్రెడ్డి బస్సు యాత్రలో భాగంగా బత్తలపల్లి, రామాపురం, కట్ట కిందపల్లి, రాళ్ల అనంతపురం, ముదిగుబ్బ, ఎస్ఎస్పి కొట్టాల, మలకవేముల మీదుగా పట్నం చేరుకున్నారు. అక్కడి నుంచి నడింపల్లి, కాలసముద్రం, ఎర్రదొడ్డి మీదుగా కుట్రగుల్ల చేరుకుని మధ్యాహ్న భోజన విరామం తీసుకున్నారు. భోజన విరామం అనంతరం బయల్దేరి కదిరి పట్టణం చేరుకుని పివిఆర్ ఫంక్షన్ హాల్లో మైనార్టీ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

**వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు, నేతలతో భేటి :**

బత్తలపల్లి మండలం సంజీవపురం వద్ద సిఎం బస చేసిన చోట సోమవారం ఉదయం పలువురు వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు, ఎంపిలు ఇతర నేతలు సిఎం జగన్మోహన్రెడ్డిని కలిశారు. హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, మాలగుండ్ల శంకర్నారాయణ, తోపుదుర్తి ప్రకాష్రెడ్డి, శ్రీధర్రెడ్డి, రాష్ట్ర పాఠశాల విద్యా సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి, రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ చాకలి రంగన్న, తాడిపత్రి మాజీ మున్సిపల్ చైర్మన్ పేరం నాగిరెడ్డి తదితర నేతలు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. శింగనమల, అనంతపురం అర్బన్, పుట్టపర్తి, పెనుకొండ, తదితర నియోజకవర్గంలో పార్టీలో అసంతృప్తిలో ఉన్న నేతలతో, టికెట్లు ఆశించి దక ఒకని వారితో సిఎం జగన్మోహన్రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలియవచ్చింది. పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా అందరూ పని చేయాలని, ఏదైనా సమస్య ఉంటే నన్ను కలవచ్చని సిఎం వారికి భరోసా కల్పించినట్లు సమాచారం.

# అందించండి..

>> పింఛన్ దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిఎస్కు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఎన్నికల సంఘం నిర్ణయానికి చంద్రబాబుకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. లబ్దిదారులందరికీ పింఛన్ అందేటట్టు చూడాల్సింది ప్రభుత్వమే అనిచెకప్పారు. నాడు రూ.200 ఉన్న పెన్షన్ను రూ.2వేలకు చేసింది చంద్రబాబే అని అన్నారు. మరలా అధికారంలోకి రాగానే రూ.4వేల పింఛన్ నేరుగా అవ్వా, తాతల ఇంటికి వచ్చి ఇచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీదే అని అన్నారు.పెన్షన్ దారులెవ్వరూ భయపడాల్సిన పనిలేదన్నారు. కచ్చితంగా మీఇంటికే వచ్చి పింఛన్ ఇస్తారన్నారు.

**అవ్వా,తాతలను అడ్డంపెట్టుకుని జగన్రెడ్డి రాజకీయ కుట్ర: నక్కా ఆనంద్బాబు**

పార్టీ సీనియర్ నేత టిడిపి అభ్యర్థి నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ, బాబాయిని చంపి ఆ నేరాన్ని చంద్రబాబుపై మోపి గత ఎన్నికల్లో లబ్దిపొందిన జగన్రెడ్డి నేడు అవ్వా,తాతలను అడ్డంపెట్టుకుని రాజకీయ కుట్రలకు తెరలేపారని అన్నారు. అవ్వా తాతలకు పింఛన్ పంపిణీ చేయకుండా చేసి ఆ నిందను చంద్రబాబుపై మోపి రాజకీయంగా లబ్దిపొందాలని చూస్తున్నారని మండిపడ్డారు.

**రాజకీయ లబ్దికోసం జగన్రెడ్డి డ్రామాలు: మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ ధ్వజం**

మాజీ మంత్రి నెట్టం రఘురామ్ మాట్లాడుతూ, రాజకీయ లబ్దికోసం జగన్రెడ్డి డ్రామాలు ఆడుతు న్నారని, అందుకోసం ఎన్నికల కమిషన్ ఉత్తర్వు లను జగన్రెడ్డి వాడుకుంటున్నారని ధ్వజమె త్తారు. వలంటీర్లతో పింఛన్ పంపిణీ చేయించ వద్దని ఇసి చెప్పింది తప్ప, ఇంటికి వెళ్లి ఇవ్వొద్దని చెప్పలేదన్నారు. కానీ చంద్రబాబే పింఛన్లు పంపిణీ ఆపించారని తప్పుడు ప్రచారాలను వైఎస్సార్సీ నాయకులు చేస్తున్నారని ఆరోపించారు.

**పింఛన్లు మొదలుపెట్టింది టిడిపినే: తెనాలి శ్రావణ్కుమార్**

ఏ విషయాన్ని అయినా రాజకీయ లబ్దికోసం వాడుకోవటంలో వైఎస్సార్సీ పిహెచ్డి చేసిందని తాడికొండ టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్కుమార్ విమర్శించారు..వలంటీర్లుందరూ మనకార్యకర్తలే.. మనపార్టీ కోసమే పనిచేయాలని మొదటి నుంచి అధికార పార్టీ నాయకులు చెబుతూనేఉన్నారని, అలాగేకొంతమంది మినహా మిగిలిన వాలంటీర్లు వైఎస్సార్సీకి అనుకూలంగా పనిచేసి నేడు సస్పెండ్ అయి ఇంట్లో కూర్చురన్నారని అన్నారు.ఇవన్నీ ఎన్నికల కమిషన్ గమనించిందన్నారు.. అందుకే వాళ్లతోపెన్షన్ల పంపిణీ చేయించవద్దని ఈసీ ఆదేశాలిచ్చిందన్నారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు పెన్షన్ల పంపిణీలోప్రత్యామ్నా విధానాలు చూడాల్సిన బాధ్యత సిఎస్పై ఉందన్నారు. సచివాలయ సిబ్బందతో పెన్షన్లు పంపిణీ చేయించవ్వని అన్నారు.కార్యక్రమంలో మాజీ మంత్రులు దేవినేని ఉమా, కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎంపి కొనకళ్ల సత్యనారాయణ, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిలు వర్ల కుమార్రాజా, జూల కంటి బ్రహ్మారెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, బోడెప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, గల్లా మాధవి, టీడీపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, బుచ్చిరాం ప్రసాద్, నాదెండ్ల బ్రహ్మం, చిట్టాబత్తిన చిట్టిబాబు, కోడూరు అఖిల్, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**తేది: 02-04-24 మంగళవారం,**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం
**ఫాల్గుణమాసం, ఉత్తరాయనం,**
**శిశిరఋతువు, బహుళ పక్షం,**
అష్టమి రా. 08:10 పూర్వాషాఢ రా. 10:48
వ1. ఉ. 08:38 - 10:12
దు. రా. 11:25 – 12:14
రాహుకాలం. మ. 03:00 - 04:30
శుభసమయం - లేదు.

## వార్తాఫలం

**మేషం:**ఆకస్మిక ప్రయాణాలలో నూతన వ్యక్తుల పరిచయం. శిరో వేదన కలుగుతుంది.

**వృషభ:** సోదరుల నుంచి ధనలాభం పొందుతారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

**మిథునం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఇల్లు మారతారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**కర్కాటకం :** ఆర్థిక వ్యవహారాలు పరిరక్షించుకోవడం కష్టం అవుతుంది .

**సింహం:** ఇతరుల విషయాల్లో జోక్యం వద్దు. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**కన్య:** శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు. రాజకీయ పైరవీలు లాభిస్తాయి.

**తుల :** ముఖ్య వ్యవహారాలలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. కార్య జయం.

**వృశ్చికం:** కుటుంబం క్షేమం కోసం ఆలోచిస్తారు. వాహన అమ్మకం, కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** బంధువులను కలిసి, ఆనందంగా గడుపుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మకరం :** సోదరుల నుంచి ధనలాభం పొందుతారు. పొగడ్తలకు పొంగిపోవద్దు.

**కుంభం:**ఇంటా బయటా ఏర్పడిన సమస్యలు తొలగును. ఆర్థిక లావాదేవీలు అనుకూలం.

**మీనం :** ఇతరుల నుండి సహాయం అందుకుంటారు. ముఖ్య విషయాలు గ్రహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## ప్రభుత్వ పనితీరు "మేమంతా సిద్ధం" ప్రజా స్పందనే నిదర్శనం

### - "ఎక్స్"వేదికగా సిఎం జగన్ ట్వీట్

**విజయవాడ,ఏప్రిల్1, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పనితీరుకు "మేమంతా సిద్ధం" అని ఏపీ సీఎం జగన్ వేదికగా "ఎక్స్" వేదికగా ట్వీట్ చేసారు.సీఎం జగన్ "మేమంతా సిద్ధం" పేరిట బస్సు యాత్రను నిర్వహిస్తున్నారు.ఈ యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందనే లభిస్తోంది.ఎప్పటికప్పుడు తన బస్సు యాత్ర విశేషాలను సీఎం జగన్ తన "ఎక్స్"లో ట్వీట్ చేయడం ద్వారా ప్రజలకు తెలియచేస్తున్నారు. విద్యా,వైద్యం,మహిళా,ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ అగ్రవర్ణ పేదల సంక్షేమం కోసం మనం అమలు చేసిన పథకాలు ప్రయోజనాలు అందరికి అందుతున్నాయి,.వారు సంతోషంతో ఈ విషయం చెబుతుంటే మరింతగా వారికి సేవా కార్యక్రమాలందించలనే ఆకాంక్ష పెరుగుతుందన్నారు.సంతృప్త స్థాయిలో మనం పథకాలు అందరికి అందిస్తున్నామన్నారు.వారితో తాను మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగం ఇంటరాక్ట్ అవుతుంటే ఎంతో ఫీడ్ బ్యాక్ లభిస్తోందన్నారు.ప్రజలు తమ జరుగుతున్న మేలు చెబుతున్నారు.కావాల్సి నవి అడుగుతున్నారు.పేదరికాన్ని నిర్మూలించాలనే దిశలో మన పాలన సాగుతుంది.ప్రజలకు మెరుగైన రీతిలో ఈ ఎన్నికల సందర్భంలోను కొన్ని వాగ్దానాలను చేస్తామన్నారు.వాటన్నింటిని అమలు చేస్తామన్నారు.తాను పాదయాత్రలో ప్రజల కష్టాలను గమనించి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసానన్నారు. ప్రజల ద్వారా నేరుగా తెలుసుకున్న సమస్యలు,అవసరాలను అనుసరించే నవరత్నాలు అమలు చేస్తామన్నారు.విద్యా,వైద్యం,వ్యవసాయం.మహిళా,.మైనార్టీ సంక్షేమం వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేసామన్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలో రూ.25లక్షల వరకు ఉచిత వైద్యసేవల అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఇంటి ముంగిటకే పరిపాలనా వ్యవస్థ,.విద్యా,వైద్యం వంటి సదుపాయాలు తెచ్చామన్నారు.ఫస్ట్ తారీఖు వస్తే తెల్లవారు జాముననే లేపి అవ్వతాతలకు పెన్షన్లు అందించే దిశలో గ్రామ వాలంటీర్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చామన్నారు.ఈ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని దుష్టశక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు. పెన్షదారులందరికి పెన్షన్ అందుతుందన్నారు. అవినీతి రహితంగా పారదర్శకంగా అయిదేళ్ళగా సాగుతున్న మన పరిపాలనకు మెచ్చి, మన వెంటనే జనం ఉంటున్నారన్నారు.

## దేశవ్యాప్తంగా 'పింఛన్ దొంగ జగన్' రెండోస్థానంలో ట్రెండ్

**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశవ్యాప్తంగా 'పెన్షన్ దొంగ జగన్' హాష్‌ట్యాగ్ 2వ స్థానంలో ట్రెండ్ అవుతోంది.. వేల కోట్ల బిల్లులు సొంతవారికి చెల్లించుకుని, ఇంటి ఇంటికీ పెన్షన్ వెళ్లకుండా రాష్ట్రవ్యాప్తగా అవ్వా,తాతలను ఇబ్బంది పెట్టిన జగన్ కుట్ర బయటపడింది.. అంటూ నెటిజన్లు ట్వీట్లు చేస్తున్నారు. ఇపుడీ హాష్‌ట్యాగ్ విపరీతంగా వైరల్ అవుతోంది.

## వైఎస్సార్సీకి అనుకూలంగా మారినఇంటర్ విద్యాశాఖాధికారులు

### - ప్రభుత్వ జూ.,కళాశాలలో అడ్మిషన్లు పెంచాలనే నెపంతో ప్రభుత్వ ప్రచారం - నేటి నుంచి జూనియర్ లెక్చరర్లు చేపట్టబోయే 'ఇంటింటి కార్యక్రమం'ను వెంటనే నిలుపుదల చేయాలి - కేంద్ర ఎన్నికల సంఘానికి మాజీ ఎంపి 'కనకమేడల' లేఖ



**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారులు వైసిపికి అనుకూలంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నారంటూ పేర్కొంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి టిడిపి రాజ్యసభ మాజీ సభ్యుడు కనకమేడల రవీంద్ర సోమవారం లేఖరాశారు.టీచర్- పేరెంట్ సమావేశాలు, సర్టిఫికెట్ల పంపిణీ పేరుతో అధికార పార్టీకి అనుకూలంగా అధికారులు నిర్ణయాలు చేస్తునానరని తెలిపారు.. మార్చిలో పరీక్షలు పూర్తిచేసుకున్న టెన్త్ విద్యార్థుల కుటుంబాలను కలవాలంటూ జూనియర్ లెక్చర్లకు ఇంటర్మీడియల్ ఎడ్యుకేషన్ శాఖ అదేశాలు జారీ చేసిందన్నారు. ప్రభుత్వ జూనియర్‌కళాశాల్లో అడ్మిషన్లు పెంచాలనే నెపంతో ప్రభుత్వ ప్రచారం మొదలెట్టారన్నారు.. అమ్మఒడి, జగనన్న గోరుముద్ద లాంటి పథకల గురించి కుటుంబ సభ్యులకు చెప్పాలని ఆదేశించారన్నారు. ఇలాంటి రకమైన ప్రచారం గతంలోఎన్నడూ, ఎవరూ చేయలేదని పేర్కొన్నారు.. 6.3 లక్షల మంది విద్యార్థుల కుటుంబాలను ప్రభావితం చేయాలనేది అధికారపార్టీ లక్ష్యంగా కన్పిస్తోందని లేఖలో పేర్కొన్నారు. రాజకీయ స్వలాభం కోసం ప్రభుత్వం సేవలు వాడుకుంటున్నారని అన్నారు. ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులతో ఇలాంటి పనులు చేయించటం తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. ఏప్రిల్2 నుంచి మే13 వరకు జూనియర్ లెక్చరర్లు చేపట్టబోయే ఇంటింటి కార్యక్రమాన్ని వెంటనే నిలుపుదల చేయాలని కోరారు.. రాజకీయ ప్రేరేపితమైన ఇలాంటి కార్యక్రమాల రూపకల్పనకు కారకులైన విద్యాశాఖాధి కారులపై తగిన చర్యలు తీసుకోవాలని కనకమేడల విజ్ఞప్తి చేశారు.

## తెలుగురాష్ట్రాల నుంచి వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో తెలుగు రాష్ట్రాలతోపాటు దక్షిణాది నుంచి తూర్పు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం పలు ప్రత్యేక రైలు సర్వీసులను జూన్ ఆఖరు వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**విశాఖ-తిరుపతి-విశాఖ ప్రత్యేక రైళ్లు :** విశాఖపట్నం నుంచి తిరుపతి వె ళ్లే నెంబర్ 08583 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 01 నుంచి జూన్ 24 వరకు ప్రతి సోమవారం సాయంత్రం 7:00 గంటలకు బయల్దేరి మంగళవారం ఉదయం 9:15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08584 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 02 నుంచి జూన్ 25 వరకు ప్రతి మంగళవారం రాత్రి 09:55 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 10:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు మార్గమధ్యంలో దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి.

**విశాఖ-సికింద్రాబాద్-విశాఖ ప్రత్యేక రైళ్లు :** విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 08579 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 03 నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారం సాయంత్రం 7:00 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి, గురువారం ఉదయం 9:05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08580 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 04 ను ంచి జూన్ 27 వరకు ప్రతి గురువారం సాయంత్రం 7:40 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి శుక్రవారం ఉదయం 9:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్; కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో నిలుస్తాయి.

**విశాఖ-కర్నూలు-విశాఖ ప్రత్యేక రైళ్లు :** విశాఖపట్నం నుంచి కర్నూలు సిటీ వెళ్లే న ఎంబర్ 08585 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 02 నుంచి జూన్ 25 వరకు ప్రతి మంగళవారం సాయంత్రం 5:35 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి, బుధవారం మధ్యాహ్నం 1:25 గంటలకు కర్నూలు సిటీ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు సిటీ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08586 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 03 నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 3:30 గంటలకు కర్నూలు సిటీ నుంచి బయల్దేరి, గురవుఆరం ఉదయం 9:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి,మిర్యాలగూడ, నల్గొండ, మల్కాజిగిరి, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తిరోడ్, గద్వాల స్టేషన్లలో నిలుస్తాయి.

**విశాఖ-బెంగుళూరు-విశాఖ ప్రత్యేక రైళ్లు :** విశాఖపట్నం నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 08543 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 07 నుంచి జూన్ 30 వరకు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3:55 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో బెంగుళూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08544 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 08 నుంచి జులై 01 వరకు ప్రతి సోమవారం మ ధ్యాహ్నం 3:50 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి మంగళవారం మధ్యాహ్నం 1:30 గంటలకు విశాఖ పట్నం చేరుకుంటుంది. ఈ రైలు మార్గమధ్యంలో దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్, కుప్పం, బంగారుపేట, కృష్ణరాజపురం, స్టేషన్లలో నిలుస్తాయి.

## సేవచేయాలంటే మంచి మనసు కూడా ఉండాలి: లోకేష్ 'సెల్ఫీ' స్పందన



**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాసేవ చేయాలంటే అధికారం ఒక్కటే సరిపోదని, పదిమందికి సాయపడాలన్న మనసుకూడా ఉండాలని లోకేష్ పేర్కొన్నారు. తాడేపల్లికి చెందిన ఈ దివ్యాంగ సోదరుడి పేరు కోడె కోటేశ్వరరావు, సొంతకాళ్లపై నిలబడి కుటుంబాన్ని పోషించుకుంటాననంటే,, కొద్ది నెలల క్రితం తోపుడుబడి ఇచ్చాను.. ఇలాంటి వేలాది మందికి గత అయిదేళ్లుగా నేను చేయూతనిచ్చానని లోకేష్‌తెలిపారు.. మహిళల స్వయం ఉపాధి శిక్షణతోపాటు కుట్టుమిషన్లు ఇచ్చా.. తాగునీటికి ఇబ్బంది పడుతున్నామంటే ట్యాంకర్లు ఏర్పాటుచేశా... 29 సంక్షేమ కార్యక్రమాలను అయిదేళ్లుగా సొంత నిదులతో అమలు చేస్తున్నానంటూ ఆయన పేర్కొన్నారు. పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే, నేనుచేసిన పనుల్లో పదోవంతైనా సాయం చేశారా? అని ప్రశ్నించారు. మీరుచేసింది ఏంటంటే. సిఎం ఇంటివద్ద ఇరుకుగా ఉందని పేదల ఇళ్లు కూల్చేశారు.. ఇప్పటం, ఆత్మకూరులో రోడ్డు విస్తరణ పేరతో బుల్డోజర్లను పంపి పేదల బతులకులను రోడ్డు పాల్జేశారన్నారు. సేవచేయడమంటే కోర్టుల్లో కేసులు వేసి అభివృద్ధిని అడ్డుకోవటం , పైసాపైసా కూడబెడిట్ట కట్టుకున్న పేదల గూళ్లు కూల్చివేయటం కాదు కరకట్ట కమల్‌హాసన్.. అంటూ నారా లోకేష్ సెల్ఫీ ఛాలెంజ్ చేశారు.



## రెండో ఘాట్‌లో పిట్టగోడనెక్కిన ఆర్టీసి బస్సు - తప్పిన ప్రమాదం

**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నుండి తిరుమలకు ప్రయాణీకులతో వస్తున్న అలిపిరి డిపో ఆర్టీసి బస్సు ఘాట్‌లో అదుపుతప్పి పక్కనే ఉన్న రైలింగ్ పిట్టగోడపైకెక్కింది. ఆర్టీసి బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సు బ్రేకులు వేసి నియంత్రించడంతో పెను ప్రమాదం తప్పింది. కొంచెం ముందుకు వెళ్ళివున్నా 40అడుగుల లోయలోకి దూసుకెళ్ళేది. అలిపిరి డిపో ఆర్టీసి బస్సు సోమవారం మధ్యాహ్నం తిరుమలకు వస్తుండగా వినాయకుని గుడి దాటిన తరువాత ఘాట్‌రోడ్డుపై ఏదో వాహనం ఇంజిన్ ఆయిల్ లీకైంది. బస్సు కొంత వేగంతో వస్తుండటంతో ఆయిల్‌పై చక్రాలు అదుపుతప్పింది. వెంటనే పరిస్థితిని గమనించిన బస్సు డ్రైవర్ బస్సును పక్కకు మళ్ళించి పిట్టగోడ రైలింగ్ ను ,చెట్టును ఢీ కొని ఆగిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి చిన్నపాటి గాయాలు కూడా కాలేదు. ఇటీవల టిటిడి ఇంజనీరింగ్ అధికారులు ఘాట్‌రోడ్లపై రక్షణగోడలను ఎత్తు పెంచడం, మరింత పటిష్టంగా నిర్మించడంతో ఆర్టీసి బస్సు ప్రమాదంనుండి బయటపడేందుకు దోహద పడింది. ఈ విషయంపై అలిపిరి డిపో మేనేజర్ హరిబాబు కూడా సమాచారం తెలుసుకుని డ్రైవర్ సమయస్ఫూర్తిని అభినం దించారు. అంతగేగాక దేవదేవుడు శ్రీవారే తమను కాపాడాడంటూ భక్తులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## విభూదీశుని అలంకరణలో మృత్యుంజయస్వామి

### - పరవశించిన భక్తజనం

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిటలాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయుస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి షోడ షాభి షేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు.

భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఏర్పాట్లను ఆలయ ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు,డెప్యూటీ ఇఓ ఏకాంబరం, ఎసి మల్లికార్జున్ ప్రసాద్,ఎఇఒలు ధనపాల్ తదితరులు పర్యవేక్షించారు.



విభూదీశుని అలంకరణలో మృత్యుంజయస్వామివారు దర్శనం

## నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పలు రైళ్ల రద్దు

### - మరికొన్ని పాక్షికరద్దు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 01 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ ఉందానగర్- ద్రోణాచలం సెక్షన్‌లో జరుగుతున్న రైలు మార్గం పనుల కారణంగా సికింద్రాబాద్-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో తిరిగే పలు రైళ్లను ఏప్రిల్ మాసంలో నెల రో జులపాటు రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మహబూబ్ నగర్-మాన్యంకొండ-దేవరకద్ర స్టేషన్ల మధ్య రైలు మార్గం పునర్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టినందున గుంతకల్లు నుంచి భోధన్ వె ళ్లే నెంబర్ 07671 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను సోమవారం నుంచి ఈనెల 30 వరకు రద్దు చేయడంతోపాటు, బోధన్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07275, కాచిగూడ ను ంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07670 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నేటి ( ఈ నెల 02) నుంచి మే 01 వరకు రద్దు చేశారు. అలాగే కఆచిగూడ-రాయచూరు-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07477/78 ప్రత్యేకరైలు సర్వీసులను ఈ నెల 02, 04, 06, 07, 09, 11, 13, 14, 16, 18, 20, 21, 23, 25, 27, 28, 30 తేదీల్లో జడ్చర్ల-రాయచూరు-జడ్చర్లల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# తిరుమల సమాచారం

## 17న శ్రీరామనవమి ఆస్థానం -18న పట్టాభిషేకం



**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణగ్రంథాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈనెల 17వతేదీ బుధవారం శ్రీవారిఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 18న శ్రీరామ పట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహించనున్నారు. 17వతేదీ బుధవారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరిపిస్తారు. ఇందులో పాలు,పెరుగు,తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 7గంటల నుంచి 9వరకు హనుమంతవాహనసేవ తిరుమలలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత అదేరోజు రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారు వాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా సాయంత్రం ఆలయంలో జరిగే సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది. 18వతేదీ గురువారం రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారు వాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు.

## కలియుగంలో భగవన్నామస్మరణతోనే ముక్తిదాయకం

### - అహోబిలం పీఠాధిపతి రంగనాథయతీంద్ర



**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగంలో ప్రజలు భగవంతుని నామస్మరణతోనే మోక్షం లభిస్తుందని అహోబిలం పీఠాధిపతి రంగనాథ యతీంద్ర దేశికన్ అనుగ్రహించారు, లోకక్షేమం కోసం దివ్యక్షేత్రం తిరుమలలో నిత్యం అనేక రకాల పారాయణం జరిపించడం శుభకరమన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిని మరింతగా ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేలా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి చేపడుతున్న కార్యక్రమాలు మంచివన్నారు. సామాన్యభక్తుల కోసం తిరు మల ఆలయంలో కల్పిస్తున్న దర్శనాలు అభినందనీయమన్నారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో పీఠాధిపతి రగంనాథయతీంద్ర దేశికన్ తన శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. మహద్వారం వద్ద స్వామికి టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఇస్తికపాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల ధ్వజస్తంభం మొక్కిన మహాదేశికన్‌స్వామి ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం,అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఇష్టదైవం వెంకన్నకు పరదాలు

### - నేడు వినియోగించేందుకు సమర్పించిన మణి



**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగానే ఆయన వృత్తిరీత్యా టైలర్.అంతకంటే ఆయన కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రియభక్తుడు. ఆయన తిరుపతికి చెందిన పరదాల మణి. ప్రతి ఏటా స్వామివారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగిన రోజు ఆలయంలోపల పలు ద్వారాలు, స్వామివారి రాములవారిమేడ, కులశేఖరపడి గడపలకు పరదాలు అలంకరించేందుకు ఈయన పరదాలు సమర్పిస్తారు. ఆలయం శుద్ధిచేసిన తరువాత అప్పటి వరకు వినియోగించిన పరదాలు తొలగించి మణి ఇచ్చిన నూతన పరదాలను అలంకరిస్తారు. ఇలా ఏటా నాలుగుదఫాలుగా స్వామివారిసేవలో మణి తరిస్తారు. మంగళవారం (నేడు)జరిగే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సేవకు ముందు సోమవారం ఈ పరదాలను తిరుమలకు తీసుకువచ్చి ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపుగా వెళ్ళి ఆలయ అధికారులకు అందజేశారు. ఈ జన్మకు స్వామివారి సేవలో తరించే భాగ్యం కలగడం ఆనందంగా ఉందన్నారు.

## దేవస్థానానికి మఠం తరపునే ఆభరణాలు తయారు -గుప్తనిధుల కోసం తవ్వకాలు జరగలేదు

### -అహోబిలం పీఠాధిపతి రంగనాథ మహాదేశికన్

**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్య క్షేత్రం అహోబిలం దేవస్థానంలో స్వామివారికి మఠం తరపునే ఆభరణాలు తయారుచ ేయించామని, దేవస్థానం ఎలాంటి ఆర్థిక సాయాన్ని మఠం పొందదని అహోబిలం పీఠాధిపతి రంగనాథ యతీంత్ర మహాదేశికన్ స్పష్టం చేశారు. దేవస్థానంలో గుప్తనిధుల కోసం ఎప్పుడూ ఎలాంటి తవ్వకాలు జరగలేదని ఆయన తేల్చేశారు. టిటిడి మాజీ ఆలయ ప్రధాన అర్చకులు రమణదీక్షితులు ఇలాంటి ఆరోపణలు ఎందుకు చేశారనేది తెలియదని అసహనం చెందారు. దేవస్థానంకు మఠం తరపున ఆభరణాలు చేయించడం పరిపాటన్నారు. గత ఐదు సంవత్సరాలలో అహోబిలానికి టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఎప్పుడూ రాలేదని తెలిపారు.అహోబిల మఠంపై రమణదీక్షి తులు చేసిన ఆరోపణలను రంగనాథ మహాదేశికన్ ఖండించారు. తన శిష్యులతో కలసి సోమవారం తిరుమలకు వచ్చిన స్వామి ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు.

IN THE COURT OF HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
O.S. No. 5705 OF 2023
BETWEEN :
M/s. ICICI Bank Ltd. ....Plaintiff
Versus
Mr. Badugu Srinivas ...Defendant
TO,
Mr. Badugu Srinivas, S/o. Badugu Ramulu, Aged : 45 Years, Occ: Senior Executive, R/o. H.No. 10-80/7, Ambedkar Colony, Patancheruvu, Near Nalla Pochamma Temple, Hyderabad, Telangana- 502 319
And also at
5-129, SC Colony, Veeravaram Kadiiam, East Godavari, Andhra Pradesh- 533 126
And also at
Aurobindo Pharma Ltd. Borapatla Village, Hatnoor Mandal, Medak, Telangana- 502 296.
(M) 8008550883
Email: 125 srinivasb@gmail.com ...Defendant
Whereas the Plaintiff herein has instituted the suit O. S. No. 5705 of 2023 against you for recovery of an amount of Rs. 3,95,409.57/- along with interest. Take notice that the above suit is posted to 22.04.2024 for your appearance on which day you are required to be present before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court, Hyderabad, at 10.30 A.M. either personally or through a counsel duly instructed, in case you fail to appear before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court, Hyderabad, on 22.04.2024 at 10.30 A.M. the suit will be heard and determined in your absence.
(BY THE ORDER OF THE COURT)
B. Ravindra Reddy, Advocate,
Off : Flat No. 204, 3rd Floor, H. No.2-2-14/2, Praveen Residency, D.D Colony, Near OU Campus, Hyderabad-500 007.

వార్త

పొరపాట్లు చేయకుండా ఉండటానికి ఏకైక మార్గం అనుభవం సంపాదించడం.

-ఎమ్.షాగిన్యాన్

# ప్రకృతితో పరాచకాలొద్దు

తమలపాకుతో నువ్వట్లంటే, తలుపు చెక్కతో నేన్నిట్లంటా అన్నట్లుగా వ్యవహరిస్తున్నది మానవాళితో ప్రకృతి. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా వాతావరణంలో ఊహించని మార్పులు వస్తున్నాయి. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టి అన్నట్టుగా ప్రకృతి మానవునిపై పగబట్టి వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. వాతావరణంలో వస్తున్న మార్పులతో అటువ్యవసాయ రంగమే కాదు ఇటు సామాన్యుల జీవితాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఒకపక్క గుక్కెడు మంచినీటి కోసం అల్లాడుతుంటే మరొకపక్క అకాల వర్షాలు, వడగండ్లతో ప్రకృతి కొన్ని ప్రాంతాల్లో విరుచుకుపడుతున్నది. ఫలితంగా నోటికొచ్చిన పంట నీటిపాలైపోతున్నది. ఈసారి తెలుగు రాష్ట్రాలకు వడగాల్పుల ముప్పు ఉన్నదని వాతావరణ శాఖ తాజాగా హెచ్చరికలు జారీ చేసింది. ఉత్తర తెలంగాణ జిల్లాలతోపాటు ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు జారీ చేయడంతోపాటు మరో పదహారు జిల్లాలకు పసుపురంగు హెచ్చరికలు విడుదల చేసింది. మార్చి చివరివారం నాటికే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కొన్ని ప్రాంతాల్లో నలభైమూడు డిగ్రీల సెలియస్‌కు చేరుకున్నది. ఏప్రిల్, మే నెలల్లో ఉష్ణోగ్రతలు ఏస్థాయికి పోతాయోనని ఆందోళన వ్యక్తమవుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిస్థితులు ఇందుకు భిన్నంగా లేవు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో వడగాల్పులు వీస్తున్నాయి. వాతావరణంలో వస్తున్న మార్పులతో ఈ పరిస్థితులు ఏర్పడుతున్నట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు స్పష్టం చేస్తున్నారు. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది,నిందించాల్సింది. మానవుడి పర్యావరణ విధ్వంసం చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణం అవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతున్నదని ఎందరో పర్యావరణ శాస్త్రజ్ఞులు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేకుండాపోయాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి కొన్ని చేటు చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు మొదలుపెడితే కొండను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాలు సాగు భూములను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్నిమార్గాల్లో నిత్యం అన్వేషణ జరుగుతున్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో పదేళ్లలో ఇండియాజనాభా నూటనలభైఐదు కోట్లకు చేరుకుంటుందని, అందుకు తగినట్లుగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి పెరుగుతున్నదని ప్రధానంగా అటవీ సంపద తరిగిపోతున్నదని స్పష్టం చేసింది. భారత్‌లో రోజుకూ 330 ఎకరాలకుపైగా అటవీభూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించలేకపోతున్నారు. రోజురోజుకూ ఆ వినియోగం పెరిగిపోతున్నది. అందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. పెట్రోల్, డీజిల్ లాంటి వాడకం గూర్చి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్న పొగ అన్నీ కలిపి వాయుకాలుష్యాన్ని విపరీతంగా పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత క్రమేపీ పెరుగుతున్నది. ఇదేపరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీరప్రాంతాలు, దీవులతో సహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఏనాటినుంచో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతికగా ప్రకృతి కూడా తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం కారణంగానే సకాలంలో వర్షాలు కురియకపోవడం, అకాలవర్షాలు ఒకే ప్రాంతంలో కుంభవృష్టివి లాంటివి పెరిగిపోతున్నాయి. అంతేకాదు వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు లాంటి ఉపద్రవాలు మానవాళిపై దాడి చేయడం పెరిగిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా 380పైగా యేటా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాదిమంది ఉపద్రవాలతో ప్రాణాలు వదులుతుంటే మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే పాలకులు తీసుకుంటున్న ముందుజాగ్రత్తల వల్ల ఇటీవల కాలంలో ప్రాణ, ఆస్తి నష్టాలను కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కాని పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా విజృంభిస్తున్న ప్రకృతికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషిచేయాల్సిన అవసరంఉంది. ప్రజల్లో కూడా అవగాహన పెంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భవిష్యత్‌లో భారీ మూల్యం చెల్లించక తప్పదు.



మనిషి పరిపూర్ణత అతని ఆస్తులలో ఉండదు. అతని స్వభావంలో ఉంటుంది.

మహాత్మాగాంధీ



బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు. బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.

జార్జి ఎలియట్

# ప్రజావాక్కు



## విస్తరిస్తున్న యుద్ధమేఘాలు

ఇప్పటికే ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధం గాజా దాటి రఫాను చేరడం ప్రమాదకరం. అంతేకాదు రఫామీదుగా సరఫరా అయ్యే రొట్టెముక్కలు కూడా ఇప్పుడు అక్కడి జనానికి అందకుండాపోయాయి. బహుశాపరిస్థితిఇలాగే కొనసాగితే ప్రపంచంలోని అతిపెద్ద ఆకలి చావులకి నిలయంగా ఇవాళరఫా, గాజానిలవబోతున్నాయి. అయితే ప్రపంచానికి స్వేచ్ఛ సామర్థ్యం నేర్పిన ఫ్రెంచ్ కానీ, మనదేశానికి ప్రాథమిక హక్కులను అందించినఅమెరికా కానీ ఇవాళ నిలబడి చోద్యం చూస్తున్నాయి. బహుశా ఈ దశాబ్దపు అత్యంత అమానవీయ సన్నివేశంగా నిలువబోతున్నది. ఆధిపత్యం రాజ్యమేలుతున్న ఈ సందర్భంలో మనుషుల ప్రాణాలకు వారి జీవించే హక్కుకు ఇంత అభివృద్ధి చెందిన దేశాలు తమఆర్థికవ్యవస్థలనుట్రిలియన్లకోణంలోనే చూస్తున్నాయి.

-భారత అవినాష్, జనగామ

## శుభ్రమైన తాగునీరు అందించాలి

మంచినీరు జీవకోటి జీవించుట కోసం అత్యంత ప్రధానమైనది. తిండి లేకున్నా దోసెడు నీళ్లు తాగి బతకవచ్చు అనే నానుడి కూడా ఉన్నది. బయటి నుండి వచ్చిన ప్రతి వారికి మంచినీళ్లు ఉచితంగా అందించడం ఒక బాధ్యత, సాంప్రదాయం కూడా. కానీ ఇటీవల కాలంలో హోటళ్లలో శుభ్రమైన నీరు పేరుతో మినరల్ వాటర్‌సీసాలను అదనంగా ఖరీదుకు అందిస్తున్నారు. చాలావరకు హోటళ్లలో మినరల్ వాటర్ అడగకముందే టేబుళ్లపై పెడుతున్నారు. మామూలు నీరును అందించడం లేదు. వసతి కోసం వచ్చే వారికి అదనపు ఖరీదుతో మినరల్ వాటర్ సరఫరా చేస్తున్నారు.

-దండంరాజు రాంచందర్‌రావు,హైదరాబాద్

## తూకాలలో మోసాలు ఆగేదెలా?

రాష్ట్రవ్యాప్తంగా వివిధజిల్లాల్లోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీ మోసాలు జరుగుతున్నాయి. దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలో కూరగాయలు కొన్నాఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారు పెట్టే తూకంబాట్లుకిలో ఉండడం లేదు. ఇకనైనా తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి నిఘావేసి పట్టుకుని కేసులు నమోదు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ఆహార నాణ్యతా తనిఖీలు

నేషనల్ క్రైమ్స్ బ్యూరో ఇటీవల 19 నగరాల్లో ఆహార నాణ్యతపై తనిఖీలు చేసి ఇచ్చిన నివేదికలతో హైదరాబాద్ దేశంలోనే 246 కేసులతో అగ్రస్థానంలో నిలిచిందని, ఇది దేశవ్యాప్త కేసుల్లో 84శాతమని బ్యూరో గణాంకాలతో సహా ప్రకటించడం ఆరోగ్యరంగ నిపుణులను ఆందోళనపరుస్తోంది. అత్యధిక జన సాంద్రత, వేలాది హోటళ్లున్న హైదరాబాద్ ఆహార కల్తీని నిరోధించే అధికారులు కేవలం 30 మంది మాత్రమే ఉన్నారంటే నియంత్రణ పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కల్తీ ఆహారపదార్థాలు మార్కెట్‌లో రాజ్యమేలుతున్నాయి. తయారీదారులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. ఆయా ఆహార పదార్థాలపై తయారీ తేదీ, ముగింపు తేదీని ముద్రించకుండానే విక్రయిస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## దేశంలో తగ్గని పేదరికం

నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి వ్యక్తిగత ప్రతిష్ట కోసం పాకులాడారు. ఆర్భాటపు ప్రచారానికి ప్రాధాన్యత నిచ్చారు. కార్పొరేట్ శక్తులకు దాసోహమంటూ వారి కోసమే పని చేశారు. వారు తమ సంపదను పెంచుకోవడానికి సాయపడ్డారు. పేదలను నిర్లక్ష్యం చేశారు. తన పదేళ్ల పాలనలో వారిని ఎన్నో విధాలుగా ఇబ్బంది పెట్టారు. పేదరికాన్ని నిర్మూలించడంలో పూర్తిగా విఫలమయ్యారు. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల తరువాత ఏర్పడబోయేప్రభుత్వం ఇలా ఉండకూడదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఓటు వేయడం మన హక్కు

పద్దెనిమిది సంవత్సరాల వయస్సు దాటిన వారు సార్వత్రిక ఎన్నికలకోసం ఓటరుగా నమోదు చేసుకోవాలి. యువతీయువకులు తమ సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ఓటు ప్రాధాన్యత గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. అర్హత ఉన్న సభ్యులను ఓటర్లుగా నమోదు చేయించుకోవాలి. గత ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలిస్తే హైదరాబాద్ వంటి పెద్ద పెద్ద నగరాలలో ఓటింగ్‌శాతం 40శాతం దాటట్లేదు. ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదకరం. ఈసారిఎన్నికల్లో 90శాతం పైగా ఓటింగ్ జరగాలి. ఈ దేశంలో మనం కోరుకుంటున్న ఉచిత విద్య, వైద్యం, సమాన ఉపాధి అవకాశాలు వంటి మార్పులు మన ఓటుతోనే సాధ్యం.

-అరుణ్‌కుమార్, నాగర్ కర్నూల్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఆహార వృధాను అరికట్టలేమా?

**ఐక్యరాజ్యసమితి తాజాగా ఆహార వృధా సూచిక నివేదిక 2024 విడుదల చేసింది దీని ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఒకవైపు కోట్లాదిమంది తిండి లేక క్షుద్బాధను అనుభవి స్తుంటే మరోవైపు టన్నుల కొద్దీ ఆహారం వృధా అవుతోందని తాజా నివేదిక స్పష్టంచేసింది. ఈపరిస్థితి అధిగమించడానికి ప్రపంచవ్యాప్తంగా రీటైల్ వినియోగదారులు స్థాయిల్లో తలసరి ఆహార వృధాకు అడ్డుకట్టువేసి 2030 నాటికి పరిమాణాన్ని సగానికిసగం తగ్గించాలన్నది సమితి సుస్థిరాభివృద్ధి కీలకమైనది. ఈ లక్ష్యసాధనలో భారత్‌కు ఇక ఆరు సం॥ల సమయం మిగిలి ఉంది. చట్టాలు ఆశయాలు ప్రకటిస్తే సరిపోదు. క్షేత్రస్థాయి పౌరసమాజంతో సమన్వయం చేసుకొని ముందుకుసాగితేనే ఆహార వృధాను అరికట్టగలుగుతాం.**



రుద్రరాజు

అన్నమో రామచంద్రా ..అంటూ కోట్ల మంది అన్నార్తుల ఆకలి కేకలు ఒక వైపు, ఆహారపు వృధాలు వేరొకవైపు మనకు సర్వత్రా కనిపించే పరిస్థితి. ఆహారం విలువ కొంతమందికే తెలుసు. ఎందుకంటే ఆహారం తినేవారికన్నా దానిని పండించే వారికే దాని విలువ ఎక్కువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్కక్షణం చాలు, కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. దీనినిదృష్టిలో ఉంచుకుని పెద్దలు అన్నం పరబ్రహ్మ స్వరూపం దానిని వృధా చేయకూడదు అని అంటారు. ఈ విషయం తెలిసినప్పటికీ కూడా చాలా మంది దానిని వృధా చేస్తున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక ఉత్పత్తి విధానాల ద్వారా ఆహారఉత్పత్తి మెరుగైనప్పటికీ ఆకలి మరణాలకు మరొక ప్రధాన కారణం ఆహారపు వృధాగా చెప్పవచ్చు. ప్రపంచంలో ఒకవైపు కొందరు ఆకలితో అలమటిస్తుంటే, మరొకవైపు కొందరు నిర్లక్ష్యంగా ఆహార పదార్థాలను వృధా చేస్తున్నారు. ఈ వృధా అనేది భారీ స్థాయిలో నెలకొంది. ప్రపంచవ్యాప్తంగా ఈ ఆహార వృధాల పరిమాణం చూస్తే ప్రతి ఏటా 931 మిలియన్ టన్నులు కాగా, ఇందులో 569మిలియన్ టన్నుల గృహ వ్యర్థాలు(61శాతం), 244మిలియన్ టన్నులు ఆహార సేవల వ్యర్థాలు (26శాతం), 118 మిలియన్ టన్నుల రిటేల్ ఆహార వ్యర్థాలు(13శాతం) ఉన్నాయని విశ్లేషించారు. ప్రపంచ దేశాల వార్షిక తలసరి వ్యర్థాలు 121కేజీలు ఉండగా, అందులో 74 కేజీలు గృహవ్యర్థాలు, 32కేజీలు ఆహార సేవల్లో వ్యర్థాలు, రిటేల్‌లో 15కేజీల ఆహారం వ్యర్థమవుతున్నది. 68.7 మిలియన్ టన్నుల ఆహారాన్ని వ్యర్థపదార్థంగా ఇంట్లోంచి చెత్తకుప్పలో వేస్తున్నాయని ఐక్యరాజ్యసమితి ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్‌'ఆహార వ్యర్థాల సూచిక-2021(ఫుడ్ వేస్ట్ ఇండెక్స్ రిపోర్ట్-2021)' నివేదిక బహిర్గతపరిచింది. అంతేకాదు సంపన్న దేశాలతో పాటు నిరుపేద దేశాల్లో సైతం ఆహార వృధా దాదాపు ఒకే స్థాయిలో జరుగుతోందని ఆహార వ్యవసాయ సంస్థ(ఎఫ్ఏఓ)చెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే యేటా దాదాపు 130 కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతోంది. జనాభా వినియోగించే ఆహార పరిమాణంలో ఇది దాదాపు మూడోవంతు వృధా అవుతున్న ఆహారం విలువ సుమారు 2.6లక్షల కోట్ల డాలర్లు. ఎఫ్ఏఓ లెక్కల ప్రకారం సంపన్న దేశాల్లో సగటున యేటా 67కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతుంటే, పేద దేశాల్లో సగటున 63 కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతోంది. మనదేశంలో పెరుగుతున్న జనాభాతోపాటు ఆహారంఉత్పత్తి కూడా అనూహ్యంగా పెరిగింది. అయితే మనదేశంలో ఉత్పత్తి అయ్యే ఆహారంలో 40 శాతం వృధా మట్టిపాలవుతోందని, దాని విలువ ఏడాదికి దాదాపు లక్షకోట్ల రూపాయలని ఐరాస ఆహారవ్యవసాయసంస్థ లోగడే లెక్కగట్టింది. ఆహార ధాన్యాలను భవిష్యత్ అవసరాల కోసం నిల్వచేసుకునేందుకుతగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల చాలాదేశాల్లో దాదాపు 40 శాతం మేరకు తిండి గింజలు వినియోగానికి పనికిరాకుండా నాశనమైపోతున్నాయి. ఈ పరిస్థితి ఆకలి సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. పంటకోతల ఆధునికపరికరాలుఅందు



బాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల భారీ స్థాయి ఆహార నష్టం వాటిల్లుతోంది. ప్రత్యేకించి మన దేశంలో వివాహాలు, సామాజిక వేడుకలు వంటి సందర్భాలలో వృధా కాబట్టేఆహార పదార్థాలు పరిమాణాలు మనం చూస్తునే ఉన్నాం. ఆహార పదార్థాల వృధాను సమర్థంగా అరికట్టగలిగితే ఆకలి సమస్యను చాలావరకు అరికట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఆహారవృధాలను అరికడితే ఆహార ఉత్పత్తిని చేపట్టినట్టే. ఆహారవృధా కారణంగా పర్యావరణంపై చాలా ప్రతికూల ప్రభావం పడుతోంది. వృధా అవుతున్న ఆహార పదార్థాల కారణంగా ఏటా330 టన్నుల కార్బన్ డయాక్సైడ్ పర్యావరణంలో కలుస్తుంది. వృధాగా పారవేసిన ఆహార పదార్థాలు కుళ్లిపోయే దశలో విడుదలయ్యే మీథేన్ వాయువు కూడా పర్యావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. కేవలం బొగ్గు, చమురు ఇంధనాల వల్ల మాత్రమే కాదు. ఆహార వృధా కారణంగా కూడా భూతాపం అంతకంతకు పెరిగి పర్యావరణానికి తీవ్రహాని కలిగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వెలువడుతున్న కర్బన ఉద్గారాల్లో 8-10 శాతానికి వృధా అవుతున్న ఆహారమే కారణం. రెండేళ్ల క్రితం ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం వెలువరించిన నివేదిక ప్రకారం ప్రపంచ ఆహార సరఫరాలో పంటకోత తరువాత చిల్లర విపణికి చేరేలోగా 14శాతం వృధా అవుతోంది. ఆ తరువాత దాన్ని వినియోగించేలోగా మరో 17శాతాన్ని నష్టపోవాల్సివస్తోందని అంచనా. భారత్లో యేటా 6.88కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతోంది. ప్రపంచ ఆహారవృధాలో భారత్‌వాటా ఏడు శాతం. చైనాలో ఒక్కో ఇంటి నుంచి సగటున ఏటాదికి 64కిలోల ఆహారాన్ని బయట పారబోస్తున్నారు. మరోవంక అమెరికన్లు సగటున 59 కిలోలు, భారతీయులు 50కిలోల ఆహార వృధా చేస్తున్నా. అవసరానికి మించి కొనుగోలు చేయడం, శీతలీకరణ సదుపాయలు లేకపోవడం మనదేశంలో ఆహార వృధాకు కారణం చెప్పవచ్చు. 2018లో విడుదలైన ఓ నివేదిక ప్రకారం భారత్లో వృధా అవుతున్న ఆహారం-యూకేలోని ప్రజలు వినియోగించే మొత్తం ఆహారానికి సమానం! మరో అంచనా ప్రకారం-దేశంలో సుమారు 10 శాతం నుంచి 20 శాతం వరకూ ఆహారం వివాహాది శుభకార్యాల్లోనే వృధా అవుతోంది. భారత్లో పంట కోత తరువాత అత్యధికంగా పండ్లు 6-15 శాతం, కూరగాయలు 5-12శాతం వృధా అవుతున్నాయి. మత్స్య రంగంలో వృధా తొమ్మిది శాతం ఉంది. ఈ మేరకు ఆహార శుద్ధి పరిశ్రమ మంత్రిత్వశాఖ అధ్యయనం వెల్లడించింది. 2021లో వెలువడిన నివేదిక ప్రకారం ..2019లో ప్రపచం వ్యాప్తంగా ఉత్పత్తి అయిన ఆహారంలో 17శాతం వృధా అయినట్టు అంచనా వేశారు. ఇది 93.1 కోట్ల టన్నులకు సమానం కాగా ప్రతి వ్యక్తి ఏడాదికి దాదాపు 79 కిలోల ఆహారాన్ని వృధా చేస్తున్నట్టుగా పరిశోధకులు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా ఇది రోజులకు కనీసంవందకోట్ల భోజనాలవృధాకు సమానంగా పేర్కొన్నారు. ఈ వృధాలో ఎక్కువగా అంటే 60 శాతం గృహాల నుంచే ఉంటోంది. ఆహార సర్వీసులు లేదా రెస్టారెంట్లనుంచి వృధా దాదాపు 28శాతం ఉండగా రిటైలర్ల వృధా దాదాపు 12శాతంగా ఉంది. ప్రపచంవ్యాప్తంగా 78.3 కోట్లమంది తీవ్రమైన క్షుద్బాధను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆహార వృధా పెరిగిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం అవుతోంది. ఐక్యరాజ్యసమితి తాజాగా ఆహార వృధా సూచిక నివేదిక 2024 విడుదల చేసింది దీని ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఒక వైపు కోట్లాదిమంది తిండి లేక క్షుద్బాధను అనుభవిస్తుంటే మరోవైపు టన్నుల కొద్దీ ఆహారం వృధా అవుతోందని తాజా నివేదిక స్పష్టంచేసింది. ఈపరిస్థితి అధిగ మించడానికి ప్రపంచవ్యాప్తంగా రీటైల్ వినియోగదారులు స్థాయిల్లో తలసరి ఆహార వృధాకు అడ్డుకట్టువేసి 2030 నాటికి పరిమాణాన్ని సగానికిసగం తగ్గించాలన్నది సమితి సుస్థిరాభివృద్ధి కీలకమైనది. ఈ లక్ష్యసాధనలో భారత్‌కు ఇక ఆరు సం॥ల సమయం మిగిలిఉంది. చట్టాలు ఆశయాలు ప్రకటిస్తే సరిపోదు. క్షేత్రస్థాయి పౌరసమాజంతోసమన్వయం చేసుకొని ముందుకుసాగితేనే ఆహార వృధాను అరికట్టగలుగుతాం. •

# బిఆర్‌ఎస్,బిజెపి పంథాలో కాంగ్రెస్!



డాక్టర్ సంగని మల్లేశ్వర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత రేవంత్ మార్క్ చూపెట్టి ప్రజల మన్ననలు పొందేందుకు నిరంతరం పోరాడుతున్నారు. అధికారదాహంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువకాలం నిలువదనిబిజెపి, బిఆర్ఎస్ చవకబారు విమర్శలు చేశాయి. అయితే అందుకు తగ్గట్టుగానే ముప్పై మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని మేము గేట్లు తెరిస్తే తెలంగాణ పార్టీఖాళీ అవుతుందనిఅధినాయకత్వం చెప్పుకొచ్చింది. పిల్లికి గంట ఎవ్వరు కట్టాలనే దానికి 100 రోజులు పట్టింది. దీనికి కారణం లేకపోలేదు. దుశ్చర్యలకు పాల్పడిన నాయకులను ఉరితీయండి? రాళ్లతో కొట్టి చంపండి అంటూ ప్రతి సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి చెప్పసాగారు. కేటిఆర్ వచ్చే ఆగస్టు కల్లా మనదే ప్రభుత్వం అంటూ రెచ్చగొట్టడం వల్ల రేవంత్‌రెడ్డి గేట్లు తెరవక తప్పలేదు. కానీ లోక్‌సభ ఎన్నికల సమయంలో ఫిరాయింపులు రేవంత్‌ను ఇరకాటంలో పడేసింది. చక్రవర్తులే చేలో మేస్తున్నప్పుడు సామంతులు గట్టున మేస్తారా? అని పట్టుమని ఎనిమిది సీట్లు కూడాలేని బిజెపి ఏకంగా 48 గంటల్లో మేము కూలగొడదాం అంటూ ప్రగల్భాలుపలుకుతుంది. ఒకపార్టీ తరపునఎన్నికై మరోపార్టీలోకి అదీ ఓటర్లవేళ్ల మీద ఇంకు గుర్తు ఆరకముందే మారిపోవడం అందుకు కావలసిన బేరసారాలన్నీ ఏమాత్రం బెరకులేకుండా చకచకా జరిగిపోవడం రెండు దశాబ్దాలుగా చూస్తున్నాం. తతంగం చూస్తుంటే మనంఎక్కడఉన్నాం? తెలంగాణలో జరుగుతున్నదాన్నితప్పుపట్టడానికేముంది? ఆనాడు ఫిరాయింపులను ప్రోత్సహించకపోతే ఈగతి పట్టేదికాదుకదా? వలస నాయకులు దశాబ్దకాలంపాటు పదవులను అనుభవించి, ఆస్తులు కాపాడుకునేందుకు కొందరు బిజెపిని ఎంచుకోగా అధికారం కోసం ఫిరాయింపులకు వెనుకాడడంలేదు. వంచనకు మారు పేరు ఈ కాలం రాజకీయాలు అని అనుకుంటే సరిగ్గా సరిపోతుంది. రేవంత్ ప్రభుత్వం గేట్లు బార్లా తెరిచిపెట్టినందువల్ల ఈ అనాచరం జరుగుతోందని అను కుంటే అదిపొరపాటు, ఏ మాటకు ఆ మాటే చెప్పుకోవాలి. తాను స్వయంగా ఈ అనైతికతకు పాల్పడడానికి ఒకప్పుడు బిఆర్ఎస్, కాంగ్రెస్ కూడా బాధితురాలే. ప్రత్యేక రాష్ట్రం రాకముందు ఉద్యమ దశ కాలంలో ప్రజలుప్రేమగా ఎన్నుకున్న కొద్దిమంది శాసన సభ్యుల్ని తన్నుకుపోయారు. వైఎస్సార్ రెండో దఫాల్లో పంచభూతాల సాక్షిగా హెలిక్యాప్టర్ క్రాష్‌లో కాలంచెల్లకపోయి ఉంటే నాటి టిఆర్ఎస్ విలీనం కాదు. నిమజ్జనం జరిగి ఉండేది. ఆ రోజు అలా చేసింది కాబట్టి ఇప్పుడు మేమిట్లా చేయాల్సి వచ్చిందని టిఆర్ఎస్ నాయకులు వాదించారు. సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీమారితే తప్పేందని ఎదురుదాడి చేశారు. రేవంత్ పిసిసి అధ్యక్షులుగా బాధ్యతతీసుకున్న తర్వాత ఫిరాయింపులను ఎండగట్టారు. ఇప్పుడు ఎందుకో తెలంగాణ పునరేకీకరణ పేరుతో అదే తప్పులకు, ప్రతిగా తప్పులు చేసి, తప్పును ఒప్పు చేసే పనిలో పడ్డారు. దానికి కారణం లేకపోలేదు. బిఆర్ఎస్‌కానీ, కాంగ్రెస్ కానీ రాజకీయ నైతికత గురించి చెప్పుకునే నాయకులు కడిగిన ముత్యంబిజెపిపార్టీ అని డంబాచారం చేయడానికే సరిపోయింది. ఉద్యమకారులను కాదని, వలసలుప్రోత్సహించి బిఆర్ఎస్ నిండామునిగింది. ఫ్యామిలీ ప్యాక్‌తోనే అనే ప్రచారంఉంది. ఆశ్చర్యం ఏమిటంటే సిద్ధాంతాలకు కట్టుబడి ఉందని చెప్పుకునే హిందుత్వపార్టీ సైతం ఫిరాయింపులను ప్రోత్సహించి దాదాపు ఎనిమిదిమంది బిజెపి యేతర ప్రభుత్వాలను కూల దోసినచరిత్ర ఉంది. ఇటీవలభారతీయ జనతాపార్టీ అనుసరించిన పద్ధతులు,జన సంఘీయులకే కాదు, వాజపేయి కాలపు పార్టీ నేతలకు కూడా మింగుడు పడడంలేదంటే అతిశయోక్తికాదు. ప్రజాప్రతినిధులను కేవలం సంఖ్యాబలంగా పరిగణిస్తూ, అధికారాన్ని నిలబెట్టుకుంటున్న పార్టీల నేరంలేదనికాదు, ఆ పార్టీలు మొత్తంగా దేశరాజకీయ వృక్షానికే చీడపట్టిస్తున్నాయి. దాన్ని నిరోధించవల్సిన రాజకీయపార్టీలు అవకాశ ధోరణితో ఏ ఎండకా గొడుగు పడుతున్నారు. ఏకంగా లెజిస్లేచర్ పార్టీని విలీనం చేసుకుంటున్నారు. రక్షించండి అంటూ గవర్నర్ దగ్గరికి, న్యాయస్థానాలకు మొరపెట్టుకున్నా ప్రయోజనం ఉండడంలేదు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వాల కనుసన్నుల్లో ఒకటి, రెండుసీట్లు లేకున్నా షిండేలను తయారుచేసి, కనుసైగలతో కూలదోస్తున్నారు. రేవంత్ రాజకీయ చతురత ఉపయోగించి ముల్లును ముల్లుతోటే తీయాలనే బలమైన సంకల్పంతో నయాన్నోభయాన్నో బలగంతయారు చేసుకుంటున్నారు. దీనికి ఎవరిని తప్పుపట్టవలసిన అవసరం లేదు. ఈ ప్రతీకార్చేఈనాటిది కాదు. నాడు 2014లో టిడిపిని, 2018లో కాంగ్రెస్‌ను విలీనంచేసుకున్నందుకు తగిన శాస్తిజరిగింది. ప్రజలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండకుండా రేవంత్ ప్రభుత్వాన్ని అస్థిరపర్చే కుట్రను పసిగట్టి, గెలిచి నిలిచేందుకు అనుసరిస్తున్న వ్యూహంలో భాగం గానే రాజకీయ పునరేకీకరణ జరుగుతున్నదని స్పష్టంగా అర్థమవుతున్నది. లోతుగా ఆలోచిస్తే ఎటువంటి తరహా నేతలను మనం తయారు చేస్తున్నాం. ఎటువంటి వారిని మనం ప్రతినిధులుగా ఎన్నుకుంటున్నాం. వాళ్లు నమ్మక ద్రోహం చేస్తే ఎంత తేలికగా తీసుకుంటున్నాం. ప్రజలు ఈప్రశ్నలు వేసుకోవడం మొదలు పెడితే పార్టీ మారినా పదవి వదులు కోని సంప్రదాయం రాజశేఖర్ రెడ్డికాలం నుంచే పాతుకుపోయిందనేది జగద్విదితం. దేశంలో గాలిఎటువైపు వీస్తుందో అటువైపు పయనించడం రాజకీయనాయకుల లక్షణం. పార్టీ లు ఫిరాయించడం ఏ ఎండకాగొడుగు పట్టం నాయకుల లక్షణం. అయితే రాజకీయ పార్టీలు సిద్ధాంతాల ప్రాతిపదికగా నడుస్తాయని ఎవరైనా అనుకుంటే పొరపాటే. సిద్ధాంతాలు పట్టుకొనే పార్టీలు తక్కువైనాయి. చేతులు కాలినాక ఆకులు పట్టుకున్నట్లు 138ఏళ్ల చరిత్రఉన్న కాంగ్రెస్ బిజెపి మార్గంలో నడిచేందుకు కూడా వెనుకాడడంలేదు. రేవంత్ నాయకత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పాటుచేస్తే సహకరించకుండా గోతులు తవ్వడం తప్పప్రతిపక్షంగా ఉన్నప్పుడు అధికార పక్షానికి ఉన్నంత చెలాయింపు కుదరదు కదా? రాజకీయ స్థిరత్వం కోసం కెసిఆర్ చేసిన తప్పు రేవత్ చేయకుండా ఉండాలని ప్రజల నుంచి ఒత్తిడి మొదలైంది. •

# కాల్పుల విరమణకు కట్టుబడి ఉండాలి

జె.జె.సి.పి. బాబూరావు

గత ఆరు నెలలుగా 'రక్తపు రుచి మరిగిన ఫాసిస్ట్ ఇజ్రాయిల్ దేశం' పాలస్తీనా ప్రజానీకంపై నరమేధాన్ని నిరాటంకంగా కొనసాగిస్తూనే ఉంది. నేడు గాజాలో భీకర పోరు సాగిస్తూ భారీగా పౌర మరణాలకు, మరచిపోలేని నెత్తుటి గాయాలకు ఇజ్రాయిల్ కారణమవుతూనే అనేక యుద్ధ నేరాలకు పాల్పడుతూనే ఉంది. యావత్ ప్రపంచం ఆక్షేపిస్తున్నా కూడా ఇజ్రాయిల్ ఏకపక్షంగా యుద్ధోన్మాదంతో ముందుకెళుతోంది. హమాస్ అంతమే లక్ష్యం అని పేర్కొంటూ ఇజ్రాయిల్ మారణహోమాన్ని సమర్థించుకుంటోంది. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద బాంబుదాడులతో నేడు గాజా ఒక 'మృత్యుకూపం'గా మారిపోయింది. లక్షలాది మంది ప్రజానీకం అనేక సమస్యలతో విలవిల్లాడుతుండడం హృదయవిదారకరం. శాంతిభద్రతా పరిస్థితులు రోజురోజుకు మరింతగా క్షీణిస్తుండడంతో నేడు గాజా అంతటా అమానవీయ విషమ పరిస్థితులు నెలకొని ఉండడం కడు విషాదకరం. కాల్పుల విరమణ పాటించి నరమేధాన్ని ఆపాలి అని అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తున్నప్పటికీ కూడా వాటిన్నింటిని తోసిపుచ్చుతూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు యుద్ధోన్మాదంతో దుందుడుకుగా వ్యవహరిస్తుండడం ఏమాత్రం సహేతుకం కాదు. ఈ తరుణంలోనే స్లోవేనియా, స్విట్జర్లాండ్‌తోసహా భద్రతా మండలిలోని అరబ్ దేశాల కూటమి అల్జీరియా ద్వారా గాజాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న యుద్ధకాండను పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తక్షణమే ఆపివేసే దిశగా వెంటనే కాల్పుల విరమణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తొలిసారి తీర్మానాన్ని ప్రతిపాదించడం గమనార్హం. గాజాలో కాల్పుల విరమణ జరిగి అంతిమంగా ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలి అని తీర్మానం నొక్కి చెప్పింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి మొట్టమొదటిసారిగా చేసిన తీర్మానాన్ని ప్రపంచవ్యాప్తంగా అత్యధిక దేశాలు స్వాగతించాయి. గతంలో గాజాపై రూపొందించిన మూడు ముసాయిదా తీర్మానాలను వీటో అధికారాన్ని ఉపయోగించి అడ్డుకున్న అమెరికా ఈసారి ఓటింగ్ సమయంలో గైర్హాజరు కాబడి తన వీటో అధికారాన్ని వినియోగించుకోకపోవడాన్ని



ప్రత్యేకంగా గమనించవచ్చు. కాగా భద్రతా మండలిలోని మిగతా 14దేశాలు తీర్మానానికి అనుకూలంగా ఓటువేశాయి. ఈ అన్యాయ యుద్ధోన్మాద పరిస్థితులలో నేడు ఇజ్రాయిల్ క్రమంగా ప్రపంచ దేశాల మద్దతును కోల్పోతూనే ఉంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఒంటెద్దుపోకడలతో దుందుడుకుగా వ్యవహరిస్తున్న ఇజ్రాయిల్ భవిష్యత్తులోనూ ఒంటరిగా మిగిలిపోయే ప్రమాదం లేకపోలేదు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని ఇజ్రాయిల్ ఉల్లంఘించి గాజాపై కొనసాగించిన దాడుల్లో మరుసటి రోజే 80 మందికిపైగా చనిపోగా మరో 90మందికిపైగా గాయాలపాలు కావడం విచారకరం. గాజా ప్రజలకు మానవతాసాయాన్ని అందించేందుకు ఇజ్రాయిల్ ఆంక్షలు సైతం అడ్డుగా ఉండడాన్ని అంతర్జాతీయ సమాజం చాలా తీవ్రంగా వ్యతిరేకిస్తూనే ఉంది. ఈ రకంగా ఇజ్రాయిల్ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆమోదించిన తీర్మానానికి తూట్లు పొడిచి అన్యాయంగా కాల్పుల మోతలను కొనసాగిస్తూ కర్కశంగా వ్యవహరించడం ఏ రకంగానూ సహేతుకం కాదు. అందువలన ఇకనైననూ ఇజ్రాయిల్ తన ఫాసిస్ట్ యుద్ధోన్మాద విధానాలను విడనాడాల్సిన అవసరం ఉంది. నేడు గాజా ప్రజానీకం కడు దయనీయ పరిస్థితులతో కొట్టుమిట్టాడుతూనే బిక్కుబిక్కుమంటూ యుద్ధం నడుమ దుర్భర జీవితాలను గడుపుతున్నారు. ఉత్తర గాజాలో ఇప్పటికే 70 శాతానికిపైగా ప్రజలు తీవ్రమైన ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్నారు. నేడు గాజాలో అక్కడిప్రజలు ఆకలి కేకలతో అల్లాడుతూ విమానాల నుండి జారవిడచబడే ఆహార పొట్లాల కోసం ఎగబడుతూనే మృత్యువు లోగిళ్లకు బలైపోవడం కడు విచారకరం. గాజాలో 2023, అక్టోబరు ఏడు నుండి నేటి వరకు ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 33వేల మందిపైగా పాలస్తీనా ప్రజలు చనిపోగా 74 వేల మందికిపైగా ప్రజలు గాయపడడం ఇజ్రాయిల్ నరహంతక యుద్ధోన్మాదానికి పరాకాష్ఠగా నిలుస్తుంది. వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు, బాలలు ఉండడం గమనార్హం. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద క్రూరత్వాలకు గాజా ప్రజలు బలి కావడం కడు విషాదకరం. ఏదిఏమైననూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆమోదించిన తీర్మానానికి కట్టుబడి ఉండాల్సిన అవసరం తప్పకుండా ఉంది. తద్వారా గాజాలో కాల్పుల విరమణ జరిగి అంతిమంగా నరమేధాన్ని నిలువరించి శాంతిని నెలకొల్పవచ్చు. గాజాలో కాల్పుల విరమణ జరిగి అంతిమంగా శాంతిస్థాపన జరిగే వరకు అంతర్జాతీయంగా ప్రగతిశీల ప్రజాస్వామ్యశక్తులు నిరవధికంగా ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. •

# ఎన్నికల సమయంలో ఎలాంటి రికవరీ చర్యలు చేయబోం..

## సుప్రీంకు సొలిసిటర్ జనరల్ స్పష్టీకరణ, కాంగ్రెస్ ఐటి నోటీసులపై విచారణ జులై4కు వాయిదా



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1:**కాంగ్రెస్ పార్టీకి జారీచేసిన ఐటి నోటీసులు, 3500కోట్ల పన్ను వసూళ్లకు సంబంధించి తాము ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు స్పష్టం చేసింది. పన్ను బకాయిలు రికవరీకి కాంగ్రెస్ పార్టీపై ఎలాంటి చర్యలుచేపట్టడంలేదని కోర్టుకు వివరించింది. దీనితో కోర్టు ఈ కేసును వచ్చే జులై 24వ తేదీ విచారిస్తామని వాయిదా వేసింది. కాంగ్రెస్ పార్టీ ఈ పన్ను డిమాండ్ నోటీసులపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆదాయపు పన్నుశాఖనుంచి నోటీసులు వచ్చాయని, పన్ను బకాయిలు సుమారు 3567 కోట్లవరకూ ఉంటాయని ఐటిశాఖ నోటీసుల్లో వెల్లడించిందని అది అవాస్తవమని వాదించింది. కేవలం బిజెపి పన్ను ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని, ఆదాయపు పన్నుశాఖ చర్యలు ఇందుకు దోహదంచేస్తున్నాయని అన్నారు.ఎన్నికల్లో ఆర్థికంగా బలహీనంచేసేందుకు అనుగుణంగానే తమకు ఈ పన్ను బకాయిల నోటీసులు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ వాదించింది. అంతకు ముందు పన్ను అధికారులు సుమారు 135 కోట్ల రూపాయలను పార్టీ ఖాతాలనుంచి విత్‌డ్రా చేసేసుకున్నారు. జస్టిస్ బివినాగరత్న ఆధ్వర్యంలోని బెంచ్‌పైకి వచ్చిన తర్వాత ఈకేసు విచారణలో సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వివరించారు. ఈ ఏడాది 20శాతం చెల్లించాలన్న ఆప్షన్ ఇచ్చామని, 135 కోట్లను ఇప్పటికే రికవరీ చేసామని, 1700 కోట్ల డిమాండ్ నోటీసులు తర్వాత జారీ చేస్తారన్నారు. అందువల్ల కేవలం 1700కోట్లకు సంబంధించి మాత్రమే ప్రస్తావనకు వస్తుందని అందువల్ల ఈ విచారణను ఎన్నికల తర్వాతకు వాయిదా వేయాలని కాంగ్రెస్ తరపున న్యాయవాది కోరారు. అప్పటివరకూ మేం ఎలాంటి చర్యలు కూడా తీసుకోబోమని సొలిసిటర్ జనరల్ కూడా స్పష్టం చేసారు. సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి మాట్లాడుతూ కేంద్రం ఇప్పటికే 135 కోట్లు వసూలు చేసిందని, ఆస్తులు జప్తుచేసిందని, అయితే కాంగ్రెస్ పార్టీ లాభదాయక సంస్థగా లేదని గుర్తించాలని, ఇది కేవలం ఒక రాజకీయ పార్టీమాత్రమేనని కోర్టుకు నివేదించారు. అధికారంలో ఉన్న బిజెపి కూడా పన్ను చట్టాలను ఉల్లంఘిస్తోందని, అయినా కూడా ఆదాయపు పన్నుశాఖ ఆ ఆపార్టీకి నోటీసులు ఇవ్వడంలేదని గుర్తు చేసారు. కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీ అయితే ప్రభుత్వం మారిన వెంటనే ఇలా ఉద్దేశ్యపూర్వకంగా వ్యవహరించిన వ్యక్తులు సంస్థలపై కఠిన చర్యలు ఉంటాయని మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడకుండా వీరికి గుణపాఠం తప్పదని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్న వ్యక్తులు సంస్థలు మళ్లీ ఇలాంటి చర్యలు చేపట్టకుండా కఠినాతి కఠినమైన చర్యలు తీసుకుంటామని అందుకు నాదీ గ్యారంటీ అని అన్నారు. సీనియర్‌పార్టీ నాయకులు జైరామ్‌రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ఎన్నికల సమయంలో ఆర్థికంగా బలహీనపరచాలన్న ఏకైక లక్ష్యంతో బిజెపి ఐటి సంస్థలను ప్రయోగిస్తోందన్నారు. పార్టీ నాయకుడు ఢిల్లీ పిసిసి మాజీ అధ్యక్షుడు అజయ్ మాకెన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని కావాలనే టార్గెట్ చేస్తున్నారన్నారు. 1993-94 కాలానికి సంబంధించి నోటీసులని చెపుతున్నారని, నాటి కాలంలో పార్టీ కోశాధికారిగా సీతారామ్‌కేసరి ఉన్నారన్నారు. బిజెపి అనుబంధ సంఘాలు, థర్డ్‌పార్టీలపై చేసిన అవాంఛిత దాడులతో ఇలాంటి ఉత్తర్వులు వస్తున్నాయని, అంతేకాకుండా ఐటి శాఖ సైతం హైకమాండ్ ఆదేశాలను తూచా పాటిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తోందన్నారు. అయినా న్యాయం తమవైపే ఉంటుందని, ఎన్నికల తర్వాతకూడా ఇదే అంశంపై పోరాటం చేస్తామని మాకెన్ అన్నారు.

# లిబియా ప్రధాని నివాసంపై రాకెట్ గ్రెనేడ్ దాడి



**ట్రిపోలి, ఏప్రిల్ 1:** లిబియాలో ఎన్నికల నిర్వహణ జరిగే వరకు అధికారం నుంచి తప్పుకొనేది లేదని ప్రధాని అబ్దుల్ హమీద్ అల్-దబేబా తేల్చి చెప్పారు. ఈ తరుణంలో ఆయన నివాసంపై ఆదివారం గ్రెనేడ్ దాడి జరిగింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని ఓ మంత్రి వెల్లడించారు. భవనం స్వల్పంగా ధ్వంసమైనట్లు చెప్పారు. ప్రధాని ఇంటికి సమీపంలో పెద్ద పేలుడు శబ్దాలు వినిపించినట్లు పరిసర ప్రాంతాల్లో ఉన్న పౌరులు చెప్పినట్లు రాయిటర్స్ తెలిపింది. వెంటనే పెద్దఎత్తున భద్రతా బలగాలను మోహరించినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. 2011 నుంచి లిబియాలో శాంతి భద్రతల సమస్యలు కొనసాగుతున్నాయి. పాలనపై పట్టుకోసం 2014లో తూర్పు, పశ్చిమ కింద వైరివర్గాలు ఏర్పడి ఎవరికి వారు సొంతంగా పాలనను కొనసాగిస్తున్నాయి. 2021లో అబ్దుల్ హమీద్ అల్-దబేబా నేతృత్వంలోని నేషనల్ యూనిటీ ప్రభుత్వాన్ని ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసింది. కానీ, ఆ యేడాది చివరికల్లా తూర్పు ప్రాంతంలోని పార్లమెంట్ దీన్ని అధికారికంగా గుర్తించడానికి నిరాకరించింది. జాతీయ స్థాయి ఎన్నికల నిర్వహణకు చేసిన ప్రయత్నం ఫలించకపోవడమే దీనికి కారణం. దీంతో అప్పటి నుంచి రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. సుదీర్ఘకాలంగా వాయిదా పడుతూ వస్తున్న ఎన్నికల నిర్వహణను సజావుగా చేపట్టేలా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని దేశంలోని ముగ్గురు కీలక నేతలు మార్చి ఆరంభంలో అంగీకరించారు. కానీ, ప్రధాని మాత్రం ఎన్నికలు జరిగే వరకు పదవి నుంచి తప్పుకునేది లేదని తేల్చి చెప్పారు.

# కచ్చాతీవులు సరే...చైనా ఆక్రమించిన భూభాగం మాటేమిటి?

## ప్రధాని మోడీపై ధ్వజమెత్తిన కేంద్రమాజీమంత్రి చిదంబరం



**శివగంగ, ఏప్రిల్ 1:** భారత్ పరిధిలో ఉన్న కచ్చాతీవులను అప్పనంగా శ్రీలంకకు కట్టబెట్టేసారని పదేపదే ప్రస్తావన చేస్తున్న ప్రధానిమోడీ సరిహద్దుల్లో చైనా చొరబాట్లపై నోరు మెదపరెందుకని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం ప్రశ్నించారు. భారత భూభాగంలో చైనా ఆక్రమణలపై ఏం చర్యలు తీసుకున్నారని చిదంబరం ప్రశ్నించారు. కొన్ని లక్షలమంది తమిళుల జీవితాలను రక్షించేందుకే ఆనాటిపరిస్థితులకు లోబడి కచ్చతీవులను శ్రీలంకకు ఆనాడు అప్పగించారని అదేదో భారీ ఉపద్రవం, కుంభకోణం జరిగిందంటూ గడచిన కొన్నిరోజులుగా పెద్ద దుమారం రేపుతున్నారని చిదంబరం ఎద్దేవా చేసారు. 1974లో శ్రీలంకతో సెటిల్మెంట్ జరిగిన అంశాన్ని ఇపుడు కావాలనే ఎన్డీయే కూటమి ప్రస్తావిస్తోందని, ఆనాటి చర్యలవల్లనే లక్షలమంది తమిళులను పరిరక్షించగలిగామని ఆయన అన్నారు. 1.9 చదరపు కిలోమీటర్ల నిడివి ఉన్న అతిచిన్న ద్వీపమని కచ్చతీవుల్లో కేవలం చేపల వేట మాత్రమే జరుగుతుందని, జనసంచారం ఉండదని ఆయన గుర్తుచేసారు. అందుకు ప్రతిగా ఆరు లక్షలమంది తమిళులను భారత్‌కు వచ్చేందుకు అనుమతించిందని, వారంతా ఇక్కడకు వచ్చారని, వారి కుటుంబాలు వచ్చాయని, వారికి పూర్తి స్వేచ్ఛ ఉందని స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నారని అన్నారు. వారి పిల్లలు, మనవలు మనవరాళ్లకూడా ఇక్కడ ఉన్నారన్నారు. 50 ఏళ్లక్రితమే ఈ అంశం ముగిసిపోయిందని అన్నారు. రెండువేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా దళాలు ఆక్రమిస్తే పట్టించుకోని ప్రధాని మోడీ కచ్చా తీవులు ఎందుకు ప్రస్తావిస్తున్నారని, చొరబాట్లను పక్కదారి పట్టించేందుకే ఈ అంశం లేవనెత్తి తన అసమర్థతను మరోసారి చాటి చెప్పారన్నారు. లడక్ ఎంపి జామ్యాంగ్‌త్సేరింగ్ నాంగ్యాల్ మాట్లాడుతూ భారత్ చైనాతో ఇప్పటివరకూ 21 సార్లు చర్చలు జరిపిందని అన్నారు. చొరబాట్లు, ఆక్రమణలు యధేచ్ఛగా జరుగుతున్నా ప్రధాని మాత్రం భారత భూభాగంలో చైనా దళాలు లేవని, భారత భూభాగం ఎక్కడా చైనా ఆక్రమణలో లేదని బుకాయిస్తున్నారని చిదంబరం మరోసారి స్పష్టం చేసారు. అందుకు ప్రతిగా ప్రధాని మోడీ బహిరంగంగానే చైనాకు క్లీన్‌చిట్ ఇచ్చారని, అందువల్లనే ఇపుడు చైనా మీడియా భారతప్రధాని తమదేశానికి క్లీన్‌చిట్ ఇచ్చారని పొగుడుతున్నాయని అన్నారు.గడచిన రెండు మూడేళ్లుగా ఏం జరుగుతున్నదో ప్రధానికి తెలియదా, పరస్పర చర్చలు సంప్రదింపుల ద్వారానే 1974లో అంటే 50 ఏళ్ల క్రితం కచ్చతీవుల సమస్యను పరిష్కరించామని ఇపుడు రెండువేల కిలోమీటర్లు విస్తరించిన చైనా ప్రాబల్యంపై ఏంచెపుతారని చిదంబరం మోడీకి సూటి ప్రశ్నలు వేసారు.

# తన సహచరులను కూడా మభ్యపెడుతున్న కేజ్రీవాల్

## రిమాండ్‌రిపోర్టు బయటికి రావడంతో ధ్వజమెత్తుతున్న బిజెపి

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1:**లిక్కర్ పాలసీ కేసులో కేజ్రీవాల్ కీలక నిందితుడని ఆప్ తన సహచరులను కూడా గందరగోళంలోనికి నెడుతూ మరో ఇద్దరిని కూడా అరెస్టుచేయవచ్చన్న సందేహాలను లేవనెత్తుతూ అందరినీ అయోమయానికి గురిచేస్తున్నారని భారతీయ జనతాపార్టీ నాయకులు ధ్వజమెత్తారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులోకేజ్రీవాల్ తప్పించుకునే సమాధానాలిస్తూ సమాచారం మొత్తం దాటవేస్తున్నారని, ఈ కుంభకోణంలో విచారణకు సంబంధించి పక్కదారి పట్టించేయత్నాలుచేస్తున్నారని ఆరోపించింది. ఈడీ అధికారులు ముఖ్యమంత్రిని మరో 15 రోజులపాటు రిమాండ్‌కు కోరుతున్నారు. అయితే ఈ విజ్ఞప్తిని మంజూరుచేసింది. ఏప్రిల్ 15వ తేదీ మళ్లీ తీహార్‌జైలుకు పంపించాలని ఆదేశాలు కూడా జారీచేసింది. ఈ కేసులో సంబంధం ఉన్న విజయ్‌నాయర్ ఢిల్లీ మంత్రులు అతిషి, సౌరభ్‌భరద్వాజ్‌లకు రిపోర్టుచేస్తారని తనకు కాదని, తాను నాయర్‌తో మాట్లాడినట్లు చెపుతున్న ఈడి వాదనలు కేవలం అతితక్కువ మాత్రమేనని అన్నారు. అయితే ఈడీ అధికారులు ఇందుకు సంబంధించి నాయర్ వాంగ్మూలాలను ప్రస్తావించారు.

కేబినెట్‌మంత్రికి కేటాయించిన బంగ్లాలో తను బసచేసానని, కేజ్రీవాల్ కార్యాలయంనుంచే పనిచేసినట్లు చెప్పారు. అరవింద్‌కేజ్రీవాల్ మాత్రం నాయర్ అతిషి, సౌరభ్ భరద్వాజ్‌లకు రిపోర్టు చేసేవా దన్నారు. ఢిల్లీప్రభుత్వ మద్యం పాలసీ పరిస్థితి మరింతగా స్పష్టత వస్తున్నదని అన్నారు. రానురాను చూస్తుంటే కేజ్రీవాల్ రాజీనామాచేసి కొత్త రాజకీయాల్లోకి వస్తున్నట్లుగా కనిపిస్తోందని బిజెపి ప్రతినిధి సుధాంశు త్రివేది పేర్కొన్నారు. గుప్తాను ఒక సీనియర్ నాయకుడిగా తాను తొలిసారి చూసానని ఈకుంభకోణంలో కేజ్రీవాల్ పాత్రపై చేసిన వ్యాఖ్యల తర్వాత అతడిని పక్కనపెట్టినట్లు ఈడీ ఆరోపించింది. రాజ్యాంగబద్ధంగా నైతిక విలువలు పాటించి కేజ్రీవాల్ ఇప్పటికైనా రాజీనామా చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేసారు. అవినీతికేసుల్లో ఉన్నట్లు ఆధారాలున్న వెంటనే బీహార్ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌యాదవ్ నైతిక విలువలు పాటించి రాజీనామా చేసారని, రాజీనామా చేసిన తర్వాతనే ఆయన జైలుకు వెళ్లారని బిజెపి నేత గుర్తుచేసారు.

అయితే కేజ్రీవాల్ మాత్రం ఇప్పటికీ రాజీనామా చేయలేదన్నారు. ఈడీ రిమాండ్ కాపీ బహిరంగం అయినప్పటినుంచి బిజెపి కేజ్రీవాల్‌పై ధ్వజమెత్తుతోంది. ఇదిలా ఉంటే తీహార్‌నెంబర్2 జైలులో కేజ్రీవాల్ రానున్న రెండువారాలు గడపాల్సి ఉంటుంది. మాజీ డిప్యూటీ సిఎం మనీష్‌సిసోడియా, మాజీ ఆరోగ్యమంత్రి సత్యేందర్‌జైన్, రాజ్యసభ ఎంపి సంజయ్‌సింగ్ తదితరులు కూడా ఇదే జైలులో ఉన్నారు. ఇదే స్కామ్‌లో వారిని కూడా ఈడీ అధికారులు అరెస్టులు చేసిన సంగతి తెలిసిందే.

# తీహార్ జైలుకు కేజ్రీవాల్: 15 రోజుల జ్యూడీషియల్ కస్టడీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కస్టడీని కోర్టు మరోసారి పొడిగించింది. ఈ కేసులో 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ రౌజ్ అవెన్యూ కోర్టు సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ఆయనను తిహార్ జైలుకు తరలించారు. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం విదితమే. అనంతరం కోర్టులో హాజరుపర్చగా, తొలుత ఏడు రోజులు, ఆ తర్వాత నాలుగు రోజుల పాటు ఈడీ కస్టడీకి న్యాయస్థానం అప్పగించింది. సోమవారంతో ఆ కస్టడీ ముగియడంతో సిఎంను కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థ తరపున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు, ఈడీ కస్టడీ పొడిగింపు కోరడం లేదని తెలిపారు. ఆయనను జ్యుడిషియల్ కస్టడీకి అప్పగించాలని కోరారు. 'విచారణకు సిఎం సహకరించడం లేదు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. దర్యాప్తును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే ఆయన డిజిటల్ పరికరాల పాస్‌వర్డ్‌లను చెప్పడం లేదు. కొన్ని రోజుల తర్వాత ఆయనను మళ్లీ కస్టడీలోకి తీసుకుంటాం. అప్పటి వరకూ జ్యుడిషియల్ కస్టడీ విధించాలి' అని ఈడీ వాదించింది. ఇందుకు న్యాయస్థానం అంగీకరించింది. దీంతో అధికారులు సోమవారమే ఆయనను జైలుకు తరలించారు. కోర్టు లోపలికి వెళ్లే ముందు కేజ్రీవాల్ మాట్లాడుతూ, 'ప్రధాని మోదీ చేస్తున్న చర్యలు దేశానికి మంచిది కాదు' అని వ్యాఖ్యానించారు. ఈ కేసులో ఇప్పటికే ఆప్ నేతలు మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టై తిహార్ జైల్లో ఉన్న విషయం విదితమే.

**జైలులో కేజ్రీవాల్ దినచర్య**

తీహార్ జైల్లో ఇతర ఖైదీలతో పాటు కేజ్రీవాల్ దినచర్య సూర్యోదయం నుంచి ప్రారంభమవుతుంది. ప్రతి రోజు ఉదయం 6.30 గంటలకు ఆయన లేవనున్నారు. అల్పాహారంగా టీ, కొన్ని బ్రెడ్ ఇవ్వనున్నారు. స్నానం చేసిన తర్వాత ఒకవేళ విచారణ ఉంటే కేజ్రీవాల్ కోర్టుకు హాజరు అవుతారు. లేదా తన న్యాయ బృందంతో సమావేశమవుతారు. ఉదయం 10:30 నుంచి 11 గంటల మధ్య భోజనం అందించనున్నారు. లంచ్‌లోకి అయిదు రోటీలు లేదా అన్నంతో పాటు పప్పు, మరో కూర ఇవ్వనున్నారు. భోజనం అనంతరం మధ్యాహ్నం 3 గంటల వరకు కేజ్రీవాల్ తన సెల్లో ఉండనున్నారు. 3:30కు కప్పు టీ, రెండు బిస్కెట్లు స్నాక్స్ కింద తీసుకుంటారు. సాయంత్రం 4 గంటలకు తమ న్యాయవాదులను కలుసుకునే వెసులుబాటు ఉంది. అదే విధంగా సాయంత్రం 5.30 గంటలకే రాత్రి భోజనం అందించనున్నారు. ఆ తర్వాత రాత్రి 7 గంటలకు మళ్లీ తన సెల్‌లోకి వెళ్లనున్నారు. జైలు కార్యకలాపాల సమయంలో తప్ప కేజ్రీవాల్ టెలివిజన్ చూసే వెసులుబాటు కల్పించారు. వార్తలు, వినోదం, క్రీడలతో సహ 18నుంచి 20 ఛానళ్లు చూసేందుకు అనుమతి ఉంది. వైద్యులు, వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారు. కేజ్రీవాల్‌కు డయాబెటిస్ ఉండడం వల్ల ఆయనకు రోజు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయనున్నారు వైద్యులు. అంతేకాకుండా సిఎం అనారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తనకు ప్రత్యేక ఆహారం అందచేయాలని ఆయన న్యాయవాది కోరారు. కేజ్రీవాల్‌కు వారానికి రెండు సార్లు కుటుంబ సభ్యులను కలుసుకోవచ్చు. అయితే జైలు అధికారుల వద్ద వారి పేర్లు తప్పనిసరిగా లిస్ట్ చేసి ఉండాలి.కాగా ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కేసులో ప్రధాన నిందితుడిగా ఢిల్లీ సిఎం ఈడీ నుంచి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.ఈ క్రమంలో విచారణ కోసం రావాలంటూ తొమ్మిది సార్లు ఈడీ ఆయనకు సమన్లు జారీచేసింది. ఊరట కోసం కేజ్రీవాల్ కోర్టులను ఆశ్రయించినా లాభం లేకపోయింది.

# అరుణాచల్‌లో మరో 30 ప్రాంతాలకు మళ్లీ కొత్త పేర్లు పెట్టిన చైనా



**చైనా, ఏప్రిల్ 1:** భారత్‌తో వాస్తవాధీన రేఖ వెంబడి సరిహద్దు వివాదం కొనసాగుతున్న వేళ చైనా మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడింది. భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్ తమదేనంటూ వితండవాదం చేస్తున్న డ్రాగన్, మరోసారి అక్కడి ప్రాంతాలకు అధికారికంగా పేర్లు పెట్టింది. ఈ మేరకు చైనా పౌర వ్యవహారాల శాఖ ఇటీవల ఈ కొత్త పేర్లను విడుదల చేసినట్లు ఆ దేశ అధికారిక కథనం వెల్లడించింది. అరుణాచల్‌లోని 30 ప్రాంతాలకు చైనా కొత్త పేర్లను పెట్టినట్లు తెలుస్తోంది. వీటిల్లో 11 నివాస ప్రాంతాలు, 12 పర్వతాలు, నాలుగు నదులు, ఒక సరస్సు, ఒక పర్వత మార్గం, కొత్త భూభాగం ఉన్నాయని సదరు కథనం పేర్కొంది. ఆ పేర్ల ఏంటనే దానిపై స్పష్టత లేనప్పటికీ, చైనీస్ క్యారెక్టర్లు, టిబెటన్, పిన్‌యిన్ భాషల్లో వీటిని పెట్టినట్లు సమాచారం. చైనా కేబినెట్ నిర్ణయం మేరకు 'జాంగ్‌నన్‌లోని భూభాగాల' పేరుతో కొత్త జాబితాను ఆ దేశం విడుదల చేసింది. మే 1వ తేదీ నుంచి కొత్త పేర్లు అమల్లోకి రానున్నట్లు కూడా తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్ తమ భూభాగమని చాలా యేళ్లుగా వాదిస్తున్న చైనా, ఆ ప్రాంతాన్ని 'జాంగ్‌నన్' అని పిలుస్తోంది. అక్కడి ప్రాంతాలకు డ్రాగన్ ఇలా పేర్లు పెట్టడం ఇదఇ నాలుగోసారి కావడం విశేషం. 2017లో తొలిసారిగా ఆ రాష్ట్రంలో 6 ప్రాంతాలకు చైనీస్ పేర్లను విడుదలచేసింది. ఆ తర్వాత 2021లో 15 ప్రాంతాలకు రెండోసారి పేర్లు పెట్టింది. ఇక గతేడాది ఏప్రిల్‌లో 11 ప్రాంతాలకు చైనీస్, టిబెటన్, రోమన్ అక్షరాలతో కూడిన పిన్‌యిన్ భాషల్లో అధికారిక పేర్లను ఖరారు చేసింది. చైనా తీరును గతంలోనే భారత్ పలుమార్లు ఖండించింది. పేర్లు మార్చినంత మాత్రాన ఆ ప్రాంతాలు భారత్‌లో భాగం కాకుండా పోవని, నిజాన్ని మార్చలేరని స్పష్టం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ తమ దేశ అంతర్భాగమేనని తేల్చి చెప్పింది. ఇదిలా ఉండగా, ఇటీవల ఆ రాష్ట్రంలో మోడీ పర్యటనను బీజింగ్ ఖండించిన విషయం విదితమే.

# జల్పాయిగురి తుఫానుకు 8 మంది మృతి

## 200 మందికిపైగా గాయాలు, వందలాది ఇళ్లు నేలమట్టం





**జల్పాయిగురి(బెంగాల్), ఏప్రిల్ 1:** ఎన్నికలవేళ పశ్చిమబెంగాల్‌లో రాజకీయాలు వేడెక్కితే మరోపక్క ప్రజలపై ప్రకృతికూడా పగబట్టింది. జల్పాయిగురి పట్టణం, పరిసరప్రాంతాలు ఒక్కసారిగా భారీ తుపానుకు గురికావడంతో ఎనిమిదిమంది మృతిచెందగా 200 మందికిపైగా నిరాశ్రయులయ్యారు. తుపానుధాటికి ఇళ్లకూలిపోయాయి. తీవ్ర గాయాలతో అనేకమంది ఆసుపత్రులపాలయ్యారు. జల్పాయిగురితోపాటు మెయినాగురిలోకూడా తుపానుభీభత్సం సృష్టించింది. 200 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. అనేక ఇళ్లు ధ్వంసం అయ్యాయి. భారీవృక్షాలు నేలకొరిగాయి, విద్యుత్‌స్తంభాలు కూలిపోయి ట్రాఫిక్‌కు విపరీతమైన ఆటంకాలు సృష్టించాయి. తుపాను తగ్గిన వెంటనే ముఖ్యమంత్రి మమత బెనర్జీ టిఎంసి నాయకులతో కలిసి జల్‌పాయిగురి వైద్యకళాశాల ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. బిజెపి నాయకుడు సువేందు అధికారి మాట్లాడుతూ సహాయక పనులను రాజకీయం చేయకూడదని, సర్వం కోల్పోయిన వారికి తక్షణ సాయం అందాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజార్‌హట్, బార్నిష్, బాకాలి, జోర్పాక్డి, మాధబ్‌దంగా, సప్తిబారి ప్రాంతాలు ఎక్కువ నష్టపోయినట్లు తేలింది. అనేకెకరాల్లోని వ్యవసాయ భూములు పంటలు దెబ్బతిన్నాయి. గవర్నర్ సివి ఆనంద్‌బోస్ కూడా సోమవారం జల్పాయిగురి ప్రాంతాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. ప్రధాని నరేంద్రమోడీ తన ఎక్స్ ఖాతాలో తుపాను భీభత్సం పట్ల ఆందోళన వ్యక్తంచేసారు. బాధితులకు తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. తక్షణ వైద్యసాయం అందించాలని రాష్ట్రాన్ని కోరారు. ధూప్‌గురి ఎమ్మెల్యే నిర్మల్‌చంద్రరాయ్ మాట్లాడుతూ అనేకమంది గాయాలతో ఆసుపత్రుల్లో చేరారని చెప్పారు. రాజ్‌భవన్‌లో ఎలాంటి పరిస్థితిని అయినా అధిగమించేందుకు వీలుగా ప్రత్యేక అత్యవసర సెల్ ఏర్పాటుచేసామని రాజ్‌భవన్ ప్రకటన విడుదలచేసింది.

# రాష్ట్రీయ లోక్‌దళ్‌కు జాతీయ ఉపాధ్యక్షుడి రాజీనామా

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1:** రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీకి చెందిన షాహిద్ సిద్దిఖీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి సైతం రాజీనామాచేసారు. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమిలో పార్టీని విలీనం చేయడం సుతరాము ఇష్టంలేని సిద్ధికి పార్టీ అధినేత విధానాలు నచ్చక వైదొలిగినట్లు చెపుతున్నారు. తాను తన కుటుంబం భారత్‌లోని ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా నడిచామని, ఇపుడున్న పరిస్థితులు వేరని పార్టీ విధానాలు తనకు సరిపడక పోవడంవల్లనే వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా పార్టీలో తనకు పూర్తిగా సహకరించిన పార్టీ అధ్యక్షుడు జయంత్‌చౌదరి, ఇతర పార్టీ సహచరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



కొన్ని నెలల పాటు ప్రచారం జరిగిన తర్వాత జయంత్ చౌదరి ఎన్డీయే కూటమిలోచేరారు. తన తాత మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్‌కు భారత్‌రత్న పురస్కారం లభించిన తర్వాతనే ఆయన ఎన్డీయే కూటమిలో చేరుతున్నట్లు ప్రకటించారు. పశ్చిమ యూపిలో పట్టుకోసం బిజెపి మరింతగా కృషిచేస్తోంది. 370 సీట్లు పార్టీగుర్తుపైనా, మరో 30 సీట్లు కూటమి మిత్రపక్షాలనుంచి గెలవాలన్న లక్ష్యంతో ఉంది. అందుకోసం జాట్ ఓటుబ్యాంకుకోసం ఆర్‌ఎల్డీకి మంచి బేస్ ఉన్నందున ఎన్డీయే తనవైపునకు తిప్పుకుంది. 2014లో బిజెపి 27 స్థానాల్లో 24 స్థానాలు పశ్చిమయూపినుంచి రాబట్టుకుంది. 2019లో 19స్థానాలకు తగ్గాయి. ఎస్పీబిఎస్పీ ఆధ్వర్యంలో గట్టిపోటీ రావడంతో ఎనిమిదిస్థానాలు వాటికి వెళ్లిపోయాయి. ఇపుడు ఆరెల్డీనుంచి జాతీయ ఉపాధ్యక్షుడు కూడా వెళ్లిపోతుండటంతో పార్టీకి కొంతమేర విఘాతం కలుగుతుందని విధిగా చెప్పవచ్చు.

# అమెరికా అధ్యక్షుడి 'ఎయిర్‌ఫోర్స్ వన్'లో వరుస చోరీలు..



**వాషింగ్టన్, ఏప్రిల్ 1:** ప్రపంచంలోనే అత్యంత భద్రత మధ్య ఉండే వ్యక్తి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్. అలాంటి వ్యక్తి ఉపయోగించే 'ఎయిర్ ఫోర్స్ వన్' విమానంలో వరుస చోరీలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని ఇటీవల గుర్తించిన భద్రతా సిబ్బంది హస్తలాఘవం ప్రదర్శిస్తున్న సదరు వ్యక్తులను హెచ్చరించారు. కొన్ని వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అమెరికా అధ్యక్షుడి అధికారిక పర్యనటల్లో భాగంగా కొందరు మీడియా కరస్పాండెంట్లను తనతో పాటు ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో తీసుకెళతారు. ఈ సమయంలో సదరు సిబ్బంది ఆ విమానంలోని విస్కీ, వైన్ గ్లాసులు ఇలా ఒకటేమిటీ శ్వేతసౌధం చిహ్నం ఉన్న వస్తువులను వారి బ్యాగ్‌ల్లో సర్దుకొంటున్నారు. ఆ తర్వాత విమానం దిగేస్తున్నారు. ఈ విషయాన్ని ది వైట్ హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కెల్లీ ఓడేనియల్ (ఎన్‌బిసి) తెలిపారు. ఇక ముందు అలాంటి చర్యలు మానుకోవాలని తోటి సభ్యులను ఆయన సున్నితంగా హెచ్చరించారు. ఎయిర్‌ఫోర్స్‌వన్‌లో ప్రయాణించామనే జ్ఞాపకం కోసం అక్కడి వస్తువులను చాలా కాలంగా మీడియా సిబ్బంది తీసుకెళ్లేవారు. ఈ అంశాన్ని ఉద్దేశించి కెల్లీ మాట్లాడుతూ మీరు ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ప్రయాణించారని ప్రజలు నమ్మాలంటే ఆ వస్తువులను తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. ఆ విమానంలో మీరు ఉన్న చిత్రాన్ని మా సిబ్బంది మీకు మెయిల్ చేస్తారని పేర్కొన్నారు.

ఇటీవల ఫిబ్రవరి 5న శ్వేతసౌధం ట్రావెల్ ఆఫీస్ ఎయిర్‌ఫోర్స్ వన్‌లో కొంత సామగ్రి కనిపించడం లేదని గుర్తించింది. వీటిల్లో ఓ పిల్లోకేస్ కూడా ఉంది. దీంతో సిబ్బంది ఆ సమయంలో అధ్యక్షుడి పర్యటనకు వెళ్లిన మీడియా ప్రతినిధులకు ఒక ఇ-మెయిల్ పంపారు.దీంతో ఒకరు పిల్లోకేస్‌ను వాపస్ ఇచ్చారు. దానిని సైలెంట్‌గా తీసుకెళ్లి పెన్సిల్వేనియా అవెన్యూ సమీపంలోని ఆండ్రూ జాక్సన్ విగ్రహం వద్ద సిబ్బందికి అప్పగించారు. ఈ ఘటనపై శ్వేతసౌధం అధికారులు మాట్లా డుతూ మీడియా సిబ్బందిని ఇబ్బందిపెట్టడం తమ ఉద్దేశం కాదని, ఆ తస్కరణలు ఆపటమే లక్ష్యమని వెల్లడించారు.

# యుపిపై గురి.. ఏకంగా 40 మంది స్టార్ క్యాంపెయినర్లు

**లక్నో, ఏప్రిల్ 1:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలున్న ఉత్తరప్రదేశ్‌పై కాంగ్రెస్ గురి పెట్టింది. ఇక్కడ ఎన్నికల కోసం ఏకంగా 40 మంద స్టార్ క్యాంపెయినర్లను రంగంలోకి దించుతోంది. ఈ మేరకు ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు సీనియర్ కేంద్ర, రాష్ట్ర నాయకులు, మూడు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ జాబితాలో ఉన్నారు. రాష్ట్రంలోని అన్ని దశల ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్లు పార్టీ కోసం ర్యాలీలు, బహిరంగ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఉత్తరప్రదేశ్‌కు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో జాతీయ ప్రధాన కార్యదర్శి ఉత్తరప్రదేశ్ ఇన్‌ఛార్జి అవినాష్ పాండే, రాష్ట్ర అధ్యక్షుడు అజయ్‌రాయ్, ఎమ్మెల్యే అరాధన మిశ్రా, రాష్ట్ర మాజీ స్పీకర్ సల్మాన్ ఖుర్షీద్, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు ఉన్నారు. అలాగే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమర్, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్‌బఘేల్, ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి హరీష్‌రావత్, రాజస్థాన్ మాజీ డిప్యూటీ సిఎం సచిల్ పైలట్ స్టార్ క్యాంపెయినర్లుగా ప్రసంగించనున్నారు. వీరితో పాటు రాజ్యసభ ఎంపి ప్రమోద్ తివారీ, రాజీవ్‌శుక్లా, ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి, దీపేంద్ర సింగ్ హుడా, రంజిత్ రంజన్, ప్రదీప్ జైన్ ఆదిత్య, నిర్మల్ ఖత్రీ రాజ్‌బబ్బర్, బ్రిజ్‌లాల్ ఖబ్రీ, అజయ్‌కుమార్ లల్లు, పీఎల్ పునియా, ఇమ్రాన్ మసూద్, మీమ్‌అఫ్జాద్ నదీమ్ జావేద్, సుప్రియాసింగ్, ధీరజ్ గుర్జార్, ప్రదీప్ నర్వాల్, తౌకీర్ ఆలం, రాజేశ్ తివారీ, సత్యన్నారాయణ పటేల్, నీలాన్షు చతుర్వేది, అల్కాలాంబా ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.

# రాహుల్‌గాంధీపై ఇసికి బిజెపి ఫిర్యాదు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎన్నికల కమిషన్‌కు సోమవారం బిజెపి ఫిర్యాదు చేసింది. లోక్‌సభ ఎన్నికల్లో అధికార పార్టీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని, ఎన్నికలను బిజెపి రిగ్గింగ్ చేస్తోందని రాహుల్ ఢిల్లీలో జరిగిన ఇండియా కూటమి ర్యాలీలో ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ నేతృత్వంలోని బిజెపి ప్రతినిధుల బృందం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. అనంతరం పూరీ మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ ఇవిఎంలపైనా, ఎన్నికల కమిషన్ విశ్వసనీయతపైనా దారుణమైన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘంలో తన మనుషులను పెట్టిందని ఆరోపించారు. రాహుల్ పదేపదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇందుకుగాను ప్రస్తుత ఎన్నికల్లో అతడి ప్రచారంపై ఆంక్షలు విధించాలి అని పూరీ డిమాండ్ చేశారు.

2-4pg6exHMNWJQE.qxd:2-4pg6exHMNWJQE.qxd 1/1/02 6:59 AM Page 1



# మున్సిపాలిటీలో ఫర్నీచర్ ధ్వంసం చేసిన కాంట్రాక్టర్లు

## - పెండింగ్ బిల్లులు చెల్లించలేదని ఆగ్రహం



అద్దాలను, ఫర్నీచర్‌ను ధ్వంసం కాంట్రాక్టర్లు

**హిందూపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులు ఇంకా క్లియర్ చేయలేదని ఆగ్రహం వ్యక్తంన చేస్తూ మున్సిపల్ కాంట్రాక్టర్లు వీరంగం సృష్టించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంకు సోమవారం కాంట్రాక్టర్లు వైసి ప్రభాకర్, బాలాజీ, తౌసిఫ్ తదితరులు వచ్చారు. మార్చి 31వతేదీ అయిపోయినప్పటికి తమకు రావాల్సిన దాదాపు 2 కోట్ల రూపాయల బిల్లులు ఎందుకు ఇవ్వలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. సిఎఫ్ ఎంఎస్ విధానం ద్వారా స్థానిక కార్యాలయం నుండి బిల్లులను పాస్ చేసి పంపామని ప్రస్తుతం అనంతపురంలోని ఆడిట్ విభాగంలో పెండింగ్‌లో వుందని కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి వివరించే ప్రయత్నంచేశారు. మిగిలిన అన్ని మున్సిపాలిటీల్లో బిల్లులు క్లియర్ అయినప్పటికి ఇక్కడ మాత్రం ఎందుకు రాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అకౌంట్స్ విభాగానికి వెళ్లారు. అక్కడి టేబుల్‌పై వున్న అద్దాలను, ఫర్నీచర్‌ను ధ్వంసం చేసి నిరసన వ్యక్తం చేశారు. పది రూపాయల వడ్డీకి అప్పు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేశామని, ఇప్పుడు బిల్లులు పెండింగ్ పెడితే మా పరిస్థితి ఏంటని వారు మీడియాతో పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో వేరే పార్టీ అధికారంలోకి వస్తే బిల్లులు క్లియర్ అవుతాయో లేదో అని అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై కమీషనర్ మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వడం జరిగిందని అయితే వాటిలో ఇంకా 1.24 కోట్లకు సంబంధించి బిల్లులను తాము ఇక్కడి నుండి పాస్ చేసి ఆడిట్ విభాగానికి పంపడం జరిగిందన్నారు. అడిట్‌లో పని చేసే ముగ్గురు అధికారులను ఉన్నతాధికారులు ఇటీవల ఎన్నికల విధుల్లోకి తీసుకోవడంతో బిల్లులు పాస్ చేసే ప్రక్రియ నిలిచిపోయిందని వివరించారు. కాగా కార్యాలయంలో కాంట్రాక్టర్లు దాడి చేసిన సంఘటనపై పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



# ట్యాంకర్ పేలి ఇద్దరు దుర్మరణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, గొల్లప్రోలు, ఏప్రియల్ 1, ప్రభాతవార్త :** శంఖవరం మండలం కత్తిపూడి గ్రామం రావికంపాడు రోడ్డు శివారులో ఆయిల్ ట్యాంక్ నిచ్చెనకి వెల్డింగ్ చేస్తుండగా ట్యాంకర్ పేలి ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. కత్తిపూడి గ్రామానికి చెందిన బూరా శామ్యూల్ అనే వ్యక్తి ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ట్యాంకర్ వెనుక భాగంలో నిచ్చెన ఊడిపోవడంతో వెల్డింగ్ కోసమని కత్తిపూడి, రావికంపాడు శివార్లలో గల వెల్డింగ్ షాప్ వద్దకు వెళ్లాడు. కత్తిపూడి గ్రామానికి చెందిన కొచ్చెర్ల ప్రభాకర్ అనే వ్యక్తి వెల్డింగ్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. వెల్డింగ్ చేసే సమయంలో ఖాళీ ట్యాంకర్ ఒక్కసారిగా పేలడంతో ఆ అదురుకు పక్కన ఉన్న ఇనుప కమ్మెలపై పడి తలకు బలమైన గాయాలు అవ్వడంతో డ్రైవర్ , వెల్డర్ అక్కడికక్కడే మృతి చెందారు.

# సైకాలజీ, ఫిలాసఫీల్లో మాస్టర్స్ పూర్తిచేసిన ఏఎన్‌యు విసి రాజశేఖర్



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** విద్యకు వయస్సుతో, వృత్తితో సంబంధం లేదంటారు పెద్దలు, చిన్నతనం నుంచే విద్యాబుద్ధులు నేర్చుకోవాలని తల్లిదండ్రులు తమ పిల్లలను వారిస్తూ ఉంటారు. చాలామంది తమకు నచ్చిన రంగాలవైపు మొగ్గుచూపుతుంటారు. ఈ క్రమంలో వారు అనుకున్న లక్ష్యాలు సాధించి తల్లిదండ్రులకు మంచి గుర్తింపును ఇస్తుంటారు. ఇదిలా ఉంటే "లేటు వయస్సులో లేటెస్టు డిగ్రీలు" సాధించిన వారు చాలా తక్కువ మంది ఉంటారు. వారిలో ముందువరుసలో నిలుస్తారు విసి ప్రొఫెసర్ రాజశేఖర్, ఎంఏ ఇంగ్లీష్, ఎంఫీల్, పిహెచ్‌డి పూర్తిచేసి అధ్యాపక వృత్తిని చేపట్టిన రాజశేఖర్ అనతి కాలంలోనే 100కు పైగా ఎంఫీల్, పిహెచ్‌డి డిగ్రీలను అందించిన అధ్యాపకునిగా ఘనతకెక్కారు. పరిశోధన పటిమ, పరిపాలన అనుభవం పరిగణనలోనికి తీసుకుని రిజిస్ట్రార్ హోదాకు ఎంపికయ్యారు. రిజిస్ట్రార్‌గా తనదైన శైలిలో పరిపాలన చేసి వర్సిటీ అభివృద్ధిని ముందుకు నడిపారు. కొన్నాళ్ళకు ఎఫ్ఏసి వైస్ చాన్సలర్‌గా నియమితులయ్యారు. నాలుగేళ్ళుగా విసిగా పదవి బాధ్యతలు నిర్వహిస్తూనే చదువుపై ఆసక్తికొనసాగిస్తూ విద్యార్థిగా మారాడు. ఎంత బిజీగా ఉన్న నిత్యం 3గంటలపాటు పుస్తకాలు చదవడం ఆయనకు హాబీగా అలవాడుపడింది, తనకు నచ్చిన మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ ఇన్‌ఫిలాసఫీ, మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ ఇన్ సైకాలజీ కోర్సులను పూర్తిచేశారు. కోర్సులుపూర్తయిన సందర్భంగా విజయవాడ ఇగ్నో రీజనల్ సెంటర్ నుంచి అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రసాద్‌బాబు విసి రాజశేఖర్‌కు కోర్సులకు సంబంధించిన ప్రొవిజనల్ సర్టిఫికేట్‌తో పాటు మార్కుల జాబితాలను కూడా అందజేశారు. తనకు నచ్చిన అంశాలను నేర్చుకోవడానికి ఎప్పుడూ విద్యార్థిగానే ఉంటానని విసి పేర్కొన్నారు. ఈ సందర్భంలో నూటా అధ్యక్షుడు డాక్టర్ బట్టు నాగరాజు మాట్లాడుతూ వైస్ చాన్సలర్‌గా విధులు నిర్వహిస్తూ విద్యార్థిగా పిజీ కోర్సులన పూర్తిచేయడం చాలా అరుదని అలాంటి ఘనతను సాధించిన రాజశేఖర్‌కు అభినందనలు తెలిపారు. ఇలాంటి ఆలోచన సరళి యువతకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని కొనియాడారు.

# అనంతలో అసంతృప్త వాదులకు వైఎస్ జగన్ అభయం

## - నేనున్నా.. మీ కండగా పార్టీ కోసం పని చేయండి - సంజీవపురం శిబిరంలో సీఎం జగన్ బుజ్జగింపులు - శింగనమల, అనంతపురం అర్బన్ నేతలతో భేటి



జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో సంజీవపురం క్యాంపులో వైసీపీలో చేరుతున్న పుట్టపర్తి టిడిపి నాయకులు, చిత్రంలో పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి కూడా ఉన్నారు.

**అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా రంగంలోకి దిగి వైసీపీలో అసంతృప్తి వాదులతో బుజ్జగింపులకు శ్రీకారం చుట్టారు. వారి సమస్యలు, అభిప్రాయాలు విని నేనున్నా మీకు అండగా నన్ను మీరు ఎప్పుడైనా కలవచ్చు. ప్రస్తుతం పార్టీ అధిష్టాన వర్గం ఎంపిక చేసిన ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను కలిసి కట్టుగా పనిచేసి గెలిపించుకుని రావాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అసంతృప్తి వాదులకు దిశ నిర్దేశం చేసిటన్లు తెలియవచ్చింది. శింగనమల, అనంతపురం అర్బన్, పెనుకొండ, రాప్తాడు, ధర్మవరం, పుట్టపర్తి శాసనసభ స్థానాల్లో పలువురు నేతలతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గాల వారీగా వేరువేరుగా మాట్లాడినట్లు సమాచారం. ఒకానొక దశలో ఎమ్మెల్యే అభ్యర్థులపై కొందరు ఫిర్యాదులు కూడా చేయగా వాటిని సీఎం ఆలకించి ప్రస్తుత ఎన్నికల్లో వైసీపీ గెలుపే ధ్యేయంగా పని చేయాలని ప్రత్యేకంగా సీఎం ఆదేశించినట్లు సమాచారం. ఏఏ నియోజకవర్గాల్లో ఎవరెవరు తటస్థంగా ఉన్నారు, ఎవరెవరు అసంతృప్తితో ఉన్నారో అలాంటి నాయకుల పేర్లను ఐ ప్యాక్ బృందం సీఎం కార్యాలయానికి ముందుగా నివేదించినట్లు తెలిసింది. ఆ నివేదికల ఆధారంగా అసంతృప్తితో ఉన్న నాయకులందరినీ నియోజకవర్గాల వారీగా సీఎం జగన్ వద్ద హాజరయ్యే విధంగా వైసీపీ నాయకులు యత్నించారు. అందులో భాగంగా శింగనమల శాసనసబ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి ఎం.వీరాంజినేయులు ఎంపికపై కొందరు బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేసి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అందులో భాగంగా శింగనమల నియోజకవర్గ వైసీపీ నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి, గార్లదిన్నె నారాయణరెడ్డి, తరిమెల గోకుల్‌నాథ్‌రెడ్డి, చామలూరు రాజగోపాల్, బుక్కరాయ సముద్రం రాజశేఖర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి రామకృష్ణ తదితరులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో సంజీవపురం క్యాంపులో బేటీ అయ్యారు. ఈ బేటీలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తదితరులు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ సందర్భంగా అసంతృప్తి వాదులు తమ అభిప్రాయాలను పార్టీలో తమ ఇబ్బందులను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఎన్నికల్లో శింగనమల వైసీపీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పని చేయాలని మీకు ఎలాంటి సమస్య ఉన్నా ఎవరితో ఇబ్బంది ఉన్నా తమతో కలవచ్చని సీఎం వారికి హితవు చెప్పినట్లు సమాచారం. ఈ సంఘటనతో సీఎం ఇచ్చిన హామీతో శింగనమల నియోజకవర్గంలో వైసీపీ అసంతృప్తి నాయకులు మూడు నాలుగు రోజుల్లో పార్టీలో చురుగ్గా పని చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**అనంతపురం అర్బన్ నేతలు కూడా సీఎంతో బేటి :** అనంతపురం అర్బన్ స్థానానికి టికెట్ ఆశించి దక్కని నేతలు పార్టీలో స్తబ్దతగా ఉన్న నేతలు కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని సంజీవపురం క్యాంపులో బేటి అయినట్లు సమాచారం. అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు, ఉర్దు అకాడమి చైర్మన్ నదీం, అనంతపురం డిప్యూటీ చైర్మన్‌కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు చవ్వా రాజశేఖర్‌రెడ్డి, అనంతపురం మాజీ మేయర్‌రాగే పరుశురామ్ తదితరులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. అనంతపురం అర్బన్ స్థానంలో పార్టీ నేతలు తమను పట్టించుకోలేదని తమకు ఎలాంటి గుర్తింపు లేదని కొందరు నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్నా తమకు టికెట్ దక్కలేదని కూడా అభిప్రాయ పడినట్లు సమాచారం.



వేదవిద్యార్థులకు సంస్కృత పుస్తకాలు అందజేస్తున్న ఇఒ

# 9నుండి వసంత నవరాత్రులు

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 1, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో ఈనెల 9 నుండి వసంత నవరాత్రులు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ క్రోధనామ సంవత్సరం ప్రారంభం ఉగాది పర్వదినం సందర్భంగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 9 రోజులు పలు రకాల వర్ణమయ పుష్పములతో దుర్గమ్మకు అర్చనలు నిర్వహిస్తామన్నారు. 9వ తేదీ ఉదయం శ్రీ అమ్మవారికి సుప్రభాత సేవ నిర్వహించిన అనంతరం శ్రీ అమ్మవారికి, ఉపాలయములందలి దేవతామూర్తులకు స్నపనాభిషేకం అనంతరం అలంకారం, నివేదన, మారతి, ఉదయం 8 గంటలకు శ్రీ అమ్మవారి దర్శనం ప్రారంభమవుతాయన్నారు. ఉదయం 8.15గంటలకు నవరాత్రుల కలశ స్థాపన, ప్రత్యేక పుష్పార్చనలను శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి మందిరము వద్ద ఏర్పాటు చేసిన వేదికవద్ద నిర్వహిస్తామన్నారు. ఉగాది సందర్భంగా మధ్యాహ్నం 3 గంటలకు పంచాంగ శ్రవణము ధర్మపథం వేదికపై జరుగుతాయని, సాయంత్రం 4 గంటలకు మండపపూజ, అగ్నిప్రతిష్టాపన, యాగశాలనందు రుద్రహోమం నిర్వహించి, సాయంత్రం 6 గంటలకు వెండి రథోత్సవాన్ని శ్రీ మల్లిఖార్జున మహామండపం నుండి నిర్వహిస్తామన్నారు. ఈ రథోత్సవం మహామండపం నుండి కనకదుర్గానగర్, బ్రాహ్మణవీధి, జమ్మిదొడ్డి, కోమలావిలాస్ సెంటర్, రమణయ్య కూల్‌డ్రింక్స్ షాపు, బోడెమ్మ హోటల్, 1టౌన్ పోలీస్ స్టేషన్, సామారంగం చౌక్, శ్రీనుహోటల్, బ్రాహ్మణవీది, రథం సెంటర్, కనకదుర్గానగర్ మీదుగా తిరిగి శ్రీ మల్లిఖార్జున మండపంకు చేరుకుంటుందన్నారు. అలాగే ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 16వ తేదీన క్షేత్రపాలక ఆంజనేయస్వామివారికి శ్రీ అమ్మవారి మెట్ల వద్ద గల శ్రీ ఆంజనేయస్వామివార్లకు అభిషేకం, ఆకుపూజ, 17వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా ఉదయం 10 గంటలకు ధర్మపథం వద్ద శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. 18 వ తేదీ ఉదయం పూర్ణాహుతి జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటలకు శ్రీ రాముల వారి పట్టాభిషేకం జరుగుతుందని భక్తులందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక పుష్పార్చన ఆర్జిత సేవలో పాల్గొనే భక్తులు రు.2,500 ఉభయ రుసుము చెల్లించి ఉదయం 9 గంటలకు దంపతులిద్దరు పాల్గొనవచ్చని, వారికి శేషవస్త్రం, శ్రీ అమ్మవారి శ్రీచక్రపీఠం, పెద్దలడ్డు ఒకటి అందిస్తామన్నారు.

- ఉగాదినాడు నిలిపివేసే పూజల వివరాలు:

దుర్గమ్మ ఆలయంలో ఈనెల 9న శ్రీ అమ్మవారి ప్రదక్షణలు, సుప్రభాతసేవ, వస్త్రాలంకరణసేవ, ఖడ్గమాలార్చన, గణపతిహోమం, నవగ్రహశాంతి హోమం, పల్లకీసేవ నిర్వహిస్తామని, అలాగే ఈనెల 9 నుండి 24వ తేదీ వరకు రుద్రహోమం, మృత్యుంజయహోమం, నిర్వహిస్తామన్నారు. శాంతికళ్యాణము, పల్లకీసేవలను 19వ తేదీ నుండి 27 వరకు నిలిపివేస్తున్నట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు.

- మూలానక్షత్రం సందర్భంగా శ్రీసరస్వతియాగం: దుర్గమ్మ ఆలయంలో మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం నాడు శ్రీ సరస్వతి యాగం నిర్వహించారు. పూర్ణాహుతి నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

- దుర్గమ్మసేవలో రాష్ట్ర రోడ్‌సేఫ్టీ అథారిటీ చైర్మన్:

దుర్గమ్మను సోమవారం నాడు రాష్ట్ర రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్, ఐపిఎస్ అధికారిణి అయిన అంజనా సిన్హా దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- వేదవిద్యార్థులకు సంస్కృతభాష పుస్తకాల పంపిణీ:

దుర్గమ్మ ఆలయం నిర్వహిస్తున్న వేదపాఠశాలను సోమవారం ఆలయ ఇఒ కెఎస్ రామారావు దర్శించారు. ఈ సందర్భంగా సంస్కృత భాషయొక్క విశిష్టతను ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన దశదిన సంస్కృత శిక్షణా శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం వేదవిద్యార్థులకు శ్రీ అమ్మవారి సుప్రభాతం, సంస్కృతభాష పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేదపాఠశాల ప్రిన్సిపల్ షణ్ముఖశాస్త్రి, ఉపాధ్యాయులు,. ఆలయాధికారులు పాల్గొన్నారు.

- దుర్గమ్మ ఆలయంలో పూలతో శ్రీచక్రం:

దుర్గమ్మ ఆలయంలో ధర్మపథం వేదిక వద్ద సోమవారం నాడు డా అనంతలక్ష్మి భవానీ సేవదారులతో కలిసి పుష్పాలతో శ్రీచక్రాన్ని చిత్రించారు. కార్యక్రమంలో ఇఒ కెఎస్ రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా అనంతలక్ష్మి ధార్మికోపన్యాసం చేశారు.

- లోకానికి ఆదర్శం శ్రీరామతత్వం: ధర్మపథంలో భాగంగా సోమవారం నాడు ధర్మపథం వద్ద శ్రీరామతత్వము అంశంపై సిహెచ్ వెంకటేశ్వర్లు ధార్మికోపన్యాసం చేశారు. లోకానికి శ్రీరామతత్వం ఆదర్శమని వివరించారు.

# ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న మీసాల గీత!



**విజయనగరం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి** విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత ఇండిపెండెంట్‌గా ఎన్నికల బరిలో దిగుతున్నారు... ఈమేరకు ఆమె నిర్ణయం తీసుకున్నారు...తన అనుయాయులతో చర్చించిన మీదట ఆమె ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని డిసైడ్ అయిపోయారు... నిజానికి ఆమె ఇప్పటి వరకూ సైలెంట్ మోడ్‌లోనే ఉన్నారు...గత ఎన్నికల్లో టిక్కెట్ రాకపోయినా..ఈసారి జరిగే ఎన్నికల్లో తనను ఎక్కడో అక్కడ ఎకామడేట్ చేయకపోతారా అనే ఆశతో ఆమె ఇప్పటి వరకూ వెయిట్ చేశారు...ఈ క్రమంలోనే ఆమె పేరు కాసేపు గజపతినగరం నియోజకవర్గం అని, మరి కాసేపు చీపురుపల్లి నియోజకవర్గం అని, మళ్ళీ అంతలోనే విజయనగరం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి అని ప్రచారం జరిగింది....ఈ ప్రచారాన్ని నిజం చేస్తూ టీడీపీ నిర్వహించిన ఐవీఆర్ఎస్‌లో కూడా ఆమె పేరును చేర్చి అభిప్రాయం తీసుకున్నారు...కానీ అంతలోనే...చీపురుపల్లికి కళా వెంకట్రావు పేరును, విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థిగా కలిశెట్టి అప్పల నాయుడి పేరును ఖరారు చేస్తూ అధికారికంగా జాబితా కూడా విడుదల చేశారు.. దీంతో సహజం గానే హతాశురాలైన మీసాల గీత ఆలోచనలో పడ్డారు... పుండు మీద కారం జల్లిన చందంగా జాబితా విడుదల చేసిన తర్వాతైనా పార్టీ హై కమాండ్ తనను పిలిచి ఏదో ఒకటి చెప్పకపోతుందా అని కూడా గీత ఎదురు చూశారు...చీపురుపల్లి లేకా, గజపతినగరం లేకా, విజయనగరం పార్లమెంటరీ టిక్కెట్ లేకా...అదీ ఇదీ ఏదీ లేక తనను పార్టీ హై కమాండ్ చిన్న చూపు చూడడం ఆమెను బాధించింది...ఏదీ ఇవ్వకపోగా, ఎక్కడా ఎకామడేట్ చెయ్యకపోగా కనీసం తనను పిలిపించి మాట్లాడకపోవడాన్ని ఆమె ప్రస్టేజ్‌గా తీసుకున్నారు...ఈ నేపథ్యంలో ఆమె క్లియర్‌కట్ నిర్ణయం తీసుకున్నారు... ఇండిపెండెంట్‌గా ఎన్నికల బరిలో దిగుతున్నారు...గెలుస్తామా, ఓడతామా అనేది సెకండరీ అని...కనీసం మాట వరసకైనా అనలేదని ఆమె అంటున్నారు...ఇండిపెండెంట్‌గా బరిలో దిగడం ఖాయమని ఆమె చెబుతున్నారు...

# వలంటీర్లను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి బదిలీ చేయాలి

## జైభారత్ నేషనల్ పార్టీ,లిబరేషన్ కాంగ్రెస్ నేతలు జె వివి లక్షీనారాయణ,విజయ్‌కుమార్ ఫిర్యాదు

**విజయవాడ,ఏప్రిల్ 1,ప్రభాతవార్తప్రతినిధి:** వాలంటీర్లుపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికార ముఖేష్:కుమార్ మీనాకు జైభారత్ నేషనల్ పార్టీ,లిబరేషన్ కాంగ్రెస్ నేతలు జె వివి లక్ష్మీనారాయణ,విజయ్‌కుమార్ ఫిర్యాదు చేసారు.వారిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాలని కోరారు.అనంతరం వివి లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని ఈసీని కోరినట్లు చెప్పారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు పెట్టాలని,వాలంటీర్లు, మెప్మా సిబ్బందిని బదిలీ చేయాలని కోరామని చెప్పారు. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులు జరగాలన్నారు,సస్పెండైన వాలంటీర్లు వైకాంగ్రెస్ పార్టీకి పనిచేస్తున్నారు.ఒక ప్రాంతానికి చెందిన వాలంటీర్లను వేరే ప్రాంతాలకు పంపాలన్నారు. ఉదాహరణకు చెందిన వారిని రాయలసీమ జిల్లాలకు పంపాలన్నారు.వాలంటీర్లు స్థానికంగా ఉంటే ఎన్నికలు పారదర్శకంగా జరగవన్నారు. ఎన్నికల సంఘం వాలంటీర్లను తొలిగించడం గాక,బదిలీ చేయాలన్నారు.వివి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో తమ పార్టీకి ప్రజల్లో ఆదరణ ఉందన్నారు.పార్టీ అభ్యర్దులను అన్ని నియోజకవర్గాల్లో నిలబెట్టే ఆలోచన ఉందన్నారు.ఇదే సందర్భంలో భావసారుపత్య కలిగిన పార్టీలతో కలసి ముందుకు సాగుతామన్నారు.ఎన్నికల్లో మద్యం,నగదు పంపిణీ నియంత్రించాలన్నారు.ఎన్నికల సంఘం తమ పార్టీకి టార్జిలైటు గుర్తు కేటాయించిందన్నారు.

# తాడిపత్రిలో భారీగా నగదు పట్టివేత

## రూ. 1.31 కోట్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

## ఆధారాలు లేకపోవడంతో ఐటీ అధికారులకు అప్పగింత



**తాడిపత్రి,ఏప్రిల్1, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల ప్రకటన వెలువడటంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఆదివారం సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో ముగ్గురు వ్యక్తుల నుంచి రూ.1,31,35,750 లు కోట్లు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ నగదు రవాణాను అరికట్టడంలో భాగంగా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు, డీఎస్పీ సీఎం గంగయ్య ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణ సీఐ మురళీకృష్ణ, రూరల్ సీఐ లక్ష్మీకాంతరెడ్డిలు చేపట్టిన తనిఖీల్లో ఈ నగదు పట్టుబడింది. తాడిపత్రికి చెందిన బంగారు వ్యాపారి షేక్ మస్తాన్ వలి, షేక్ నజీమున్నీసా, షేక్ రషీదా అనే ముగ్గురు వ్యక్తులు పోలీసుల తనిఖీలను చూసి అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో వారిని తనిఖీ చేయగా ఈ నగదు లభ్యమైనట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి రసీదులు వారి వద్ద లేకపోవడంతో ఆదాయపన్ను శాఖ అధికారులకు అప్పగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. షేక్ మస్తాన్ వలి ఇతర రాష్ట్రాల నుంచి బంగారు కొనుగోలు చేసి ఇక్కడికి తెచ్చి విక్రయిస్తుంటాడని తెలుస్తోంది.పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ గంగయ్య, సీఐలు మురళీకృష్ణ, లక్ష్మికాంతరెడ్డివివరాలు వెల్లడించారు.


# జగన్ మాదిగల ద్రోహి: ఎమ్మార్పిఎస్ నేత పేరెల్లి ఎలిషామాదిగ

**విజయవాడ, ఏప్రిల్ 1, ప్రభాత'వార్త' :** జగన్ మాదిగల ద్రోహి అని ఎమ్మార్పిఎస్ నేత పేరెల్లి ఎలిషామాదిగ ఆరోపించారు. సోమవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమారుడైన జగన్ మోహన్‌రెడ్డి ఆయన రాజకీయ వారసుడు మాత్రం కాదంటూ కొట్టిపడేశారు. మందాకృష్ణ మాదిగ పాల్గొంటున్న మార్చి 29న జరగాల్సిన మాదిగల సభను దుర్మార్గంగా జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అడ్డుకుందంటూ దుయ్యబట్టారు. ఈ సభను ఎట్టపరిస్థితుల్లోనూ జరిపి తీరుతామని ఆయన పునరుద్ఘాటించారు. ఫిబ్రవరి 6, 7, 8 తేదీల్లో సుప్రీంకోర్టులో రిజర్వేషన్ల వర్గీకరణ విచారణకు ఏపి ప్రభుత్వం తరుపునుండి ఢిల్లీకి లాయర్‌ను పంపకపోవడం వైసిపి మాదిగల ద్రోహిగా ముద్రించ బడిందన్నారు. అలాగే 29 రిజర్వ్‌డ్ సీట్లు వుంటే 19 మాలలకు కేటాయించి. 10 మాత్రమే మాదిగలకు కేటాయించారని ఆరో పించారు. ఈ సందర్భంగా ఆయన జగన్ ప్రభుత్వంపై ప్రశ్నలు సంధించారు. వర్గీకరణకు జగన్ ప్రభుత్వం అనుకూలంగా వుందా లేదా అని ప్రశ్నించారు. మాదిగల అభివృద్ధికి తోడ్పడతామని హామీ ఇచ్చిన ఎన్‌డిఏ కూటమికి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎన్నికల నిబంధనల ఉల్లంఘన - వైఎస్సార్సీకి సానుకూలంగా పనిచేస్తున్న అధికారులు

## - పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఒక్క క్షణం కూడ బాధ్యతల్లో ఉండే అర్హత లేదు - ఎన్నికల కమిషన్‌కు టిడిపి, జనసేన, బిజెపి నేతల ఫిర్యాదు

**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ వైసిపికి అనుకూలంగా అధికారులు పనిచేస్తున్నారంటూ రాష్ట్ర టిడిపి,బిజెపి, జనసేన నేతలు సోమవారం రాష్ట్రఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాకు ఫిర్యాదుచేశారు. వెలగపూడిలోని ఈసి కార్యాలయంలో ఆయన్ని మూడు పార్టీల నేతలు కలిశారు.. అనంతరం టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడూత, కొంత మంది ప్రభుత్వ అధికారులు యదేచ్ఛగా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ ప్రతిపక్షనేతలు, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఒక్క క్షణం కూడా ఆ పదవిలో ఉండే అర్హత లేదన్నారు. పల్నాడు పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజవకర్గాల్లో వైసిపిని గెలిపించి కానుకగా ఇస్తానని జగన్‌కు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ప్రమాణం చేశారని స్థానిక ప్రజలుచర్చించుకుంటున్నారని అన్నారు. నంద్యాల ఎస్పీకి ఈసి చీవాట్లు పెట్టినా అతని వైఖరిలో ఎలాంటి మార్పు లేదన్నారు. నంద్యాల జిల్లాలో టిడిపి కార్యకర్తలపై ఎన్ని దాడులు జరిగినా ఎస్పీ పట్టించుకోవటం లేదన్నారు. తిరుపతి కలెక్టర్ వైసిపి కార్యకర్తగా వ్యవహరిస్తున్నారని, వీరందరినీ తొలగించాలని ఈసీని కోరామన్నారు. ఈనెల 5లోపు పింఛన్లు పంపిణీ చేసేలా ఆదేశించాలని కోరామన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే పింఛన్లు రావని సోషల్ మీడియాలో వైసిపి తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. దీనికి బాధ్యులైన వారందరినీ అరెస్టు చేయాలని కోరామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఆగమేఘాలపై మంగళగిరి మునిసిపాలిటీకి రూ.700 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలపై లేని ప్రేమ ప్రత్యేకంగా మంగళగిరి మునిసిపాలిటీపై ఎందుకు ? అని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులోఉండగానే జీఓను ఎలా ఇస్తారని ప్రశ్నించారు.. ఈ జీవోను వెనక్కి తీసుకోవాలన్నారు. మంగళగిరిలో లోకేష్ గెలపు ఖాయమైందని, అందుకే వైసిపి ప్రభుత్వం అనైతిక చర్యలకు పాల్పడుతోందని అన్నారు.. తొలగించిన 440 మంది వలంటీర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, చర్చిలు, దేవాలయాల్లో వైసిపి నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించటం ఎన్నికల కోడ్ ఉల్లంఘనే అవుతుందన్నారు. గుంటూరు వైకాపా ఎంపి అభ్యర్థి కిలారు రోశయ్య, పొన్నూరు అభ్యర్థి అంబటి రాంబాబు తమ్ముడు అంబటి మురళీ కృష్ణ ఓ గ్రామంలోని చర్చిలో ప్రచారంనిర్వహించారన్నారు..మతం పేరుతో ఓట్లు అడిగారని అన్నారు.. వీరిపై చర్యలు తీసుకోవాలనికోరామని వర్ల రామయ్య తెలిపారు.. మేం చేసిన ఫిర్యాదులపై అన్ని అంశాలపై సిఇఒ సానుకూలంగా స్పందించి వాటిపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని చెప్పారని అన్నారు.



సోమవారం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి, జనసేన, బిజెపి నేతలు

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త



## ఆనంద్‌కుమార్‌కి ఒక అవకాశం ఇవ్వండి..

**ఆనంద్ కుమార్ సతీమణి మాలతి పిలుపు**


8లో

## పార్టీకి కార్యకర్తలే వెన్నుముక : ఎంపీ వైవీ సుబ్బారెడ్డి


12లో

## విశాఖ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తాం

**ఐక్యవేదికపై కూటమి అభ్యర్థుల సంయుక్త ప్రకటన -శ్రీభరత్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం**


8లో

## ఓటమి భయంతో జగన్‌రెడ్డి కొత్త నాటకాలు

**సరికొత్త డ్రామాలకు తెర తీస్తున్నాడు - మల్లవరం గ్రామంలో శంఖారావం**


12లో

## వైసీపీ పాలనకు చరమగీతం

**కూటమి అభ్యర్థి సీఎం రమేష్**


12లో

## తీవ్ర ఘర్షణలకు దారితీసిన యలమంచిలి టీడీపీ సమావేశం


8లో

## ఆడారి గెలుపు కోసం కుటుంబమంతా ప్రచారంలోకి..


12లో

## తమ నాయకునిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్న వాలంటీర్లు

**మూకుమ్మడిగా రాజీనామా చేసిన వైనం -ఆదీప్‌రాజ్ వెంట నడిచేందుకు సిద్ధం..**


8లో

## ఆ రెండు పత్రికలు ప్రజల్ని ఫూల్ చేస్తున్నాయి



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఏప్రిల్1న ఆ రెండు పత్రికలు ప్రజలను ఫూల్ చేస్తున్నాయని వారికి చంద్రబాబునాయుడుతో టిడిపితో ఉన్న సంబరాలు సిటిజన్ ఫర్ డెమెక్రసీ అని నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ఆధ్వర్యం లో పెట్టారని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనా రాయణ అన్నారు. సిటిజన్ ఫర్ డెమోక్రసీ అని నిమ్మగడ్డరమేష్‌కుమార్ ఆధ్వర్యంలో పెట్టారని, వాలంటీర్లుతో పెన్షన్ పెంచడానికి వీలులేదు. దానివల్ల వైసిపికి మేలు మిగతా 8లో

## పెన్షన్లపై ఆంక్షలు పెట్టడం సరికాదు : ముత్తంశెట్టి


8లో

## వచ్చే ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యేగా నన్ను ఆహ్వానించండి

**వైఎస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి**


8లో

## ఆదర్శ నియోజకవర్గమే నా లక్ష్యం

**ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్**


8లో

## జగనన్న చేసిన అభివృద్ధిని చూసే వైసీపీలో చేరుతున్నారు

**టీడీపీ పార్టీ నుంచి వైసీపీ పార్టీలోకి చేరికలు -19వ వార్డు నుంచి 150 మంది టీడీపీ నుంచి వైసీపీ పార్టీలోకి -పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎంవివి**


12లో

చంద్రబాబు పెన్షన్‌దారులకు పింఛను అందకుండా చేస్తున్నారని

## దుష్ప్రచారం తగదు : మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

లక్ష 35వేల మంది సచివాలయం సిబ్బంది గ్రామ కార్యదర్శులు ఇతర ప్రభ్వు ఉద్యోగుల ద్వారా పింఛన్లు ఒకటవ తేదీన వారి ఇంటికి చేర్చేందుకు వైసీపీ ప్రభుత్వం యుద్ధ ప్రతిపదినే చర్యలు తీసుకోవాల్సిన ఉండగా వాలంటీర్లుపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవడం వల్ల దాన్ని సాకుగా తీసుకొని తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడ పెన్షన్ దారులకు ఒకటో తేదీని పెన్షన్ అందుకుంటా చేస్తున్నారని చేస్తున్న దుష్ప్రప్రచారాన్ని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ జగన్‌రెడ్డి ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఒకటవ తేదీన ఇవ్వవలసిన పెన్షన్ తాలుకా డబ్బును ఫిబ్రవరి 16వ మిగతా 12లో

## ఘనంగా ముగిసిన శ్రీ సుదర్శన నారసింహ మహాయజ్ఞం

**ఐదు రోజులుగా సింహగిరిపై బ్రహ్మోత్సవ శోభ -వేడుకగా శాంతి కళ్యాణం -దాతలకు, రుత్వికులకి, సేవకులకు ఈఓ ఘన సన్మానం -అప్పన్న స్వామి ఆదేశించారు.. దేవస్థానం సిబ్బంది సమిష్టిగా శ్రమించారు : ఈఓ శ్రీనివాసమూర్తి**


12లో

## వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు దామా ఆధ్వర్యంలో 86వ వార్డులో ఎన్నికల ప్రచారం

**గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి అమర్నాథ్**


12లో

## ట్రాఫిక్ మేనేజర్‌కు ఘన సత్కారం

**పోర్టు నూతన రికార్డులను నెలకొల్పి చరిత్ర పుటల్లో పేరును పునర్లిఖించింది -పోర్టు సరుకు రవాణాలో నూతన అధ్యాయాన్ని నెలకొల్పింది - పోర్టు చైర్‌పర్సన్ డా.ఎం.అంగముత్తు**



12లో

## ప్రశాంత నగరాన్ని పులివెందుల ఫ్యాక్షన్‌కు అడ్డాగా మార్చారు


12లో

ఇదే మీ కర్మ మా
విశాఖకు జగన్మోహన్‌రెడ్డి..
-మీరొచ్చాక ఏపీను హత్యాంధ్రప్రదేశ్‌గా
మార్చేశారు -పట్టపగలు నగరంలో
రౌడీ మూకలు కత్తులు చేతబూని
వీధుల్లో చెలరేగిపోతున్నారు -ట్విట్టర్
వేదికగా మాజీ మంత్రి
గంటా ఫైర్

## పింఛనుపై అధైర్యం వద్దు..

**ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు భరోసా**


8లో

# జీవి.రామచంద్రరావు ఆధ్వర్యంలో పలువురు వైసీపీలో చేరిక





విశాఖపట్నం,ఏప్రిల్ 1 ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గంలో వైసీపీ నాయకులు జీవి.రామచంద్రరావు ఆధ్వర్యంలో పలువురు వైసీపీలో చేరారు. ఈ మేరకు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ వారందరికి కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా జీవి.రామచంద్రరావు మాట్లాడుతూ ఆరిలోవ, కేఆర్ఎం కాలనీ, హెచ్.బి.కాలనీకి చెందిన టీడీపీ ,జనసేన పార్టీలకు చెందిన యువత పార్టీలో చేరారని తమ నియోజక వర్గంలో ఎంవివి సత్యనారాయణ గెలుపు ఖాయ మైపోయిందని ఇంక ఎన్నికలు జరగడమే ఉందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తన అభిమానులు అంతా టీడీపీ లో జనసేన తోపాటు ఇతర పార్టీలో కూడా ఉన్నారని వారంతా ఇప్పుడు వైసీపీ జైకొడుతున్నారని ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ జీవి.రామ చంద్రరావు రాక తనకు మరింత బలం పెరిగిం దని ఆయన సేవలు తాను ఎప్పటికీ మరువలేనని పార్టీ విజయం కోసం ఆయన ఎంతో కష్టపడి తున్నారని అభినందించారు. ఆయన ఎంతో ఆయ న వెనుక ఉన్నా వాళ్ళుకూడా తనకు అండే అని ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మొల్లి అప్పారావు పాల్గొన్నారు.

## అవంతి పాలనే ఓ ప్రభజనం....

## గెలుపు కోసం ఆయన వెంటే భీమిలి ప్రజానీకం-ఎన్నికల ప్రచారంలో భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

అవంతి పాలనే ఓ ప్రభజనం గెలుపు కోసం ఆయన వెంటే భీమిలి ప్రజలు వున్నారని, సీనియర్ నాయకులు అక్కరమాని రామానాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం 1వ వార్డులో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. 15వ రోజు 1వ వార్డులో జరిగిన గడప గడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. భీమిలి వైసీపీ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రచారంకి విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రచారంకి విచ్చేసిన అవంతికి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టగా నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీతో సాదర స్వాగతం పలకడం జరిగింది. ప్రచార కార్యక్రమంలో భాగంగా ముత్తంశెట్టి నవ భారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి జై భీమ్ నినాదాలు పలికారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీని పార్లమెంట్ సభ్యురాలు గెలిపించడానికి మీరు సిద్ధమా అని అవంతి ప్రజలను అడుగాగనే మేమంతా సిద్ధం అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం కార్యక్రమంలో ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేను ఏ మంచి శుభకార్యం జరపటముకున్న మత్స్యకారులకు ఇలవేల్పు అయిన గంగమ్మ తల్లి దీవెనలతో ప్రారంభి స్తానని తల్లి దీవెనలు తోనే ప్రతీసారి గెలవడం సాధ్యం అవుతుంది అని, ఈసారి కూడా తల్లి దీవెనలతో పాటు నాయకులు ప్రజలు కార్యకర్తలు తోడ్పాటుతో గెలవడం ఖాయమని కత్తి మీద సాము లలాంటి ఇదే భీమిలిలో ప్రజలు నన్ను రెండు సార్లు ఆషామాషీగా గెలిపించలేదని నిరంత రం ప్రజలు మధ్య ఉండి వారికి అవసరమయ్యే సేవలు అందించాలన్నదే లక్ష్యంతో భీమిలి ప్రజలు పట్ల అంకిత భావంతో పనిచేయడం వల్లనే ప్రజలు నాకు ఎప్పుడూ మద్దతు పలకడం చేసారని, ఎలక్షన్ ముందు మాటలు చెప్పి తరువాత కనబడకుండా ఉండటం నాకు రాదని చేతలతో ప్రజలకు మంచి సేవలు అందించడం నాకు తెలిసిన పాలన అని, చాలా మంచి భీమిలిలో అభివృద్ధి ఎక్కడ అని సోషల్ మీడియాలో ఏవేవో ప్రచారాలు చేస్తూ ఉంటారు వారందరికీ నేను చెప్పేది ఒకటే..అభివృద్ధి అనేది వాట్సప్ గ్రూపుల్లో సోషల్ మీడియాలోనే మీ లేనిపోని ఆరోపణలలోనో కనపడదు ఒకసారి గ్రామాల్లో వార్డుల్లో వెళ్లి చూస్తే కనపడుతుంది ఇదే భీమిలి నియోజకవర్గంలో గత ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న దీర్ఘకాలిక సమస్యలను చాలా వరకూ పరిష్కారం చేయడం జరిగింది అని, ఈ 5ఏళ్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తోడ్పాటుతో 2,500 కోట్లు సంక్షేమం అభివృద్ధికి కింద ఖర్చు చేయడం జరిగిందని గత ప్రభుత్వాల పాలనలో సం..కి ఒక నియోజకవర్గంకి కేవలం 4కోటలు మాత్రమే నిధులు మంజూరు చేసి అభివృద్ధి పథంలో నడపడం రాజకీయ చరిత్రలో ఇదే ప్రథమం అని, జీవీఎంసీ మధురవాడ జోన్‌లో పార్కులు నిర్మాణం అలాగే పార్కులు అభివృద్ధి చేయడం జరిగింది. అని, గడప గడపలో గుర్తించిన సమస్యలు పరిష్కారం చేయడం జరిగింది. అని మాయ మాటలతో కోటలు కట్టడం మాకు రాదు చేతలతో చేసి చూపించడమే మాకు తెలిసిన పాలన అని, ఎలక్షన్‌కి ముందు ఏదైతే మాటి చ్చానో అదే మాట ప్రకారం అంచె అంచెలుగా భీమిలి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని గతంలో రెండు సార్లు ఇదే భీమిలిలో నన్ను గెలిపించారని రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జీవీఎం సీ వైసీపీ శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్‌లు గృహసారధులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆదర్శనియోజకవర్గమే నా లక్ష్యం...

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఆదర్శ నియోజకవర్గమే నా లక్ష్యం అని వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్ దక్షిణ నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపీ ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ రైల్వే న్యూ కాలనీ లక్ష్మీ గణేష్ ఆలయం వద్ద నుంచి ప్రచారం ప్రారంభించారు. జిల్లా టీడీపీ అధ్యక్షులు గండి బాబ్జి ప్రచారంలో పాల్గొని గ్లాస్ గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థించారు ఈసందర్భంగా ప్రజలను గ్లాస్‌గుర్తుకు ఓటేసి కూటమి అభ్యర్థి అయిన నన్ను గెలిపించండి మీ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని చెప్పారు.

## 86వ వార్డులో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు దామా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

విశాఖ గాజువాక నియోజకవర్గంలో మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ ఎన్నికల ప్రచా రం 86వ వార్డు ఇంచార్జి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు ఆధ్వర్యంలో కుర్మన్న పాలెం 86వ వార్డు రాశాలమ్మ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈప్రచారంలో అధిక సంఖ్యలో జనం హాజరయ్యారు ప్రతి ఇంటి నుంచి పిల్లపాపలతో మహిళలు బయటకు వచ్చి ప్రచారంలో పాల్గొన డం గమనార్హం ఈ సందర్భంగా మంత్రి అమర్నాధ్ ప్రచార కరపత్రాలను అందజేస్తూ తనకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిదులుగా పాల్గొన్న వైస్సీర్సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు డాక్టర వై వి సుబ్బారెడ్డి విశాఖ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి బొత్సా ఝాన్సీ పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, వివిఎన్ఎం రాజా స్థానిక కార్పొరేటర్ జిసిఎస్ కన్వీనర్లు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు 86 వవార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆ రెండు పత్రికలు ప్రజల్ని ఫూల్ చేస్తున్నాయి

7వ పేజీ తరువాయి..

జరుగుతుందని చెబుతున్నారు. గత ఇన్ని సంవత్సరాలుగా వాలంటీర్లు పంచుతున్నారని, ఇప్పుడు మారిపోతారామూడు లక్షల మంది పని..ఇంతకు ముందు ఏదైతే పంచాయతీ ఆఫీస్‌కి వెళ్ళి పెన్షన్ తెచ్చుకోవాలో అదేపనికి మోసానికి పాల్పడుతున్నారు. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేక అని తప్పురాతలురాయడం, 60లక్షల మంది పేదవారికి పెన్షన్ ఇస్తుంటే అడ్డుకోవడం సబబా.... మూడు నెలలు ఇదే ఇబ్బందులు, మూడు లక్షల మంది పనిచేయించడం వీలు అవుతుందా; రమేష్‌లాంటి వ్యక్తులు చేస్తున్నది తప్పు అని, వారిని దేవుడు క్షమించడన్నారు.వృద్ధులు, వికలాంగులకు ఏమి సమాధానం చెబుతారని బొత్స ప్రశ్నించారు. మానవత్వం ఉండొద్దా..ఆలోచన చేయాలి..సరిదిద్దుకోవడానికి కూడా అవకాశం లేదు.ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయండి అని నంగనాచి లాగా లేఖలు రాయడం, సచివాలయ ఉద్యోగుల్ని నియమించినది జగన్‌మోహన్‌రెడ్డి...మరి వాళ్ళు మా మనుషులేకదా వాలంటీర్లు మీద బురదచల్లి, ఆడపిల్లల్ని ఎత్తుకు పోతారు అని చెప్పి ఆ తర్వాత నాలుక కరుచుకున్నారు. విలేకరులైనా తప్పుచేస్తే చట్టం తన పనితాను చేసుకుపోతుందన్నారు. చంద్రబాబునాయుడు దుర్బిద్ధి వలన, నిమ్మగడ్డ రమేష్‌కుమార్ చేసే పనులు వలన పేదలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

## 91వ వార్డు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆడారి



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం 91వ వార్డులో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహర భాస్కరరావు ఆధ్వర్యంలో విశాఖ వైసీపీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుచ్చిరాజుపాలెంలో ప్రారంభమైన ప్రచారంలో భాగంగా ఆయనకు ముందుగా ఆనంద్‌కుమార్‌కి వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు అభిమానులు పూలమాలలు సాలువలతో సత్కరించి స్వాగతం పలికారు ఈసందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచిపెట్టి వారి సమస్యలు విన్నారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మీరు ఓటు వేయాల లేదన్నది మీరే నిర్ణయించుకోవాలని ప్రజలను కోరారు. ఈసందర్భంగా వీరు ప్రతి ఒక్కరికి కరపత్రాలు పంచి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ వైయస్ జగన్మోహన్‌రెడ్డి మరల ముఖ్యమంత్రిగా ఎందుకు రావాలా అన్న విషయాన్ని ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో గేదెల మరళీకృష్ణ,గుని శెట్టి శ్రీనివాసరావు, గొర్లె అప్పలస్వామి నాయుడు, వివిధ వార్డుల కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు ఇన్చార్జులు మండల పార్టీ అధ్యక్షులు జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## తమ నాయకుని పై వున్న అభిమానాన్ని చాటుకున్న వాలంటీర్లు

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం తానం గ్రామంలో వాలంటీర్లు తమ నాయకునిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు ఒకేసారి 23మంది వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేసి తమ స్వామి భక్తిని చాటుకున్నారు. పెందుర్తి వైసీపీ అభ్యర్థి శాసనసభ్యులు అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ వెంట నడిచేందుకు సిద్ధమైన వాలంటీర్లు జై జగన్, జై అదీప్‌రాజ్ అంటు నినాదాలు చేశారు. తనను నమ్ముకున్న వలారిని ఎన్నటికి విడిచి పెట్టనని, వారికి అన్ని విధాలా అండగా నిలుస్తానని ఆదీప్‌రాజ్ హామీ ఇచ్చారు రాష్ట్రాభివృద్ధి అలాగే నియోజకవర్గం అభివృద్ధి కేవలం జగనన్న పాలనలోనే సాధ్యమవు తుందని ఆదీప్ రాజ్ అన్నారు. తనమీద ఎనలేని అభిమానాన్ని చూపిస్తూ తమకు ఉపాధినిస్తున్న ఉద్యోగాలకు రాజీనామా చేసి ముందుకు వచ్చిన సైన్యం తనకు నూతన ఉత్తేజాన్ని కలిగింప చేశారని ఆయన హర్షం వ్యక్తం చేశారు రానున్న ఎన్నికల్లో మరోసారి వైసీపీ గెలుపు తధ్యమని ఆయన గెలుపు ధీమా వ్యక్తం చేశారు.

## ఆనంద్‌కుమార్‌కి ఒక అవకాశం ఇవ్వండి...

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

వైఎస్ఆర్సిపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌కి మద్దతుగా ఆయన సతీమణి మాలతి వైఎస్ఆర్సిపీ పశ్చిమ నియోజవకర్గ కోఆబ్జర్వర్ పేడాడ రమణకుమారితో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈమేరకు 90వ వార్డు బుచ్చిరాజుపాలెం పరిసర ప్రాంతాల్లో వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను, వార్డు ఇన్చార్జ్ చుక్కప్రసాద్‌రెడ్డితో కలిసి గడపగడపకు వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆమెకు మహిళలు బొట్టుపెట్టి హారతలుతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లి ఆడారి ఆనంద్‌కుమార్‌ని గెలిపించుటకు మీ భవిష్యత్తు బాగుంటుందని తెలియజేశారు. ఆనంద్‌కుమార్‌కి ఒక అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించి దీవించాలని ఆమె కోరారు. గత 18నెలలగా ఆడారి ఆనంద్‌కుమార్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసే మీరు ఓటు వేయండి అని తెలియజేశారు. ప్రతి గడపకి వెళ్ళి వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కరపత్రాలు పంచిపెట్టి జగన్మోహన్‌రెడ్డిని మరల మనం ముఖ్యమంత్రి ఎందుక చేసుకోవాలో అని వివరించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోన కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు, మండలపార్టీ అధ్యక్షులు జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్పీలు, వైసీపీ కార్యకర్తలు, వైఎస్ ఆర్సిపీ కుటుంబ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పింఛను పై అధైర్యం వద్దు....

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

పెన్షన్ పంపిణీ పై అధైర్యం చెందవద్దని ఎన్నికల అనంతరం తిరిగి లబ్దిదారుల ఇంటికే వాలంటీర్ లు పెన్షన్ చేరువేస్తారని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు అన్నారు. ఈ మేరకరు జీవీఎంసీ 43వ వార్డు పరిధి వెంకటేశ్వర కాలనీ వద్ద వార్డు కార్పొరేటర్ ఉషశ్రీతో కలిసి కె కె రాజు సోమవారం మార్నింగ్ వాక్ నిర్వహించారు. దీంతో పలువురు వృద్ధులు కె కె రాజును కలిసి తమకు ఇంకా పెన్షన్ అందలేదని మొరపెట్టుకున్నారు. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో కొంతమంది నాయకులు స్వార్థంతో పెన్షన్ పంపిణీ పై సందికత్త నెలకొందని వారికి వివరించారు. తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం జూన్ 4వ తేదీ నుంచి లబ్ధిదారుల గడపకే పెన్సన్ చేరుతుందని భరోసా ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రజలుతో కొంతసేపు ముచ్చటించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్ళీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వికెపిసిపిఐఆర్ చొక్కాకుల వెంకటరావు, సీనియర్ నాయకులు పైడి రమణ, దుప్పలపూడి శ్రీను, గంగా మహేష్, టాగూర్, సురాబత్తల తిరిపతి, బైరా వెంకట్, భాద శ్రీనివాస్, సిర్రా లక్ష్మణ్, కంచు పద్మశేఖర్ మట్టా రాణి, బంగారమ్మ, గరికి రమ, నరసయ, రంజాన్ వల్లి యం గోపి రమణ నెడ్డి నేతల కుమార్ సీనియర్ నాయకులు, హరిపట్నాయక్, గోవింద్, అంబటి శైలేష్, సునీల్ బొట్ట రాజు పార్టీ ముఖ్య శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లపై ఆంక్షలు పెట్టడం సరికాదు : ముత్తంశెట్టి

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

భీమిలి స్దానిక అవంతి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్న భీమిలి నియోజక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద ప్రజలకు పథకాలు అందకుండా చంద్రబాబునాయుడు చవకబారు రాజకీయాలు చేస్తున్నారని వయో వృద్ధులకు సంబంధించిన పెన్షన్ వయోవృద్ధులకు సంబందించిన పెనేషన్లను వాలంటీర్లు ద్వారా ఇవ్వడం పై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి పెన్షన్లను ఇవ్వకుండా ఆఫ్‌చేయించడం సరికాదని విమర్శించారు ప్రస్తుత రాజకీయ పరిణామాలు మారిపోతున్నాయని అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేయడం తగదని ముఖ్యంగా పేద ప్రజల పట్ల ఆయనకు ఎందుకు ఇంత పగని ఈ వయసులో వృద్ధులు పెన్షన్లు తీసుకోవడం ఇబ్బంది ఉండటం వలన వాలంటీర్లు ద్వారా ఇవ్వడం జరిగేదని దీనిని కూడా రాజకీయ కోణాల్లో అధికార పార్టీకి లబ్ధిచేకూరు తుందని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లి ఆఫ్ చేయించడం దుర్మార్గమని వాలంటీర్లుపై ఎందుకు ఇంత కక్ష వహించారని కరోనా కష్టకాలంలో వాలంటీ ర్లు చేస్తున్న సేవలు అసమానమని మన సచివాలయాల వాలంటీర్లు వ్యవస్థను పక్క రాష్ట్రాలైన తమిళనా డు ముఖ్యమంత్రి స్టాలిన్ ఈ పథకాలను తమ రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని దీన్నిబట్టి ప్రజలకు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో సమాజంలో మార్పు రావాలని ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం కావాలా లేక ప్రజలకు ఇబ్బందులు పెట్టే ప్రభుత్వం కావాలని ఆలోచించి ఓటు వేయాలని తెలియజేశారు. మూడు నెలలపాటు వృద్ధులకు ఈ యాతన తప్పదని మన ముఖ్యమంత్రి అన్ని వర్గాల వారికి మంచిచేశారని అటువంటివ వ్యక్తి రాష్ట్రానికి ఎంత అవసరమని ప్రజలే ఆలోచించి ఓటు వేయాలని తెలియజేశారు. వైయస్సార్ పార్టీ నుంచి వెళ్లిపోయిన కొందరు వ్యక్తులు పార్టీకి కట్టుబడి పని చేస్తామని చెప్పారని తెలిపారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి నియోజకవర్గాలు మార్చే గంటా శ్రీనివాసరావుకు మానాయకులు జోలికి గాని కార్యకర్తలకి గాను ఎటువంటి అవాస్తవా ప్రచారాలు చేపట్టిన తగిన బుద్ధి చెప్పే పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు ఎక్కడ పోటీ చేసిన గెలిచిన తర్వాత నియోజకవర్గానికి కనిపించకుండా తిరిగే గంటా తగిన బుద్ధి చెప్తావని హెచ్చరించారు.

## రోడ్ల పెంపుదల పేరుతో పేదలతో ఆడుకుంటున్న స్థానిక నాయకులు

### అరాచక పాలనకు పేదల బలి అవుతున్నారు అనడానికి మరొక నిదర్శనం

నర్సీపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీకి సంబంధించి కల్వర్టు నుంచి పట్టణంలోని అబీద్ సెంటర్ వరకు ఇరు వైపులా వంద అడుగుల రహదారి విస్తరణకు ప్రభుత్వ ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం సుమారు రూ.16 కోట్ల నిధులను కూడా విడుదల చేసినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా రహదారులకు ఆనుకుని ఉన్న గృహ, వాణిజ్య సముదాయాల యజమానులకు ముందుగా నోటీసులను జారీ చేశారు. 60 అడుగులు ముద్దు.. 100 అడుగుల వద్దు అంటూ వ్యాపారులంతా కలిసి ఆర్డీవో కార్యాలయానికి, మున్సిపల్ కార్యాలయానికి వినతిపత్రాలను అందజేసిన విషయం తెలిసిందే. యజమానులకు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. మరో పక్క మున్సిపాలిటీ సిబ్బంది ముమ్మర ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో రహదారికి ఇరువైపులా ఉన్న వర్తకులు, చిరు వ్యాపారులు బలవంతంగా కాలి చేయించి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం చేశారు. ఇంతలోనే ఎన్నికల కోడ్ రావడంతో ఎక్కడా పనులు అక్కడ ఆగి పోయాయి. నర్సీపట్నం టౌన్‌లోని ఎందరో పేదలు తమ బ్రతుకు జీవనం కోసం చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ రోడ్ల పక్కన బండి మరియు చిన్న షాపు వంటి వాటిని పెట్టుకుని బతుకు సాగిస్తుండగా ఈ అరాచక పాలన కన్ను వారిపై పడింది రోడ్డులు పెంచుతున్నాం అనే పేరుతో షాపులు అన్ని తీయించేసి రోడ్‌ను పగలగొట్టి ఆ రోడ్లను అలానే వదిలి పెట్టేశారు. దీనివలన ఎందరో అమాయకులు యాక్సిడెంట్ పాలవుతున్నారు. ఆ రోడ్డు పెంపుదలలో ఎందరో ప్రజలు తమ జీవనాధారాన్ని కోల్పో యారు. కానీ ఆ రోడ్డు మాత్రం ఎలాంటి అభివృద్ధి లేకుండా రోడ్లను పగలగొట్టి ఎక్కడ మట్టి అక్కడే ఎక్కడ గుంతలు అక్కడే పెట్టేశారు. దీని ద్వారా ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని స్థానిక నాయకులకు తెలియజేసిన సరే ఎలాంటి చలనం లేకుండా వ్యవహరిస్తుంది ఈ అధికార ప్రభుత్వం అని గత ప్రభుత్వం అయ్యన్న పాలనలో ఇలాంటి సమస్యలు ఎప్పుడూ పేదవారు ఎదుర్కోలేదని ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పేదలను దండుకు తింటుందని స్థానిక ప్రజలు తెలిపారు.

## వైసీపీలో చేరిన బర్మా కాందేశీకులు సంక్షేమ సంఘ సభ్యులు, నూకాంబిక మహిళా మండలి సభ్యులు



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు సమక్షంలో 49 వార్డు బర్మా క్వార్టర్స్‌కు చెందిన బర్మా కాందిశీకుల సంక్షేమ సంఘం నాయకులు, నూకాంబిక మహిళా మండలి సభ్యులు వైసిపిలో చేరారు. వీరికి కేకే రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరు పని చేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరొక్కసారి ముఖ్యమంత్రినీ చేయాలని సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్.రాజు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## తీవ్ర ఘర్షణలకు దారితీసిన ఎలమంచిలి టీడీపీ సమావేశం





విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఎలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన సమావేశం తీవ్ర ఘర్షణలకు దారితీసి ంది. పట్టణంలోని ఒక ప్రైవేటు కాంప్లెక్స్ ఆవరణలో తెలుగుదేశంపార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ సోదరుడు బిజెపీ నాయకులు కూడా ఆహ్వానించారు అయితే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు వర్గీయిలు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నియోజకవర్గం ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరారవు తెలియకుండా సమావేశాన్ని ఏర్పాటు చేయడం మీద అంటూ నియోజకవర్గం ఇన్చారి ప్రగడ సమావేశం ఏర్పాటు చేయాలి కానీ మీరు ఎవరు ఏర్పాటు చేయడానికి అంటూ ప్రగడ వర్గీయులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు దూసుకు వెళ్లారు దీంతో సమావేశం తీవ్ర ఘర్షణలకు వేదిక అయింది. ఒక పక్క జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగజగదీశ్వరావు కార్యకర్తలను సముదాయిస్తున్న ఎవరూ పట్టించుకో కుండా ప్రగడ వర్గీయులు మాజీ ఎంపీ పప్పుల చలపతిరావు వర్గీల మధ్య త్రీవ స్థాయిలో ఘర్షణలకు దిగారు. ఒకానొక స్థాయిలో ఒకరి మీద ఒకరు దాడి చేసేందుకు ప్రయత్నించారు. దీనిపై ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ జనసేన పార్టీలోని కొందరు కావాలనే తెలియజేశారని రెండుగా విభజించు కతున్నారని ఇది కరెక్ట్ కాదని అది నాయకత్వం చెప్పిన విధంగా తాను నడుచుకుంటున్నానని కానీ ఇక్కడ చూస్తే అలా లేదని జనసేన పార్టీ నాయకులు కొంతమంది విడదీసి చూడాలని చూస్తున్నా రని నాయకులు పెద్దలు దీనిపై దృష్టి సాధించాలని కోరారు. నియోజకవర్గం ఇన్చార్జిగా తాను ఉండగా నాకు సమాచారం లేకుండా సమావేశాన్ని ఏర్పాటు చేయడం మొదట ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నామంటూ ఎంపీ అభ్యర్థి రమేష్ సోదరుడు అక్కడి నుంచి వెళ్లిపోయారు. తెలుగుదేశం పాఈర్టీ క్రమశిక్షణకు మారుపేరు అంటూ అధినాయకత్వం పదేపదే చెప్తున్నా క్రింద స్థాయిలో మటుకు క్రమశిక్షణ లోపం కనిపిస్తుంది.

## వచ్చే ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యేగా నన్ను ఆహ్వానించండి

### వైఎస్ఆర్సిపీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

గోపాలపట్నం సుకన్య థియేటర్ ఆవరణంలో వైఎస్ఆర్సిపీ పశ్చిమ నియోజకవర్గం మైనార్టీ సంఘం అధ్యక్షులు షేక్ నాగూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వైఎస్ఆర్సిపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మాసంలో ముస్లింలు ఉపవాసం ఉంటూ కటోర ప్రార్థనలు చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. మీరందరూ నన్ను మీలో ఒక కుటుంబ సభ్యుడిగా భావించి ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందుకు నన్ను ఆహ్వానించడం చాలా ఆనందకరంగా ఉందని అన్నారు. ఆ విధంగానే నన్ను దీవించి వచ్చే ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యేగా ఆహ్వానించాలని అన్నారు. మీలో ఒకడిగా నన్ను భావించినప్పుడే మీ సమస్యలపై పూర్తి బాధ్యత తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ రాకపోతే మిగిలిన పనులు కూడా పూర్తి చేసుకోగలిగే వారమని ఆయన అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో ప్రతి మసీదు కు ఒక షాది కానా ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మానవత్వం ఉన్న వ్యక్తి ని ఆయన్ని గెలిపించుకోవాల్సిన బాద్యత మనందరిపై ఉందని అన్నారు ప్రతి ఒక్క కుటుంబానికి ఏదో ఒక రూపంలో సాయం చేసే మనసున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ని కొనియాడారు. ఈసందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్ఏ రహమాన్, జీవీఎంసీ కోఆప్షన్స్ సభ్యులు బెహరా భాస్కరఊావు పశ్చిమ నియోజకవర్గం వైసీపీ కోఅబ్జర్వర్ పేడాడ రమణకుమారి గొర్లె అప్పలస్వామి నాయుడు, ముస్లిం సంఘం సభ్యులు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీతోనే ఆర్థిక ఎదుగుదల సాధ్యం : కెకె రాజు

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనతోనే ఆర్థిక ఎదుగుదల సాధ్యమని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 51వ వార్డు పరిధి మాధవధార కళింగనగర్ ప్రాంతంలో వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్నికల వార్డు కార్యాలయాన్ని కెకె రాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ ప్రజలకు నేరుగా ఓటు వేయమని అడిగే హక్కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మనకు కల్పించారని అన్నారు. సీజన్ నాయకులు ఎన్నికల సమయంలోనే దర్శనం ఇస్తారని పచ్చనేతల కుటిల రాజకీయాలను ఎండగడుతూ ప్రజలకు వాస్తవ పరిస్థితులను ప్రజలు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఉత్తరాంధ్రకు వ్యతిరేకంగా ఉన్న దుష్టశక్తులను తరిమికొట్టే బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వికెపిసిపిఐఆర్ చైర్మన్ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, విఎంఆర్డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పేడాడ రమణకుమారి, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్‌రావు, కార్పొరేటర్లు



సారిపిల్లి గోవింద్, వావిలపల్లి ప్రసాద్, బర్కత్ ఆలీ, కెవిఎన్ శశికళ, వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, 51వార్డు సీనియర్ నాయకులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆనంద్ కుమార్‌తోనే అభివృద్ధి సాధ్యం



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్‌కి మద్దతుగా ఆయన సతీమణి మాలతి వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గ కో-అబ్జర్వర్ పేడాడ రమణికుమారితో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు 56వ వార్డు పైడిమాంబ కాలనీ పరిసర ప్రాంతాల్లో వార్డ్ అధ్యక్షులు ఆడారి శ్రీను ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆమెకు మహిళలు బొట్టుపెట్టి హారతులతో స్వాగతం పలికారు. ఆమె ప్రతి ఇంటికి వెళ్లి ఆడారి ఆనంద్‌కుమార్‌ని గెలిపించుకుంటే మీ భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ఆనంద్‌కుమార్‌కి ఒక అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించి దీవించాలని ఆమె కోరారు. గత 18నెలలగా ఆడారి ఆనంద్ కుమార్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసే మీరు ఓటు వేయండి అని తెలిపారు. ప్రతి గడపకి వెళ్లి వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కరపత్రాలు పంచిపెట్టి జగన్మోహన్‌రెడ్డిని మరల మనం ముఖ్యమంత్రి ఎందుకు చేసుకోవాలో అని వివరించారు. నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్‌చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు, ఆర్పీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాలంటీర్లు అంటేనే వణికిపోతున్న పెత్తందారులు..

## ఈనాడు రామోజీరావు ఎన్నోసార్లు వాలంటీర్ల వ్యవస్థపై విద్వేషం కక్కుతూ వార్తలు రాయించారు : పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

వాలంటీర్ల ద్వారా పెన్షన్ పంపిణీ చేయవద్దని చెప్పడం వల్ల సకాలంలో వృద్ధులకు పెన్షన్ అందకపోవడం వల్ల వృద్ధులు వికలాంగులు ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారని పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ అన్నారు. ఈమేరకు సోమవారం విశాఖ లాసన్స్ బే కాలనీ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గ వైసిపి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వాలంటీర్లు అంటే ఎందుకో భయం తెలపాలన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో వాలంటీర్లు చేసిన సేవలు ప్రపంచమంతా తెలుసన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన చంద్రబాబునాయుడు హామీలు మరిచి ఈరోజు అధికారి పార్టీ మీద కక్షపూరితమైన ఫిర్యాదులు చేసే ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ప్రతిదీ రాజకీయం చేస్తారా? మానవత్వం ఉండొద్దా? అని అన్నారు. వాలంటీర్లకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచించినా, హైకోర్టు అభిప్రాయపడినా ఇప్పటికిప్పుడు రెండున్నర లక్షలమందికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడం సాధ్యం కాని పని. గ్రామ, వార్డు సచివాలయానికిహావెళ్లి తీసుకోవాలని అన్నప్పటికీ, హావృద్ధులంతా ఇబ్బంది పడతారు. దీనికి కారణం ఏమిటని వారు తెలుసుకుని టీడీపీని మరింత ప్రజలు అసహ్యించుకుంటారు. వారు పట్టుబట్టి తెలుగుదేశం పార్టీకి గుణపాఠం చెప్పాలని నిర్ణయం తీసుకోవచ్చు. ఇప్పుడే ఆపివేసిన వాలంటీర్ల వ్యవస్థను టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే పూర్తిగా ఎత్తివేస్తారని ప్రజలు ఇప్పటికే భావిస్తున్నారన్నారు. దీనిపై ప్రజలలో ఇప్పటికే నిరసన వస్తుందని, ఆ నిరసనలను టీడీపీ చవిచూస్తోందని, ఇదంతా తెలుగుదేశం నిర్వాకమని తెలుసుకోవడం కష్టం కాదన్నారు. అప్పుడు బలహీనవర్గాల ప్రజలంతా, ముఖ్యమంత్రి హాజగనన్న అమలు చేస్తున్న స్కీముల లబ్ధిదారులంతా తెలుగుదేశంపై మరింత ఆగ్రహం చెందుతున్నారన్నారు. పెన్షన్లను అడ్డుకొని వారే తప్పుడు రాతలు రాస్తున్నాయని ధ్వజమెత్తారు. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిందెవరు? సిటిజన్ ఫర్ డెమొక్రసీ పేరుతో ఫిర్యాదు చేశారు. సిటిజన్ ఫర్ డెమొక్రసీ సంస్థకు సబ్బందం ఏమిటి, చంద్రబాబును దేవుడు క్షమించడు అని ఎంవివి ధ్వజమెత్తారు.



ఇన్ని నెలలు వాలంటీర్లు పెన్షన్లు పంపిణీ చేస్తే అప్పుడు రాని ఇబ్బంది ఇప్పుడెందుకు వచ్చింది అంటూ నిలదీశారు. టీడీపీ అదినేత చంద్రబాబు నాయుడు వలంటీర్లను పలుమార్లు అవమానించారు. వారిని మూటలు మోసే ఉద్యోగం చేసేవాళ్లని, ఆడవాళ్లను ఇబ్బంది పెట్టేవారని ఇలా పిచ్చి ఆరోపణలు చేశారు.హాజనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరో అడుగు ముందుకు వేసి వాలంటీర్లను కిడ్నాపర్లుగా అభివర్ణించారు. ఏపీ హాప్రజల పట్ల ఏ మాత్రం మానవత్వం లేనివారు, ప్రజల సంక్షేమం కోరుకోనేవారు. దుర్గార్గులు మాత్రమేహాఇలాంటి ఉత్తర్వుల కోసం ప్రయత్నిస్తారు. కనుక రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.

# అనకాపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన

అనకాపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

జీవీఎంసీ 81వ వార్డులో కార్పొరేటర్ పీలా సౌజన్య రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం పీలా సోమేశ్ నాయుడు వీధి, దాసరిగడ్డ రోడ్డు, సత్తమ్మ తల్లి గుడి రోడ్డు, గౌరీ సంఘం రోడ్డులో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ వారి సతీమణి నివేదితకు ప్రజలు పూల వర్షంతో అఖండ స్వాగతం పలికి అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడిచిన ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరింత అభివృద్ధి చేశారన్నారు. మే 13 జరగబోయే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే, ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఎంపీగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యేగా నేను పోటీ చేస్తున్నానని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఎమ్మెల్యేగా నాకు ఒక అవకాశం ఇస్తే అనకాపల్లి నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో డా.యశ్వంత్, పీలా శ్యామ్ గణేష్,గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా శివ, భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు, గౌరీ పిఎస్ చైర్మన్ వీళ్లూరి శివ సూరి, వీళ్లూరి ప్రసాద్, బుద్ధ జగన్, దాడి నారాయణ రావు, భేశెట్టి వార, కాంద్రేగుల సాంబ, సూరిశెట్టి శివాజి, కాంద్రేగుల శ్రీను, విళ్లూరి సంతోష్, మంత్రి మురళీకృష్ణ, కాంద్రేగుల రాము,బొడ్డేడా మోహన్, పేతకంశెట్టి గోపి దాడి గోపి, వేగి త్రినాథ్, కర్రీ ఉమా, కాంద్రేగుల తులసిరావు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# 2024 ఎన్నికల్లో తెలుగుదేశం విజయం తథ్యం

## గొలుగొండ మండలంలోని కొత్త మల్లంపేట పంచాయితీలో శంఖారావం కార్యక్రమం -కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు కలిసి గొలుగొండ మండలంలోని కొత్త మల్లంపేట పంచాయితీలో ఏర్పాటు చేసిన శంఖారావం సభకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా రాష్ట్రంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతూ బ్రతుకే భారమైలా చేశాడు మన చేతకాని ముఖ్యమంత్రి అని, బాబు అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికి సూపర్ సిక్స్ పథకాలు అందేలా చూస్తారని ఈ సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. నర్సీపట్నంలో తాను ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి రోడ్లు, హాస్పిటల్, కాలేజీలు పాడైపోతున్న ఈ ఎమ్మెల్యే పట్టించుకోలేని పరిస్థితిలో ఉన్నాడని తెలిపారు. హాస్పటల్లో కనీస సదుపాయాలు లేక డాక్టర్లు ప్రజలు ఇబ్బందులు మన ఎమ్మెల్యేకు కనబడడం లేదని రోడ్లు అన్నీ పాడైపోయి ఎన్నో యాక్సిడెంట్లు అవుతున్న కనీసం చీమకుట్టినట్టు లేదు మన ఎమ్మెల్యేకు అని చెప్పారు. ఈసారి తనను గెలిపించమని నర్సీపట్నంను అభివృద్ధి పథంలో మళ్లీ నడుపుతాను అని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జనసేన ఇంఛార్జి రాజాన సూర్యచంద్ర, తెలుగుదేశం మండల పార్టీ ప్రెసిడెంట్ నానిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు లోవరాజు, మాజీ నేటి సంఘం అధ్యక్షులు సన్యాసినాయుడు, మాజీ సర్పంచ్ సాంబమూర్తి, సీనియర్ నాయకులు సత్యనారాయణతో పాటుగా జనసేన, బిజెపి నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




# వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయం

## తూర్పు లో ఎంవివి రికార్డ్ మెజార్టీ ఖాయం కంచర్ల అచ్యుతరావు వెల్లడి



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

విశాఖ తూర్పు వైసీపీ నేత సినీ నిరా ్మత కంచర్ల అచ్చుతరావు ఆధ్వర్యంలో సుమారు 3వేల మంది టీడీపీ జనసేన బీజేపీ కార్యకర్తలు వైసీపీలో చేరారు ఆరిలోవ వద్ద గల ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలు భారీగా వైసీపీలో చేరడం విశేషం ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంవివి సత్యనారాయణ వైసీపీ నేత గన్నమనేని వెంకటేశ్వరరావు (జీవీ) హాజరయ్యి వారి చేతుల మీదుగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎంవివి మాట్లాడుతూ కంచర్ల ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు అభినందనీయం , అచ్చుతారావు చారిటబులు ట్రస్ట్ ద్వారా విద వైద్యం ఆలయాలకు ఆర్థిక సాయం చేయడం విశేషం ఇటువంటి సీఎం జగన్మోహన్‌రెడ్డి వుంటేనే ప్రజల సంక్షేమం బాగుంటుంది అన్నారు వంద శాతం హామీలు పనునలు చేసి ఎన్నికలకు వెళ్తున్న వైసీపీ గెలుపు ఖాయం ఈనెలలో ఇంకా పెన్షన్లు అందుకోలేని పరిస్థితి నెలకొంది అన్నారు. కొడుకు కుమార్తె చూడకున్నజగన్ పెన్షన్ ఇస్తున్నారు అని ప్రశంసించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే వాలంటీర్లు వ్యవస్థ రద్దు చేస్తారు పెన్షన్లు ను అన్ని పథకాలను జన్మ భూమి కమిటీకి అప్పగిస్తారు. తరువాత రద్దు చేస్తారు. బాబు 14ఏళ్ల పాలనాలి లో ప్రజా సంక్షేమం పట్టించుకోలేదు. ఈకార్యక్రమంలో వైసీపీ తూర్పు నియోజకవర్గం నేత అచ్చుతరావు మాట్లాడుతూ తూర్పులో 15వార్డుల నుంచి 500కుటుంబాలకు చెందిన టీడీపీ, జనసేన బీజేపీ కార్యకర్తలు మూడు వేల మంది వైసీపీలో చేరారు. జీవీ మాట్లాడుతూజగన్ చేసు ్తన్న పథకాలు అమలు నచ్చి స్వచ ్ఛందంగా వైసీపీలో చేరడం అభినందనీయం అన్నారు. అచ్చుతారావు స్ఫూర్తి తో వైసీపీలో చేరికలు పెరగడం సంతోషకరం తూర్పులో వైసీపీ జెండా ఎగరడం ఖాయం అన్నారు. ఈకార్యక్రమంలో ఐపిఐఐసీ డైరెక్ట ్ర్ మొల్లి అప్పారావు మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ,వైసీపీ యువజన నేత ఆళ్ళ శివగణేష్ అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో పుచ్చావిజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

దళిత నాయకులు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి పుచ్చవిజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథలుగా జిల్లా పార్టీ అధ్యక్షుడు గండిబాబ్జి, జిల్లా ప్రధానకార్యదర్శి పొలమరశెట్టిశ్రీనివాస్, ఎస్సీ సెల్ నాయకులు,బుదుమూరి గోవింద్, ఈతల పాక సుజాత, పాశర్లపూడి జాన్, బల్లవరపు చిన్నిజయరాజ్, రతన్‌కాంత్,సంతోష్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేక్ కట్‌చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి అందరికి పంచిపెట్టారు.

# విశాఖలో శాంతిభద్రతలకు విఘాతం జగన్ చలువే

జగదాంబ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



విశాఖలో శాంతి భద్రతలకు విఘాతం జగన్‌చలువే అని జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గండిబాబ్జి ఒక ప్రకటనలో తెలిపారు. జగన్‌రెడ్డి పరిపాలనలో ఏర్పడ్డ శాంతిభద్రతలపై స్పందిస్తు జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయిసరఫరాల మొన్న విశాఖలో డ్రగ్‌స కలకలం తర్వాత గన్స్‌నేడు కత్తులతో కొట్లాట ఇలా విశాఖపట్నంలో శాంతిభద్రతలు లేకుండా పోయాయని అన్నారు. విశాఖపట్నం స్మార్ట్ సిటీ అని పేరు చెబుతున్నప్పటికి గంజాయి సరఫరా డ్రగ్స్ దిగుమతులుతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నంకు చెడ్డపేరు తీసుకొచ్చిన ఘనత జగన్‌రెడ్డికి దకు ్కతుందని ఎద్దేవా చేసారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నుండి విశాఖపట్నంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని ఈ పరిస్థితి ఏర్పడడానికి జగన్‌రెడ్డి చలువేనని గండిబాబ్జి విమర్శించారు.

# ఎపిపిఎస్సీ చైర్మన్ గౌతం సవాంగ్, సిఎం సలహాదారు సజ్జలరామకృష్ణరెడ్డిపై ఫిర్యాదు

జగదాంబ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



ఎపిపిఎస్సీ చైర్మన్ గౌతం సవాంగ్, సిఎం సలహాదారుడు సజ్జలరామకృష్ణారెడ్డిపై టియన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్‌గోపాల్ త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసారు.గ్రూప్1 చుట్టూ 250కోట్లు కుంభకోణం జరిగిందని, ఎపిపిఎస్సీని వైఎస్ఆర్‌సిపి ఎస్సీ చేసారు. నిరుద్యోగులను మోసం చేసిన జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అని చెప్పుకునే అర్హత లేదు.ఈ వైసిపి పాలకులు లక్షలాది మంది నిరుద్యోగ యువత గుండెకోత చేసారని ఆరోపించారు. రాష్ట్రహైకోర్టు ఆదేశాలను కూడా బేఖాతరు చేసారని, గ్రూప్1 కుంభకోణంలో వైసిపి ప్రభుత్వంపై సిబిఐ విచారణ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ పార్లమెంటరీ అధ్యక్షుడు ఎస్.రతన్‌కాంత్, బోండా రవికుమార్,బొచ్చప్రవీణ్, వెనిగళ్ళ ప్రీతం, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# పింఛన్లు ఇవ్వలేక నాలుగురోజులు వెనక్కి నెట్టిన జగన్‌మోహన్‌రెడ్డి

జగదాంబ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



ఉట్టిగార్లెమ్మ ఆకాశానికి ఎగిరిందని... ఖజానాలో డబ్బులుఖాళీ అయిపోతే...పెన్షన్ ఇచ్చేసీన్‌లేక నాలుగురోజులు వెనక్కి నెట్టారని జనసేన కార్పొరేటర్‌పీతల మూర్తియాదవ్ ఆరోపించారు. సోమవారం పౌరగ్రంధాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ ముందుగానే ఫింఛన్ ఇచ్చే తేదీని నాలుగో తేదీకి మార్చేరని ..పెన్షన్ సొమ్ముతో పాటు.. వైసిపి అక్రమ సైన్యంతో నగదు పంచి పెట్టాలని ఆలోచన చేసింది..ఎన్నికల కమిషన్ ఈ వ్యవహారాన్ని గుర్తించి వాలంటీర్లు ఎవరు కూడా ఈనెల పెన్షన్ పంపిణిచేయకూడదని, వారి దగ్గర ఉన్న డివైస్‌లు, గాడ్జెట్‌లు కలెక్టర్ కార్యాలయం అప్పగించాలని ఆదేశించిందన్నారు. దీంతో తెలుగుదేశంపార్టీ చేసినట్టుగా...దీన్నిఏదో కూటమి సభ్యులు చేసినట్టుగా ఈ వైకాపా మూకలు మాట్లాడుతున్నాయన్నారు. పింఛను సొమ్ములతోపాటు...తాయిలాలు కూడా పంపకాలు చేయాలని...మాస్టర్ స్కెచ్ వేసుకున్న వైసిపి లీడర్‌కి ఇది మింగుడుపడటం లేదన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డికి ఐదేళ్ళు తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని. .ఇప్పుడు జనాల్ని చూస్తుంటే కొత్తగా కనిపిస్తుంది..అధికారం రాకముందు జనాల్లో ఉండి...వచ్చాక జనాలకు దూరంగా ఉన్నటువంటి ఏకైక వ్యక్తి జగన్మోహనరెడ్డి అని వ్యాఖ్యానించారు. అందుకే ప్రజలు ...చెప్పులతో స్వాగతం పలుకుతున్నారన్నారు. అయ్యా జగన్‌మోహన్‌రెడ్డి మీ సలహాదారులు మాటలు వింటే..మీరు శాశ్వతంగా ఫ్యాన్ కింద కూర్చోవడం ఖాయం..మేమంతా సిద్ధం సభల్లో..ఫ్యానుగాలికి కొట్టుకుపోతారంటున్నారు. అయ్యాజగన్‌మోహన్‌రెడ్డి మీ సలహాదారులు మాటలు వింటే.మీరుశాశ్వతంగా ఫ్యాన్ కింద కూర్చోవడం ఖాయం..అన్నారు.మేమంతా సిద్ధం సభల్లో..ఫా ్యను గాలికి కొట్టుకుపోతారంటున్నారు. ఎవరు కొట్టుకపోతారు? మీరుకొట్టుకుపోతారని చెప్తున్నారా...జాగ్రత్త ఫ్యాన్ స్పీడ్‌గా తిరిగితే...వైండింగ్ కాలిపోతుంది...ఫ్యాను పనిచేయకుండా పోతుంది..వైసిసి ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖ క్రికెట్లో దారునాతి దారుణాలు జరుగుతున్నా..కేవలం ఆంధ్ర మాత్రమే ఒరిస్సా వెస్ట్‌బెంగాల్ వాసులు సైతం మోసపోతున్నారు..టికెట్లను బ్లాక్‌లో అమ్ముకు న్నారు..వెయ్యి రూపయాల టికెట్‌ని 4000కి ఐదు వేల రూపాయలకు అమ్ముకున్నారు.ఇంతకు ముందు ఎప్పుడైనా మనం ఇలాంటిది చూసామా..మ్యాచ్ జరుగుతున్నటువంటి విశాఖ ఉత్తరాంధ్ర వాసులు కొనుక్కుందాం అంటే టిక్కెట్లు లేవు. ..కానీ మ్యాచ్‌కి కొద్ది గంటల ముందు స్టేడియం ముందు..వేసిన పిల్ల మెరిట్ టిక్కెట్లు అమ్మారు...దీనిపై విచారణ జరిపించాలని..ఎలక్షన్ కమిషన్ ఈ వ్యవహారం కూడా దృష్టిలో పెట్టుకో వాలి..ఆంధ్ర క్రికెట్ అసోసియేసన్ అటువంటి కొంతమంది వ్యక్తులు ఈ మ్యాచ్‌ని కూడా...ప్రచారం చేసుకుని...టిక్కెట్లు ఇచ్చిన ఘటనలు జరిగాయి. వస్తురూపంలో ఇచ్చినా ధనరూపంలో ఇచ్చినా మరి ఏ రూపంలో ఇచ్చినా అవి తాయిలాలే..ఒక వ్యక్తికి జెడ్‌కేటగిరి ఇవ్వాలంటే..మన కేంద్రమంత్రి త్వపరిధిలో...ప్రత్యేక కమిటి ఉంటుంది..ఆ కమిటి పూర్తిస్థాయి విచారన పరిశీలనా పరిశోధన చేసిన తర్వాత ఏ స్థాయి భద్రత ఇవ్వాలనేది నిర్ణయం తీసుకుంటారు..జెడ్ కేటగిరి ఇవ్వాలంటే మరింత సూక్ష్మ ంగా కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుంది..రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన భద్రత.ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు...ఈ రెండింటిని పరిగణలోకి తీసుకుంటారు.అసలు ఎన్నికలు వస్తున్నవేళ..ప్రచారసమయంలో...లోకేస్‌బాబు.. ఏదైనాప్రమాదం జరుగుతుందని..కేంద్ర ఇంటిలిజెన్‌స వర్గాల..సమాచా రంతో ..జెడ్ క్యాటగిరి భద్రతను ఇచ్చారని పీతల మూర్తియాదవ్ పేర్కొన్నారు.మొన్న గంజాయికి హబ్, న్ని డ్రగ్స్‌కి ,ఇవాళ ఈ సిగరెట్స్, గన్‌కల్చర్ తెచ్చారు. దండుపాళ్ళం బ్యాచ్ రౌడీలు కత్తులతో పట్టపగలు నగరంలో హల్‌చల్ చేస్తున్నారు.ఐదేళ్ళలో జగన్ విశాఖ కు చేసింది ఏమైనాఉంది అంటే అది డ్రగ్స్ క్యాపిటల్ చేసాడు..మళ్ళీ వైసిపి ప్రభుత్వం వస్తే నగరాన్ని రౌడీ మూకలతో నింపేస్తారని పీతలమూర్తియాదవ్ అన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



పీఎం పాలెం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

బెస్ట్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కృష్ణరాజు పేట, భీమిలి మండలం విశాఖపట్నంలో ట్రస్ట్ చైర్మన్ పల్ల సూరిబాబు అక్క పి.లక్ష్మి జ్ఞాపకార్థంతో నిర్వహించిన వైద్య శిబిరంలో ప్రధాన వైద్యాధికారి, ది వీపీఎం అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ విశాఖ జిల్లా సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబు సుమారు 300 మందికి బీపీ, షుగర్, బ్లడ్ గ్రూపు తదితర పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పల్ల సూరిబాబు సభ్యులు చీఫ్ గెస్ట్ డా.సురేష్ బాబుని ఘనంగా సన్మానించారు. డా.సురేష్‌బాబు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాలు, గ్రామంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తారని, ఈ గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించుటకు డా.సురేష్‌బాబుకి అవకాశం ఇచ్చిన ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తన వైద్య సేవలు 24గం.లు అందుబాటులో ఉంటాయని వృద్ధులకు వీలైనంత మేరకు ఇంటి దగ్గరే తగిన వైద్య సేవలు అందిస్తానని తెలిపారు. ఇందులో ట్రస్ట్ చైర్మన్ పల్ల సూరిబాబు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పార్థసారధి, పురుషోత్తము, సంతోష్ రాజా బి.వెంకటప్పడు, లక్ష్మణ్, వెంకట్రావు పాల్గొన్నారు.

## 7న యోగ ఉపాధ్యాయ శిక్షణ తరగతులు ప్రారంభం

### స్వామి రాందేవ్ బాబా శిష్యులు రితిదేవ్

అనకాపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



భారత స్వాభిమాన ట్రస్ట్, పతంజలి యోగ సమితి జార్జ్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఈనెల 7న నెల రోజుల పాటు యోగ ఉపాధ్యాయ శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని భారత్ హరిద్వార్ కేంద్రం స్వామి రాందేవ్‌బాబా ఆదేశాల మేరకు జరుగుతున్నట్లు స్వామి రితిదేవ్ తెలిపారు. అందర్నీ ఆరోగ్యవంతులుగా తీర్చి ఉద్దేశంతో జిల్లాల వారిగా మరిన్ని యోగ సెంటర్లని ఏర్పాటు చేసేందుకు అనకాపల్లి జిల్లాలో అసిస్టెంట్ ఉపాధ్యాయులను తయారు చేసేందుకు నెలరోజుల పాటు శిక్షణా తరగతులు ఏర్పాటుచేస్తూ వారికి విలువైన సర్టిఫికెట్లతో పాటు, యోగ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు శిక్షణ తద్వారా పతాంజలి యోగ పీట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ద్వారా సర్టిఫికెట్లు ఇవ్వబడుతుంది అన్నారు. స్వామి రాందేవ్ బాబా యోగా శిక్షణ పొందిన అంతర్జాతీయ యోగా సర్టిఫికెట్ పొందే అవకాశం కూడా నైపుణ్యత కలిగిన వారికి కలుగును అన్నారు. మహిళలకు ప్రత్యేక శిక్షణ తరగతులు, కనీస విద్యార్హత పదో తరగతి పూర్తి చేసుకుని 18 నుండి 35సం.ల లోబడిన యువకులకు అవకాశం ఉంటుందన్నారు. శిక్షణ పొందు సాధకులకు కేవలం నామమాత్రపు రిజిస్ట్రేషన్ ఫీజుతో ఉత్తమ శిక్షణతో సంబంధిత ధృవపత్రాలు ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్న యువతీ యువకులు ప్రారంభ కార్యక్రమానికి ముందుగానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకోవాలన్నారు. ముందుగా ఈ సందర్భం గా జిల్లా కమిటీని స్వామి రితిదేవ్ జిల్లా నలుమూలల విస్తరించే విధంగా ఈ కమిటీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. భారత స్వాభిమాన ట్రస్ట్ అనకాపల్లి జిల్లా నూతన కమిటీ ముఖ్య సలహాదారులు గా పెంకోట సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు బిఎస్‌ఎన్.జోగినాయుడు, జిల్లా అధ్యక్షురాలిగా భీశెట్టి దొరమ్మ నాయుడు, వైస్ ప్రెసిడెంట్ విల్లూరి శ్రీనివాసరావు (జ్యూవెలర్), ఆర్గనైజింగ్ సెక్రటరీగా భీమరశెట్టి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జి.మంగయ్య, కోశాధికారి కొణతాల శివాజీ, కెవివి సత్యనారాయణ, పతాంజలి యోగ సమితి అధ్యక్షులుగా కాండ్రేగుల చిన్న, జిల్లా ఉపాధ్యక్షులు కోలపర్తి కన్నబాబు, యువ భారత్ అధ్యక్షునిగా పి.సతీష్ (బోడవరం), వైస్ ప్రెసిడెంట్‌గా ఆళ్ల సూర్యారావు, మీడియా కన్వీనర్స్ గా కర్రి గంగాధర్, వంశీధర్, రోహిణి (మహిళా యోగా) మహిళా పతాంజలి అధ్యక్షురాలుగా కాండ్రే గుల ఆదిలక్ష్మి(గవరపాలెం యోగాయూనిట్), ఉపాధ్యక్షురాలుగా భీశెట్టి లక్ష్మి (కొత్తూరు) కిసాన్ ప్రతిభ అధ్యక్షులు పి.సత్యనారాయణ (నాగులపల్లి), వైస్ ప్రెసిడెంట్‌గా పెంటకోట సత్యనారాయణ (మునగ పాక), అన్ని ప్రాంతాల యోగాసాధకులతో కలిపి కమిటీ మెంబర్లుగా ఏర్పాటు చేయడం జరిగింది.

## వైసీపీ పాలనకు చరమగీతం : కూటమి అభ్యర్థి సీఎం రమేష్

అనకాపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



వైసీపీ పాలనకు చరమగీతం పాడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ అన్నారు. స్థానిక రింగ్ రోడ్డులో తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర వెనుక బడిన ప్రాంతం అని ఈ వైసీపీ ఐదేళ్ల పాలన లో మరింత దిగజారిందని అన్నారు. ఉపాధి లేక ఎంతోమంది వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మద్యం, గంజాయి, మైన్స్ కార్యక లాపాలలో లక్షల కోట్లు గడించారని, ఆ డబ్బుతో ఓట్లు కొనుగోలు చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నా యని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు డబ్బుకు విలువ ఇవ్వరని ఆత్మాభిమానానికే విలువ ఇస్తారని అన్నారు. వైసీపీ నుంచి గెలిచిన ఎంపీలు ఈ ఐదేళ్లలో ఏం సాధించారో ప్రజలందరూ చూసారని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీ నుంచి బరిలోకి దిగిన అభ్యర్థులకు చుక్కలు చూపిస్తారని అన్నారు. బీజేపీ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపిస్తే రాష్ట్ర ప్రయోజనాలకు పాటు పడతామని అన్నారు. అనంతరం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన రమేష్‌కు నాయకులు ఘనంగా సన్మానించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగజగదీష్, కూటమి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ, పీలా గోవింద సత్యనారాయణ, కెకెవీ నారాయణరావు, నీలబాబు, బొలిశెట్టి శ్రీనివాసరావు, కొణతాల వెంకట్రావు, జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో జాప్యాన్ని నిరశిస్తూ మౌన ప్రదర్శన

### టీడీపీ-జనసేన- బీజేపీ పార్టీల నిరసన

అనకాపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



పింఛన్ల పంపిణీని జాప్యం చేస్తున్న వైసీపీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా అనకాపల్లిలో జనసేన, టీడీపీ, బీజేపీ, ఎన్డీఏ కూటమి పార్టీలు నిరసన వ్యక్తం చేశారు. అనకాపల్లి రింగ్ రోడ్డులోని, బెల్లం మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో నల్లబ్యాడ్జీలు ధరించి మౌన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి కొణతాల రామకృష్ణ, పార్లమెంట్ అభ్యర్థి డా.సీఎం.రమేష్, మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధనాగ జగదీష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ ఇంకా జనసేన, టీడీపీ, బీజేపీ, లోక్‌సత్తా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలి : జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలలో పాల్గొంటున్న పార్టీలు, అభ్యర్థులు తమ ఖర్చును ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారికి తెలపాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి చెప్పారు. సోమవారం కలెక్టరు కార్యాలయం లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 77 ప్రకారం పార్లమెంటు స్థానానికి పోటీచేసే అభ్యర్థి రూ.95 లక్షలు, అసెంబ్లీకి పోటీచేసే అభ్యర్థి రూ.40లక్షల వరకు మాత్రమే ఖర్చు చేయవలసి వుంటుందన్నారు. నామినేషన్ తేదీ నుండి ఫలితాలు వెల్లడించే రోజు వరకు అయిన ఖర్చు మొత్తాన్ని ప్రత్యేక అకౌంట్ నిర్వహించి రిటర్నింగ్ అధికారి లేదా వ్యయపరిశీలకులకు రోజువారీ నివేదిక అందించాలన్నారు. లేనట్లయితే సెక్షన్ 10(ఎ) ప్రకారం వారి అభ్యర్థిత్వం కోల్పోవలసి వస్తుందన్నారు. అదే విధంగా అభ్యర్థుల ఖర్చు వివరాలు, స్టార్ క్యాంపెయినర్ ఖర్చు వివరాలు తెలపాలన్నారు. సెక్షన్ 78 ప్రకారం ఫలితాలు వచ్చిన 30 రోజులలోగా ఖర్చు జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాలన్నారు. ఖర్చును వాటికి సంబంధించిన రిజిస్టర్లలో తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. ధన రూపంలో రూ.పదివేల కన్నా ఎక్కువ చేయరాదని, అంతకు మించితే చెక్కు ద్వారా చెల్లించాలన్నారు. మద్యం, ధనం లేదా ఓటర్లను ప్రలోభపెట్టే వివిధమైన వస్తువుల పంపిణీ చట్టవిరుద్ధ రేకమన్నారు. అనుమతి కొరకు ప్రత్యేకంగా సువిధ యాప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థి పార్టీ లేదా సొంతంగా గాని తాను సేకరించిన మొత్తము లేదా విరాళం వివరాలను జమాగా చూపించాలన్నారు. వాహనాలు, సభావేశాలు, సభలు నిర్వహణ, అన్ని విధాల ప్రకటనలు, కమిషన్ నిర్ణయించిన రేట్లను అనుసరించే లెక్కించబడుతాయన్నారు. అభ్యర్థికై పత్రికలలో వచ్చిన ప్రకటనలతో పాటు, ఎంసిఎంసి కమిటీ గుర్తించిన పెయిడ్ న్యూస్ వార్తలను కూడా వ్యయంగానే పరిగణించడం జరుగుతుం దన్నారు. అనంతరం వ్యయ పరిశీలన అధికారి సహకార శాఖ అకౌంట్స్ అధికారి గోవిందరాజులు ఎన్నికల ఖర్చు, రిజిస్టర్ల నిర్వహణ విషయాలపై క్షుణ్ణంగా వివరించారు. పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కె.ఎస్.కుమార్ మాట్లాడుతూ వివిధ రకాల పోస్టల్, హోమ్ ఓటింగ్ గూర్చి వివరించారు. సర్వీసు ఓటర్లు, ప్రత్యేక ఓటర్లు, ఎలక్షన్ విధులలో వున్న వారు మొదలైన వారందరికి వివిధ రకాలుగా పోస్టల్ బ్యాలట్ వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. అదే విధంగా 85 సం.ల వయసు పైబడి అనారోగ్యంతో వున్నవారికి, 40 శాతం కన్నా ఎక్కువ అంగవైకల్యం కలిగిన వారికి ముందుగా వారి అభ్యర్థన మేరకు పోలింగ్ అధికారి వారి ఇంటి వద్దకు వెళ్ళి ఓటు వేయించు కుంటారని చెప్పారు. ఈ సమావేశంలో ఎలీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, పశుసంవర్ధకశాఖ ఎడి ప్రసాదరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, వివిధ పార్టీల ప్రతినిధులు డి.సంతోష్ (కాంగ్రెస్), అల్లూరు (సీపీఎం), బొలిశెట్టి శ్రీనివాసరావు (టీడీపీ), జి.చిన్నారావు (బీఎస్పీ), పి.నాగేశ్వరరావు (బీజేపీ), కె.హరనాధబాబు (ఆమ్‌ఆద్మీ) తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

యలమంచిలి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సచివాలయాలకు విద్యుత్ సరఫరాను విద్యుత్ అధికారులు నిలిపివేశారు మున్సిపాలిటీ విద్యుత్ శాఖకు బకాయిలు ఉండటంతో ఆయా సచివాలయాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో సచివాలయాల పరిధిలో విద్యుత్ సరఫరా అంతరాయంతో కంప్యూటర్ల పని చేయక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి నెలకొంది.

## రాష్ట్ర ప్రయోజనాలే కూటమి పార్టీల లక్ష్యం

గాజువాక ఏప్రిల్ 1, ప్రభాతవార్త



5 సం.గా వ్యవస్థలను అడ్డుపెట్టుకొని జగన్మోహన్ రెడ్డి చేసిన దుర్మార్గాల నుండి ఈ రాష్ట్రాన్ని పరిరక్షించడమే తెలుగుదేశం పార్టీ జనసేన బీజేపీ కూటమి లక్ష్యమని కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం గాజువాక తెదేపా కార్యాలయంలో కూటమి పార్టీ నాయకులు పల్లా శ్రీనివాసరావు, గడసల అప్పారావు, కర్ణంరెడ్డి నరసింహారావులు కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఐదేళ్లుగా ముఖ్యమంత్రి దళితులపై 6000 కేసులు పెట్టి 180 మంది దళితులు హత్య చేయించారన్నారు. బాబా సాహెబ్ భీమ్రావు అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి తన తాత రాజారెడ్డి రాజ్యాం గాన్ని ఈ రాష్ట్రంలో అమలుపరిచారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి హఠావో ఆంధ్రప్రదేశ్ బాచావా అని ఈ రాష్ట్రంలో ఆరు కోట్ల మంది ప్రజలు ఏకమై సమయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. మే 13న ఓటు ద్వారా ఈ రాష్ట్రంలో అరాచక పాలనకు అంతమొందించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్



నక్కపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఏపీఐఐసీ జిల్లా అధికారి (డిప్యూటీ జోనల్ మేనేజర్) శ్రీనుబాబుపై ఆదివారం సాయంత్రం అమలాపురం శివారు మూలపర్ర గ్రామం సమీపంలో గ్రావెల్ మాఫియా దాడికి పాల్పడిన సంఘటనను పోలీస్ యంత్రాంగం సీరియస్‌గా తీసుకుంది. ఇప్పటికే ఈ సంఘటనపై కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, ఎస్పీ కేవీ మురళీకృష్ణ ఆరా తీశారు. విధి నిర్వహణలో భాగంగా అక్రమ క్వారీ తవ్వకాలను ఆపేందుకు వెళ్లిన డీజర్‌ఎం శ్రీనుబాబుపై ఐదుగురు తిరగబడి, దుర్భాషలాడుతూ దాడి చేయడంతో సీఐ విజయ్‌కుమార్ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి సోమవారం సీఐ విజయ్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలిం చారు. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి ఒక జే సీబీ, రెండు ట్రాక్టర్లను సీజ్ చేశామని ఆయన చెప్పారు.

## కలిసికట్టుగా ముందడుగు వేద్దాం : కొప్పిశెట్టి బుజ్జి

నక్కపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



అందరం కలిసికట్టుగా టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత విజయానికి పని చేద్దామని టీడీపీ మండల నాయకులు కొప్పి శెట్టి బుజ్జి పిలుపునిచ్చారు. మండలంలోని ఉప మాక సచివాలయం పరిధిలో ఉన్న తొమ్మిది గ్రామాల టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఆత్మీయ సమావేశం ఉప్మాకలోని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికలు ఏ విధంగా పనిచేయాలనే దానిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు కొప్పిశెట్టి జగదీష్, తోలేటి శ్రీను, వాసు, సత్తిబాబు, యలమంచిలి బుజ్జి, పాము గణేశ్వరరావు, యలమంచిలి చంద్రరావు, జోగురాజుతో పాటు పలువురు ఉన్నారు.

## అనితమ్మను సత్కరించిన వేంపాడు టీడీపీ శ్రేణులు



నక్కపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఎన్‌డిఏ ఉమ్మడి అభ్యర్థి రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితను మండలం లోని వేంపాడుకు చెందిన టీడీపీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు ఇందుకూరి రవిరాజు, సుధారాజు, విజయ బాబు ఆధ్వర్యంలో కలిసిన పార్టీ నాయకులు కల్లేపల్లి వెంకటపతి రాజు, వరహాలరాజు, అయినంపూడి రవిరాజు, శివరాజు, సీతారామరాజు, పచ్చమట్ల శ్రీను, శరత్‌వర్మ, వేగేశ్న సూర్య నారాయణరాజు, తదితరులు కలిశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్‌ని సత్కరించారు.

## గంటా శ్రీనివాసరావు కలిసిన నక్కపల్లి టీడీపీ, బీజేపీ నాయకులు

నక్కపల్లి, ఏప్రిల్ 1,ప్రభాతవార్త



మాజీ మంత్రి, ప్రస్తుత ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు భీమిలి నియోజవర్గానికి టీడీపీ అభ్యర్థిగా సీటు రావడం పట్ల తన అభిమానులు మండలంలోని నక్కపల్లికి చెందిన టీడీపీ పార్టీ నాయకులు విశాఖపట్నంలో తనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, కర్రీ వెంకట సత్యనారాయణ, దేవవరపు లోవరాజు, బీసీ సెల్ కోసూరు శీను, రాము తదితరులు ఉన్నారు.

## బీజేపీ పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికలు ఇన్‌చార్జ్‌గా పాకలపాటి రవిరాజు



నక్కపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో బీజేపీ జిల్లా నాయకత్వం ఆయా పార్లమెం టు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలను నియమించింది. ఈ మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు పరమేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. పాయక రావుపేట నియోజక వర్గం కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజును నియమిస్తూ ఉత్తరాలు జారీ చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ కేంద్రమంత్రి దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు నియమించడం జరిగిందని ఎన్నికల్లో బీజేపీ తరఫున పార్టీ నాయకత్వాన్ని సమన్వయపరిస్తూ అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో విజయానికి కృషి చేసే విధంగా ఇన్‌చార్జిలు బాధ్యత తీసుకొని పనిచేస్తారని, ఆ నియమక ఉత్తరా ల్లో పేర్కొన్నారు. జిల్లాలో అనకాపల్లి నియోజకవర్గానికి పొన్నగంటి అప్పారావు, యలమంచిలి నియోజక వర్గానికి కొణతాల రాజబాబు, చోడవరం నియోజకవర్గం ఈర్ల శ్రీరామమూర్తి, మాడుగుల నియోజక వర్గానికి పుట్టా గంగయ్య, నర్సీపట్నం నియోజకవర్గానికి పట్టా ప్రసాద్, పెందుర్తి నియోజక వర్గం నియమించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు రవివర్మ మాట్లాడుతూ బీజేపీ జనసేన టీడీపీ ఉమ్మడి భాగస్వామ్యంతో పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో పాటు అనకాపల్లి పార్లమెంట్ నియోజక వర్గం రెండో తేదీ మధ్యాహ్నం పాయకరావుపేట జగత కళ్యాణ మండపంలో జరుగుతుందని ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి పాయక రావుపేట అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి వంగలపూడి అనిత పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్‌లు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు : పేట ఆర్వో గీతాంజలి

నక్కపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అటు రాజకీయ పక్షాలు గాని ఇటు ఆయా గ్రామాల్లో ఉన్న ఉద్యో గులు గాని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ విషయంలో సక్రమం గా వ్యవహరించకపోతే కఠిన చర్యలు తప్పు అని వాయకరావుపేట నియో జకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కే.గీతాంజలి తెలిపారు. సోమవారం కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఓటర్లను ప్రభావితం చేసే ఎటువంటి చర్యలకు పాల్పడిన క్షమించేది లేదని ఇప్పటికే పాయకరావుపేట నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో కోడ్ అమలయ్యే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని టీంలు ఇప్పటికే ఆయా గ్రామాల్లో నిఘాతో పనిచేస్తున్నాయని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి పోటీలో ఉన్న అభ్యర్థులు రాజకీయ పార్టీలు బాధ్యులు సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్ విషయంలో ఎక్కడైనా సక్రమంగా నిబంధనలు లోబడి వ్యవహరించకపోతే తన దృష్టికి వస్తే అటువంటి ఆ గ్రామాల అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. విధులు విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని ప్రతి ఒక్కరూ గ్రామాల్లో బాధ్యతలు తీసుకొని పనిచేయాలని సూచించారు. ఎన్నికల్లో విధుల్లో ఉన్న సిబ్బంది ఆయా సెక్టోరియల్ అధికారులతో ముందుకు సాగాలని ఆదేశించారు. ఆమెతోపాటు తహశీల్దార్ శ్రీకాంత్, ఉప తహశీల్దార్ సత్యనారాయణ, ఎన్నికల డిటి చైన్లు, ఇన్‌చార్జ్ ఆరై కన్నబాబు తదితరులు ఉన్నారు.

## డిప్లొమో విద్యార్థిని ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి

మాధవధార, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని కొమ్మాదిలోని చైతన్య ఇంజనీరింగ్ అండ్ పాలిటెక్నిక్ కాలేజీలో మొదటి సంవత్సరం డిప్లమో చదువుతున్న విద్యార్థిని(17) మార్చి 29న కాలేజ్ వసతి గృహం నాల్గవ అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకొన్న సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని పోలీసు శాఖను కోరుతున్నామని ఈమె అనకాపల్లి జిల్లా నాతవరం మండలానికి చెందిన వ్యవసాయ కూలి కుమార్తె కళాశాలలో లైంగిక వేధింపులు జరుగుచున్నాయని బోధనా సిబ్బంది వేధింపులు తాళలేక ఈ ఆత్మహత్యకు పాల్పడినట్లు వాట్సాప్ ద్వారా మెసేజ్ పంపినట్టు కుటుంబ సభ్యుల కథనంపై సమగ్ర దర్యాప్తు చేయాలని, సంఘటకు బాధ్యులైన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను భారత నాస్తిక సమాజం తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## సనపల బంగారు రాజును కలిసిన విష్ణుకుమార్ రాజు

మాధవధార, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



జీవీఎంసీ మాధవధార పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఆర్‌ఆర్ లిమిటెడ్ అధినేత సనపల బంగారు రాజును ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజు మాధవదారలో గల ఆర్‌ఆర్ లిమిటెడ్ కార్యాలయంలో సనపల బంగారురాజును కలసి గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సనపల బంగారు రాజును విష్ణుకుమార్ రాజు శాలువాతో సత్కరించారు.

## 51వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల కీర్తి నియామకం



మాధవధార, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 51వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా 39వ వార్డు మాజీ కార్పొరేటర్, విశాఖ నగర సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కీ.శే సనపల సీతా రామాంజనేయులు కుమారుడు సనపల కీర్తిని నియమిస్తూ సోమవారం విశాఖపట్నం తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు గండి బాబ్జీ నియమాక పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా గండి బాబ్జీ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో 51వ వార్డు నుంచి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా కృషి చేయాలనీ, తెలుగుదేశం, బీజేపీ, జనసేన మూడు పార్టీలను సమన్వయం చేసుకుంటూ ఉమ్మడి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ ఇప్పటికే వార్డులో ప్రతి గడపకు తిరిగి తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని విస్తృత ప్రచారం చేయడం జరుగుతుందని, రానున్న ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాస్, 51వార్డు నాయకులు జాన్, టి.శ్రీనివాస్, మహిళా నాయకురాలు బొడ్డిపల్లి లలిత తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానాపురం పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు

పీఎం పాలెం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు జ్ఞానాపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి, ఈహెచ్‌ఆర్‌ఎస్ ఫ్లోడ్ చేయాలని, ఓపి పెంచాలని, సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని ఆదేశించారు. వాక్సిన్ నిలువ చేయు ఫ్రిడ్జ్‌ను పరిశీలించి, బుక్‌లో టెంపరేచర్ ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఫార్మసీని పరిశీలించి మందులు, బ్యాచ్ నెంబర్లను, ఎక్స్‌పైర్ తేదీలు నమోదు చేసుకోవాలని, స్టోర్స్ బుక్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సిబ్బంది అందరు రిపోర్ట్స్, రికార్డ్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని దీనిమీద సరైన సూపర్‌వైజింగ్ చేయాలని వైద్యాధికారిణి, పర్యవేక్షణ అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో డా.బాలాజీ, మెడికల్ ఆఫీసర్, ఎపిడిమిక్ సెల్, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్‌ఈఓ పాల్గొన్నారు.

## క్యాంటీన్ అద్దెపై అధికారులు పునరాలోచించాలి : ఒంటరి మహిళలు వేడుకోలు

పాడేరు, ఏప్రిల్1, ప్రభాతవార్త



భర్త చనిపోయి వంటరిగా జీవిస్తున్న కిండంగి గ్రామానికి చెందిన సొనాయి గుణవతి తమ స్వయం సహాయక సంఘం ద్వారా క్యాంటీన్ నడుపుతూ మరో నలుగురు మహిళలకు ఉపాధి చూపుతున్నారు. కొన్నేళ్లుగా సాఫీగా సాగుతున్న వీరికి ఒక్కసారిగా కష్టం వచ్చి క్యాంటీన్ తీసేసే పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే 2016 నవంబర్ రెండవ తేదీన పాడేరు ఐటీడీఏ ఆవరణలో ఎస్.ఆర్.సంకరన్ క్యాంటీన్ ప్రారంభించారు. వెలుగు ఆధ్వర్యంలో జై మునివాసి స్వయం సహాయక సంఘం సభ్యులు క్యాంటీన్ నిర్వహణకు తీసుకోగా... నెలలో 20 రోజులు మాత్రమే క్యాంటీన్ నడవడం సెలవు దినాల్లో వ్యాపారం లేకపోవడంతో గ్రూపు సభ్యులు నష్టాలు వస్తున్నాయని తప్పుకోగా సొనాయి గుణవతి ఒక్కరే మరో నలుగురు జీవనోపాధి లేనివారికి ఆశ్రయం కల్పించి క్యాంటీన్ రన్ చేస్తున్నారు. ఫుల్ మీల్స్ 70రూపాయలుగా రోజుకి 30 నుండి 50 భోజనాలు అమ్ముడవుతాయని, సెలవు రోజుల్లో వ్యాపారం ఉండదని, నెలకు మూడు వేలు అద్దె, కరెంటు బిల్లు రెండు వేలు చెల్లిస్తుండగా తాజాగా అద్దె పెంచుతున్నట్లు ఒక అధికారి చెప్పారని నిర్వాహకులు ఆవేదన వ్యక్తంచేశారు. కూడా కనకాలమ్మ అనే మహిళ మాట్లాడుతూ తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని, తన భర్త కుటుంబ తగాదాల్లో కాలు విరిగిపోయి ఇంట్లోనే ఉంటున్నారని, తనతో పాటు పని చేస్తున్న కాంగు కృష్ణ వేణి భర్త చనిపోయి వంటరిగా జీవిస్తుందని, పాంగి దుర్గ అనే మహిళను భర్త వదిలేసాడని, బట్టి రత్నాలమ్మ భర్త అవిటి వాడని క్యాంటీన్ నడవడం మూలంగా కష్టమో నష్టమో ఐదు కుటుంబాలకు జీవనం దొరుకుతుందని ఐటీడీఏ అధికారులు తమ కష్టాలను గుర్తించి క్యాంటీన్ అద్దె పెంపు విషయంలో పునరాలోచించాలని, లేకుంటే తమకు ఐటీడీఏ ఉపాధి అవకాశాలు కల్పించాలని వేడుకున్నారు.

## గంజాయి కేసులో ఇద్దరు ముద్దాయిలకు 10సం.లు కారాగార శిక్ష

అనకాపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

గంజాయి కేసులో ఇద్దరికి పదేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ అనకాపల్లి పదవ అదనపు జిల్లా కోర్టు సోమవారం తీర్పు వెలువరించిందని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. నిందితులైన బూడిద మహాలక్ష్మి ప్రసాద్ (జాంపేట, రాజమండ్రి), కుందాం హేమశంకర్, (కంబాలచెరువు, రాజ మండ్రి) గంజాయి కేసులో ఇద్దరు ముద్దాయిలకు 10సం.లు కారాగార శిక్ష, జరిమానా రూ.లక్ష విధిం చారని తెలిపారు. 2015 ఏప్రిల్ 29న నాడు సుమారు 11గం.ల సమయంలో పూడిమడక జంక్షన్ వద్ద అనకాపల్లి నుండి హైదరాబాద్‌కు గంజాయిని తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పూడి మడక బైపాస్ రోడ్డు వద్దకు సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, తన సిబందితో అనకాపల్లి చేరుకోగా పూడిమడక జంక్షన్ రోడ్ సైడ్ మార్జిన్ వద్ద రెండు లగేజీ బ్యాగులు కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులు రెండు లగేజీ బ్యాగులతో అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించగా ఎస్ఐ ఎ.వెంకటేశ్వరరావు తన సిబ్బందితో వారిని పట్టుకున్నారు. నిందితులు వద్ద ఉన్న రెండు లగేజీ బ్యాగులతో అక్రమంగా గంజా యిని కలిగి వున్నా నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.45వేలు విలువ చేసే 30 కేజీల గం జాయిని మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు పూర్తి చేసి నిందితులను అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారు. తదుపరి విచారణ పూర్తయిన తర్వాత పదవ అదనపు జిల్లా జడ్జి కోర్టు, అనకాపల్లి న్యాయమూర్తి ఎన్.శ్రీవిద్య ముద్దాయిలకు 10సం.లు కారాగార శిక్ష, జరిమానా రూ.లక్ష విధించారు. జరిమానా కట్టని పక్షంలో మరో 1సం. సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు.

## కమ్యూనిస్టు పార్టీ (సిపిఎం) నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలంలో వనగుమ్మ పంచాయితీకి చెందిన (సిపిఎం) కమ్యూనిస్టు పార్టీ నాయకులు పాంగి శుక్ర, కొర్ర మోహన్, పాంగి గాశిరం, వంతల వెంకటరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీలో కండువా కప్పి అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఎమజల్లిపల్లి సుభద్ర అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం పార్టీలో చేర్చారు. ఈ సందర్భంగా (సిపిఎం) కమ్యూనిస్టు పార్టీ నాయకులు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పార్టీలకు, వర్గాలకు, కులాలకు, మతాలకు అతీతంగా సుపరిపాలన చూసి సంక్షేమ, అభివృద్ధిను ఆకర్షితులై పార్టీలో చేరామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ఠ అతిథులుగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ అల్లూరి జిల్లా జెసిఎస్ కో-ఆర్డినేటర్ అరబీర జగబంధు, మండలం వైఎస్సార్సీపీ అధ్యక్షుడు పాంగి పద్మారావు, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యానారాయణ, మండలం, కోఆర్డినేటర్ వంతల కొండలరావు, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు శిరగం భాగ్యవతి, తదితరులు హాజరయ్యారు. పలువురు ఎంపీటీసీలు, సర్పం చులు, వివిధ ప్రభుత్వ నామినేట్ హోదాలో ఉన్నవారు. అన్నీ విభాగాల పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయి కమిటీ సభ్యులు స్థానిక పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోడకొండమ్మ సాంబారీ దేవి జాతర పోస్టర్ ఆవిష్కరించిన కమిటీ సభ్యులు

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మండలంలో గూడెం కాలనీ గ్రామంలో ప్రతి ఏట అంగరంగ వైభవంగా నిర్వహించే బోడ కొండమ్మ సాంబారీ దేవి జాతర పోస్టర్ను గ్రామ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. 4వ తారీకు నుండి 7వ తారీఖు వరకు నిర్వహించే బోడ కొండమ్మ సాంబారీ దేవి జాతర మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామస్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ జాతర మహోత్సవం ఉద్యోగస్తులు గ్రామ యువత మహిళలు, మాజీమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి బాలరాజు కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో నిర్వహించడం జరుగు తుందని గ్రామ పెద్దలు ముక్కలి కామేశ్వరరావు అన్నారు.నాడేల సాయి, పసుపులేటి చైతు, కొక్కుల మహేష్, కొక్కుల విశ్వనాథం, ప్రేమ్ కుమార్, మహిళలు పాల్గొన్నారు.

## జెడ్డంగిలో ఉన్న మండలస్థాయి సివిల్ సప్లయిస్ గోడౌన్ను అధికారులు తనిఖీలు

వార్త ప్రభావం



రాజవొమ్మంగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

గత నెల 31 తేదీన "జెడ్డంగి మండలస్థాయి సివిల్ సప్లయిస్ గోడౌన్ల్లో బియ్యం నిల్వలు నిల్..పట్టించుకోని జిల్లా అధికారులు" అంటూవార్తపై సివిల్ సప్లయిస్ కమీషనర్ స్పందించారు. వారి ఆదేశాలు ప్రకారం జిసిసి డివిజనల్ మేనేజర్ పార్వతీశం, రంపచోడవరం ఏయస్ఓ శ్రీహరి జెడ్డంగి యం.యల్.యస్ పాయింట్ను సోమవారం మధ్యాహ్నం తనిఖీలు చేసారు. ఏతేదీల్లో ఎంతస్టాకు వచ్చిందనే వివరాలను గోడౌన్ సూపరిండెంట్ శ్రీనివాసరావును అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ప్రతీ నెలా 30 తేదీలోపు గోడౌన్కు పూర్తిస్థాయి బియ్యం నిల్వలు చేరాల్సి ఉంది. 305.045 మెట్రిక్ టన్నులు బియ్యం పూర్తిగా 30 తేదీకి గోడౌన్లో ఉండాల్సి ఉంది. కాని 30 తేదీకి 59.935 మెట్రిక్ టన్నుల బియ్యం చేరలేదని రికార్డుల పరిశీలన తదుపరి ఏయస్ఓ వెల్లడించారు. మార్చి నెల 22, 23, 25,26,28,29, 30 తేదీల్లో ఒక్క లారీ కూడా బియ్యంను తీసుకుని గోడౌన్కు రాలేదు. ప్రస్తుతం గోడౌన్లో ఉన్న నిల్వను కూడా అధికారులు తనిఖీ చేసారు. విచారణ వివరాలను పూర్తి ఉన్నతస్థాయి అధికారులకు పంపుతామని ఏయస్ఓ శ్రీహరి అన్నారు. ఈకార్యక్రమంలో జిసిసి డివిజనల్ మేనేజర్ పార్వతీశం, ఏయస్ఓ శ్రీహరి, జిసిసి రాజవొమ్మంగి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి,. గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, యం.యల్.యస్.డిఇఓ అపర్ణ పాల్గొన్నారు.

## రూ.34.74 లక్షల అటవీ ఫలసాయం కొనుగోలు : జిసిసి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి

రాజవొమ్మంగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ పరిధిలో 2023..24 సం.లో భాగంగా రూ.34 లక్షల 74 వేల 407ల విలు వైన అటవీ ఫలసాయాన్ని కొనుగోలు చేయడం జరిగిందని బ్రాంచ్ మేనేజర్ విజయ లక్ష్మి తెలిపారు.వివరాలు ఇలా ఉన్నాయి. చింత పండు 10,735 కిలోలు రూ.6,76, 305లు, తిప్పతీగ రకం 3,113 కిలో రూ.31,130లు, కుంకుడు కాయలు14,677 కిలోలు రూ.8,80,620 లు,ముసిడిగింజలు2,152 కిలోలు రూ.1,69,680లు,నల్లజీడి గింజలు 12,404 కిలోలు రూ.2,23,272లు ఉసిరిపప్పు 1,212 కిలోలు రూ.10,9,080లు, గానుగపప్పు 60 కిలోలు రూ.1, 320లు, తేనె 6,915 కిలోలు రూ.13,83, 000లు కొనుగోలు జరిగిందన్నారు. అన్ని డిపోలు ల్లో గల సేల్స్మెన్లు,కాంట్రాక్ట్ సేల్స్మెన్లు, డీలర్లు వీరందరూ కలిసి ఫలసాయ లక్ష్యం కొనుగోలుకు కృషి చేసారని మేనేజర్ విజయ లక్ష్మి అన్నారు.ఈకార్యక్రమంలో అక్కౌండెంట్ గౌరమ్మ, జూనియర్ అసిస్టెంట్లు మాతయ్యమ్మ ప్రమీలారాణి, లక్ష్మి,చిన్నయ్య,అబ్బాయిరెడ్డి,సుభాషిణి,డిపిఓ వీరభద్రరావు, పాల్గొనారు.

## గిరిజన బాలికల కళాశాల వసతిగృహ వెల్ఫేర్ అధికారి యం.శ్రీనివాసరావు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి ప్రభుత్వ కళాశాల ప్రక్కనే ఉన్న గిరిజన సంక్షేమ బాలికల కళాశాల వసతి గృహ వెల్ఫేర్ గ్రేడ్.2 ఆఫీసరుగా ముత్యాల శ్రీనివాసరావు సోమవారం విధుల్లోకి చేరారు. ఇప్పటివరకూ ఇన్ఛార్జిగా విధులను నిర్వహించిన ఎల్.చిరంజీవి నుండి బాధ్యతలను ఆయన స్వీకరించారు. గంగవరం నుండి బదిలీపై రావడం జరిగిందని శ్రీనివాసరావు అన్నారు. నిరంతరం అందుబాటులో ఉంటూ గిరిజన విద్యార్థినులు పరిరక్షణకు కృషిచేస్తానని శ్రీనివాసరావు అన్నారు. అక్కడే బాలికల వసతిగృహ వెల్ఫేర్ ఆఫీసరుగా చిరంజీవి కొనసాగనున్నారని ఎటిడబ్ల్యుఓ. టి.రమేష్ తెలిపారు.

## రెండు గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలల్లో హిందీపండిట్లు నియామకం

### ఏటిడబ్ల్యుఓ టి.రమేష్



రాజవొమ్మంగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల సింగంపల్లి, రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలల్లో ఇద్దరు గ్రేడ్.2హిందీపండిట్లు సోమవారం విధుల్లోకి చేరినట్లు ఏటిడబ్ల్యుఓ టి.రమేష్ తెలిపారు. సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల గ్రేడ్.2 హిందీపండిట్గా మీనపల్లి సూర్యభాస్కరరావు తన ఉత్తర్వులను ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యేశ్వరికి అందించి విధుల్లోకి చేరారు. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల గ్రేడ్.2 హిందీ పండిట్గా మల్లంపాటి సురేష్ తన ఉత్తర్వులను ప్రధానోపాధ్యాయులు దినకర్కు అందించి విధుల్లోకి చేరడం జరిగింది.

## సచివాలయం వద్దే పించన్లు పంపిణీ



రాజవొమ్మంగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త


ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా మండలంలో గల పింఛనుదారులకు సచివాలయం వద్దే పింఛన్లను పంపిణీ చేసే కార్యక్రమం పై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు దృష్టి సారించాలని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి యంపిడిఓ. యల్.యాదగిరేశ్వర రావు ఆదేశించారు.సోమవారం మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రేడ్.5 సచివాలయ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లుతో సమావేశాన్ని నిర్వహించారు. సచివాలయంలో ఉన్న ఉద్యోగులు అందరూ వారి మొబైల్లో యాపిను అప్లోడ్ చేసుకుని పింఛన్లను పంపిణీ చేయాలన్నారు. పింఛన్లను వచ్చే లబ్ధిదారులు ఆధార్ కార్డు, ఇతర గుర్తింపు కార్డును తీసుకుని రావాలన్నారు.పెన్షన్ పుస్తకంపై ముఖ్యమంత్రి ఫోటో ఉన్న రీత్యా పుస్తకాన్ని తీసుకుని రాకుండా చూడాలన్నారు. పెన్షనుదారులు ఎటువంటి తొక్కిసలాట జరుగకుండా చూడాలన్నారు.

### త్రాగునీటి సమస్య రాకుండా చూడాలి : యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

వేసవి తీవ్రత పెరుగుతున్న రీత్యా గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని యంపిడిఓ. యల్.యాదగిరేశ్వరరావు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. మండలంలో ప్రస్తుతం 23 చేతిపంపులు మరమ్మత్తులకు గురైనట్లు సమాచారం ఉన్న రీత్యా వెంటనే చేయిస్తున్నామని అన్నారు. చేతిపంపులకు అవసరమైన నూతన సామాగ్రి మండలపరిషత్లో అందుబాటులో ఉందని ఆర్డబ్ల్యుయస్ ఏఇ సీతారామానాయక్ అన్నారు. మండలంలో 624 చేతిపంపులు ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ఆకుల మల్లేశ్వరరావు, కోటేశ్వరరావు, వంశీ, రొంగల కిషోర్, పావని, నాగూర్వలీ, కృష్ణమూర్తి, కోనేటి రాంబాబు, సూరిబాబు, శ్రీనివాస సుబ్రమణ్యం, సచివాలయ గ్రేడ్.5 కార్యదర్శులు వెంకటరమణ, గోవిందరాజులు, శ్రీనివాస్, బాలురెడ్డి, ప్రసాద్, అన్ని సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు పాటిస్తూ రుణాలను వసూలు చేయండి : ఏపియం ఆదినారాయణ

రాజవొమ్మంగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల వెలుగు కార్యాలయంలో సోమవారం ఏపియం ఆదినారాయణ అధ్యక్షతన సిసిలతో సమావేశంజరిగింది. ఈసందర్భంగా ఏపియం ఆదినారాయణ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపద్యంలో నిబంధనలు పాటిస్తూ మహిళా సంఘాల నుండి రుణాలను వసూలు చేయాలన్నారు.ఎన్నికల కోడ్ను తగు జాగ్రత్తలను పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపియం ఆదినారాయణ, సిసిలు పూర్ణిమ, గౌరమ్మ, నిర్మల, సూర్యనారాయణ, నానిబాబు, సింహాచలం, సిబ్బంది రాజశేఖర్, విజయ్రాజ్ పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో శ్రీ వరసిద్ధ వినాయకుని విగ్రహ ఊరేగింపు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో గల విద్యానగర్, రవీంద్రనగర్ సమీపంలో నూతనంగా ప్రతిష్టించనున్న సిద్ధివినాయకునివిగ్రహ ఊరేగింపు సోమవారం జరిగింది. రాజవొమ్మంగి పురవీధులు గుండా మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో సాగింది, 2 తేదీన విగ్రహ పూజలు, మూడో తేదీ బుధవారం ఉదయం 9.14ని.లకు స్వామి విగ్రహప్రతిష్ఠ, అన్నదాన కార్యక్రమం జరుగుతుందని శ్రీ వరసిద్ధ వినాయక ఆలయకమిటీ తెలిపారు. భక్తులు అందరూ ఈవిగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నారు.

## రూ.27.70లక్షల విలువగల 554కిలోల గంజాయిపట్టివేత

### ఏడుగురు నిందితులఅరెస్టు-కొయ్యూరు సిఐ పి.వెంకటరమణ



కొయ్యూరు, ఏప్రిల్1, ప్రభాతవార్త

ముందస్తుసమాచారం ప్రకారం మాటువేసి, వాహనాలను తనిఖీచేస్తుండగా అదేసమయంలో అక్రమంగా రవాణాఅవుతున్న రూ.27.70 లక్షల విలువగల 554కిలోల గంజాయిని పట్టుకుని, ఏడుగురు నిందితులను అరెస్టుచేసి, రిమాండ్కు తరలించినట్టు కొయ్యూరు సిఐ పి.వెంకటరమణ తెలిపారు.సోమవారం కొయ్యూరు ఎస్ఐ రామకృష్ణ, మంప ఎస్ఐ లోకేష్కుమార్, అదనపు ఎస్ఐ దేవుడు, ఇతరసిబ్బందితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ -మార్చి31 ఆదివారం కొయ్యూరు ఎస్ఐ రామకృష్ణకు అందిన ముంస్తు సమాచారంతో తన అనుమతి తీసుకుని సిబ్బందితో కలిసి చీడిపాలెంశివారులో వాహనతనిఖీల రూపంలో మాటువేయగా, అదేసమయంలో బూదరాళ్ల వైపునుండి కాకరపాడువైపు వెళ్తోన్న ముందు,వెనక పైలెట్ బైక్లతో కూడిన జీపులోని వ్యక్తులు, పోలీసులను చూసి జీపును, బైక్లను వెనకకు తిప్పి పారిపోయే ప్రయత్నంచేయగా, పోలీసులు వారిని వెంబడించి జీపును తనిఖీచేయగా, ఆ జీపులో 554కిలోల 10బస్తాల గంజాయిని గుర్తించినట్టు వివరించారు. వెంటనే ఏడుగురు నిందితులను అదుపులోనికి తీసుకున్నట్టు తెలిపారు. వీరిలో చింతపల్లి మండలం, అన్నవరం గ్రామానికి చెందిన సీందెరి సూరిబాబు ప్రధాన నిందితునిగా ఉన్నాడని, ఇతనిపై 2016 నుండి వేర్వేరు పోలీసుస్టేషన్లలో మూడుకేసులు నమోదై ఉన్నాయని సిఐ తెలిపారు. జైలునుండి తిరిగొచ్చాక మరలా గంజాయి రవాణానే వృత్తిగా ఎన్నుకుంటున్నాడని, నిరుద్యోగ గిరిజన యువతకు డబ్బులు ఆశచూపించి గంజాయి రవాణా ఊబిలోనికి దింపుతున్నాడని సిఐ వివరించారు. కాగా నిందితుల్లో జికెవీధి మండలం, కొత్తవాడ గ్రామానికి చెందిన పాంగిప్రసాద్, అలాగే అదేమండలం, బూరుగుపాకలు గ్రామానికి చెందిన జీపుడ్రైవర్ కిల్లోబాలరాజు, కొత్తవాడకు చెందిన వంతలశివయ్య, కొత్తవాడకు చెందిన కొర్రగిరి, చింతపల్లి మండలం, బలపం పంచాయితీ, కోరుకొండకు చెందిన రీమెల ప్రశాంత్లతోపాటు ఒకమైనర్ను కలిపి ఏడుగురుని అరెస్టుచేసి సోమవారం రిమాండ్కు తరలించారు. వీరంతా గంజాయిని ఒరిస్సా నుండి తుని తరలిస్తూ పట్టుబడినట్టు సిఐ వెంకటరమణ వివరించారు.

### గిరిజనయువత గంజాయిబారిన పడి జీవితాలను నాశనంచేసుకోవద్దు

గిరిజనయువత గంజాయి అక్రమరవాణా ఊబిలోనికిదిగి బంగారు భవిష్యత్ను నాశనం చేసుకోవద్దని కొయ్యూరు సిఐ పి.వెంకటరమణ, ఎస్ఐ రామకృష్ణ, మంప ఎస్ఐ లోకేష్కుమార్, అదనపు ఎస్ఐ దేవుడు కోరారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధికల్పనా అవకాశాలను సద్వినియోగపర్చుకుని భవిష్యత్కు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. గిరిజనులు గంజాయి సాగుకు స్వస్తిపలికి ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యమ్నాయపంటలవైపు మొగ్గుచూపాలన్నారు. పోలీసుశాఖ ద్వారా గిరిజనయువతకు జాబ్మేళాల పేరుతో ఉపాధిమార్గాలు కల్పిస్తున్నట్టు వివరించారు. ఒకసారి గంజాయి నిందితునిగా ముద్రపడినవారిపై జైలునుండి తిరిగొచ్చాక కూడా నిఘా ఉంటుందన్నారు. గంజాయి సాగు,రవాణాల వలన కలిగే అనర్థాలను గిరిజనులు గుర్తించి గంజాయి జోలికి వెళ్లవద్దని హితవుపలికారు. కార్యక్రమంలో పలువురు పోలీసుసిబ్బంది మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 'అంగన్వాడి'కేంద్రాలకు వేసవిశెలవులు!

### సిబ్బందితో సమావేశమైన సిడిపిఓ విజయకుమారి

కొయ్యూరు, ఏప్రిల్1, ప్రభాతవార్త



వేసవి దృష్ట్యా ఈనెల4తేదీనుండి ఉదయం 8గంటలనుండి మధ్యాహ్నం 12గంటలవరకు మాత్రమే అంగన్వాడికేంద్రాలు నిర్వహించబడతాయని కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి తెలిపారు. ఈమేరకు సోమవారం ఆమె సిబ్బందితో సమావేశమయ్యా రు. అలాగే మేనెల 1నుండి 15వరకు కార్యకర్త లకు, మే16నుండి 31వరకు సహాయకులకు శెలవులు ఉంటాయని ఆమె వివరించారు. అంగన్వాడికేంద్రాల వేసవిశెలవుల షెడ్యూలును ప్రజలు గమనించి, ఆయా సమయాల్లో అంగన్వాడిసేవలు పొందాలని సిడిపిఓ విజయకుమారి కోరారు. కార్యక్రమంలో సీనియర్అసిస్టెంటు ప్రవీణ్, అంగన్వాడి సూపర్వైజర్లు బాలామణి, కొండమ్మ, కనకమహాలక్ష్మి, సునీత పాల్గొన్నారు.

## అమ్మిరేకులలో వైద్యశిబిరం



రాజవొమ్మంగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీ అమ్మిరేకుల గ్రామంలో సోమవారం రాజవొమ్మ ంగి పిహెచ్సి వైద్యాధికారిణి డా.సుష్మ ఆద్వర్యంలో వైద్యశిబిరం జరిగింది, 43 మందికి డా.సుష్మ వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో డా.సుష్మ, హెల్త్ విజిటర్ రమాబాయి, ఎఎన్ఎమ్లు మహేశ్వరి,బాలమ్మ,104 డిఇఓ శ్రీనివాస్,పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## ఓటుహక్కును వినియోగించుకోవాలి : సిఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పంచాయతీ చిన్నయ్యపాలెం గ్రామంలో పోలీసు జనమైత్రి కార్యక్రమం జెడ్డ ంగి ఎస్ఐ టి.రఘునాథరావు ఆద్యక్షతన కార్య క్రమం జరిగింది.ఈసందర్భంగా సిఐ సన్యాసి నాయుడు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియో గించుకో వాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రజల్లో పోలీసులు ఒక భాగమని,సమస్యలు ఉంటే తెలుపాలన్నారు.ఈకార్యక్రమంలో సిఐ సన్యాసినాయుడు,ఎస్ఐ టి.రఘునాథరావు,హెడ్కానిస్టేబుల్ రాజ్కుమార్,కానిస్టేబుల్ప్రసాద్రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## చికిలింతలో సమరసత ఫౌండేషన్ సమావేశం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత గ్రామ రామాలయంలో సోమవారం సమరసత ఫౌండేషన్ మండల కన్వీనర్ చోడి శివకృష్ణ, మండల మహిళా కన్వీనర్ జనుమూరి చినబుల్లి ఆద్వర్యంలో ఐదు గ్రామాలకు చెందిన అర్చకస్వాములుతో సమావేశం జరిగింది. గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో నిత్యం దీప, దూప నైవేద్యాలతో పూజలు జరిగేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని శివకృష్ణ అన్నారు. ప్రతీ ఇంటా శ్రీరామ నామస్మరణ పలుకాలని అన్నారు. చినరెల్లంగిపాడు, లాగరాయి, మద్దిబందల, రేవటిపాలెం, చికిలింత గ్రామాలకు చెందిన అర్చకస్వాములు, చోడి శివకృష్ణ, జనుమూరి చినబుల్లి, కోసూరి పండబ్బాయి, సమరసత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



జగదాంబ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికులు సిమ్మ నాయుడు అధ్యక్షతన సింగ్హోటల్ జంక్షన్లో చలివేంద్రం ప్రారంభించారు. అప్పన్న కార్యక్రమాన్ని మంచినీటి సీల్ ఓపెన్ చేసి కార్యక్రమం మొదలుపెట్టగా గ్లాస్తో నీళ్ళ సింగనాయుడుకి అందచేసారు. అనంతరం కె.నరసింగరావు మాట్లాడుతూ రపతి సంవత్సరం సింగ్హోటల్ జంక్షన్లో ఉన్న భవన నిర్మాణ కార్మికులు చలివేంద్రంను, ప్రజాహిత కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు.అధ్యక్షుడు సిమ్మనాయుడు మాట్లాడుతూ ఈనచలివేంద్రం మే 20 వరకు కొనసాగుతుందని , ఆ తర్వాత మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమ ంలో జగదాంబ జోన్ సిఐటియు నాయకులు చంద్రమౌళి, నాయకులు లక్ష్మణరావు, మహిళా నాయకులు పార్వతిరామలక్ష్మి అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## సెవెన్ ఆప్ నూతన టీవీసీ విడుదల

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

వేసవి రిఫ్రెష్మెంట్ ను నూతన శిఖరాలకు తీసుకెళ్లే ప్రయత్నంలో 7ఆప్ బ్రాండ్ అంబాసిడర్ లు రణబీర్ కపూర్ రష్మిక మందన్న నటించిన తాజా ప్రచారానిన విడుదల చేసింది. సూపర్ దూపర్ రిఫ్రెషర్ యొక్క చైతన్యాన్ని ప్రతిధ్వనిస్తూ తాజా ప్రచారం రెండు ఉత్సాహభరితమైన బ్రాండ్ చిత్రాలను ఆవిష్కరిచినట్లు పెప్సికో ఇండియా రెలా ఫ్లేవర్ కేటగవిరి లీడ్ శైలజా జోషి ఉక్క బోతగా ఉండే వేసవి రోజులలో తాజాదనం పొందడానికి 7ఆప్ ని మొదటి ఎంపికలా ఉండేలా ఇవి రూపొందించబడ్డాయన్నారు. ఈ చలనచిత్రాలువినోదం పునరుజ్జీవన వేడుకల్లో ఉండటం తో పాటుగా ప్రతి క్షణాన్ని ఉత్తేజపరిచే అనుభవంగా మారుస్తాయన్నారు ఈ చిత్రాలు ఒక చల్లని విశ్రాంతి స్ఫూర్తిని సంగ్రహించేలా రూపొదించబడ్డాయిని ప్రతి షిప్ సాధారణమైన వాటికి మించిన రిఫ్రెష్మెంట్ కు వాగ్దానం చేస్తుందన్నారు. అత్యుత్తమ అనుభవం కోసం ఆరాటపడే వారికి 7ఆప్ ఆర్ని ప్రాధాన్యత ఎంపికగా చేస్తుందన్నారు. వినియోగదారుల కోసం 7ఆప్ ని అత్యుత్తమ రిఫ్రెష్మెంట్ భాగస్వామిగా నిర్మించడానికి మేము కట్టుబడి ఉన్నామని చెప్పారు.

## పాడేరు టిడిపి టిక్కెట్పై పునరాలోచించాలి

### గిడ్డిఈశ్వరికి న్యాయం చేయాలంటూ పాడేరులో వేలాది మందితో భారీ ర్యాలీ

పాడేరు,ఏప్రిల్1,ప్రబాతవార్త



తెలుగుదేశం పార్టీ పాడేరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్పు విషయంలో టిడిపి అధిష్టాణం పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు ,యువనేత నారాలోకేష్ పునరాలోచించాలని కోరుతూ అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు అసెంబ్లీ కేంద్రంలో పాడేరు నియోజకర్గం పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి,జికెవీధి, కొయ్యూరు మండలాల నుంచి తరలి వచ్చిన వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, మద్దతుదార్లతో పాడేరు టిడిపి ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ముందుగా గిడ్డిఈశ్వరి నివాసం కుమ్మరిపుట్టులో నియోజకవర్గ పార్టీ గిడ్డి ఈశ్వరి అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వివిద మండలాల నుంచి వచ్చిన టిడిపి నాయ కులు మాట్లాడుతూ పాడేరు అసెంబ్లీ నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ ని ప్రతీ గ్రామంలో బలోపేతం చేస్తూ పదులు సంఖ్యలో ఉన్న కార్యకర్తలను వేలాదిగా సంఖ్యగా తయారు చేసి పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సూచించిన ప్రతీ కార్యక్రమాన్ని గ్రామాల్లో చేపడుతూ పార్టీని పటిష్టం చేస్తూ నియోజకవర్గంలో వైసిపికి పోటీగా టిడిపిని తయారు చేసిన గిడ్డి ఈశ్వరిని కాదంటూ పార్టీకి సంబందంలేని కిల్లు వెంకటరమేష్నాయుడు ను పాడేరు టిడిపి అభ్యర్థిగా ప్రకటించడం దారుణం అన్నారు.నియోజక వర్గంలో పార్టీని ఎంతో బలోపేతం చేసి ఈ ఎన్నికల్లో పాడేరులో టిడిపి జెండా ఎగురవేసి నారాచంద్రబాబుకు బహుమతిగా ఇచ్చి ముఖ్యమంత్రిని చేయడానికి శ్రమిస్తున్న గిడ్డిఈశ్వరిని కాదని కిల్లు రమేష్నాయుడకు టిక్కెట్ ఇవ్వడం కార్యకర్తల మోనోబావాలను దెబ్బతీయడమే అవుతంద న్నారు.ఇంకా సమయం ఉండటంతో పాడేరు టిక్కెట్ గిడ్డి ఈశ్వరికి కేటాయించేలా పార్టీ అధిష్టాణం పునరాలోచించాలని లేదంటే నియోజకవర్గంలో టిడిపి తీవ్రంగా నష్టపోతుందని వివిద మండలాల నుంచి వచ్చిన నాయకులు స్పష్టం చేసారు.అనంతరం టిడిపి ఇన్చార్జి గిడ్డిఈశ్వరి ఆధ్వర్యంలో కుమ్మరి పుట్టు నుంచి కాంప్లెక్సు మీదుగా సినిమా హాలు సెంటర్,అంబేద్కర్ జంక్షన్,పాడేరు మెయిన్ రోడ్డుసుం ద్రుపుట్టు వరకూ నిర్వహించి తిరిగి అటుగా కుమ్మరిపుట్టు వరకూ ర్యాలీ నిర్వహించారు.గిడ్డిఈశ్వరికి న్యాయం చేయాలంటూ చంద్రబాబు పునరాలోచించాలంటూ పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు నినాదాలు చేసారు.ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ పాడేరు నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో పాడేరు,జి.మాడుగుల, చింతపల్లి,జికెవీధి,కొయ్యూరు మండలాల్లో గత ఐదు సంవత్సరాలుగా గతంలో ఎప్పుడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీని ఇంతింతై వటుడింతైలా వేలాది మంది కార్యకర్తలను ప్రజలు గుండెల్లో తీసుకుని చైతన్య పూరి ఖచ్చితంగా వైసిపిని ఓడించే సత్తా ఉన్న పార్టీగా తెలుగుదేశం పార్టీ అన్నారు,అంతటి స్థాయిని చంద్రబాబునాయుడు ఇచ్చే ఆదేశాలు మేరకు బాదుడేబాదుడు,ఇదేంఖర్మ రాష్ట్రానికి గానీ,బాబు పేరుతో భవిష్యత్ గ్యారెంటీ,శంఖారావం పేరుతో ప్రతీ ఇంటింటికీ వెళ్లామని అంతేకాకుండా ప్రతీ ఇంటికీ వెళ్లి ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమాలు చేపట్టావ న్నారు.సుమారు109 పంచాయితీల్లో 318 బూత్ల్లో మొత్తం సైన్యంగా ఉండి ప్రజలను తెలుగుదేశం పార్టీ వైపు మళ్లించామని అంతే కాకుండా ప్రజలు టిడిపికి ఓటువేసేలా మలుచుకున్నామని మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి తెలిపారు.చంద్రబాబునాయుడు ఇచ్చిన బాధ్యతలను నా శక్తి మేరకు తుచా తప్పకుండా చేసానని నియోజకరవ్గ ప్రజలు గుర్తించారన్నారు.ఐదు ఆరు సంవత్సరాలు శారీకంగా ,మానసికంగా ఆర్ధికంగా సామాజికంగా ఎంతో కష్టపడ్డామని ఆమె అన్నారు.పాడేరు టిడిపి అభ్యర్థిగా కిల్లురమేష్నాయుడు ప్రకటించిన రోజు నుంచి నియోజక వర్గంలో నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తీవ్ర నిరాశ ఉన్నారన్నారు.దయచేసి చంద్రబాబు నాయుడు, లోష్బాబు పాడేరు టిక్కెట్పై పునరాలోచించాలని తాను పడిన కష్టాలను,నాయకులను గుర్తించాలని గిడ్డి ఈశ్వరి విజ్ఞప్తి చేసారు.తనకు టిక్కెట్కేటాయిస్తే పాడేరులో గెలిచి కానుకగా ఇస్తామని ఆమె అన్నారు.ప్రజల మనోబావాలను మన్నించి పాడేరు టిక్కెట్ విషయమై పునరాలోచించాలని గిడ్డి ఈశ్వరి కోరారు.గిరిజనుల మనోబావాలను చంద్రబాబునాయుడు గౌరవిస్తారని మరోక్కసారి పునరాలోచించి పాడేరు టిక్కెట్ తనకు కేటాయిస్తే గెలుపు తనదేనని తన అభ్యర్థిత్వాన్ని ప్రకటిస్తారని ఇంకా సమయం ఉందని గిడ్డి ఈశ్వరి ఆవాభావం వ్యక్తం చేసారు.అధిష్టాణం తప్పుడు నిర్ణయం తీసుకుంటే నియోజక వర్గంలో టిడిపి ఎక్కడికి వెళుతుందోనని పార్టీ శ్రేణులంతా ఆందోళనతో ఉన్నారన్నామని టిడిపిటిక్కెట్ తనకు కేటాయిస్తే గెలిపించడానికి అందరూ సిద్ధంగా ఉన్నారని ఈశ్వరి అన్నారు.

## పదవి విరమణ పొందిన ఆంధ్రప్రదేశ్

### మీడియా అకాడమి కార్యదర్శి తిలక్కు సన్మానం



కూనవరం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమి కార్యదర్శిగా, సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్గా మామిడిపల్లి బాల గంగాధర తిలక్ సమర్థవంతంగా విధులు నిర్వహించారు.గత నెలలో (మార్చి 31)న ఈయన పదవి విరమణ పొందారు.మామిడిపల్లి బాల గంగాధర తిలక్ ఆయన సతీమణి ఉషారాణిని వారి జన్మ స్థలమైన కూనవరంలో సోమవారం రోజున స్థానిక మీడియా ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఆయన స్నేహితుడు గర్నేటి ఆనంద్ ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభం కానున్న భాస్కర్ పంక్షన్ హాలును సందర్శించి చిన్ననాటి స్నేహితులతో కొంతసేపు ముచ్చటించారు. వారి బాల్యంలో గడిపిన రోజులు ఆనాటి సంఘటనలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రముఖులు డివి రమణ, కోట బాబూరావు, బెల్లంకొండ లోకేష్, నవీన్, వినయ్, వెంకట్, వెంకటేశ్వరరావు మరియు ఆయన స్నేహితులు కొమ్మాని వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన స్నేహితులు ఆనంద్, మరియు బిజెపి నాయకులు పంచి భూపేష్లు ఆయనను శాలువాలతో సత్కరించారు.

## సమాజ వికాసానికి కళాకారులు అవసరం

జగదాంబ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



ఫ్రెండ్షిప్ కప్కోసం గత మూడు రోజులుగా విశాఖ రైల్వేగ్రౌండ్స్లో నిర్వహించిన విశాఖ కళాకారుల క్రికెట్ టోర్నమెంట్ (వివిసిటి) లో క్యాలుజనార్ధన్ కెప్టెన్సీలో డాల్ఫిన్ డాన్స్ జట్టు విజేతగా రెండోసారి ట్రోఫీ గెలిచింది. రన్నరప్గా అజ్గర్ ఆఈ కెప్టెన్సీ నిర్వహించిన సింహగిరి 11 నిలిచింది. మహిళా కళాకారిణిలకు నిర్వహించిన మ్యాచ్లో శివజ్యోతి టీమ్ సంధ్యా ప్రియదర్శిని టీమ్ పై విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకున్నారు. పీచు బాల్తో ఆడిన ఎగ్జిబిషన్ మ్యాచ్కు లీడర్ పత్రిక అధినేత వివి.రమణమూర్తి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. అనంతరం ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఉపకార గ్రూప్ అధినేత, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు, పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్లు విజేతలకు ట్రోఫీలను అందచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజుల పాటు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి కళాకారులు ఐక్యత, అభివృద్ధికోసం సత్సంకల్పంతో టోన్నమె ంట్ను హైదరాబాద్ విశాఖకు చెందిన సినీ టివి రంగస్థల కళాకారులతో అత్యంత విజయ వంతంగా నిర్వహించిన సత్గీత్ క్రియేషన్స్ అధినేత టివి9 గణేష్ని శ్రీవిష్ణు స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ రెడ్డెమ్ యాదకుమార్ను అభినందిస్తూ విదేశాలలో కూడా ఇటువంటి టోర్నమెంట్లు నిర్వహించాలని కోరారు. మరొక అతిధి విశాఖ మాజీ డిప్యూటీ మేయర్ దాడిసత్యనారాయణ మాట్లాడుతూ కళాకారులు సమాజ వికాసానికి ఎంతో అవసరమన్నారు.విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. మూడురోజులపాటు నిర్వహిం చిన ఈ టోర్నమెంట్కు లిమ్కా బుక్ రికార్డుహోల్డర్ మవేముల భాస్కరాచారి ఆద్యంతం వ్యాఖ్యాతగా వ్యవహ రించారు. కామెంటేటర్లుగా రేడియోజాకి బబ్లు, కరకమలస భాస్కర్, అంపైర్లుగా భాస్కర్, అజ య్ వ్యవహరించారు. కళాకారుల ఆటపాటల మధ్యసాగిన ముగింపుసభలో మౌనిక నేతృత్వంలో నృత్య భారతి డాన్స్ అకాడమి చిన్నారులు,వైష్ణవి ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు, సాత్విక వెస్ట్రన్ డాన్స్,అడవిరాజు దేశభక్తి నృత్యం,స్వరణ,లక్ష్మిఇయ పాడిన సినీ గీతాలు ఆహుతులను అలరించాచిన ఈకార్యక్రమంలో మేడామస్తాన్రెడ్డి,ధనుంజయ్,ఎమ్మెస్ మాధవ్,కె.రంగా రావు,ఆర్వివి సత్యనారా యణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైల్వే గ్రౌండ్ ఇచ్చిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వాల్తేరు సెమెట్రీలో క్రీస్తు పునరుత్థాన వేడుకలు



జగదాంబ, ఏప్రిల్1, ప్రభాతవార్త

జివిఎంసి కార్యాలయం సమీపంలో గల వాల్తేరు సెమెట్రీలో సెమెట్రీ అధ్యక్షుడు జార్జి ఛీడి,కార్యదర్శి డా.జి.మాథ్యూపీటర్ల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఆదివారం తెల్లవారుజాము నుంచే క్రీస్తు పునరుత్థానంను పురస్కరించుని వందలాదిగా తమ ఆత్మీయుల సమాధులను పూలతో అలంకరించుకుని వారి అభిమానాన్ని, ఆత్మీయతను తెలియచేసుకుంటు ప్రతే ్యక ప్రార్థనలు నిర్వహించారు. బిజెడ్ఎల్ క్వయర్వారు మృధుమధురమైన భక్తి సంగీతం అందరిని ఆకట్టుకుంది. ముందుగా పలువురు పాస్టర్లు మృతిచెందిన వారి సమాధుల వద్ద ప్రార్థనలు నిర్వహించి వారి ఆత్మకు శాంతి కలగాలని, బంధువులను ఓదార్చారు.యేసుక్రీస్తు ప్రభువు గుడ్ఫ్రైడేనాడు మృతిచెంది మూడు రోజుల తర్వాత సమాధి నుండి సజీవంగా తిరిగి లేచిన దినాన్ని ఈస్టర్ పండుగగా ఆచరిస్తారని దైవభక్తులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వాల్తేరు సెమెట్రీలోని సమాధులను ఆత్మీయుల సమాధులను పూలతోను,బొకేలతోను, క్యాండిల్స్ వెలిగించి ప్రార్థనలు జరిపారు.ఈ సందర్భంగా విచ్చేసిన వారికి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా మంచినీటి సౌకర్యం, మజ్జిగను సెమెట్రీ అధ్యక్షుడు జార్జిఛీడీ, కార్యదర్శి జి.మాథ్యూపీటర్,కోశాధికారి జార్జిపుల్లెట్లు, కార్యవర్గ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా శనివారం నుంచే వాల్తేరు సెమెట్రీని విద్యుద్దీపాల వెలుగులతో నింపారు.వివిధ ప్రాంతాల నుంచి వారి బంధువుల సమాధుల వద్దకు వందలాదిగా ఆత్మీయులు తరలివచ్చారు. సమాధులకు నూతన స్థలంను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం దృష్టిసారించాలని విజ్ఞప్తిచేసారు .ట్రాఫిక్కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీసు వారు ట్రాఫిక్ను కట్టుదిట్టంగా నియంత్రించారు.

## ట్రాఫిక్ మేనేజర్‌కు ఘన సత్కారం..

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

పోర్టు ఈ ఘనతను సాధించడంలో కృషి చేసిన ట్రాఫిక్ మేనేజర్ బి రత్నశేఖర్ రావు బదిలీ కావటం తో ఆయనను చైర్‌పర్సన్ ప్రత్యేకంగా సన్మానించారు. పోర్టు చరిత్రలోనే అత్యధిక సరుకు రవాణా చేయడంలో ట్రాఫిక్ మేనేజర్ బి రత్నశేఖర్ రావు పాత్ర ఎంతో ఉందని ఆయన కృషి నిరంతరం శ్రమతో పోర్టు ఈ ఘనతకు సాధించిందని చైర్‌పర్సన్ డాక్టర్ ఎం అంగముత్తు ప్రత్యేకంగా సన్మానించారు పోర్టు చరిత్రలోనే అత్యధిక సరుకు రవాణా చేయడంలో ట్రాఫిక్ మేనేజర్ బి రత్నశేఖర్ రావు పాత్ర ఎంతో ఉందని ఆయన కృషి నిరంతరం శ్రమతో పోర్టు ఈ ఘనతను సాధించిందని చైర్‌పర్సన్ కొనియాడారు. పోర్టు పరిపాలన భవనంలోని బోర్డు రూంలో సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పోర్టు చైర్‌పర్సన్‌తో పాటుగా పోర్టు ఉన్నతాధికారులు ట్రాఫిక్ మేనేజర్ రత్నశేఖర్ రావును ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో పోర్టు చీఫ్ విజిలెన్స్ అధికారి పి ఎస్ ఎల్ స్వామి,పోర్టు విభాగాధిపతులు పాల్గొన్నారు.

## ప్రశాంత నగరాన్ని అరాచకాలకు పులివెందుల ఫ్యాక్షన్‌ల అడ్డాగా మార్చారు

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

గత రెండు రోజులుగా స్థానిక యువత సుమారు 20మంది రెండు వర్గాలుగా ఏర్పడి వాగ్వాదాలు చేసుకుంటూ రెల్లివీధిలో కత్తులు పట్టుకొని తిరుగుతున్నా పట్టించుకున్న నాథుడే లేకుండా పోయాడు మీ వైకాపా రియల్ మాఫియాతో మొన్నటికి మొన్న ఎమ్మార్వో రమణయ్య హతమార్చారు..విశాఖలో సాక్షాత్తూ అధికార పార్టీ పార్లమెంట్ సభ్యుడి కుటుంబాన్ని ఆరాచక శక్తులు కిడ్నాప్ చేశాయి అధికార పార్టీ పార్లమెంట్ సభ్యులకే రక్షణ లేకపోతే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి జగన్మోహన్‌రెడ్డి....గత ఐదేళ్ళగా విశాఖలో చోటామోటా భూమాఫియాలు, ఫ్యాక్షన్ తగాదాలు స్వైర విహారం చేస్తూనే ఉన్నాయి ....భూదందాల్లో రౌడీ షీటర్లదే రాజ్యంగా మారిపోయింది. మీ నాయకులు ప్రాంతాల వారీగా పంచుకుని పులివెందుల పంచాయితీలు విశాఖలో చేస్తున్నారని అన్నారు. విశాఖలో శాంతిభద్రతలు పూర్తిగా అదపుతప్పాయి. పారదర్శకత జవాబు దారీ తనం లోపించి ఈ 5ఏళ్ల పాలన ఆరచాక స్థాయికి చేరిపోయింది. విశాఖలో గ్యాంగ్‌వార్ సంస్కృతికి తెరలేపారు. నేరాల సంఖ్య పెరిగిపోయి ప్రశాంత విశాఖ నగరంలో అశాంతి రేకెత్తేలా చేశారు. మీరు అధికారంలోకి రాకముందు విశాఖ సాగరతీరంలో నగర ప్రజలు ప్రశాంతంగా నిద్ర పోయేవారు కానీ మీరొచ్చాక భూ కబ్జాలు సెటిల్మెంట్లు, హత్యలతో నగరం ఉలిక్కిపడుతూనే ఉంది...మీ ప్రభుత్వ పతనానికి చెల్లు చీటి మా విశాఖ నుంచే మొదలవ్వ బోతుందని గుర్తుంచుకోండి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు.

## వైసీపీ పాలనకు చరమగీతం...

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

వైసీపీ పాలన కు చరమగీతం పాడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ అన్నారు. స్థానిక రింగ్ రోడ్డులో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వెనుక బడిన ప్రాంతం అని ఈ వైసీపీ ఐదేళ్లపాలనలో మరింత దిగజారిందని అన్నారు. ఉపాధి లేక ఎంతోమంది వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మద్యం గంజాయి మైన్‌స కార్యకలాపాలలో లక్షల కోట్లు గడించారనిఆ డబ్బుతో ఓట్లు కొనుగోలు చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు డబ్బుకు విలువ ఇవ్వరని ఆత్మీభిమానానికి విలువ ఇస్తారని అన్నారు. వైసీపీ నుంచి గెలిచిన ఎంపీలు ఈ ఐదేళ్లలో ఏం సాధించారో ప్రజలందరూ చూసారని ఈ ఎన్నికలలో లా పార్టీ నుంచి బరిలోకి దిగిన అభ్యర్థులకు చుక్కలు చూపిస్తారని అన్నారు బీజేపీ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపిస్తే రాష్ట్ర ప్రయోజనాలకు పాటు పడతామని అన్నారు. అనంతరం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన రమేష్‌కు గజమాలతో సన్మానిం చారు. ఈకార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్ కూటమి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ పీలా గోవింద సత్యనారాయణ కె కె వీప నారాయణరావు, నీలబాబు, బొలిశెట్టి శ్రీనివాసరావు కొణతాల వెంకట్రావు జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆడారి గెలుపు కోసం కుటుంబమంతా ప్రచారంలోకి

విశాఖపట్నం,ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ జిల్లా పశ్చిమ నియోజవర్గంలో ఆడారి ఆనంద్ కుమార్ గెలుపుకే తన కుటుంబం మొత్తం ప్రచారంలో పాల్గొంటున్నారు. తన సోదరి ఎలమంచిలి మున్సి పల్ చైర్మన్ పీల రమకుమారి ప్రచారంలో దూసుకుపోతుంటే ఆయన బావ మోహన్ ఎన్నికల ప్రచారంలో కొనసాగు తున్నారు. సోమవారం సాయంత్రం ఆయన సతీమణి మాలతి కూడా పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 52వ వార్డు పైడిమాంబ కాలనీలో నియోజకవర్గ కో అబ్జర్వర్ పేడాడ రమణికుమారితో ప్రచారంలో పాలుపంచుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నియో జకవర్గనికి ఆయన చేసిన కృషి 18 నెలల నుంచి ఆయన చేసిన సేవలు గుర్తించాలని ఎంపీ అభ్యర్థిగా ఝాన్సీని నియోజవర్గ అభ్యర్థిగా ఆడారి ఆనంద్‌కుమార్‌కు మీ విలువైన ఓట్లు వేసి సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆమె కోరారు.

## జగనన్న అభివృద్ధి చూసి వైసీపీ పార్టీలోకి చేరుతున్నారు

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 19వ వార్డు జాలరిపేట పెద్దజాలరి పేట, పలు ప్రాంతాల నుంచి పలువురు, యువనాయకులు మత్స్య కారులు మహిళలు, 150మందికి పైగా యువ నాయకులు మహిళలు లాసన్స్‌బే కాలనీ,విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో సోమవారం టీడీపీ నుంచి వైసీపీ పార్టీలో వైసీపీ నాయకులు గంపల వెంకట రామచంద్రరావు సమక్షంలో చేరారు. వైసీపీ పార్లమెంట్ సభ్యులు తూర్పు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు పార్టీలో చేరిన వారిని ఎంవివి అభినందించారు ఈ సందర్భంగా ఎంవివి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి చూసి వార్డులో ఉన్న స్థానికులు వైసీపీ పార్టీలోకి రావడం హర్షణీయమని అన్నారు. కార్యక్రమంలో గోపాలపురం పరిశీలకులు గన్నమనేని వెంకటేశ్వరరావు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పెన్షన్‌దారులకు పింఛను అందకుండా చేస్తున్నారని

7వ పేజీ తరువాయి..

తేదీన ఈ బీసి నేస్తం డబ్బులను ఆరోగ్యశ్రీ ఇవ్వాల్సిన నిధులు 13వేల కోట్ల మార్చి 16నుంచి 30తేదీ లోపల 15రోజుల్లో జగన్‌రెడ్డి తన అస్మదీయ కాంట్రాక్టర్లకు 13 వేల కోట్ల రూపాయలను దోచు పెట్టేసారని దీంతో పెన్షనర్స్‌కి ఇవ్వాలిసిన డబ్బులు లేకపోవడంతో దాన్ని కప్పిపుచ్చుకోవడానికి తెలుగు దేశంపార్టీ పై నిందలు వేస్తున్నారని ఒకటో తేదీ ఎప్పుడొస్తాదో అని చూస్తున్నపేదల కడుపు కొట్టి పెత్తం దారులకు కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించడం ఎంతవరకు న్యాయమని జగన్‌రెడ్డిని నాగజగదీష్ ప్రశ్నించా రు. అందుకే తన దురా గ్రహాలకి కప్పిపుచ్చుకోవడానికి ఎన్నికల కమిషన్ పైన నిమ్మగడ్డ రమేష్ కుమార్ పైన టీడీపీ పైన దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. వాలంటీర్ల ప్రజాసేవ కార్యక్రమాలకు కాకుండా జగన్‌రెడ్డి వైసీపీ కార్యకర్తలుగా వాడుకుంటున్నారని ప్రభుత్వ జీతాలు తీసుకొని వైకాపా కార్యక్రమాలకు వాడుకోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఒకటో తేదీన పెన్షన్ మొదటి తేదీన చెల్లిస్తామని ప్రకటించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిదర్శనమని మండిపడ్డారు. వైకాపా కార్యక్రమంలో పాల్గొనకుండా ప్రజాసేవకే పని చేసే వాలంటీర్లను రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో వారిని కొనసాగిస్తామని ఇప్పటికే చంద్రబాబునాయుడు ప్రకటించారని ఒకటో తేదీన తెలుగుదేశ ప్రభుత్వ వచ్చిన వెంటనే నాలుగు వేల రూపాయలను ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి సేర్ప్ సీఈఓ మురళీధరరెడ్డి పింఛన్లను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే పంపిణీ చేయాలని నాగజగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా శ్రీ సుదర్శన నారసింహ మహా యజ్ఞం పూర్ణాహుతి

విశాఖపట్నం,ఏప్రిల్ 1 ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మి నృసింహ స్వామివారి దేవస్థానంలో మార్చి 26 నుంచి మొదలయిన శ్రీ సుదర్శన నారసింహ మహా యజ్ఞం పూర్ణాహుతి వేడుకగా సోమవారం సింహగిరి పై జరిగింది. ఐదు రోజుల పాటు అద్భుతంగా సాగిన వేడుకలకు స్వామివారి శాంతి కళ్యాణంతో శాస్త్రోక్తంగా ముగింపు చెప్పారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త అశోకగజపతి రాజు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఆయనకు ఆలయ అర్చకులు, అధికారులు సాదర స్వాగతం పలికారు. శ్రీ సుదర్శన నారసింహ చక్రనారాయణ స్వామి వారికి విశేష ఆరాధన,వేదోక్త విన్నపాలతో యజ్ఞంతం పూర్తి చేసి శాంతి కళ్యాణంతో వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు. ఐదు రోజుల పాటు ఆదిశేష వాహనంపై సర్వజన మనోరంజని వాహనం,హనుమంత్ వాహ నం,గరుడ వాహన సూర్యప్రభ వాహనాలపై ఉత్సవ మూర్తులు దేవమ్మ మానంగా తిరువీధి సేవలు జరిగాయి. ముగింపు సందర్భంగా యజ్ఞంలో భాగస్వామ్య మైన దాదాపు యజ్ఞంలో వేద మంత్రా లను జపిస్తూ స్వామివారి సేవలో తరించిన రిత్వికులకు వివిధ ప్రాంతాల నుంచి దేవస్థానాల నుంచి పాల్గొన్న వేద పండితులకు ప్రచార బాధ్యతతో భక్తులకు చేరువ చేసిన మీడియా ప్రతినిధు లకు అలాగే వివిధ స్వచ్ఛంద సేవకులకు ఆలయ ఉద్యోగులకు ఈఓ శ్రీనివాసమూర్తి ఆలయ అర్చకులు ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇఓ శ్రీనివాసమూర్తి మాట్లా డుతూ ఐదంతా అప్పన్న స్వామి వారి ఆదేశం అని వారి ఆదేశం అనుగ్రహం తో సంపూర్ణ విజయ వంతంగా ప్రశాంతంగా ముగిసిందని అన్నారు. ప్రధానంగా ఆలయ ఉద్యోగులు రాత్రి పగలు ఐకమత్యంతో శ్రమించారని అంటూ అందరి సహకారం వలన ఇంత పెద్ద స్వామి కార్యం నిర్వహిం చ గలిగామని అన్నారు. మీడియా స్వచ్ఛంద సంస్థలు పండితులు దేవస్థానం ఉద్యోగులను సత్క రించారు. రిత్వికులకు సంభావనతో గౌరవించారు.దాతలకు సమ్మదిత స్వామి కల్పించారు భక్తులు భాగస్వామ్యం కళాకారులు నృత్యాలు వివిధ వాహన సేవల్లో అద్భుతంగా ఉందని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఐవి రమణమూర్తి, గోదావర్తి శ్రీనివాస చార్యులు, స్థానాచార్యులు డాక్టర్ టి.పి రాజగోపాల్, కరి సీతారామ చార్యులు తదితర అందరికీ సత్కరించారు.

## విశాఖ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తాం

### ఐక్యవేదికపై కూటమి అభ్యర్థుల సంయుక్త ప్రకటన-ఐక్యవేదికగా నిలిచిన శ్రీభరత్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం-మిత్ర పక్షాల అభ్యర్థుల విజయానికి సమిష్టగా కృషి చేస్తాం

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్స వం సోమవారం న మిత్రపక్షాల కూటమి అభ్యర్థులకు ఐక్య వేదికగా నిలిచింది వేద పండితులు ఆశ్వీర్వాదం మధ్య ఘనంగా కారా ్యలయం ప్రారంభమైంది. పార్లమెంట్ పరిధిలోని 7గురు అభ్యర్థులు ఒకే వేదికపై నుంచి ఐక్య గళాన్ని వినిపించారు.తెలుగు దేశం బిజేపీ జనసేన ఉమ్మడి ప్రభుత్వం ద్వారా విశాఖను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. కూటమి సామాజిక నాయాన్ని పాటించి బిసిలకు పెద్ద పీట వేసిందన్న అభ్యర్థులు మోది ప్రభుత్వ సహాకరం చంద్రబాబు అనుభవం పవన్ కళ్యాణ్ ప్రోతా ్సహంతో రాష్ట్రంలోని పరిస్థితులు గాడిన పెడతామన్నారు. కూటమి పార్లమెంట్ అభ్యర్థి ్ధగా బరిలో నిలిచిన శ్రీభరత్ మాట్లాడుతూ నగరంలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. అనంతరం భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని పార్లమెంట్ అసెంబ్లీ స్థానాలలో కూటమి అభ్యర్థులే విజయం సాదించనున్నారని పేర్కొన్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి పి గణబాబు మాట్లాడుతూ వైపీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు నిధులు లేకుండా ఖజానాను ఖాళీ చేసి ఆ నెపాన్ని కూటమి మీద ఎన్నికలకమిషన్ మీద నెట్టస్తోందని విమర్శించారు.విశాఖ తూర్పు నియోజకవర్గం అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రారంభించిందే నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ హాయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. గాజువాక నియోజకవర్గం అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీలకు న్యాయం చేసిందే తెలుగుదేశం పార్టీ అన్నారు. యాదవులు కేటాయించలేదన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం బిజెపి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ గత ఐదేళ్ళలో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ ం చేసిన విధ్వంసం ప్రజలు మరిచిపోలేరని మరో 40రోజులలో రాష్ట్రంలో చీకటిపాలన అంతం కానుందని పేర్కొన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన అభ్యర్థి వంశీకృష్ణ యాదవ్ మాట్లాడు తూ వైసీపీ పాలనలో ఏపీ రాష్ట్రంలో అంధకారం నెలొందన్నారు. పవన్ కళ్యాణ్ అందించిన స్పూర్తి మోదీ ఆశీర్వాదంతో విశాఖ అభివృద్ధితో పాటు రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. ఎస్ కోట నియోజకవర్గం అభ్యర్థి కోళ్ళ లలితకుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారానే సంక్షేమం అభివృద్ధి సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు గండి బాబ్జీ, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకలు పట్టాభితో పాటు వార్డు కార్పొరేటర్‌లు వార్డు అధ్యక్షులు తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఓటమి భయంతో జగన్‌రెడ్డి కొత్త నాటకాలు

### సరికొత్త డ్రామాలకు తెర తీస్తున్నాడు-మల్లవరం గ్రామంలో శంఖారావం

విశాఖపట్నం ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలోని మల్లవరం గ్రామంలో ఏర్పాటు చేసిన శంఖారావం కార్యక్రమమునకు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విజయ్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత వైసీపీకి ఉపయోగపడేలా ప్రతిపక్షాలపై బురదజల్లే విధంగా మెసేజ్‌లు పెట్టి వాలంటీర్ల ద్వారా ప్రచారం నిర్వహించడం రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందే అని వాలంటీర్ల సమన్వయ పరిచి భద్రత తీసుకొని వైసీపీకి ఎన్నికల ప్రచారం నిర్వహించేలా జరుగుతున్న ప్రయత్నాలపై ఎన్నికల సంఘానికి వచ్చిన ఫిర్యాదులు మేరకు ఎన్నికల సంఘం వాలంటీర్లును సంక్షేమ పథకాల నగదు పంపిణీ చేసే బాధ్యతల నుంచి తప్పించింది. అంతేకాని ఇంటిం టికి పెన్షన్ల పంపిణీ నిలిపివేయాలని ఎన్నికల సంఘం కానీ, కోర్టు గాని ఆదేశించలేదు అని తెలియజేశా రు.ప్రభుత్వనికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో ఉన్న సచివాలయం ఉద్యోగులు చేత పెన్షన్ పంపిణీ చేస్తే ఒక్క పూటలో ఇంటింటికి పెన్షన్ పంపిణీ పూర్తివుతుంది కానీ వీటిని వదిలేసి ముసలి వాళ్లపై రాజకీయాల చేసే దిగజారే పరిస్థితులకు వైసీపీ వెళ్లింది అని తెలియజేశారు.వైసీపీ ఆరాచక పాలనలో జగన్మోహన్‌రెడ్డి తనకు నచ్చిన కాంట్రాక్టర్ల కోసం అడ్డదారిలో దొడ్డిదారిలో వేలకోట్ల బిల్లులు చెల్లించి అవ్వ తాతల పెన్షన్లను రాజకీయాల కోసం నిలిపివేయడం దారుణం అని తెలియజేశారు. నర్సీపట్నం విషయంలో ప్రజలు అభివృద్ధి చేచసే నాయకుడుని వదిలేసి ఈ చేతకాని ఎమ్మెల్యేని ఎన్నుకోవడ వల్ల మన నర్సీపట్నం మరో ఐదు సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయింది. ఈకార్యక్రమంలో భాగంగా టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రపాత్రుడు అల్లునాయుడు, రుత్తాల శేషు కుమార్, జనరల్ సెక్రటరీ చిరంజీవి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మర్రినాయుడు బిజెపి కోకన్వీనర్ జగన్నాధం టీడీపీ సీనియర్ నాయకులు రమణ, జోగి పాత్రుడు జనసేన నాయకులు శ్రీను కోలారమణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి కార్యకర్తలే వెన్నుముక :ఎంపీ వైవి సుబ్బారెడ్డి

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త


భీమిలి నియోజకవర్గం వైసీపీ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆద్వర్యంలో విశాఖ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు సుంకరి గిరి సమైక్యత లో ఎంపిపి వైస్ యంపిపి తోడ్పాటు తో రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి విశాఖ జిల్లా యంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీ ముఖ్య అతిదులుగా పద్మనాభం మండలం రెడ్డిపల్లిలో మండల కార ్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. సమావేశంకివిచ్చేసిన ముఖ్య అతిధులుకి అవంతి పిలుపుతో సుంకరి గిరి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో సాంప్రదాయ సాంస్కృతిక నృత్యాలుతో పూలవర్షంతో ఇసుకవేస్తే రాలనంత జనంతో ఘనమైన సాదర స్వాగతం పలకడం చేశారు. పద్మనాభం మండలం నేరళ్ళవలస ఉపసర్పంచ్ పాసి లక్ష్మణరావు ఆద్వర్యంలో టిడిపి నుంచి 50మంది అలాగే శీర కృష్ణమూర్తి ఆద్వర ్యంలో జనసేనలో 55మంది రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీ పార్టీలో చేరడం జరిగింది. భీమిలి లో నిత్యం మీ మధ్య తిరిగాడి మీ కళ్ల ముందు కనిపించి మీ బాగోగులు చూసుకునే అవంతి లాంటి మంచి నాయకుడు ని మీరంతా బాధ్యతతో గెలపించాలని అభ్యర్థించిన రాజ్యసభ సభ్యులు వై విసుబ్బారెడ్డి కార్యక్రమం ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ గత 5ఏళ్ల ఏ నియోజకవర్గంలో అయితే పోటీ చేసి గెలిచి అదే నియోజకవర్గంలో మళ్ళీ ఫోటో చేసే ధైర్యం నాకుంది అందుకు గల కారణం రాజకీయ పాలనలో నాది ఒకటే సిద్దాంతం నమ్మి గెలిపించిన ప్రజలకు మంచి సేవలు అందించడం ప్రజలు కూడా అలాంటి వారిని నమ్ముతారు అక్కన చేర్చుకుంటారు నేను ఇదే భీమిలి లో గత 5ఏళ్ళు లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తోడ్పాటుతో 2,500కోట్లు సంక్షేమం అభివృద్ధి పథంలో నడపడం జరిగింది అని నిరంతరం ప్రజలు మధ్యకు వెళ్లి వారితో మమేకం అయ్యాను కనుకే ఈరోజు ధైర్యం గా ప్రజలను ఓటు అడగలుగుతాన్నాను మాటలతో కోటలు కట్టడం నాకు రాదు చేతలతో పనులుచేసి చూపడమే తెలిసిన పాలన కనుక రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే గా నన్ను ఎంపి అభ్యర్థిగా ఝాన్సీ నిఅఖండ మెజారిటీతో గెలుపించాలని కోరారు. అనంతరం బొత్స ఝాన్సీ మాట్లాడుతూ రాజన్న కలలు కన్న స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం అనేలా ఈ 5ఏళ్ళలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు పాలన అందించారని పేదల కళ్ళల్లోత ఆనందం చూడటమే జగనన్న పాలన లక్ష్య ం అని ఆయన పాలనలో పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి మునపటి కంటే ఎక్కువగా జరిగింది. టిడిపి ప్రభుత్వంలో గతంలో పథకాలు ఎలా ఎగొట్టాలా అని అలోచిస్తే జగనన్న మాత్రం పథకం అందకుండా ఒక్కరు కూడా ఉండకూడదని గడప గడపను తట్టి అందించడం చేసారని ఇదే భీమిలి లో గతంలో అధికారం లో ఉన్న గంటా శ్రీనివాసరావు ఏనాడు భీమిలి ని పట్టించుకునే దాఖాలాలు లేవని, ప్రజలు అసలు ఉన్నారా లేరా అనే భావనే లేదని అలాంటి నాయకుడు మళ్ళీ భీమిలి కివచ్చి ఏమి చేస్తారు ఆయన వలన టిడిపీ నాయకులు బాగుపడతారు అలాంటి నాయుడు కాకుండా నిరంతరం ప్రజలు మధ్యకు వెళ్లి వారి బాగోగులు చూసే అవంతి శ్రీనివాసరావు లాంటి వారిని భీమిలి ఎమ్మెల్యే గా గెలిపించేందుకు కష్టపడి పనిచేయాలని పార్టీ గెలిపించి అధికారంలోకి వేస్తేనే మనకందరికి గ్రామాల్లోనే కాకుండా విలువ ఉంటుంది. ఈకార్యక్రమంలో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షులు కోలా గురువులు ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివనందీష్ బాబు, వైసీపీ నాయకులు శ్రావణ్‌కుమార్, పద్మనాభం మండలం వైసీపీ శ్రేణులు గృహసారథులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 86వ వార్డులో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు దామా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం

### గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి అమర్నాథ్

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

విశాఖ గాజువాక నియోజకవర్గంలో మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ ఎన్నికల ప్రచారం 86వ వార్డు ఇంచార్జి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు ఆధ్వర్యంలో కుర మ్నపాలెం 86వ వార్డు రాశాలమ్మ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈప్రచారంలో అధిక సంఖ్యలో జనం హాజరయ్యారు ప్రతి ఇంటి నుంచి పిల్లపాపలతో మహిళలు బయటకు వచ్చి ప్రచారంలో పాల్గొనడం గమనార్హం ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ ప్రచార కరపత్రాలను అందజేస్తూ తనకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిదులుగా పాల్గొన్న వైస్సార్సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు డాక్టర వైవి సుబ్బారెడ్డి విశాఖ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి బొత్సా ఝాన్సీ పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, వివిఎన్ఎం రాజా స్థానిక కార్పొరేటర్ జిసిఎస్ కన్వీనర్లు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు 86 వవార్డు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బాటిల్స్ స్వాధీనం

ఎస్.రాయవరం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఎస్ రాయవరం మండల కేంద్రంలోని ఓ వ్యక్తి దగ్గర మద్యం బాటిల్ ఉన్నాయని వచ్చిన సమా చారం మేరకు ఎస్సై ఏ.వి.భూషణరావు తనిఖీలు నిర్వహించగా 75మద్యం బాటిల్ ఉన్నట్లు గుర్తించి సోమవారం సాయంత్రం స్వాధీన పరుచు కున్నారు. మద్యం బాటిల్లు కలిగి ఉన్న వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.




## మద్యం బాటిల్స్ స్వాధీనం

ఎస్.రాయవరం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఎస్ రాయవరం మండల కేంద్రంలోని ఓ వ్యక్తి దగ్గర మద్యం బాటిల్ ఉన్నాయని వచ్చిన సమా చారం మేరకు ఎస్సై ఏ.వి.భూషణరావు తనిఖీలు నిర్వహించగా 75మద్యం బాటిల్ ఉన్నట్లు గుర్తించి సోమవారం సాయంత్రం స్వాధీన పరుచు కున్నారు. మద్యం బాటిల్లు కలిగి ఉన్న వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## సీలేరు కాంప్లెక్స్ డొంకరాయి జలాశయం నుంచి గోదావరి డెల్టాకు నీరు విడుదల

గూడెంకొత్తవీధి ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఉభయ గోదావరి జిల్లాలోని రబీ పంటలకు సీలేరు నుంచి సోమవారం నుంచి నీటిని విడుదల చేస్తున్నారు. ప్రతీ ఏటా రబీ పంటలకు సీలేరు నుంచి నీరు విడుదల చేస్తుంటారు. అయితే పోలవరం నుంచి అదనపు జలాలు వస్తుండటంతో సీలేరు నుంచి నీటి విడుదల నిలిపివేశారు. గత నెల 7నుంచి విద్యుదుత్పత్తి అనంతరం 3500 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తుండగా అయితే ప్రస్తుత తరుణంలో మరో 3500 క్యూసెక్కులు నీటి ఆవశ్యకత రావడంతో జలవనరులశాఖ అధికారులు సూచనలు మేరకు ఏపీ జెన్కో అధికారులు ఆదేశాలు మేరకు డొంకరాయి జలాశయం నుంచి రెండు గేట్లు ద్వారా 3500 క్యూసెక్కులు నీటిని సోమవారం సాయంత్రం నుంచి విడుదల చేస్తున్నారు. సీలేరు కాంప్లెక్స్ ముఖ్యఇంజినీరు బి.శ్రీధర్ చేతులు మీదుగా జలాశయం గేట్లు ఎత్తి నీటి విడుదల ప్రారంభించారు.

## జయహో బీసీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఎటపాక, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ తలపెట్టిన జయహో బి.సి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం నెల్లిపాక గ్రామంలో టీడీపీ అధ్వర్యంలో కార్యక్రమం విజయవంతం గురించి ఆ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు చర్చించడం జరిగింది. మండల పరిధిలోని గుండాల కాలనీలో ఐదవ తేదీన జరగబోయే జయహో బీసీ కార్యక్రమానికి మండల పరిధిలోని ఉన్న అన్ని గ్రామ పంచాయితీల నుంచి బీసీలు అందరు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఒక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపిచ్చారు. అలాగే ఈ ఒక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీషదేవి హాజరు అవుతారని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త నాయకులు ప్రతి గ్రామం నుంచి బీసీలను అధిక సంఖ్యలో తరలించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైస్ ఎంపీపీ దోంతు మంగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏలూరి వెంకన్న జిల్లా సీనియర్ నాయకులు కిలారి వెంకన్న, పాటి చలపతిరావు, రావి మాధవ రావు, మాచినేని రాజేష్, దండ మూడి రాంబాబు, బోళ్ళ పుల్లయ్య, చలకోటి రంజిత్, నలజల శ్రీకాంత్ గుత్తా వెంకన్న, రెడ్డి రామకృష్ణ, పడల గోపి, కొత్త పల్లి రమేష్, పెనుబల్లి వెంకన్న బాబు, గుండెల నరేష్ గుప్త మల్లాడి రామ్, మద్దాజ్ శ్రీధర్, గుంటుపల్లి రామ కృష్ణ బానోత్ శక్రు అశోక్, బండరుపల్లి హరినాథ్ మాజీ ఎంపీటీసీ సరిహద్దు వెంకన్న సత్యనారాయణ, రామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆవాశాలలో వ్యక్తిగతంగా పింఛన్లు పంపిణీ మేలు : కలెక్టర్ విజయ సునీత




పాడేరు, ఏప్రిల్1, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో బ్యాంకులు తక్కువగా అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ఫించన్లను వ్యక్తిగతంగా పంపిణీ చేయిస్తేనే మంచిదని, జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత తన అభిప్రాయాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి తెలిపారు. వేసవిలో త్రాగునీటి సరఫరా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్యుత్ సరఫరా, పింఛన్ల పంపిణీ తదితర అంశాలపై సోమవారం జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర సిఎస్. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో రాష్ట్రంలో ఎక్కడా త్రాగునీటికి ఎటువంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి చెరువులను, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపుకోవాలన్నారు. నీటి నిల్వలననుసరించి వేసవి మొత్తం త్రాగునీటి సరఫరాకు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. రాష్ట్రంలో రానున్న రోజులలో వేడి గాలులు అత్యధికంగా వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, అందుకు తగిన విధంగా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో నీటి సంరక్షణ పనులు, మంచినీటి చెరువుల డీసిల్టింగ్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సామాజిక పెన్షన్ పంపిణీపై వివిధ జిల్లాల కలెక్టర్ల అభిప్రాయాలను సిఎస్ అడిగి తెలుసుకున్న సందర్భంలో కలెక్టర్ విజయ సునీత తన అభిప్రాయాన్ని పై విధంగా తెలిపారు. అన్ని జిల్లాల అభిప్రాయాలు తెలుసుకున్న సిఎస్ ఈ రోజే రాష్ట్ర ప్రభుత్వం తగు మార్గదర్శకాలు జారీ చేస్తుందని, వాటిలో తమ జిల్లాలలో అనుకూలమైన విధానాన్ని పాటించాలని సూచించారు. జిల్లాలో చేపడుతున్న పనులను జిల్లా కలెక్టర్ విజయ సునీత వివరిస్తూ ప్రస్తుత వేసవిలో జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తెలెత్తకుండా చర్యలు తీసుకున్నామని, కన్వర్జెన్స్ సమావేశ0 నిర్వహించి తగు సూచలు జారీ చేశామని తెలిపారు. శివారు ప్రాంతాలకు కూడా త్రాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మెట్ట ప్రాంతాలలో బోర్ వెల్స్ పరిశీలించి, మరమ్మతులు అవసరమైన వాటికి మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకువచ్చేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి వి.మురళి, ఆర్‌ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ లీల కృష్ణ, డిఇఇ ప్రకాష్, డిపిఓ కొండల రావు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ప్రణాళికాయుతంగా వ్యవహరించాలి


### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా

పాడేరు, ఏప్రిల్1, ప్రభాతవార్త



ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే అధికారులు, సిబ్బందికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ప్రణాళికా యుతంగా వ్యవహరించాలని ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్‌కుమార్ మీనా జిల్లాల కలెక్టర్లను ఆదేశిం చారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగం, వయో వృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన సోమవారం వర్చ్యువల్ విధానంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనుసరిం చాల్సిన విధానాలు, అవలంభించాల్సిన పద్ధతులపై దిశా నిర్దేశం చేశారు. అదే జిల్లాలో నివాసం ఉంటూ అక్కడే పని చేస్తున్న అధికారులు, సిబ్బంది, ఇతర జిల్లా ల్లో నివాసం ఉంటూ ఇక్కడ పని చేస్తున్న అధికారులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగంలో అవలంభిం చాల్సిన విధానాలపై, వయో వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగంలో అనుసరించాల్సిన నిబంధనల మేరకు వ్యవహరించాలని సూచించారు. ఈ మేరకు వివిధ జిల్లాల కలెక్టర్లు వారి సలహాలు, సూచనలు అందజేశారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.విజయ సునీత, సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట్, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.అంబేద్కర్, వివిధ ఎన్నికల విభాగాల నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ దెబ్బకు గురి కాకుండా తగుచర్యలు : డిఎంహెచ్ఓ డా.జమాల్ బాషా



పాడేరు, ఏప్రిల్1, ప్రభాతవార్త

సోమవారం జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కే.ఎస్ జవహర్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత సూచనలతో జిల్లాలోని ప్రజలు వడ దెబ్బకు గురి కాకుండా తగు చర్యలు తీసుకున్నట్లు జిలా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ బాషా తెలిపారు. అందులో భాగంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పిహెచ్‌సిలలో, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో అందుబాటులో ఉంచా మన్నారు. బస్టాండ్లలో, ప్రధాన కూడళ్లలో, సంతలలో స0త రోజులలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సంబంధిత మెడికల్ ఆఫీసర్ అలాగే ఏఎన్ఎం ప్రజలకు అందించాలన్నారు. పసిపిల్లలు, వృద్ధులను ఆరోగ్య సిబ్బంది సందర్శించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు. 108, 104 వాహనాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచా లని, వడదెబ్బ సోకిన వారిని వెంటనే 108 లో ఆస్పత్రికి చేర వేయాలని ఆదేశించారు. వేసవిలో సురక్షితమైన నీటిని తాగాలని, ఐస్‌తో కూడిన చల్లని పానీయాలు త్రాగకూడదన్నారు. దీని వలన గొంతు నొప్పి జ్వరం వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఎక్కువసేపు ఎండలో పనిచేసిన నిలబడిన శరీర మంతా చెమటలు పట్టడం కళ్ళు తిరిగి కింద పడిపోవుట శరీరం అంతా నల్లగా మారుతుందని, అటు వంటి లక్షణాలను హీట్స్ సింకోపీ లక్షణాలుగా పరిగణించి వెంటనే రోగిని చల్లని ప్రదేశానికి తరలించా లని, స్పృహ నుంచి కోలుకున్న తర్వాత ఓఆర్ఎస్ ద్రవాన్ని త్రాగించాలని, రోగిని సమాంతరంగా పడుకోబెట్టాలని సూచించారు. అతి తీవ్రమైన ఎండలో పనిచేస్తున్న కార్మికులు కర్షకులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉన్నందున ఉదయం 11గం.ల నుండి సాయంత్రం 4గం.ల వరకు విశ్రాంతి తీసుకోవాలి ఎండలో పనిచేయకుండా ఉండాలన్నారు. తలనొప్పి, తల తిరగటం, తీవ్రమైన జ్వరం కలిగియుండటం మత్తు నిద్ర, కలవరింతలు, ఫిట్స్, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి. తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలి. నెత్తికి టోపి పెట్టుకోవాలి లేదా రూమాలు కట్టుకోవాలి. టీ ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు కలిపిన నీటిని త్రాగవలేను. ఓరల్ రీ హైడ్రేషన్ కలిపిన నీటిని త్రాగవచ్చును. వడదెబ్బకు గురి అయిన వారిని నీడగా ఉన్న చల్లటి ప్రాంతానికి వెంటనే చేర్చాలి. వడదెబ్బకు గురి అయిన వారిని తడిగుడ్డతో శరీరం అంతా రుద్దుతూ ఉండాలి. ఐస్ నీటిలో బట్టను ముంచి శరీరం అంతా తుడవవలెను, శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీస్ కంటే లోపునకు వచ్చే వరకు ఐస్ వాటర్ బట్టతో శరీరాన్ని తుడుస్తూ ఉండాలి. ఫ్యాను క్రింద ఉంచాలి. వడదెబ్బకు గురి అయినవారు సాధారణ స్థితికి రానిచో వారిని శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించవలెను. మంచినీరు ఎక్కువ సార్లు త్రాగాలి. ఇంటి నుంచి బయటకు వెళ్ళేముందు ఒక గ్లాసు మంచి నీరు త్రాగాలి. ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లని నిమ్మరసము గాని, కొబ్బరినీరు లేదా చల్లని నీరు త్రాగాలి. తీవ్రమైన ఎండలో బయటికి వెళ్ళినప్పుడు తల తిరుగుట మొదలైన ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే దగ్గరలో వున్న వైద్యుణ్ణి సంప్రదించి ప్రాథమిక చికిత్స పొంది వడదెబ్బ బారిన పడకుండా కాపాడుకోవచ్చును.

## వైఎస్సార్ సిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరికలు



రామభద్రపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండలంలో మామిడివలస గ్రామానికి సంబంధించి 30 కుటుంబాలు గ్రామ ఎంపిటిసి మడక తిరుపతినాయుడు ఆధ్వర్యంలో ప్రస్తుత వైఎస్సాఆర్‌సిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. మండల పార్టీ అధ్యక్షుడు కరణం బాస్కరరావుతో కలిసి బొబ్బిలి కోటలోకి వచ్చిన ఆయా కుటుంబాల బేబినాయన తెలుగు దేశం కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## దొరా....మా ఓటు మీకే : వార్డు ప్రజలు

సాలూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :



సాలూరు పట్టణంలో పలు వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం పీడక రాజన్నదొరకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. సోమవారం ఉదయం 12 వార్డు కౌన్సిలర్ ముషిడిపల్లి సరోజని ఆధ్వర్యంలో గడపగడకు వెళ్ళి ప్రచారం చేస్తున్న రాజన్నదొరకు మహిళలు హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. అంతేకాకుండా కొందరు మహిళలు మండుటెండల్లో మీరు రావడం ఎందుకని, మీరు చెప్పకపోయినా మా ఓటు మీకే వేస్తామని చెప్పారు. ప్రజల మనసుల్లో రాజన్నదొర నిలిచిపోయారన్నది ఈ ఘటనతో రుజువైంది. అలాగే కొందరు పింఛన్ లబ్దిదారులు ప్రతి నెల 1వ తేదీన మా ఇంటికి వచ్చి వాలంటీర్లు పెన్షనల్ అందించేవారని, ఇప్పుడు ఎప్పుడు అందుతుందో తెలియడం లేదని తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో మీకు మంచి జరిగింది అనుకుంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ సీఎంగా జగన్మోహన్‌రెడ్డిని, ఎమె ్మల్యేగా తనను గెలిపించాలని రాజన్నదొర అభ్యర్థించారు. చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, పట్టణ అధ్యక్షుడు అప్పలనాయుడు, రాపాక మాధవరావు, గిరి రఘు, వెంకటరమణ, కృష్ణ, రమణ తదితరులు కూడా ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

## అప్పలనాయుడు కుటుంబాన్ని పరామర్శించిన చిన్నశ్రీను



గుర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండలంలోని గుజ్జింగివలస గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు, డెంకాడ మండలం జడ్పీటీసీ సభ్యురాలు బద్దుకొండ లక్ష్మీ తండ్రి అల్లాడ అప్పలనాయుడు ఇటీవల మృతి చెందారు. సోమవారం జిల్లా పరిషత్ చైర్మన్ చిన్నశ్రీను వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలుపుతూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.వి.సూర్యనారాయణ, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు జమ్ముస్వామినాయుడు, గూడెం సొసైటీ చైర్మన్ రెడ్డి మురళీధరరావు, ఎ. అప్పలరాజు తదితరులు కూడా సానుభూతి తెలిపారు.

## వాలంటీర్ల వ్యవస్థపై కక్ష సాధింపు తగదు : ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట, ఏప్రిల్ 1 ప్రభావార్త



వాలంటీర్ల వ్యవస్థపై టీడీపీ, జనసేన పార్టీల కక్ష సాధింపు తగదని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఎస్.కోటలోని వైసిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కడుబండి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్దుల పెన్షన్ పంపిణీలో వాలంటీర్లు జోక్యం చేసుకోకుండా టీడీపీ, జనసేన పార్టీలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వాలంటీర్లతో పెన్షన్లు పంపిణీ చేయకుండా అడ్డుకున్నారని ఈ రోజు వృద్దులు పెన్షన్ కోసం నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. గతంలో ఇళ్ల స్థలాలు పంపిణీలో కూడా కోర్టులో కేసులు వేసి అడ్డుకున్నారన్నారు. అయిదేళ్ళ జగనన్న పాలనలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని ఇది చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోయారన్నారు. ప్రతిపక్షాల కుట్ర లను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి ఎన్నికల పరిశీలకులు తైనా ల విజయ్‌కుమార్, వాకాడ రాంబాబు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, పలువురు వైసీపి నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు న్యాయం చేయాలి



కురుపాం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఏపీపీఎస్‌లో జరిగిన కుంభకోణం సంబధించి వ్యక్తులను అరెస్టు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని వారిపై కేసు నమోదు చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ తెలుగు యువత డిమాండ చేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ (గ్రూప్ -1 పరీక్షల్లో అక్రమాలకు పాల్పడ్డ అధికార దుర్వినియోగానికి పాల్పడిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏపీపీఎస్సీ చైర్మన్‌లపై చర్యలు తీసుకోవాలని వారిపై కఠినమైన చర్యలు తీసుకుని నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ కురుపాం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ మీడియా కోఆర్డినేటర్ సుకేష్, మండల కన్వీనర్ కొండయ్య ఆధ్వర్యంలో కురుపాం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ షన్ముఖరావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా ఎయిట్ చేసి గ్రూప్ వన్ పరీక్షలకు దరఖాస్తు చేసుకుని పరీక్షలు రాసిన తరువాత మూల్యాంకణంలో భారీగా అక్రమాలకు పాల్పడ్డారని రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నటువంటి జగన్మోహన్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని ఎపిపిఎస్సి చైర్మన్ గౌతం సవాంగ్ అక్రమ దారులకు కొమ్ముకాశాడని జరిగిన అక్రమాలపై కేసు నమోదు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు మీసాల ప్రశాంతి, రాజేష్, విజయ్, గవరయ్య, మహేష్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే మేము...!.

శృంగవరపుకోట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :



జగనన్నతోనే మేము అంటూ మండలంలోని బొడ్డవర, అమ్మపాలెం గ్రామాలకు చెందిన సుమారు 25 కుటుంబాలు వైసిపి పార్టీలో చేరాయి. సోమవారం ఎస్.కోటలోని వైసిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సమక్షంలో వీరంతా వైసీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డవర గ్రామ వైసిపి నాయకులు తిరుమలరాజు సాంబరాజు, దేవాపురపు దేముడు, పి. రామకృష్ణ, డి. శంకర్, టి. నాగరాజు, కెవీవీరన్న, పలుకుటుంబాలు పాల్గొన్నారు.

## మరొక్కసారి అవకాశం ఇవ్వండి: కోలగట్ల

విజయనగరం అర్బన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :



నిజమైన నీతివంతమైన పాలన అందించిన వైసిపిని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం 6వ డివిజన్ ప్రశాంతినగర్ ప్రాంతం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. వారిరువురు ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో పాటు తాము నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరించి ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీకి చెందిన వారు వైఎస్సార్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ బెల్లాన చంద్రశేఖర్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ వివక్ష లేని పాలన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చేసిన కార్యక్రమాలను తెలియజేశారు. ఈ ప్రాంతంలోని వారు తాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడేవారని, ఆ సమస్యను పరిష్కరించామని చెప్పారు. అభివృద్ధి సంక్షేమాన్ని చూసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఓటు వేసి గెలిపించాలని, తాము గెలిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్రస్వామికి, బెల్లాన చంద్రశేఖర్‌కు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, కార్పొరేటర్లు ఆల్తి సత్యకుమారి, గాదెం మురళి, పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీతలమ్మ అమ్మవారికి చల్లదనం చేసిన జిల్లాపరిత్ చైర్మన్ కుటుంబీకులు



విజయనగరం అర్బన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :

జిల్లావాసులంతా క్షేమంగా ఉండాలని జిల్లాపరిషత్ చైర్మన్ భార్య, కుమార్తె సిరిసహస్ర రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీశ్రీశ్రీ సీతలమ్మ తల్లికి చల్లదనంతో పాటు, పూజలు చేశారు. సోమవారం ఉదయం విజయనగరం రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న సీతలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం సీతల అష్టమి సందర్భంగా ఈ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సిరిసహస్ర, వారి బంధుమిత్రులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం పొందారు. ఈ కార్యక్రమంలో చిన్నశ్రీను సోల్జర్స్ సభ్యులు జగదీష్, శివ, దక్షిణామూర్తి, హేమంత్ పాల్గొన్నారు.

## ఉద్యోగుల డిమాండ్లపై నిరంతరం పోరాడుతాం

విజయనగరం అర్బన్, మార్చి31 ప్రభాతవార్త :



ఉద్యోగుల డిమాండ్లపై నిరంతరం పోరాడుతామని రాష్ట్ర ఏపి ఎన్జీఓస్ అధ్యక్ష కార్యదర్శులు కె.వి. శివారెడ్డి, సి.హెచ్. పురుషోత్తమ నాయుడు తెలిపారు. ఏపి ఎన్జీఓ హోంలో ఏపీ ఎన్జీఓ అధ్యక్ష కార్యదర్శులు మొట్ట మొదటిసారి పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత విజయనగరం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా వారివురిని జిల్లాశాఖ ఏపి ఎన్జీవో నాయకులు ఘనంగా సన్మానించి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ గత నెలలో చేసిన ఉద్యమాలు కారణంగా ఇంతవరకు ఉన్న ఏపి జిఎల్ఐ, జిపిఎఫ్ బకాయిలను జమ చేసుకోగలిగామన్నారు. మిగిలిన బకాయిలను ఏప్రిల్, మేనెలలో చెల్లించేందుకు చీఫ్ సెక్రటరీ హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు జగదీశ్వరరావు, రమణ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కింజరాపు కుటుంబాన్ని పరామర్శించిన అదితి గజపతి రాజు



విజయనగరం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచె ్చన్నాయుడి తల్లి కళావతమ్మ ఆదివారం స్వర్గస్తురాలైన విషయం తెలిసిందే. .విజయనగరం టీడీపీ ఇన్‌ఛార్జ్, ఎన్డీయే కూటమి అభ్యర్థిని పూసపాటి అదితి గజపతి రాజు సోమవారం నిమ్మాడ వెళ్ళి అచ్చెన్నాయుడిని, శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడిని పరామర్శించారు. కింజరాపు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## నియంత పాలనకు చమరగీతం పాడుతాం ; కొత్తపల్లి గీత

పార్వతీపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



రాష్ట్రంలో రాక్షస ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి మూడు పార్టీల కలయికతో వచ్చాం.. త్రివేణి సంగమంలా ఏర్పడిన పవిత్రమైన ఎన్డీఎ కూటమితో నియంత పాలనకు చరమగీతం పాడతామని అరుకు పార్లమెంటు, భాజపా తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థి కొత్తపల్లి గీత అన్నారు. సోమవారం ఆమె పార్వతీపురం వచ్చినసందర్భంగా పార్టీ శ్రేణులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికి సీతానగరం మండలం నుంచి ఊరేగింపుగా స్థానిక బిజెపి పార్టీ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం అభివృద్ధి 30 ఏళ్ళ వెనక్కి వెళ్ళిందన్నారు. కూటమిలోని మూడు పార్టీలు త్రిశూలంగా మారి రాక్షస పాలనను అంతమొందిస్తాయన్నారు. అనంతరం టీడీపీ అభ్యర్థి బోనెల విజయచంద్ర మాట్లాడుతూ అరుకు ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీతను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామన్నారు. అందుకోసం టీడీపీ, జనసేన, బిజెపి శ్రేణులు కలిసికట్టుగా పని చేస్తున్నాయని, దేశంలో నరేంద్రమోడీ ప్రధానమంత్రి అవుతారని రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ద్వారపురెడ్డి జగదీష్, బిజెపి నాయకులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, టీడీపీ, బిజెపి, జనసేన మండల పట్టణ నాయకులు మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దళితులను చంద్రబాబు చులకనగా చూస్తున్నారు



బొబ్బిలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

దళితులను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చులకనగా చూస్తున్నారని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పల నాయుడు విమర్శించారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగనమల టికెట్ ఒక సామాన్యునికి ఇచ్చారని, దీనిపై చంద్రబాబు వ్యాఖ్యానించడాన్ని తప్పుపట్టారు. అక్కడ ఉన్న సామాజిక సమీకరణాల ఆధారంగా వైఎస్ఆర్ సిపినుంచి టికెట్ ఇస్తే చంద్రబాబు ఏదో ఘోరం జరిగిపోయినట్లు వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాని అన్నారు. మాజీ ఎన్నికల కమిషనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్నికల కమిషనర్ పింఛన్ల విషయంలో వృద్ధులను ఇలా భాదపెట్టడం సమంజసం కాదన్నారు. నిమ్మగడ్డ రమేష్‌కుమార్ చేసిన పనికి సరైన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, చోడిగంజి రమేష్‌నాయుడు, తమ్మిరెడ్డిదామోదరరావు తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలోపాల్గొన్నారు.

## 14వ వార్డులో బేబినాయన ప్రచారం

బొబ్బిలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



ఎన్నికల ప్రచారంలో భాగంగా బొబ్బిలి టీడీపీ ఇన్‌ఛార్జ్, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన) సోమవారం మున్సిపల్ పరిదిలో 14వార్డులో పర్యటించారు. 14వార్డు ప్రజలతో కలివిడిగా తిరుగుతూ, ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనతో పాటు జనసేన పార్టీనాయకులు గిరడ అప్పలస్వామి, బీజేపి ఇన్‌చార్జి మరిశర్ల రామారావు నాయుడు, తదితర నాయకులు, కార్యకర్తలు కూడా ప్రచారంలో పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయం ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కోళ్ల



శృంగవరపుకోట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :

విశాఖపట్నంలోని ఎన్డీఏ కూటమి ఎం.పి అభ్యర్థి ఎం.భరత్ సోమవారం ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్ర మంలో ఎస్.కోట ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గ నుంచి ఎన్డీఏ కూటమికి బారీ మెజారిటీ రావాలని భరత్ సూచించారని కోళ్ళ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి ; ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య

దత్తిరాజేరు, ఏ ప్రిల్ 1 ప్రభాతవార్త



దత్తిరాజేరు ప్రజలకు మంచి పరిపాలన అందించి అభివృద్ధి చేసిన వ్యక్తికే ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించుకోవాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్స య్య అన్నారు. సోమవారం సాయంత్రం మరడాం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పోతల రామలక్ష్మి, శంకరరావు సమక్షంలో ఈ ప్రచారం నిర్వహించారు. ముందుగా శివాలయం వెళ్ళి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలు ఆయనకు స్వాగతం పలకడంతో పాటు ఇంటింటి ప్రచారంలో పూలమాలతో సత్కరించి జేజేలు పలికారు. ఈ సందర్బంగా అప్పల నరసయ్య మాట్లాడుతూ పార్టీలకతీతంగా కుల, మతాల బేదం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను సీఎం జగన్మోహన్‌రెడ్డి అందించారని, దేశంలో ఎక్కడా ఇటువంటి పరిపాలన చూడలేదన్నారు. అన్ని పథకాలు కొనసాగాలంటే మళ్ళీ రెండోసారి జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, ఎమ్మెల్యే తనయుడు సాయి గురునాయుడు, వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, వైసిపి నాయకులు ఆదినారాయణ, నగిరెడ్డి ఆదినారాయణ, పార్టీ అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పాలన

### కూటమి అభ్యర్థి, జనసేన నేత మాధవి జరజాపుపేటలో జనసేనలో చేరిన ఎంఎం.నాయుడు, నల్లి శేఖర్



నెల్లిమర్ల,ఏప్రిల్ 1 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పాలన సాధ్యమని జనసేన నాయకురాలు, టిడిపి,జనసేన,బిజెపి కూటమి అభ్యర్థి లోకం మాధవి అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన వైసిపి నాయకులు ఎం.ఎం.నాయుడు, నల్లి చంద్రశేఖర్ తదితరులు తమ అనుచరులతో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన సభా కార్యక్రమానికి లోకం మాధవి ముఖ్య అతిధిగా హాజరయా ్యరు. తొలుత ఎం.ఎం.నాయుడు, చంద్రశేఖర్‌లకు వందలాది మంది సమక్షంలో పార్ట్ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానిరచారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో లోకం మాధవి మాట్లాడుతూ సంక్షేమ పాలన అందించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. అభివృద్ధి కానరాలేదని అన్నారు. యువత ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఒక్క సారి అవకాశం అంటూ జగన్మోహనరెడ్డి రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచేశారని విమర్శించారు. ప్రజలు చైతన్యంగా వ్యవహరించాలని అన్నారు. జరజాపుపేట చైతన్య వంతమైన గ్రామం అని, యువకులు, మహిళలు ముందుచూపుతో ఆలోచించి వైసిపి కి బుద్ధి చెప్పాలని అన్నారు. తనను ఎంఎల్ఎగా గెలిపిస్తే నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు అండగా నిలుస్తానని, అలాగే పరిశ్రమలు తీసుకువచ్చి యువత ఉపాధి కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎం నాయుడు, నల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ లోకం మాధవి గెలుపుకోసం ప్రతి ఒక్కరు కష్టించి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరానికి చెందిన టిడిపి నాయకుడు అవనాపు విజయ్, జనసేన మండల నాయకుడు రవ్వా నాని, జరజాపుపేట జనసేన నాయకుడు మద్దిల అప్పన్న, మద్దిల భరత్‌కుమార్, టిడిపి నాయకులు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, అవనాపు మురళీకృష్ణ, పోలుబోతు సత్యనారాయణ. నల్లి వెంకటరమణ, బోని వెంకటరమణ, పోలుబోతు రామారావు పాల్గొన్నారు.

### భారీగా ఊరేగింపు

ఈ సందర్బంగా జరజాపుపేటలో భారీ ఊరేగింపు జరిగింది. తొలుత గ్రామానికి చేరుకున్న అభ్యర్థి లోకం మాధవి నల్లి చంద్రశేఖర్ ఇంటికి వెళ్లి ఆయనను తీసుకుని ఎం.ఎం.నాయుడు ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యాలయం వద్ద లోకం మాధవి వందలాది ళలు పూలవాన కురిపిస్తూ ఎంఎం నాయుడు ఇంటి వరకు తీసుకువెళ్లారు. అక్కడ నాయుడు, నల్లి శేఖర్ లు ఆమెకు పూలదండలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జరజాపుపేట మెయిన్ రోడ్డులో వందలాది మందితో ఊరేగింపుజరిగింది. అనంతరం ప్రైవేటు కళ్యాణ మండపంలో సభా కార్యక్రమం జరిగింది.

## ఆస్తి పన్ను వసూలులో నెల్లిమర్ల స్టేట్ ఫస్ట్

నెల్లిమర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



ఆస్తి పన్ను వసూలులో నెల్లిమర్ల నగర పంచాయితీ రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని సాధించింది. ఈ నగర పంచాయితీకి సంబంధించి 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఒక కోటి 28 లక్షల రూపాయిలు వసూలుచేయాల్సి ఉండగా ఆర్థిక సంవత్సరం చివరి రోజు మార్చి 31వ తేదీ నాటికి ఒక కోటి 26 లక్షల రూపాయిలు వసూలుచేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినట్లు కమీషనర్ పి. బాలాజీ ప్రసాద్ వెల్లడించారు. ఆస్తి పన్ను వసూలు లక్ష్యంలో 98.50శాతం వసూలు సాధించినట్లు ఆయన వివరించారు. ఈ వసూళ్లలో కీలకపాత్ర పోషించిన కార్యాలయ మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, రెవెన్యూ ఇనస్పెక్టర్ ఎ. రాజ్యలక్ష్మి, కార్యాలయసిబ్బంది, సచివాలయాల సిబ్బందినికమీషనర్ ఈ సందర్బంగా అభినందించారు.

## ఆలయ స్థలం ఆక్రమణపై చర్యలు చేపట్టాలి



నెల్లిమర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

నెల్లిమర్ల నగర పంచాయితీలో కన్యకాప రమేశ్వరి, శ్రీకృష్ణ దేవాలయాల నిర్మాణం కోసం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో తీర్మా నం చేసిన స్థలాన్ని కన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణ కమిటి ప్రతినిధులు పూర్తిగా ఆక్రమించుకుని కన్యకాపరమేశ్వరి ఆలయా న్ని నిర్మిస్తున్నారని, ఈ అంశంపై తక్షణమే విచారణ చేసి తమ ఆలయ స్థలాన్ని తమకు అప్పగించేందుకు చర్యలు చేపట్టాలని వైసిపి సీనియర్ నాయకుడు, యాదవ సంఘం ప్రతినిధి నక్కాన వెంకటరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు లిఖిత పూర్వకంగా సబ్ ఇనస్పెక్టర్‌కు, నగరపంచాయితీ కమీషనర్‌కు వినతి పత్రాలను అందజేసినట్లు వెంకటరావు తెలిపారు. నగర పంచాయితీ తీర్మానం కాపీని కూడా అందజేసినట్లు ఆయన వివరించారు.

## ఎంఎల్‌సి ఇస్తా...నిర్ణయం విరమించుకోండి బంగార్రాజుతో నారా లోకేష్

నెల్లిమర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



నెల్లిమర్ల నియోజక వర్గం నుంచి టిడిపి టిక్కెట్‌ను ఆశించి భంగపడిన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజును పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బుజ్జగించారు. తాను ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని బంగార్రాజు ప్రకటించిన నేపథ్యంలో లోకేష్ పిలుపు మేరకు బంగార్రాజుతో పాటు ఆయన అనుచరులు మండల స్థాయి నాయకులు విజయవాడ వెళ్లి లోకేష్‌తో సోమవారం ఉదయం సమావేశమయ్యారు. తప్పనిసరి పరిస్థితుల్లో టిక్కెట్ కేటాయించలేకపోయామని, ప్రభుత్వం వచ్చిన వెంటనే తొలి అవకాశంలోనే ఎంఎల్‌సి పదవి ఇస్తామని లోకేష్ భరోసా కల్పించారని, ఇండిపెండెంట్ నిర్ణయం విరమించుకోవాలని సూచించినట్లు పార్టీ నాయకులు చెబుతున్నారు. రెండు రోజుల్లో పార్ట్ కార్యకర్తలు, నాయకులు, అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని లోకేష్‌కు బంగార్రాజు స్పష్టం చేసినట్లు చెబుతున్నారు. లోకేష్‌ను కలిసిన వారిలో బంగార్రాజుతో పాటు పార్ట్ నెల్లిమర్ల, భోగాపురం మండల కమిటిల అధ్యక్షులు కడగల ఆనంద్‌కుమార్, కర్రోతు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, మాజీ జెడ్‌పిటిసి ఆకిరి ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, పార్టీ నాయకుడు దంగాభూలోక, ఇజ్జురోతు ఈశ్వరరావు, పిళ్లా లక్ష్మీనారాయణ, జనపాల రవి, పృథ్వీ ఉన్నారు.

## అశోక్‌గజపతిరాజును కలిసిన అభ్యర్థి శ్రీనివాస్



గజపతినగరం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

నియోజక వర్గ టిడిపి నాయకుడు, టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ సోమవారం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజును ఆయన బంగ్లాలో కలిశారు. కొద్ది సేపు పార్టీ పరిస్థితులపై చర్చించారు. ప్రధానంగా వైసిపి నుంచి టిడిపి లోకి చేరికలకు తీసుకోవల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు కెరటాం గ్రామ సర ్పంచ్ రాజేష్ (బుజ్జి), రయింద్రాం సర్పంచ్ చిన్నరాజు పాల్గొన్నారు.

## పద్మాపురం పెద్దవలస గ్రామాల్లో కవాతు నిర్వహించిన పోలీసులు

పాచిపెంట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :



మే నెల 13 జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలో పద్మాపురం పెద్దవలస గ్రామాల్లో ఆర్పీఎఫ్ పోలీసులు కవాత్ నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అంటూ గ్రామాల్లో గల పలు వీధులో ర్యాలీ చేశారు. కవాత్ పాచిపెంట ఎస్.ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ ముసలయ్య 80 మంది సీర్పీ పోలీసులు పాల్గొన్నారు.

emtpy file:Layout 1 1/1/02 6:38 AM Page 1





# 'టిల్లు స్క్వేర్' నాకు ఎంతగానో నచ్చింది: మెగాస్టార్ ....

పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమనే చెప్పాలి.. సినీ పరిశ్రమలోఅడుగుపెట్టి ఎన్నో అద్భుత విజయాలను అందుకున్నారాయన.. దేశంలోని అగ్రనటుల్లో ఒకరిగా నిలిచారు.. అలాంటి మెగాస్టార్ అభినందనలను టిల్లుస్క్వేర్ మూవీ దక్కించుకుంది.. 2022లో విడుదలైన డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా ఇపుడు టిల్లు స్క్వేర్ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ జోడీగానటించారు.. మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించారు.. మార్చి 29న ఈచిత్రం విడుదలై బ్లాక్ బస్టర్ విజయం



అందుకుంది.. థియేటర్లలోనవ్వులు పూయించింది. బాక్సాఫీసువద్ద మంచి వసూళ్లు రాబట్టుకుంది. ఇపుడు ప్రపంచవ్యాప్తంగా రూ.68కోట్లకు పైగా గ్రాస్ రాబట్టుకుని రూ.100 కోట్ల మార్క్ దిశగా దూసుకుపోతోంది.. ఈ క్రమంలో తాజాగా ఈచిత్రాన్ని మెగాస్టార్ చిరంజీవి వీక్షించారు. యూనిట్‌ను తన నివాసానికి ఆహ్వానించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. యువ ప్రతిభను ప్రోత్సహించటంలో ఆయన ముందుంటారనే విషయం మరోసారి వెల్లడైంది.. ఈసందర్భంగా మెగాస్టార్ మాట్లాడుతూ, డీజే టిల్లు నాకు బాగా నచ్చిందని అన్నారు. సినిమాచూసి ముచ్చటేసి సిద్ధును ఇంటికి పిలిపించుకుని అభినందించానని అన్నారు. సిద్ధుని ఇంట్లో అందరూ ఇష్టపడతారని చెప్పారు. ఇపుడు టిల్లు స్క్వేర్‌లో మళ్లీ మనముందుకొచ్చాడన్నారు.. తాజాగా ఈసినిమాను చూశానని, అద్భుతం అని ప్రశంసించారు..ఎంతో ఎంజాయ్ చేశానన్నారు. సినిమా కోసం ఎంతోకష్టపడ్డామని సిద్ధు చెప్పాడని, దీని వెనుక మల్లిక్‌రామ్, ఎడిటర్‌నవీన్ మాలి సహా అందరి సమిష్టికృషి ఉందని తెలిపాడని అన్నారు. సిద్ధును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని మెగాస్టార్ అన్నారు. ఈసినిమా అన్నివర్గాల ప్రేక్షకులు మెచ్చేచిత్రమన్నారు. చిరంజీవిని కలిసినవారిలో హీరోసిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు మల్లిక్‌రామ్, నిర్మాత సూర్యదేవర నాగవంశీ, ఎడిటర్ నవీన్ మాలి, రచయిత, దర్శకుడు కళ్యాణ్‌శంకర్ తదితరులున్నారు.

# యుఎస్ బాక్సాఫీసు వద్ద సెన్సేషన్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ టైటిల్‌రోల్‌లో , దర్శకుడు మల్లి రామ్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా రొమాంటిక్ మూవీ టిల్లు స్క్వేర్.. థియేటర్లలో రిలీజ్ అయి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.. బాక్సాఫీసు వద్ద ఈ క్రేజీ మూవీ భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. ఈచిత్రంమూడు రోజుల్లో రూ.68.1 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈచిత్రం యుఎస్ బాక్సాఫీసు వద్ద జోరు ప్రదర్శిస్తోంది.. ఈచిత్రంయుఎస్ బాక్సాఫీసు వద్ద టాప్



8ప్లేస్‌లో నిలిచింది.. సినిమాకు వస్తున్న స్పందన చూస్తుంటే.. ఈ వీకెండ్‌కురూ.100 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశాలున్నాయని మేకర్స్ ప్రకటించారు. ఈ క్రేజీ ప్రాజెక్టులో అనుపమ పరమశ్వరన్ హీరోయిన్‌గా నటించింది.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్,ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ నిర్మాణం వహించాయి.

# టిఆర్పీ రేటింగ్ విశేషాలు..



బాలీవుడ్ స్టార్ హీరో కింగ్‌ఖాన్ షారూఖ్‌ఖాన్ ప్రధానపాత్రలో , కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం జవాన్... ఈచిత్రం థియేటర్లలో విడుదలై ప్రేక్షకుల ఆదరణ చూరగొంది.అంతేకాదు బాక్సాఫీసు వద్ద వసూళ్లు రాబట్టుకుంది.. ఒకింత సెన్సేన్ క్రియేట్ చేసిందనే విషయం తెలిసిందే. ఈచిత్రం ఇటీవల వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెరప్రేక్షకుల ముందుకు వచ్చింది. జీ తెలుగులో ప్రసారమైంది.. ఈచిత్రానికి సంబంధించిన టీఆర్పీ రేటింగ్ తాజాగా వెలువడింది.. ఈచిత్రం 2.86 టీఆర్పీ రేటింగ్‌ను రాబట్టింది.. థియేటర్లలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ఈచిత్రం ఇంత తక్కువ టిఆర్పీ రేటింగ్ రావటం ఒకింత షాక్ అంటున్నారు. నయనతార హీరోయిన్‌గా నటించింది.దీపిక పదుకొనే, సేతుపతి నటించారు.

# ట్రైలర్ లాంచ్‌కి డేట్ ఫిక్స్

అంజలి ప్రధాన పాత్రలోశ్రీనివాస్‌రెడ్డి, సునీల్,సత్యం రాజేష్, షకలకశంకర్, ఆలీ తదితరులు నటంచిన చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది.. శివ తుర్లపాటి దర్శకత్వం వహిస్తున్నారు.. హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రం నుంచి రిలీజైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌పై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈచిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను ఈనెల 3వ తేదీన ఎఎఎ సినిమాస్‌లోరిలీజ్ చేయనున్నారు.. ఇదే విషయాన్ని మేకర్స్ సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు. ఏప్రిల్ 11న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది. ఈచిత్రాన్ని ఎంవివి సినిమా , కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్లపై ఎంవివి సత్యనారాయణ, జివిలు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందించారు.



న్యూ ఫోటో లుక్: ప్రగ్యాజైస్వాల్

# అభిషేక్ పిక్చర్స్ ప్రొడక్షన్ నెంబర్ 9 విశేషాలు

టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన అభిషేక్ పిక్చర్స్ ఎల్లపుడూ ఎక్సయిటింగ్ కాన్సెప్టులతో ముందుకొస్తుంది. ప్రొడక్షన్ బ్యానర్ వారి ప్రొడక్షన్ నెం 9ని అనౌన్స్‌చేసింది. సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ అఘోరాలు ఫెరోషియస్‌గా నడుస్తున్నట్టు చూపిస్తుంది.. పుర్రెలు, మంచు పర్వతాలు, యూనివర్స్‌ను అద్భుతంగా చూపిస్తున్న ఈ పోస్టర్ మంత్ర ముగ్ధులను చేస్తోంది...



ఈసినిమాలోఆధ్యాత్మిక అంశాలున్నాయని పోస్టరన ద్వారా తెలుస్తోంది. పోస్టర్‌పై స్మరామి.. నారాయణన్..అని రాయటం ఆసక్తికరంగా ఉంది.. భారీఎత్తున నిర్మిస్తున్న ఈసినిమా టైటిల్‌ను ఈనెల 9న అనౌన్స్ చేయనున్నారు. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో తెలియజేయనున్నారు.

# డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ

మలయాళంలో చిన్న మూవీగా రిలీజై సెన్సేషన్ క్రియేట్ చేసిన మూవీ ప్రేమలు.. ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం రూ.135 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది.. సస్లెస్ కె.గఫూర్, మమితా బైజు ప్రధాన పాత్రల్లో నటించారు. గిరీష్ ఎడి దర్శకత్వం వహించారు..రొమాంటిక్ కామెడీ



ఎంటర్‌టైనర్‌గా తెలుగులో విడుదలైంది... ఈచిత్రం డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ అయినట్టు తెలిసింది.. ఏప్రిల్ 12న డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మలయాళం, తెలుగు, తమిళ భాషల్లో అందుబాటులోకి రానున్నట్టు తెలిసింది.. తెలుగు వెర్షన్ మరొక ప్లాట్‌ఫాంలో ఆహా వీడియోలో కూడ అందుబాటులో ఉండనుందని తెలిసింది.. అయితే అధికారిక ప్రకటన రావాల్సి ఉంది..



# ఫ్యామిలీ ఆడియెన్స్ అందరూ సెలబ్రేట్ చేసుకునేలా ఉంటుంది

## -ఫ్యామిలీస్టార్ ప్రీరిలీజ్ మీడియాతో టీం

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీస్టార్ సినిమా మరో నాలుగు రోజుల్లో విడుదలకు సిద్ధమవుతోంది.. సోమవారం ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌ను మేకర్స్ నిర్వహించారు.. హీరో విజయ్ దేవరకొండ, నిర్మాత దిల్‌రాజు, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా చిత్ర విశేషాలను తెలిపారు. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, ఫ్యామిటీస్టార్ సినిమా విషయంలో ప్రతి అంశం పాజిటివ్‌గా ఉంటుందన్నారు. పాటలు, ట్రైలర్ అందరికీ నచ్చాయన్నారు.. పరశురామ్ ఈ కథ చెప్పగానే, అందులోని పాయింట్ నన్ను ఎగ్జయిట్ చేసిందన్నారు. స్టోరీని డెవలప్‌చేసి మేమంతా ఇంప్రెస్ అయ్యామని అన్నారు. విజయ్, పరశురామ్ కలిసి గీతగోవిందం బ్లాక్‌బస్టర్ చేశారన్నారు. ఈసినిమా కూడ అదే బ్లాక్‌బస్టర్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు.. ఫ్యామిలీ స్టార్‌కు విజయ్ క్యారెక్టరైజేషన్ వెన్నెముకలా ఉంటుందన్నారు.. ఫ్యామిలీ స్టోరీనేకాదు,, లవ్‌స్టోరీ కూడా ఉంటుందన్నారు.. టీం అంతా కలిసి కట్టుగా పనిచేసిందన్నారు. ముఖ్యంగా ఫ్యామిలీ



వాల్యూస్ ఇందులోకన్పిస్తాయని తెలిపారు. ఏప్రిల్ 5నాకు ఎంతో ప్రత్యేకమని అన్నారు. విజయ్ ప్రొడ్యూసర్స్ గురించి ఆలోచించే హీరో అని. అందుకే అతనితో మరో రెండు సినిమాలు చేయబోతున్నానని అన్నారు. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, మనకు ఏ కష్టం వచ్చినా, అండగా నిలబడి నేనున్నా అనిధైర్యంచెప్పే పర్సన్ ఫ్యామిలీలో ఒకరు ఉంటారని అన్నారు. ఆ ఒక్కరే ఫ్యామిలీ స్టార్ అని అన్నారు. మాకుటుంబంలో నాన్నఫ్యామిలీ స్టార్ అని అన్నారు. పరశురామ్ ఈ కథచెప్పినపుడు ఆయన లైఫ్‌లోని అనుభవాలను ఊహించుకుంటూ చెప్పారని అన్నారు. కథ వింటున్నపుడు నాన్న గుర్తుకొచ్చారని విజయ్ వివరించారు. సంక్రాంతికి రాలేకపోయామని అయినా మంచే జరిగిందన్నారు.. ఏప్రిల్ 5న పర్ఫెక్ట్ డేట్‌గా భావిస్తున్నామని చెప్పారు.. ఈసినిమాఉ నాకు పేరొస్తే ఆ క్రెడిట్ పరశురామ్‌గారికి ఇస్తానన్నారు. ఆయన ఒక యూనిక్ రైటర్ అని తెలిపారు. ప్రేక్షకులంతా ఈచిత్రాన్ని థియేటర్లలో ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో హీరోయిన్ మృణాల్ ఠాకూర్ తదితరులు మాట్లాడారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్లుదిల్‌రాజు, శిరీష్ నిర్మించారు..క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఏప్రిల్ 5న తెలుగు, తమిల, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ 'కేస్ నెం.15'

బిజి వెంచర్స్ పతాకంపై అజయ్, రవి ప్రకాష్ , హర్షిణి, మండవియా సెజల్ నటించిన చిత్రం కేస్ నెం15. తడకల వంకర్ రాజేష్ స్వీయ దర్శకత్వంలోరూపొందుతోంది.. సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. తాజాగా యూనిట్ మీడియాతో మాట్లాడింది. ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు.టిఎఫ్‌సిసి ప్రెసిడెంట్ ప్రతాని రామకృష్ణగౌడన టీజర్‌ను, ప్రొడ్యూసర్



కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ లిరికల్ వీడియోను విడుదలచేశారు. సి.కళ్యాణ్ మాట్లాడుతూ, ఈచిత్రం మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రతాని మాట్లాడుతూ, మంచి ప్యాండింగ్‌తో ఈసినిమాలో నటీనటులు కసిగానటించారని అన్నారు. మంచి క్వాలిటీతో సినిమాను తీశారని అభినందించారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, టీజర్,ట్రైలర్ చాలా బాగున్నా యని అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శక, నిర్మాత తడకల వంకర్ రాజేష్, నటుడు రవి ప్రకాష్, చిత్రం శీను, హీరోయిన్ మాండవియా సెజల్ తితరులు మాట్లాడారు.

**సూర్యతేజ ఏలే డెబ్యు మూవీ భరతనాట్యం.. దొరసాని ఫేమ్ కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు.. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు.. మీనాక్షి గోస్వామి కథానాయిక.. ఇప్పటికే విడుదలైన ఈసినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. వేసవికానుకగా ఏప్రిల్5న విడుదలకానుంది.. ఈనేపథ్యంలోదర్శకుడు కెవిఆర్ మహేంద్ర మీడియాతోమాట్లాడారు.**

# 'భరత నాట్యం' మూవీ చాలా ఫ్రెష్‌గా ఉంటుంది:

**దొరసాని తర్వాత కొంచెం గ్యాప్ రావటానికి కారణం? భరతనాట్యం ఎలా మొదలైంది?**

దొరసాని తర్వాత ఓ ప్రముఖ హీరోగా ఓక్రైమ్ డ్రామా అనుకున్నాం... స్క్రిప్టు కూడా మొదలు పెట్టాం. స్క్రిప్టు జరుగుతున్న సమయంలోకరోనా స్టార్ట్ అయ్యింది.. కరోనా కారణంగా సహజంగానే అన్నీ తగ్గాయి.. ఇదే సమయంలో కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్టు హోల్డ్‌లోకి వెళ్లింది.. దాని తర్వాత మరో స్రినకప్టు పై వర్క్‌చేస్తున్న సమయంలో సూర్యతేజ, భరతనాట్యం ఐడియాచెప్పారు.. చాలా బావుందని అన్పించింది.. దీనికి కూడా దాదాపు ఇవరై నెలలు సమయం తీసుకుని స్క్రిప్టు చేశాం.



**దొరసానిలో చేయనివన్నీ భరతనాట్యంలో చేస్తున్నట్టుగా అన్పిస్తోంది?**

దొరసాని ఆర్గానిక్ పీరియాడిక్ పొయిటిక్ లవ్ స్టోరీ. కచ్చితంగా కొన్నిటికి కట్టుబడే ఆసినిమా చేయాలి..భరతనాట్యంకు ఆ బౌండరీలు లేవు. ప్రేక్షకుడికి వినోదం పంచటానికి ఏ అంశాలుకావాలో అలాంటి అన్ని ఎలిమెంట్స్ ఇందులోకుదిరాయి.. అలాగే దొరసాని నుంచి వచ్చిన అనుభవం హెల్ప్ అయ్యింది.. అలాగే చాలా మంది మంచినటీనటులు ఇందులో కుదిరారు.. ఇది ఒక హీరో, హీరోయిన్ కథలా ఉండదు.. చాలా పెద్ద డ్రామా ఉంటుంది.. మంచి కాన్సెప్ట్ ఉంటుంది. పాత్రలకు ఎదురైన పరిస్థితులు ప్రేక్షకులను నవ్విస్తాయి.. డార్క్ కామెడీ హిలేరియస్‌గా ఉంటుంది..

**క్రైమ్ కామెడీకి భరతనాట్యం అనే టైటిల్ పెట్టటానికి కారణం?**

భరతనాట్యం ఒక డ్యాన్స్ ఫాం.. నృత్యకళ... కానీ ఆ పేరుని ఇక్కడ క్రైమ్ వరల్డ్‌కి పెట్టాను.. ఒక సరైన కారణంతో ఈ పేరును పెట్టాను. ఆ టైటిల్ ఈ కథకు యాప్ట్ అవువుతంది. ప్రేక్షకుడు సినిమాచూసి బయటికి వస్తున్నపుడు ఈ కథకు భరతనాట్యం జస్టిఫికేషన్ క్లియర్‌గా తెలుస్తుంది..

**సూర్యతేజ ఈ కథ చెప్పినపుడే తన హీరోగా చేయాలని అడిగారా?**

ఈ కథ ఐడియాను తయారు చేసుకున్నపుడు హీరోగా తానుచేసానతనని అనుకోలేదని చెప్పారు. తను కథానాయకుడి పాత్రలో ఉన్నాడేమో అని నేను భావించాను.. ఎందుకంటే ఒక రచయిత ప్రతిపాత్రలోకి వెళ్లగలడు.. ఈ ఐడియా చెప్పినపుడు తాజా ఎక్సయిటింగ్‌గా అన్పించింది..

**నిర్మాతల గురించి?**

నిర్మాత పాయల్‌గారు, ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మించారు..ఖర్చుపెట్టిన ప్రతి రూపాయిని తెరమీదకు తీసుకొస్తున్నారనే నమ్మకం వారిలో కలిగింది.. సినిమాకు కావాలన్సన ప్రతిదీ సమకూర్చారు.. అవుట్‌పుట్ చూసి చాలా ఆనందంగా ఉన్నారు..

**తదుపరి ప్రాజెక్టుల గురించి?**

మూడు అద్భుతమైన కథలు సిద్ధంగాఉన్నాయి. క్రైమ్ డ్రామాలు తరహా కథలు, ఒక కొత్త వరల్డ్‌ని క్రియేట్ చేసి చేయాలనే ఆలోచన ఉంది. నాకు క్రైమ్ డ్రామా జోనర్ ఇష్టం .

## మౌళిక సదుపాయాలు కల్పించడంలో విఫలం



### స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ

ఆముదాలవలస, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఇరు పార్టీల కుటుంబ నాయకులు విఫలమయ్యారని స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని అక్కులపేట, శ్రీనివాసాచార్యులపేట, మండాది, ఈసర్లపేట గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. అనంతరం మాట్లాడుతూ ఇటీవల కాలంలో తాను ప్రతి గ్రామంలో ప్రచారం చేపడుతున్న సమయంలో అక్కడి ప్రజలు చాలా సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తున్నారని తెలిపారు. కట్టాచార్యులపేట పంచాయతీ పరిధిలోని హనుమంతుపురం గ్రామానికి ప్రచారానికి వెళితే తమ గ్రామానికి రహదారి సదుపాయం కల్పించాలని కోరారని తెలిపారు. గత పాలకులు శిలాఫలకాలు వేసి తమను మోసం చేశారని తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అలాగే శ్రీనివాసాచార్యులపేట పంచాయతీ పరిధిలోని ఈసర్లపేట గ్రామానికి రహదారిని నిర్మించాకే సమావేశాలకు వెళ్తానని ఓ నాయకుడు హామీ ఇచ్చాడని అది నీటి మూటలానే మిగిలిపోయిందని అక్కడి ప్రజలు ఆవేదన చెందుతున్నారని ఇలా నియోజకవర్గంలోని ఏ మూలకు వెళ్లిన ప్రజలు సమస్యలతో ఏకరువు పెడుతున్నారని ఇదే మన పాలకులు సాధించిన ఘనత అని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు ప్రజా సమస్యలు తీర్చలేని నాయకులకు, ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని ఇప్పటికైనా ఆలోచించి అటువంటి నాయకులను తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ ఆమోదించి తనకు ఓటు వేసి గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సువ్వారి అనిల్‌కుమార్, వైకుంఠరావు, బొడ్డేపల్లి గోవిందరావు, సత్తారు నరసింగరావు, గురుగుబెల్లి అరవింద్, బి.నాగభూషణం, బొడ్డేపల్లి కృష్ణ, నేతాజీ సూరి, రాము, బి.మోహన్, సన్యాసిరావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బెలమామ్ మహిళలకు ఓటుహక్కుపై అవగాహన ఏపీఎం కూర్మారావు

ఆముదాలవలస, ఏప్రిల్ 1 ప్రభాతవార్త




ఈ ఏడాది మే నెల 13వ తేదీన జరగనున్న భారత పార్లమెంట్ మరియు అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో 18 సంవత్సరాలు పైబడిన వయోజనులందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పల్లెపల్లెలో మహిళలకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్నట్లు వైఎస్సార్ క్రాంతిపదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూరామరావు తెలిపారు. సోమవారం మండల పరిధిలో గల బెల్లమామ్, కొత్తవలస, కొర్లకోట గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి శతశాతం తమ కుటుంబ సభ్యులతో పాటు స్వయంశక్తి సంఘాలు, గ్రామ సంఘాలలో అర్హత గల వారందరినీ ఓటర్లుగా చేర్పించుకుని పోలింగ్‌నాడు బాధ్యతగా ఓటుహ క్కును వినియోగించుకోవాలని తెలిపారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అన్ని గ్రామ సంఘా లలో కూడా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకుల వారి సూచనల మేరకు స్వీప్ యాక్టివిటీస్, సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఓటు హక్కు వినియోగంపై చైతన్య పరుస్తున్నట్లు వివరించారు. మండల పరిధిలో గల అన్ని ప్రభుత్వ రంగ కార్యాలయాలు, కళాశాలలు, బ్యాంకులు, పోస్టాఫీసులు, బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్ తదితర ప్రజలు ఎక్కువగా సంచరిస్తున్న ఉపాధిహామీ పని ప్రాంతాల్లో పోస్టర్లును అంటించి, స్వయంశక్తి సంఘ మహిళలతో ర్యాలీలు నిర్వహించి నేటి మన ఓటు వినియోగంతోనే రేపటి మన పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ మామిడి చంద్రరావుతో పాటు అధ్యక్షురాలు వాకముళ్ల సుశీల, విఓఏ పావని, గ్రామసంఘం లీడర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నవోదయ పాఠశాలకు ఎంపికైన ప్రేమ్‌కుమార్



సంతబొమ్మాళి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళి ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థి చెట్టు ప్రేమ్ కుమార్ నవోదయ విద్యాలయ సమితి పరీక్ష లో 98 మార్కులతో ఉత్తీర్ణత సాధిం చాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థికి మండల విద్యాశాఖ అధికారులు జె.చిన్నవాడు,డి.అర్జును దులు అభినందించారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఎంపికైన విద్యార్థిని అభినందించారు.ఈ సందర్భంగా ఎంఈఓలు పాఠశాల ఉపాధ్యాయుల కృషిని విద్యార్థికి ఇచ్చిన ప్రోత్సాహాన్ని వారు కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ,సనపల నరసింహమూర్తి,ఎల్.వి.రమణ,కానూరు ఆనందరావు, హరిప్రసాద్, శిమ్మన్న,మయూరి,భవాని,రోజారమణి,పిఎస్‌కె పావని, కమిటీ చైర్మన్ అల్లు భాస్కరరావు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పార్టీవి నీచ రాజకీయాలు మండల తెదేపా నాయకులు

కంచిలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



రాష్ట్రంలో వైఎస్సార్ పార్టీ నీచ రాజకీయాలు చేస్తోందని కంచిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. సోమవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆంధ్ర రాష్ట్రంలో పెన్షన్ పంపిణీపై చంద్రబాబు కేసులు వేసినట్లు తప్పుడు ప్రచారం చేస్తూ రాష్ట్ర ప్రజలకు తప్పుదారి పట్టిస్తున్నారని, కానీ ఆంధ్ర రాష్ట్రంలో వాలంటీర్లపై ప్రజల క్షేమం కోరే సంఘాలు ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు వాలంటీర్లుకు కొద్ది రోజులు పెన్షన్ పంపిణీలో పక్కన పెట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజల మేలు కోరే వ్యక్తి అని అన్నారు. ఆయనే అందరికంటే ముందుగా ఈ నెల ఒకటో తారీఖు నుంచి సచివాలయాల ద్వారా ప్రజలకు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని కోరడం జరిగిందని అన్నారు. వైఎస్సార్ పార్టీ ఎన్ని అబద్దాలు చెప్పినా ప్రజలు నిజం తెలుసుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదిన రామారావు,బొడ్డ హరిబాబు,పిలక చిన్నబాబు,మద్దిల భాస్కరరావు,దుబ్బ రామయ్య,రాపాక శేఖర్,చలమయ్య,మాదిన రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుకల కులసంఘం నూతన కార్యవర్గ ఎన్నిక



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

తెలుకల కుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక స్థానిక జగన్నాథస్వామి ఆలయ ఆవరణలో జరిగింది. ఇటీవల కుల బెహరా కేశవసాహు మరణించడంతో ఎన్నిక అనివార్య మైంది. తెలుకల కృష్ణసాహును కుల బెహరాగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా త్రినాద సాహు,కోశాధికారిగా సత్యనారాయణసాహు, సన్నాసాహులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుకల శ్రీనివాస్‌సాహు, కాశీనాథ్ సాహు, సత్యనారాయణసాహు, దుర్గోసాహు, తదితరులు పాల్గొన్నారు.


## బిజెపి ఎన్నికల కమిటీల నియామకం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ తరపున కన్వీనర్ కోర్ కమిటీల నియామకం నిర్వహించారు.నియోజకవర్గ కన్వీనర్‌గా బుద్ధాల నిర్మలారెడ్డి, టి.వైకుంఠరావు లను నియమించారు. మున్సిపల్ కమిటీనకు ఆశి సత్యంరెడ్డి,టి.కాళిదాసు, మండల కమిటీనకు బర్రి రామ్మూర్తి, లండ సుశీల, కవిటి మండలం నకు ఉప్పాడ కృష్ణమూర్తి, దాస మురళి, కంచిలి మండలంనకు పి.దుర్యోధనయాదవ్, సాలిన దుర్యోధన యాదవ్, సోంపేట మండలంనకు టి.కృష్ణారావు, పుక్కళ్ల కామేష్‌లను నియమించినట్లు చెప్పారు. జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు,పూడి తిరుపతిరావు, పైడి వేణుగోపాలరావుల పర్యవేక్షణలో ఎన్నికల ప్రచారానికి కమిటీ పని చేస్తుందని చెప్పారు.

## 11వ వార్డులో వైఎస్సార్‌సీపీ ప్రచారం



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 11వ వార్డులో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను గెలిపించాలని మున్సి పల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, ఎం.ఎ షఫీ, కిరణ్‌బెహరా, పిలక సంతు, సాలిన గాంధీ, రెయ్యి నారాయణ, పొన్నపువ్వల తేజేశ్వరరావు, కరుణాకర్ చౌదరి, చాట్ల తిరుపతి, సాలిన ఢిల్లీ, నీలాపు ఢిల్లీ, పరపటి కోటిరెడ్డి, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పన్ను వసూళ్ల మోసంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఇటీవల మున్సిపల్ కమిషనర్ పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఆస్తిపన్ను బకాయిలు చెల్లించాలంటూ ఫోన్‌పే చేయమని మోసాలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కమిషనర్ ఎస్.రమేష్ చెప్పారు. ఈ విషయమై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. పన్నులు చెల్లించేందుకు కార్యాలయ ఆవరణలో గల కౌంటర్ నందు గాని సిడిఎంఎ వెబ్‌సైట్ నందు గాని చెల్లించాలని కోరారు. ఎవరికి ఫోన్‌పే చేయవద్దని చెప్పారు.

## 70 మద్యం బాటిళ్లు స్వాధీనం... ద్విచక్ర వాహనం సీజ్



రేగిడి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండలం బూరాడ జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు మద్యం అక్రమంగా తరలిస్తుండగా చెక్‌పోస్టు వద్ద నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా పట్టుబడ్డారని ఆ రోజు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాస్ తెలిపారు. వివరాల్లోకి వెళితే బూరాడ జంక్షన్ వద్ద ఇద్దరు వ్యక్తులు మద్యం అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడ్డారని వారి వద్ద నుంచి 70 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం రాజాం కోర్టుకు తరలించినట్లు తెలిపారు. 70 మద్యం బాటిళ్లతో పాటు ద్విచక్ర వాహనం కూడా స్వాధీనపర్చుకుని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్సై శ్రీనివాస్‌తో పాటు కానిస్టేబుల్ శివ, సిబ్బంది ఉన్నారు.

## ఉపాధ్యాయుల ఎన్నికల విధులను మార్పు చేయండి

వీరఘట్టం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త




ఉపాధ్యాయులకు కేటాయించిన ఎన్నికల విధులను మార్పు చేయాలని కోరుతూ వీరఘట్టం మండలం జెఏసీ ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు సోమవారం జిల్లా కేంద్రంలో డిఆర్ఓ జి.కేశవనాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయుల ప్రాతిపదికన ఎన్నికల విధులను కేటాయించాలని వారు కోరారు. సెకండరీ గ్రేడ్ టీచర్స్, స్కూల్ అసిస్టెంట్, మహిళా ఉపాధ్యాయులను ఏపీఓ, ఓపిఓలుగా నియమించాలని వారు కోరారు. అలాగే 55 సంవత్సరాలు నిండిన మహిళ ఉపాధ్యాయులను, ఆరు నెలల్లో పదవి విరమణ చేయబోయే ఉపాధ్యాయుల సర్వీసులను పరిగణనలోకి తీసుకోవాలని వారిని ఎన్నికల విధుల నుంచి తప్పించాలని వారు కోరారు.

## పలాస వైసీపీలోకి చేరికల జోరు



కాశీబుగ్గ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ప్రతిరోజూ నియోజకవర్గ పరిధిలో ఎక్కడో ఒక చోట వైసీపీలోకి చేరికలు జరుగుతున్న విషయం తెల్సిందే. అందులో భాగంగా మంత్రి డాక్టర్ సీదిరి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన 28వ వార్డు యువకులు. తెలుగుదేశం, జనసేన పార్టీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన యువతకు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి డాక్టర్ సీదిరి. అవగాహన లేని వారితో మాకు పని లేదని, కుటుంబ చరిత్రలు మాకెందుకు? అభివృద్ధే మాకు కావాలని గౌతు వారి నిరంకుశత్వ పాలన మాకు వద్దని, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేస్తున్న అభివృద్ధికి జై కొడుతూ పలాస మున్సిపాలిటీ 28వ వార్డు నుంచి సుమారు 50 మంది యువకులు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల నుంచి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ బోనెల రాము, జిల్లా అధికార ప్రతినిధి బడగల బల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఇరిగేషన్ డైరెక్టర్ మల్లా రవికుమార్, చాపర సింహాద్రి, చల్ల సింహాచలం, కొన్న బైరాగి, కొన్న అప్పలస్వామి, బోనెల అప్పలస్వామి, బోనెల సింహాద్రి, మిరపపల్లి మల్లేష్,బోనెల గణపతి,తలగాన సింహాచలం పాల్గొన్నారు.

## జుత్తు పయనమెటు?

మందస, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



పలాస నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్ ఆశించిన ప్రముఖ విద్యావేత్త మరియు విశ్రాంతి గ్రూప్ వన్ అధికారి, మత్స్యకార నాయకులు జుత్తు తాతారావు ఏ పార్టీకి సపోర్టు చేస్తారని నియోజకవర్గంలో ఆసక్తికరంగా మారింది. సుమారు మూడు సంవత్సరాలు పలాస నియోజకవర్గంలో విస్తృత పర్యటన చేసిన జేటిఆర్ నిత్యం ప్రజల్లో ఉండి పేద ప్రజలకు పలు సామాజిక కార్యక్రమాలను ఆర్థిక సాయం చేస్తూ అధికారి పార్టీలో పలు సమస్యలు పట్ల నిరంతర శ్రామికుడిగా పని చేశారు. జీడి పిక్కల గిట్టుబాటు ధర, అంగన్వాడీ, ఆయా, కార్యకర్తలు సమస్యలపై పోరాడారు. తెలుగుదేశం పార్టీ మూడో విడత జాబితాలో తాతారావు పేరు ఉంటుందని మేధా వర్గం మరియు మత్స్యకార నాయకులు ఆశించారు. రాబిన్‌శర్మ టీం టిక్కెట్ మత్స్యకారులకు కేటాయించాలని చెప్పినప్పటికీ పెడచెవిన పెట్టిన చంద్రబాబు చివరికి టికెట్ గౌతు కుటుంబానికి ఇవ్వడం జరిగింది. అగ్నికుల క్షత్రియులకు పలాస నియోజకవర్గంలో అత్యధిక ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ చంద్రబాబు ఇలా చేయడం మంచి పద్ధతి కాదని పలువురు మత్స్యకార నాయకులు విమర్శించారు. ఇప్పటికే తాతారావు తమ అనుచరులు మరియు అభిమానులతో పలు రహస్య సమావేశాలను ఏర్పాటు చేసి భవిష్యత్తు ప్రణాళికను తీసుకుంటారని జెటిఆర్ యువసేన అధ్యక్షులు నాగు తెలిపారు. ప్రభాతవార్త తాతారావుకి ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులో లేకపోయారు. మరి జుత్తు మరియు అభిమానులు ఏ పార్టీకి సపోర్టు చేస్తారని చర్చనీయాంశంగా మారింది.

## జనసేన పార్టీలోకి నిమ్మక జయకృష్ణ పాలకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిమ్మక?



వీరఘట్టం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీకి చెందిన నిమ్మక జయకృష్ణ సోమవారం పిఠాపురంలో జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పవన్‌కళ్యాణ్ స్వయంగా పార్టీ కండువా కప్పి జయకృష్ణను జనసేనలోకి ఆహ్వానించారు. పొత్తుల్లో భాగంగా పాలకొండ నియోజకవర్గం జనసేనకు కేటాయించడంతో ఆపార్టీ తరపున రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు జయకృష్ణకు సుగమం అయ్యింది. ఇటీవల నిర్వహించిన సర్వేలో కూడా నిమ్మకకే అనుకూలంగా రావడంతో పాలకొండ జనసేన టికెట్ జయకృష్ణకి ఇచ్చేందుకు జనసేన అధిష్టానం సిద్ధమైంది. అయితే అధికారికంగా ప్రకటన చేయాల్సి ఉంది. నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో జయకృష్ణకు ఎంతో అనుకూలంగా ఉందని, రానున్న ఎన్నికల్లో విజయం తథ్యమన్న సంకేతాలు అధిష్టానానికి చేరడంతో ఆయనకు పాలకొండ టికెట్ ఇచ్చేందుకు సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. జయకృష్ణకు పాలకొండ టిక్కెట్ రానున్న నేపథ్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఆనందాలతో సంబరాలు చేసుకుంటున్నారు.

## పాతపట్నం నియోజకవర్గంలో గుడ్‌మార్నింగ్ కార్యక్రమం

పాతపట్నం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు రెడ్డి శాంతి పాటపట్నంలో గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో నిర్వహించారు. ఇందులో భాగంగా తుంబేసుపేట, కుమ్మరవీధి, పిల్లివీధి, చాకలివీధి, రెల్లివీధి, గాంధీనగర్, మాదిగ వీధులలో పర్యటించి అభివృద్ధి, సంక్షేమం వివరిస్తూ తనను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అలాగే శ్రీకాకుళం పార్లమెంటరీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పేరాడ తిలక్ మద్ధతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.


## ఆర్.ఎల్.పురంలో వైసీపీ ఇంటింటా ప్రచారం



పాతపట్నం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండలంలోని ఆర్.ఎల్ పురం పంచాయ తీలో వైసీపీ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు గుర్తు చేస్తూ పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ శ్రమిస్తున్నారని ప్రజలకు తెలిపారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, జెసిఎస్ కన్వీనర్ ఏనుగుతల సూర్యం, సర్పంచ్ మిర్యాబిల్లి అప్పలనాయుడు, ఎంపిటిసి అర్జున్, మాజీ ఎంపీటీసీ గోల సంజీవరావు, చింతాడ త్రినాథరావు, సర్పంచ్ ప్రతినిధి రాము, రమణమూర్తి, దుర్గారావు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## గుడ్‌మార్నింగ్ గంగువాడ



పాతపట్నం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండలం గంగువాడలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు రెడ్డి శ్రావణ్ గుడ్‌మార్నింగ్ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా మా అమ్మ శాంతమ్మను మరియు పేరాడ తిలక్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలోవైఎస్సార్‌సీపీపార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## అశ్రునయనాలతో కళావతమ్మకు అంతిమ వీడ్కోలు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మాతృమూర్తి కళావతమ్మ ఆదివారం మృతి చెందిన విషయం విధితమే. సోమవారం తన స్వగ్రామం నిమ్మాడలో అంత్యక్రియలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులు,ప్రజలు,అభిమానులు అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. ఇంటి నుంచి ఘాట్ వరకు వేలాది మంది ప్రజలు అంతిమ యాత్రలో పాల్గొన్నారు. చిన్న కుమారుడు అచ్చెన్నాయుడు అంత్యక్రియలు నిర్వహించగా హరివరప్రసాద్, ప్రభాకర్, రామ్మోహన్‌నాయుడు కుటుంబ సభ్యులు అంతిమ సంస్కారంలో పాల్గొన్నారు. నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాసు, మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, అలాగే అంతకు ముందు గౌతు శ్యామసుందర శివాజీ, గౌతు శిరీషలు మృతురాలి భౌతిక దేహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ అంతిమ సంస్కారంలో స్థానిక నాయకులు బోయిన గోవిందరాజులు, వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, బోయిన రమేష్, గుండ లక్ష్మణరావు, నాళ్ల ఆదినారాయణ, చిన్ని, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, చింతల సింహాచలం, గంగు సుదర్శనరావు, బోర అప్పారావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శాంతి కళ్యాణ మహోత్సవం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో శ్రీరాజరాజేశ్వరి సహిత వెంకటేశ్వరస్వామి వారి పంచయతన ఆలయ విగ్రహ శిఖర పునఃప్రతిష్ట మహోత్సవంలో భాగంగా చివరి రోజు సోమవారం స్వామివారి శాంతికళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వర నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. శ్రీరామానంద దైవాజ్ఞ వెంకట సుబ్రహ్మణ్య శర్మ (గూడెం పంతులు) ఆధ్వర్యంలో గ్రామ దేవాలయ పురోహితులు వేదాగమ పండితులచే పూజా కార్యక్రమాలు, అలాగే పలు దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ట కనుల పండువగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నసంతర్పణ కార్యక్రమంలో చిన్నహరిశ్చంద్రపురం,వింజాంపాడు, ఎత్తురాళ్లపాడు,బాపన్నపేట,సాయిపేట, ఉప్పరిపేట, గ్రామాల నుంచి సుమారు 1500 మంది భక్తులు పాల్గొని స్వామి వారి అన్నప్రసాదం స్వీకరిం చారు. ఈ మూడు రోజులు స్వచ్ఛందంగా సహకరించిన వారందరికీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## చలివేంద్రాలు ఏర్పాటు




సోంపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రతి పంచాయతీ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయాలని సోంపేట ఎంపీడీఓ కె.రామారావు పేర్కొన్నారు. సోమవారం సోంపేట ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పంచాయతీ కార్యాలయాల వద్ద మరియు పరిధిలో వివిధ కూడళ్ల వద్ద, రద్దీ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఎంజిఎన్‌ఆర్‌ఈజీఎస్ చెరువు పనుల వద్ద పరదాలు ఏర్పాటు చేయాలని వాటితో పాటు చలివేంద్రాలు కూడా పెట్టాలని ఏపీఓ, ఎఎన్‌ఎంలు అవసరమైన చోట ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందించాలని సూచించారు.

## జగన్ ప్రభుత్వంలో ప్రతిఒక్క వర్గం అభివృద్ధి చెందుతుంది



సోంపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమ్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ కొర్లాం పంచాయతీలోని హుకుంపేట, బ్రాహ్మణ కొర్లాం, నూకలూరు గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, అభివృద్ధి రాష్ట్ర వ్యాప్తంగా చేస్తూ జనరంజకమైన పాలన అందిస్తున్నారని అన్నారు. మళ్లీ రాష్ట్రానికి మరొకసారి అవకాశం ఇస్తే ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటారని తెలిపారు. అలాగే ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయను, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మన దాసు, మండల పార్టీ అధ్యక్షులు శిలగాన భాస్కరరావు, మండల జెసిఎస్ అధ్యక్షులు శిలగాన భాస్కరరావు, మండల జెసిఎస్ అధ్యక్షులు బుద్దాన శ్రీకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాథం, ఎంపీటీసీ ప్రతినిధి పద్మ మోహన్, తామాడ గణపతి, నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## కళావతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాతృమూర్తి కళావతమ్మ తుది శ్వాస విడిచిరని తెలిసి చింతిస్తున్నానని జనసేనపార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఒక ప్రకటన ద్వారా సోమవారం సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ ఆమెకుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ కూటమికి అల్టిమేట్ జారీ చేసిన జనసేన ఇన్‌చార్జ్ ఎన్ని రాజు

రాజాం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



రాజాం నియోజకవర్గంలో జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎన్ని రాజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ని రాజు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ అభిమానంతో ఆయన సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి చేరాను. అప్పటి నుంచి పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడి నియోజకవర్గంలో ఒక బలమైన పార్టీగా నిలబెట్టగలిగాను. ప్రస్తుత పరిస్థితుల్లో జనసేన, తెలుగుదేశం పార్టీతో పొత్తులు పెట్టుకోవడం జరిగింది. అయితే ఈ విషయంపై అధిష్టానం ఇంత వరకు ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడం చాలా బాధాకరంగా ఉందని తెలిపారు. కనీసం జనసేనపార్టీ మాకు అవసరం లేదని కొందరు తెదేపా నాయకులు తెగేసి చెబుతుంటే మేము ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. నియోజకవర్గంలో ఐదు ఎంపీటీసీ స్థానాలు, రెండు ఎంపీపీ స్థానాలు జనసేన పార్టీకి కేటాయించాల్సిందిగా తెలిపారు. మరో ఐదు రోజుల్లో తెలుగుదేశం పార్టీ కూటమి నుంచి గాని జనసేన అధినేత నుంచి గాని ఎటువంటి సంప్రదింపులు జరగకపోతే నియోజకవర్గంలో జనసేన పార్టీ తడాఖా ఏమిటో చూపిస్తామన తెలిపారు.ఈ సమావేశంలో నాలుగు మండలాలకు సంబంధించి జనసేన నాయకులు , ప్రవీణ్, అప్పలనాయుడు, సంతోష్, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# సరికొత్త చరిత్ర సృష్టించిన శ్రీలంక



## ఒక్క శతకం లేకుండానే 531 పరుగుల భారీ స్కోరు

## టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై లంకేయుల విధ్వంసం

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో శ్రీలంక సరికొత్త చరిత్రను సృష్టించింది. టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై లంకేయులు విధ్వంసం సృష్టించారు. 48 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టిన లంక బంగ్లా బౌలర్లకు పీడకలను మిగిలిస్తూ తొలి ఇన్నింగ్స్‌లో 531 పరుగుల భారీ స్కోరు చేసింది. లంక తరపున ఏ బ్యాటర్ కూడా సెంచరీ మార్కును అందుకోకపోవడం విశేషం. ఒక్క బ్యాటర్ కూడా సెంచరీ చేయకుండా శ్రీలంక 531 పరుగులు చేసింది. టెస్టు క్రికెట్ చరిత్రలో ఏ ఒక్క బ్యాటరూ శతకం సాధించకుండా ఈ అత్యధిక పరుగులు చేసిన జట్టుగా లంక రికార్డు సాధించింది. టాప్ ఏడుగురు బ్యాటర్లు అర్ధ శతకాలతో మాత్రమే మెరిశారు. కుశాల్ మెండిస్ 93 పరుగులతో అత్యధిక స్కోరు చేయగా, కమిందు మెండిస్ 92 పరుగులతో అజేయంగా నిలిచాడు. గతంలో ఈ రికార్డు భారత్ పేరిట ఉండేది.

1976లో కాన్పూర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటర్లు ఒక్కరూ కూడా సెంచరీ చేయకపోయినా భారత్ 524/9 స్కోరు చేసి ఈ రికార్డును సృష్టించింది. ఇప్పుడు ఈ రికార్డును లంక బద్దలు కొట్టింది. ఓవర్‌నైట్ స్కోరు 314/4తో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన లంక దినేశ్ చండిమాల్ 59 పరుగులు, ధనంజయ డిసిల్వా 70 పరుగులు, కమిందు మెండిస్ 92 పరుగులో నాటౌట్‌గా ఉండి అర్ధ సెంచరీలు సాధించడంతో 531 పరుగులు చేసి ఆలౌట్ అయింది. శ్రీలంక 521 పరుగులకు ఆలౌట్ చేసిన తర్వాత రెండో టెస్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 55 పరుగులు చేసింది. నైట్ వాచ్‌మెన్ తైజుల్ ఇస్లాం పరుగులేమీ లేకుండా బంగ్లా ఓపెనర్ జకీర్ హాసన్ 28 పరుగులతో క్రీజులో ఉన్నాడు. కాగా బంగ్లాదేశ్ మ్యాచ్‌లో శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 531 పరుగులు చేసి రికార్డు సృష్టించగా, ఈ మ్యాచ్‌లో కమిందు మెండిస్ మరోసారి మెరిశాడు.

మెండిస్ వరుస ఇన్నింగ్స్‌లో మూడో టెస్టు సెంచరీని త్రుటిలో కోల్పోయాడు. లంక చివరి బ్యాటర్ అసిత ఫెర్నాండ్ డకౌట్ అయినప్పుడు మెండిస్ 92 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. కమిందు మెండిస్ తొలి టెస్టులో 102, 164 పరుగులతో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకాలు చేశాడు.



# మెగా వేలంపై ప్రత్యేక చర్చ

## ఐపిఎల్ ఫ్రాంచైజీలతో 16న బిసిసిఐ కీలక సమావేశం

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫ్రాంచైజీలతో మెగా వేలంపై ప్రత్యేక చర్చ జరపాలని భారత్ క్రికెట్ కంట్రోల్ కౌన్సిల్ నిర్ణయించింది. ఇందుకు ఈ నెల 16వ తేదీన కీలక సమావేశాన్ని నిర్వహించనుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 సీజను మొదలవగా, ఇప్పటి వరకూ 14 మ్యాచ్‌లు ముగిశాయి. టోర్నీలో పాల్గొన్న 10 ఫ్రాంచైజీల యాజమాన్యాలతో భారత్ క్రికెట్‌న నియంత్ర మండలి ప్రత్యేక సమావేశానికి పిలుపునిచ్చింది. ఈ సమావేశం ఈ నెల 16వ తేదీన అహ్మదాబాద్‌లో జరగనుంది. అదే రోజు నరేంద్ర మోడీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటన్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ సమావేశానికి ఐపీఎల్ జట్ల జట్ల యజమానులతో పాటు, చీఫ్ ఇగ్జిక్యూటివ్‌లు, ఆపరేషనల్ బృందాలను సైతం సమావేశానికి పిలిచే వీలుందని కౌన్సిల్ వర్గాలు వెల్లడించాయి. ఈ కీలక సమావేశానికి బిసీసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా, ఐపీఎల్ చైర్మన్ అరుణ్ సింగ్ ధూమాల్ సైతం హాజరుకానున్నారు. ప్రధానంగా మెగా వేలానికి ముందే పాలసీలకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఫ్రాంచైజీలకు పంపిన అహ్వానంలో ఎజెండాను మాత్రం స్పష్టంగా వెల్లడించ లేదు. అలాగే ఐపీఎల్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే విషయంపై సైతం చర్చించనుంది. వేలానికి ముందు ఆటగాళ్ల రిటైన్‌పై చర్చించే వీలుందుంది. రిటైన్ విషయంలో జట్ల యాజమాన్యాల మధ్య ఇప్పటికే భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. దీనిపై వేలానికి ముందే ఒక నిర్ణయానికి రావాలని బిసిసిఐ భావిస్తోంది. అంతేకాకుండా కొన్ని ఫ్రాంచైజీలు రిటైన్ ఆటగాళ్ల సంఖ్యను ఎనిమిదికి పెంచాలని కోరుతున్నాయి. అయితే దీన్ని మరికొన్ని వ్యతిరేకిస్తున్నాయి. వీటితో పాటు సాలరీ క్యాప్‌పై చర్చించే అవకాశాలు ఉన్నాయి.

# ఢిల్లీ కెప్టెన్ రిషభ్ పంత్‌కు షాక్

## ఐపిఎల్‌లో స్లో ఓవర్ రేట్‌తో రూ.12 లక్షల భారీ జరిమానా



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజన్ 17లో దిల్లీ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్‌కు షాక్ తగిలింది. ఈ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై గెలిచి దిల్లీ క్యాపిటల్స్ బోణీ కొట్టింది. ఈ విజయంలో హాఫ్ సెంచరీ 51 పరుగులతో దిల్లీ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్ మెరిశాడు. దాదాపు ఏడాదిన్నర తర్వాత మైదానంలోకి అడుగుపెట్టిన అతడు రెండు మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఇప్పుడు మూడో మ్యాచ్‌లో అదరగొట్టాడు. ఒంటి చేత్తోనే సిక్స్ కొట్టి పాత పంత్‌ను గుర్తు చేశాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత దీని గురించి మాట్లాడాడు. మ్యాచ్‌లో తమ బౌలర్లు అద్భుతం చేశారని పేర్కొన్నాడు. పృథ్వీ షా, ముఖేశ్ కుమార్ మంచిగా రాణించారని కితాబునిచ్చాడు. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో తమ బౌలర్లు అద్భుత ప్రదర్శన చేశారన్నారు. గత మ్యాచ్‌లో జరిగిన తప్పిదాలను గుర్తించి, వాటిని అధికమించి బరిలోకి దిగామని వివరించాడు పృథ్వీ షా బాగా కష్టపడ్డాడని, అందుకే అతనికి ఛాన్స్ ఇచ్చినట్లు చెప్పాడు. అలాగే ముఖేష్ కుమార్ కీలక సమయాల్లో వికెట్లు తీసి అదరగొట్టాడని తెలిపాడు. పరిస్థితులు ఆధారంగా అతడితో బౌలింగ్ చేయించాలని భావించామని పేర్కొన్నాడు. అలాగే డెత్ ఓవర్లలో అతడు అద్భుతంగా బౌలింగ్ చేశాడని వెల్లడించాడు. తమ జట్టు పుంజుకున్న తీరు మంచిగా ఉందని, తాను కూడా ప్రారంభంలో కాస్త టైమ్ తీసుకున్నట్లు చెప్పాడు. చాలా రోజుల తర్వాత క్రికెట్ ఆడుతున్నామని, కచ్చితంగా మంచి ఇన్నింగ్స్ ఆడతానని భావించిటన్లు తెలియచేశాడు. ఒటి చేత్తో సిక్స్ కొట్టడంపై మాట్లాడటానికి ఏమీ లేదని, ఈ ఆట కోసమే దాదాపు ఏడాదిన్నర పాటు వెయిట్ చేసినట్లు పేర్కొన్నాడు. కాగా ఈ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించిన దిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్‌కు ఓ చేదు అనుభం కూడా ఎదురైంది. అతడికి 12 లక్షల రూపాయల మేర జరిమానా విధిస్తూ నిర్వహకులు నిర్ణయం తీసుకున్నారు. స్లో ఓవర్ రేట్ కారణంగా పంత్ కు జరిమానా విధించినట్లు తెలిపారు. కాగా ఈ మ్యాచ్‌లో పంత్ ప్రదర్శనకు ప్రశంసలు దక్కుతున్నాయి.



## 17న కోల్‌కతా, రాజస్థాన్ మ్యాచ్ జరిగేనా?

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌లో వివిధ జట్ల మధ్య ఉత్కంఠ పోరాటాలు క్రికెట్ అభిమానులను అలరిస్తున్నాయి. ఈ మెగా టోర్నీని 11 రోజు లుగా ఫ్యాన్స్ మస్త్ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే కోల్‌కత్తా నైట్ రైడర్స్ (కెకెఆర్), రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్) మధ్య ఈ నెల 17న జరిగే మ్యాచ్ తేదీ మారే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈడెన్ గార్డెన్స్‌లో ఏప్రి యల్ 17న శ్రీరామ నవమి పర్వదినం సంద ర్భంగా అదే రోజు జరగాల్సి న ఈ మ్యాచ్‌ను మరొక తేదీ లేదంటే వేరే స్టేడియంలో నిర్వహించే అవకాశం ఉంది. దేశ వ్యాప్తంగా శ్రీరామ నవమి పండుగను భక్తి శ్రద్ధలతో చేసుకుంటారు. అందుకని ఆ రోజున కోల్‌కతాలోని పోలీస్ సిబ్బంది అంతా భద్రతా ఏర్పట్లలో మునిగి ఉంటుంది. అందువల్ల క్రికెట్ మ్యాచ్‌కు పోలీస్ సెక్యూరిటీ కల్పించడం సాధ్యం కాకపోవచ్చని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు, బెంగాల్ క్రికెట్ అసోసియేషన్‌లు అభిప్రాయ పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు అసోసియేషన్లు పోలీస్ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాయి. దీంతో త్వరలోనే కోల్‌కతా, రాజస్తాన్ జట్ల మధ్య మ్యాచ్ షెడ్యూల్ గురించి ఇండియన్ ప్రీమియర్ లీగ్, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్వహకులు ఒక ప్రకటన చేయనున్నారు.

# అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య సభ్యుడు దీపక్ అరెస్ట్



**న్యూఢిల్లీ:** ఇద్దరు క్రీడాకారిణులపై భౌతిక దాడికి పాల్పడినందుకు అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు దీపక్ శర్మను గోవా పోలీసులు అరెస్ట్ చేశారు. హిమాచల్ ప్రదేశ్ ఫుట్‌బాల్ సంఘానికి దీపక్ కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఇండియన్ వుమెన్స్ ఫుట్‌బాల్ (ఐడబ్ల్యూఎల్) రెండో డివిజన్ లీగ్‌లో పాల్గొనేందుకు ఖాడ్ ఎఫ్‌సీ (హిమాచల్‌న ప్రదేశ్) ఫుట్‌బాలర్లు గవా వచ్చారు. మార్చి 28వ తేదీ రాత్రి ఖాడ్ ఎఫ్‌సీ యజమాని దీపక్ అమ్మాయిల గదిలోకి చొరబడి క్రీడాకారిణులపై భౌతికంగా దాడికి పాల్పడ్డాడన్నది ఆరోపణలు వచ్చాయి. దీనిపై అధికారికంగా ఫిర్యాదు అందడంతో దీపక్‌ను పిలిచి పోలీసులు విచారించారు. తదుపరి మహిళలపై భౌతిక దాడికి పాల్పడడంతో సంబంధిత సెక్షన్ల కింద దీపక్‌ను అరెస్టు చేసినట్లు డీఎస్పీ సందేశ్ వెల్లడించారు.

# ఇపిఎఫ్‌ఒలో కొత్త నిబంధనలు

**ముంబై, ఏప్రిల్ 1:** కొత్త ఫైనాన్షియల్ యేడాది ప్రారంభంతోనే పలు ఆర్థికనిబంధనల్లో మార్పులు అమల్లోకి వచ్చాయి. వీటిలో ప్రత్యేకంగా వేతన జీవుల కోసం ఇపిఎఫ్, ఎన్‌పిఎస్, టాక్స్ విధానం, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వంటి రూల్స్‌ను ప్రభుత్వం మార్చింది. అయితే ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) ఓ కొత్త నిబంధన తీసుకొచ్చింది. ఇప్పటి వరకు ఉద్యోగులు కంపెనీ మారిన అనంతరం వారి పిఎఫ్ అకౌంట్స్‌ను మాన్యువల్‌గా కొత్త కంపెనీకి లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ పద్ధతికి చరమగీతం పాడాలని ఇపిఎఫ్ఒ భావించింది. ఆటోమేటిక్ విధానాన్ని అమలు చేయనుంది. పిఎఫ్ ఖాతా నిర్వహణ గురించి చాలా మందికి అంతగా అవగాహన ఉండదు. ఓ కంపెనీని విడిచి మరో కంపెనీలో జాయిన్ అయిన అనంతరం సంస్థ హెచ్‌ఆర్ విభాగం కొత్త పిఎఫ్ అకౌంట్ క్రియేట్ చేస్తుంది. పాత ఖాతా మాత్రం అలాగే ఉండిపోతుంది. ఎవరైనా ఖాతాను కొత్త అకౌంట్‌తో విలీనం చేయాలంటే హెచ్‌ఆర్ డిపార్ట్‌మెంట్‌కు రిక్వెస్ట్ ఫార్వార్డ్ చేయాల్సి ఉంటుంది. ఇలా చేయడంలో చాలా మంది విఫలమై ఓ ఉద్యోగికి విభిన్న ఖాతాలు ఉంటున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు ఇపిఎఫ్ఒ తాజాగా నిర్ణయం తీసుకుంది. ఉద్యోగి నుంచి అభ్యర్థన అవసరం లేకుండానే ఆటోమేటిక్‌గా పాత కంపెనీ ఖాతా కొత్త అకౌంట్‌లో విలీనం అయ్యేలా మార్పులు తీసుకు వచ్చింది. ఉద్యోగుల పోర్టబిలిటీకి సంబంధించి ఇదో పెద్ద టాస్క్ కాగా కంపెనీల యాజమాన్యానికి కూడా పిఎఫ్ ఖాతాల నిర్వహణ ప్రక్రియ సులభతరం అవుతుంది.




# పదేళ్లలో ఆర్‌బిఐ చర్యలు భేష్: మోడీ

**ముంబై, ఏప్రిల్ 1:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాపై ప్రధాని మోడీ ప్రశంసల వర్షం కురిపించారు. గడచిన పదేళ్లలో బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులు తీసుకురావడంలో ఆర్‌బిఐ కీలక భూమిక పోషించిందని కొనియాడారు. రిజర్వ్ బ్యాంకు ఏర్పాటై 90యేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముంబైలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌బిఐ గవర్నర్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడారు. '2014లో ఆర్‌బిఐ 80వ వార్షికోత్సవానికి హాజరయ్యా. అప్పట్లో పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. ట్విన్ బ్యాలెన్స్‌షీట్ సమస్య తీవ్రంగా వేధించింది. పారు బాకీలతో బ్యాంకులు తీవ్ర ఒత్తిడితో ఉండేవి. అప్పట్లో బ్యాంకింగ్ వ్యవస్థ భవిష్యత్



పైనా ప్రశ్నలు తలెత్తాయి. అలాంటిది పదేళ్లలో చాలా మార్పు వచ్చింది. బ్యాంకుల బాగుకోసం మా ప్రభుత్వం రూ.3.5లక్షలకోట్లను జొప్పించింది. నాడు దిక్కుతోచని స్థితిలో ఉన్న బ్యాంకులు ఇవాళ లాభాలబాటపట్టాయి. రుణాల జారీలో కొత్త రికార్డులను నెలకొల్పుతున్నాయి. ఈ 10యేళ్లలో ఈ మార్పులు అంతసులువుగా ఏమీ జరగలేదు. మా ప్రభుత్వం, ఆర్‌బిఐ అనుసరించిన విధానాలే అందుకు కారణం. బ్యాంకింగ్‌వ్యవస్థ బాగు విషయంలో మా ఉద్దేశాలు స్పష్టంగా ఉండడంతో ఇవాళ ఈ పరిస్థితి సాధ్యమైంది. భవిష్యత్‌లోనూ ఆర్‌బిఐ భిన్నంగా ఆలోచించాలి. ఇందులో గవర్నర్ శక్తికాంత దాస్‌ది అందవేసిన చేయి' అని మోడీ కొనియాడారు. రాబోయే పదేళ్లలో దేశం ఆర్థికంగా స్వావలంబన సాధించాల్సి న అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. అప్పుడే ఇతర దేశాల ప్రభావం మనపైపడదన్నారు. మూడోసారి తాము అధికారంలోకి వచ్చాక ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. ఈ పదేళ్లలో చూసింది కేవలం ట్రైలర్ మాత్రమేనని, భారత్‌ను ముందుకు తీసుకెళ్లడంలో చేయాల్సింది ఇంకా చాలా ఉందని అభిప్రాయపడ్డారు. కొవిడ్‌ప్రభావంతో చాలాఆర్థికవ్యవస్థలు ఇబ్బందిపడితే,భారతదేశ ఆర్థిక వ్యవస్థమాత్రం సరికొత్తరికార్డులను నెలకొల్పిందని గుర్తుచేశారు. ముఖ్యంగా ద్రవ్యోల్బణంకట్టడిలో ఆర్‌బిఐ బాగా పనిచేసిందని కితాబిచ్చారు.


# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, ఏప్రిల్ 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లోముగిసాయి. సెన్సెక్స్ చివరికి 363 పాయింట్లు పెరిగి 74,014 పాయింట్లకు చేరింది. నిఫ్టీ కూడా 135 పాయింట్లు పెరిగి 22,464 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో బ్యాంకు నిఫ్టీ 454 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 836 పాయింట్ల మేర లాభపడడంతో ఇన్వెస్టర్లు ఆనందంగా ఉన్నారు. ఇదే సమయంలో నిఫ్టీ రియాల్టీ, నిఫ్టీ మీడియా, నిఫ్టీ మెటల్ రంగాల్లోని కంపెనీల షేర్లు భారీగా లాభపడడంతో సూచీలు అధిక లాభాలను నమోదు చేశాయి. ఎన్‌ఎస్‌ఇలో జెఎస్‌డబ్ల్యూస్టీల్, టాటా స్టీల్, దివీస్ ల్యాబ్స్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి, అపోలో హాస్పిటల్స్, కోల్ ఇండియా, అదానీ ఎంటర్ ప్రైజెస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హిండాల్కో, డాక్టర్ రెడ్డీస్, టిసిఎస్, హిందుస్థాన్ యూనిలీవర్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఏసియన్ పెయింట్స్, పవర్‌గ్రిడ్ కంపెనీల షేర్లు లాభాలతో టాప్ గెయినర్లుగా తమ ప్రయాణాన్ని ముగించాయి. ఇదే క్రమంలో ఐషర్ మోటార్స్, టైటాన్, నెస్లే ఇండియా, ఎల్ టిఐఎమ్, టాటా కన్జూమర్, బజాజ్ ఆటో, ఎయిర్ టెల్, హీరోమోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ లైఫ్, బ్రిటానియా, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్‌మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఐటిసి, ఇన్ఫోసిస్, మారుతి, రిలయన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# భారత్‌ను హరిత ఆర్థికవ్యవస్థగా మార్చడమే లక్ష్యం: గడ్కరీ

**ముంబై, ఏప్రిల్ 1:** భారత్‌ను హరిత ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే ఆశయంలో భాగంగా హైబ్రిడ్ వాహనాలపై జిఎస్‌టిని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. దేశంలో ఉన్న 36 కోట్ల పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి దేశాన్ని విముక్తం చేయాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెట్రోల్, డీజిల్ కార్లను పూర్తిగా వదిలించుకోవడం కష్టమే కానీ అసాధ్యం కాదని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి గడ్కరీ సోమవారం ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ఇంధన దిగుమతులపై భారత్ యేటా రూ.16 లక్షల కోట్లు వెచ్చిస్తోంది. ఈ డబ్బును రైతుల జీవితాల మెరుగుదలకు వినియోగిస్తామని, తద్వారా గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని, యువతకు ఉపాధి లభిస్తుందని మంత్రి వివరించారు. హైబ్రిడ్ వాహనాలపై జిఎస్‌టిని ఐదు శాతానికి, ఫ్లెక్స్ ఇంజిన్లపై 12శాతానికి తగ్గించే ప్రతిపాదనను ఆర్థిక మంత్రిత్వ శాఖ పంపామని గడ్కరీ తెలిపారు. జీవ ఇంధనాల వినియోగాన్ని పెంచడం ద్వారా దేశ ఇంధన దిగుమతి నుంచి బయటపడగలమనే విశ్వాసం ఉంది. తాను 2004 నుంచి ప్రత్యామ్నాయ ఇంధనాల కోసం ప్రయత్నిస్తున్నానని, వచ్చే 5-7యేళ్లలో పరిస్థితులు మారతానే నమ్మకం తనకుందన్నారు. ఇది పూర్తిగా జరిగేందుకు నిర్దిష్ట తేదీ, సంవత్సరం చెప్పలేను. ఇది ఎంతో కష్టమైన పనే అయినప్పటికీ, అసాధ్యం కాదని గడ్కరీ అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వృద్ధి వేగాన్ని బట్టి రానున్న కాలంలో ప్రత్యామ్నాయ వాహనాల కల నెరవేరుతుందనే నమ్మకం పెరిగింది. బజాజ్, టివిఎస్, హీరో లాంటి కంపెనీలు ఫ్లెక్స్ ఇంజిన్‌లతో కూడిన మోటార్‌సైకిళ్ల తయారీపై పనిచేస్తున్నాయి. అదే టెక్నాలజీతో ఆటో రిక్షాలు కూడా తయారు కానున్నాయి. తాను కూడా హైడ్రోజన్‌తో నడిచే కారులో తిరుగుతున్నాను. టాటా, అశోక్ లేలాండ్ కంపెనీలు హైడ్రోజన్‌తో నడిచే ట్రక్కులను తీసుకొచ్చాయి. ఈ మార్పులన్నీ గమనిస్తే త్వరలో భారత్ ఇంధన దిగుమతులు ఉండవని అనిపిస్తోందని గడ్కరీ పేర్కొన్నారు.



# అదానీ టోటల్ గ్యాస్ జోష్


**ముంబై, ఏప్రిల్ 1:** దేశీయ స్టాక్‌మార్కెట్లు కొత్త ఆర్థిక సంవత్సరం రోజే సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ సమయంలో గౌతమ్ అదానీకి చెందిన అదానీ టోటల్ గ్యాస్ షేర్లపై ఇన్వెస్టర్లు కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. ట్రేడింగ్ సమయంలో షేరు దాదాపు 8శాతం పెరిగి రూ.1000 స్థాయికి చేరుకుంది. వాస్తవానికి అదానీ టోటల్ అనుబంధ సంస్థ అదానీ టోటల్ ఎనర్జీ బయోమాస్ లిమిటెడ్ మధుర జిల్లాలో ఉన్న బర్సానా బయోగ్యాస్ ప్లాంట్‌లో ఫేజ్-1 కార్యకలాపాలను ప్రారంభించింది. ఉత్తరప్రదేశ్‌లోని బర్సానా బయోగ్యాస్ ప్రాజెక్ట్ మొత్తం నిర్మాణ 3 దశలను కలిగి ఉంది. ఇది రోజుకు 600 టన్నుల ఫీడ్‌స్టాక్ సామర్థ్యాన్ని సాధిస్తుందని అదానీ టోటల్ గ్యాస్ తెలిపింది. దీని ద్వారా 42 టిపిడి కంప్రెస్డ్ బయో గ్యాస్, 217 టిపిడి సేంద్రీయ ఎరువులు ఉత్పత్తిఅవుతాయి. బర్సానా బయోగ్యాస్ ప్లాంట్ కోసం ప్రాజెక్ట్ మూడు దశల వ్యయం రూ.200 కోట్లకుపైగా ఉండనుంది. ఇది అదానీ టోటల్‌ఎనర్జీ బయోమాస్ లిమిటెడ్ కంపెనీ మొదటి కంప్రెస్ట్ బయోగ్యాస్ ఉత్పత్తి సౌకర్యం. కంపెనీ లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జి) విభాగంలో, అదానీ టోటల్ గ్యాస్ గుజరాత్‌లోని దహేజ్‌లో తన మొదటి ఎల్ఎన్‌జి రిటైల్ అవుట్‌లెట్‌ను అభివృద్ధి చేస్తోంది. దీని ద్వారా దేశంలోని వ్యూహాత్మక ప్రదేశాల్లో ఎల్ఎన్‌జి స్టేషన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసే యోచనలో ఉంది.



# వాణిజ్యం

## మార్కెట్లోకి 8 కంపెనీల ఐపిఒలు..

**ముంబై, ఏప్రిల్ 1:** కొత్త నెల ప్రారంభమైంది. దేశీయ స్టాక్ మార్కెట్లో ఇన్వెస్టర్లు కొత్త ఆర్థిక సంవత్సరం పెట్టుబడుల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో వరుస ఐపిఒలు మార్కెట్లను ముంచెత్తేందుకు సిద్ధం అవుతున్నాయి. భారతీ హెక్సాకామ్ ఐపిఒ ఏప్రిల్ 3 నుంచి 5 వరకు పెట్టుబడిదారులకు తెరిచి ఉంటుంది. కంపెనీ ఐపిఒ పరిమాణం రూ.4,275 కోట్లు. ఐపిఒ ద్వారా కంపెనీ 7.5 కోట్ల షేర్లను జారీచేయనుంది. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.542-570గా నిర్ణయించబడింది. రేడియోవాలా ఐపిఒ గత వారమే ప్రారంభమై నేటి వరకు తెరిచి ఉంది. ఈ ఎస్ఎమ్ఇ ఐపిఒ పరిమాణం రూ.14.25 కోట్లుగా ఉంది. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరు రూ.72నుంచి రూ.76గా నిర్ణయించబడింది. టిఎసిఇన్ఫోసెక్ ఐపిఒ ఏప్రిల్2 వరకు సమయం ఉంది. ఐపిఒ పరిమాణం రూ.29.99 కోట్లు. కంపెనీ 28.3 లక్షల తాజా షేర్లను జారీ చేయనుంది. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.100 నుంచి రూ.106గా నిర్ణయించబడింది. యష్ ఆప్టిక్స్ అండ్ లెన్స్ ఐపిఒ మార్చి 27న ప్రారంభమైంది. ఏప్రిల్3 వరకు సమయముంది. ఈ ఐపిఒ పరిమాణం రూ.53.15 కోట్లు. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కోషేరుకు రూ.75నుంచి రూ.81గా నిర్ణయించబడింది. జై కైలాష్ నమ్కీన్ ఐపిఒ మార్చి 28 నుంచి ఏప్రిల్ 3 వరకు తెరిచి ఉంటుంది. ఐపిఒకు ఒక్కో షేరు ధరను రూ.70 నుంచి రూ.73గాకంపెనీ నిర్ణయించింది. ఐపిఒ ద్వారా కంపెనీ 16.34 కోట్ల తాజా షేర్లను జారీచేయనుంది. కె2 ఇన్‌ఫ్రాజెన్ ఐపిఒ మార్చి 28నఐపిఒ ప్రారంభమై ఏప్రిల్ 3 వరకు తెరిచి ఉంటుంది. ఈ ఐపిఒ పరిమాణం రూ.40.54 కోట్లు. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.111 నుంచి రూ.119గా నిర్ణయించబడింది. అలువింద్ ఆర్కిటెక్చరల్ ఐపిఒ మార్చి 28న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు తెరిచి ఉంటుంది. కంపెనీ ఐపిఒ ధరను రూ.45గా నిర్ణయించింది. ఈ ఐపిఒ పరిమాణం రూ.29.70కోట్లు. క్రియేటివ్‌గ్రాఫిక్స్ సొల్యూషన్స్ ఇండియా ఐపిఒ ఈ ఐపిఒ ప్రైస్‌బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.80 నుంచి రూ.85. మార్చి 28 నుంచి ఏప్రిల్ 4 వరకు తెరిచిఉంటుంది. ఈ ఐపిఒ ద్వారా కంపెనీ 64 లక్షల తాజా షేర్లను జారీ చేయనుంది. ఐపిఒ పరిమాణం రూ.54.40 కోట్లుగా ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.